# అందాల ఓ చిలుకా...

- గొర్లి శ్రీనివాసరావు

## యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

## ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల

ఆ కళ్ళు తీక్షణంగా ఉన్నాయి. వాటిలో దయ అనేది ఏ కోశాన లేదు. ఆ కంటి చూపులో ఆవేశం లేదు. కోపం లేదు. కాని కపటం ఉంది! ధీమా ఉంది! నన్ను దాటుకుని ఎక్కడికి వెళ్ళగలవు అన్న పొగరు ఉంది!

ఆ చూపుకి మండించే శక్తి ఉంటే అది పడిన చోట బూడిద మిగలాల్సిందే!

ఆ చూపుకి బాణాలను సంధించే శక్తి ఉంటే అది సోకిన ప్రాణి శరీరం, శరపరంపర తాకిడికి అంపశయ్యపైనున్న భీష్ముడిని గుర్తుకి తేవాల్సిందే!

(కొత్త సీరియల్ ప్రారంభం)



ఆచూపుకి ఈ శక్తులేమీ లేకున్నా, ఆకళ్ళకు తన శత్రువులో భయం కలిగించే శక్తి మాత్రం ఉంది. బేల చూపులు చూస్తూ ప్రాణాలు కాపాడుకోవాలని తల్లడిల్లే అబలను చూపులతోనే స్థాణువుగా మార్చగల శక్తి మాత్రం ఆ కళ్ళకు ఉందని నిశ్చయంగా చెప్పొచ్చు.

తన పట్టు నుంచి తప్పించుకున్న భ్రాంతిని కల్పించి, ప్రాణాలు కాపాడుకోవచ్చేమో అన్న ఆశను చిన్నగా వెలిగించి, ఏదో ప్రయత్నం చేస్తూ ప్రమాదానికి దూరంగా వెళ్ళాలి అన్న కోరికను ఆ బేలకి కలిగిస్తాడు. అటూ ఇటూ చూస్తూ మెల్లగా ఒంట్లోకి ఓపిక తెచ్చుకుని, అదురుతున్న గుండెలను అతి ప్రయత్నం మీద గుప్పెట్లో పట్టుకుని, కాపాడమంటూ కనిపించని దైవాన్ని వేడుకుంటూ, ప్రాణాలు దక్కించుకునే దిక్కుకి పారిపోతుంది బేల చూపులు చూస్తూ. ఇంకా నాలుగు అంగల్లో సురక్షితమైన తన ఇంటికి వెళ్ళిపోతుందనగా ఆకాశం నుంచి హఠాత్తుగా పడిన పిడుగులా అతడి పిడికిలి ఆమెపై పడి నడుము చుట్టి గట్టిగా పట్టుకుంటుంది.

విలవిల లాడుతూ అతని ఉక్కు పిడికిలి నుంచి బయట పడడానికి విఫలయత్నం చేస్తుంది మౌనంగా రోదిస్తూ. మళ్ళీ తీసుకుని వచ్చి తనకు అనువుగా ఉన్న చోటికి తెచ్చి పెడతాడు. చెలగాటం మళ్ళీ మొదలు!

నన్నొక్కసారిగా చంపి తినవచ్చుగా, మెల్లమెల్లగా నరకం చూపించకుండా అనుకుంటుంది. అబ్బ ఆశ! ఒక్కసారిగా నువ్వు చస్తే నాకు ఆనందం ఏముంది. ఎలాగూ నువ్వు నా ఆకలి తీర్చాల్సిందే. అప్పటివరకు నాకు నువ్వో ఆట వస్తువ్వి. అప్పుడే నిన్ను వదిలిపెడితే.. వెంటనే నిన్ను చంపుతే.. నాకు ఆడుకోవడానికి బొమ్మ లేక బోరు కొట్టదూ అనుకుంటాడు అతను.

అతని కళ్ళల్లో ఆట ఉంది! అతని కళ్ళల్లో ఆకలి ఉంది!

పిల్లి చెలగాటాన్ని, ఎలుక ప్రాణ సంకటాన్ని దూరం నుంచి చూస్తున్న సీత గట్టిగా నిట్టూర్చింది. ఆ పిల్లిని చూస్తుంటే తనకు మనోహర్ వెకిలి నవ్వు కనిపించి ఒళ్ళు గగుర్పొడిచింది.  ఆ ఎలుకని రక్షించాలి అనుకుని తన చేతిలోని టెన్నిస్ బాల్‌ని పిల్లికి తగిలేలా విసిరింది. అనుకోకుండా మీద పడిన బంతి వల్ల పిల్లి డిస్టర్బ్ అయ్యింది. ఎలుక మీద నుంచి ఆ పిల్లి గాడి దృష్టి క్షణకాలం తన మీద పడిన బంతి మీదకు మరలింది. అనుకోకుండా లభించిన సువర్ణావకాశాన్ని అందిపుచ్చుకున్న ఎలుక సందు చూసుకుని రక్షిత ప్రాంతానికి వెళ్ళింది.

బంతి నుంచి దృష్టిని ఎలుకపైకి తిప్పిన పిల్లికి అక్కడ ఎలుక లేకపోవడం ఆశాభంగం కలిగించింది. రుసరుసలాడుతు ఎలుక జాడ తీయడానికి ప్రయత్నించింది. కాని ఫలితం లేకపోయింది. అసహనంగా చుట్టూ చూసి ఒక గెంతులో గదిలోనుంచి బయటకు వెళ్ళింది.

నిట్టూరుస్తూ లేచింది సీత. కిటికిలోంచి బయటకు చూసింది. అయిదో అంతస్తులో ఉన్న అపార్ట్‌మెంట్ అది. రోడ్డుకి ఒక పక్కగా ఉంటుంది. సిటీలో వాళ్ళు ఉండే ఏరియాలో చాలా భాగం కనిపిస్తుంది. కానీ పొద్దున్న నుంచీ ముసురు పట్టి ఉంది. తెల్లారుగట్ల ఎప్పుడో మొదలయి ఉంటుంది వాన. ఇంకా వదల్లేదు. టైమ్ చూసింది. తొమ్మిది దాటింది. ఉదయాన్నే లేచి స్నానం చేసి తన పేపర్లు అన్నీ తీసిపెట్టుకుంది. ఈ రోజు లిస్టులో తన కేసు కూడా వస్తుంది. తన సీనియర్ మూర్తిగారు టైమ్‌కి ఆఫీసులో ఉండకపోతే చిరాకు పడతాడు. వయసుతో పాటు చాదస్తం పెరిగింది ఆయనకు. ఒకటే నస పెడతాడు.

అతని గోల భరించలేకే తను రోజూ టైమ్‌కి కోర్టు దగ్గర ఉండడం అలవాటు చేసుకుంది. చాదస్తం ఉంటే ఉంది గాని గొప్ప అనుభవజ్ఞుడు. ఏ కేసు గురించైనా అనర్గళంగా మాట్లాడగలడు. సుప్రీం కోర్టు జడ్జిమెంట్లు అలవోకగా కోట్ చేస్తుంటాడు. ఆయన మాట్లాడితే తమకు ఎడ్యుకేషన్ అనుకునే జడ్జిలు కూడా ఉన్నారంటే అతిశయోక్తి కాదు.

'ఏమే ఎలా వెళ్తావు?'

వంటింట్లోంచి తల్లి అరుంధతి గొంతు వినిపిం



**అనుభవజ్ఞుడైన లాయర్ దగ్గర జూనియర్‌గా పని చేస్తోంది సీత. డి.ఐ.జి హోదాలో ఉన్న పోలీసు అధికారి మనోహర్ కేసును ఆమె డీల్ చేస్తోంది. ఈ రోజు మనోహర్ సీతను కిడ్నాప్ చేసి కోర్టుకు రానీయకుండా చెయ్యాలని పథకం వేశాడు. కానీ మెరుపులా బైక్‌పై ఓ యువకుడు రంగప్రవేశం చేశాడు. తర్వాత ఏమైంది? చదవండి.**

చింది.

'అదే చూస్తున్నానమ్మా' అంది సీత.

పూజ ముగించుకుని వస్తున్న ఆనందరావు కూతురు రెడీ అయి వెయిట్ చేస్తుండడం గమనించాడు. 'ఏరా నేను కారులో దింపనా?' అన్నాడు ప్రేమగా.

'వద్దులే నాన్నా, చూద్దాం తగ్గుతుందేమో' అంది సీత రిస్ట్ వాచ్ వంక చూసుకుంటూ.

భర్తకు టిఫిన్ పట్టుకుని వంటింట్లో నుంచి వచ్చిన అరుంధతి, 'మీరు తీసుకెళ్తేనే కరెక్ట్. లేదంటే ఇది వానలో తడిచిపోతుంది. తర్వాత దానికి పడిశం పట్టిందంటే నాలుగురోజులు ఆఫీసు మానేస్తుంది' అంది.

'సరే, నువ్వు త్వరగా కాఫీ తెచ్చిపెట్టు, నేనే తీసుకెళ్తా అమ్మాయిని' అన్నాడు ఆనందరావు, అరుంధతి టిఫిన్ అందించిన టిఫిన్ ప్లేట్ తీసుకుంటూ.

సీత పక్కనే సోఫాలో కూర్చుని 'ఏరా నీ టిఫిన్ అయిందా' అన్నాడు ఆనందరావు.

'అయింది నాన్నా అంది అన్యమనస్కంగా.

'ఏమయింది తల్లీ. నిన్ను ఈ వానకాక మరేదో చికాకు పెడుతున్నట్లుందే' అన్నాడు ఆనందరావు.

'ప్రజ్ఞ కేసు ఈరోజు వాయిదా ఉంది నాన్నా' అంది సీత మెల్లగా.

'ఆ దిక్కుమాలిన కేసు పట్టుకుని వేళ్ళాడుతూనే ఉంటావా? ఎన్నిసార్లు చెప్పినా నా మాట చెవికెక్కించుకోవు. వెళ్ళకపోయినా ఫరవాలేదు. ఎలాగూ వాన పడుతోందిగా. ఇంట్లోనే కూర్చో' గద్దించింది అరుంధతి.

'అబ్బ, నువ్వూరుకోవే. ప్రతిసారి గొడవ చేస్తూనే ఉంటావు. న్యాయం కోసం నిలబడే గుణం మన అమ్మాయికి ఉందని సంతోషించాల్సింది పోయి...' అంటూ వారించాడు ఆనందరావు.

'మీ కూతురి పేరు సీత. ఝాన్సీరాణి అనుకున్నారేమో. ఈవిడ పెద్ద వీర వనిత. ఈయనేమో భగత్ సింగ్. ఇంటినిండా లీడర్లే. తల్లి మనసు అర్థం చేసుకోలేరు' అంది అరుంధతి. మాట్లాడుతూనే కొంగుతో కళ్ళల్లో నీళ్ళు ఒత్తుకుంది.

తల దించుకుంది సీత. ఆనందరావు కాఫీ కప్పు ఖాళీ చేసి టీపాయ్ పైన పెట్టి, 'చూడు అరుంధతి, మన సీత పట్టుదల నీకు తెలిసిందే కదా! ఆమెకు అండగా ఉండాలి మనం. అంతేగాని మనమే ఆమెను వెనక్కి లాగితే ఎలా?' అన్నాడు భార్య దగ్గరగా వెళ్ళి ఆమె భుజంపై చెయ్యి వేసి.

'నాకు భయంగా ఉందండీ ఆ మనోహర్‌ని తలుచుకుంటుంటే. అధికార మదంతో వాడు దేనికైనా తెగిస్తాడు' అంది బేలగా.

ఒక నిట్టూర్పు విడిచి సోఫాలో నుంచి లేచింది సీత. తల్లి దగ్గరకు వెళ్ళి, 'అమ్మా ప్రజ్ఞ స్థానంలో నేనుంటే నువ్వు ఇలాగే అనుకోగలవా?' అంది.

'ఛీ, అలా అంటావేమిటే!? నీకు ఏ మాట అనాలో ఏ మాట అనకూడదో కూడా తెలీదు. నువ్వు మీ నాన్నా మీ కిష్టమైనట్లు చేసుకోండి...' అంటూ గబగబా వంటింట్లోకి వెళ్ళింది అరుంధతి.

సీత మాటకి నొచ్చుకుని కిచెన్‌లోకి వెళ్తున్న భార్య వైపు ఒకసారి బాధగా చూసాడు ఆనందరావు. పిచ్చి తల్లి, ఆమె మాత్రం ఏం చేస్తుంది. ఆమె స్థానంలో మరెవరున్నా అలానే చేస్తారు. కూతురు బాగుండాలని అనుకోవడం అత్యాశ కాదుగా!

'సరే పదమ్మా, నీకు లేటవుతుందేమో' అన్నాడు ఆనందరావు.

'మీరుండి అమ్మను చూసుకోండి నాన్నా. నేను ఆటోలో వెళ్తాలే' అంది సీత.

క్షణకాలం ఆలోచించాడు ఆనందరావు. సీత ఒక్కతే సంతానం. తన తల్లి పేరు ఆమెకు పెట్టుకున్నాడు, సీతామహాలక్ష్మి అని. ఆమెకున్న ధైర్యం, పట్టుదల తన కూతురిలో కూడా కనిపిస్తే సంతోషించాడు గాని ఏనాడు మరోవిధంగా అనుకోలేదు. కొడుకైనా, కూతురైనా తనకు సీత ఒక్కతే. ఆమెలో పిరికితనం నూరిపోసే విధంగా ఏనాడూ ప్రవర్తించలేదు అతను. అందుకే ఆమె ఒక్కతే ఆటోలో వెళ్తానన్నా తను భయపడలేదు. ఎందుకంటే భయం అంటు వ్యాధి లాంటిది ఒకరి నుంచి మరొకరికి చాలా త్వరగా పాకిపోతుంది. ఆనందరావు ఒకప్పుడు మీడియాలో మంచి పేరున్నవాడు. నిజాయితీకి పెట్టింది పేరు. నిర్భయంగా సోకాల్డ్ పెద్దలను మీడియా వీధుల్లో ఉతికి ఆరేసేవాడు తన సూటి విమర్శలతో.

అందుకే అతను నిర్ణయం తీసుకోవడానికి ఒక క్షణం సరిపోయింది.

'సరే తల్లీ, కాస్త కేర్ తీసుకో' అన్నాడు ఆనందరావు.

'ఓకే నాన్నా' అంటూ తన పేపర్లు బాగ్‌లో కుక్కుకుని గొడుగు తీసుకుని బయటకు నడిచింది సీత.

ఆమె వెళ్ళిన తర్వాత భార్యను ఊరడించే ప్రయత్నంలో పడ్డాడు ఆనందరావు.

***

కింది ఫ్లోర్‌కి మెట్ల మీదుగా వెళ్ళి అక్కడ నుంచి లిఫ్ట్‌లో కిందకు వెళ్ళింది సీత. ఏదో ఒక ఆటో దొరికితే ఇబ్బంది లేకుండా వెళ్ళిపోవచ్చని అనుకుంది. సెల్లార్‌లో రెండు గదుల ఆఫీసు ఉంది. ఆఫీసు మూసి ఉంది. లోపలనుంచి గడియ పెట్టుకున్నట్లున్నాడు జేమ్స్ అనుకుంది. ఆఫీసు బయట ప్రైవేట్ డిటెక్టివ్, జె.మధుసూధనరావు అని ఉంది. అది ఆఫీస్ కమ్ రెసిడెన్స్. అందులో జేమ్స్ ఒక్కడే ఉంటాడు. ఆ బిల్డింగ్ మొత్తం ఆయన సొంతం. అన్నీ అద్దెలకు ఇచ్చి ఆయన కింద సెల్లార్‌లో ఉంటున్నాడు. సీత అంటే చాలా అభిమానం ఆయనకి. తండ్రి కంటే పెద్దవాడయిన జేమ్స్‌కి ఆ నిక్ నేమ్ పెట్టింది సీతే. జేమ్స్ బాండ్ అంటూ మధుసూధనరావుని ఆట పట్టిస్తుంటుంది. బయట వర్షం పడుతుందని లోపల హాయిగా ముసుగు తన్ని ఉంటాడు అనుకుంది సీత.

సెల్లార్ దాటి బయటకు వెళ్తుంటే జేమ్స్ పెంచు

## నాకు పెళ్ళికాదంటున్న జేజమ్మ!



**టా**లీవుడ్ జేజమ్మకు పెళ్ళి చేసెయ్యాలని వాళ్ళ ఇంట్లో వాళ్ళు గట్టిగా డిసైడ్ అయిపోయారు. ఈ విషయంలో జేజమ్మకు కూడా రెండో ఆలోచన లేకపోయినా తన భాగస్వామికి వుండవలసిన క్వాలిటీస్ గురించి ఓ చాంతాడంత లిస్టు ఇచ్చిందట! ఆ లిస్టు చూసి నోట మాట రాకుండా అయిపోయారట జేజమ్మ ఇంట్లో వాళ్ళు! 'మీరు సంబంధం చూసి చేసినా సరే, నన్నే ప్రేమించి పెళ్ళి చేసుకోమన్నా సరే' అని ఇంట్లో వాళ్ళకి తన పెళ్ళి విషయంలో ఓ క్లారిటీ ఇచ్చిన జేజమ్మ క్వాలిటీస్ విషయంలో మాత్రం కాంప్రమైజ్ కానంటోంది. ఇన్ని అర్హతలున్న పెళ్ళికొడుకు దొరకాలంటే చాలా కష్టమనే అభిప్రాయం జేజమ్మతో సహా ఇంట్లో వారందరూ వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో నాకు పెళ్ళి అయ్యేది అనుమానస్పదమే అనేది జేజమ్మ అభిప్రాయం!

## ఆగని ప్రేమ కథ!



**స**మంత, సిద్ధార్థ్ ప్రేమకు ఫుల్‌స్టాప్ పడిందని అందరూ అనుకున్నారు. అయితే వారిద్దరూ ఇంకా రహస్యంగా ప్రేమాయణం సాగిస్తున్నారని కోలీవుడ్ వర్గాలు అంటున్నాయి. తమ ప్రేమ విషయంలో వచ్చే పుకార్లకు ఫుల్‌స్టాప్ పెట్టే ఉద్దేశ్యంతోనే ఇద్దరూ దూరంగా వున్నట్లు కనిపిస్తున్నారనీ, వాస్తవానికి ఇద్దరూ దూరం కాలేదని వారు అంటున్నారు. ఈ విషయంలో సమంత చాలా గుట్టుగా వ్యవహరిస్తోందట! ఈ గుట్టు ఎన్నాళ్ళు కొనసాగిస్తుందో చూడాలని తమిళ తంబిలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల సిద్ధూ బాగా జ్వరం పడితే డైరెక్ట్‌గా పరామర్శించ కుండా ట్విట్టర్ ద్వారా అతని క్షేమ సమాచారాలు క్షణం క్షణం తెలుసుకుందట సమంత! సిద్ధూ మీద ప్రేమ లేకపోతే అంతలా ఎందుకు ఆరాటపడు తుందని వారు ప్రశ్నిస్తున్నారు.

తున్న పూలతోట కనిపించింది. దాని చుట్టూ వైర్ బార్లతో ఫెన్సింగ్ వేసి ఉంది. గార్డెన్‌లోకి వెళ్ళడానికి గేటు కూడా అమర్చాడు. కింద ఉండే వాచ్‌మాన్ భార్య ఆ మొక్కలకు రోజూ నీళ్ళు పోస్తుంటుంది. అకాల వర్షం వల్ల ఈరోజు ఆమెకు ఆ పని లేదు అను కుంటూ కాంపౌండ్ వాల్ దాటి రోడ్డు పైకి వచ్చింది సీత.

వర్షంతో పాటు ఈదురు గాలి కూడా మొద లయింది. వాన జోరు పెరిగింది. అక్కడే నుంచోవడం కంటే కొంచెం దూరం నడిచి సెంటర్‌కి వెళ్తే ఆటోలు దొరికే ఛాన్స్ ఉంటుందని అటు నడిచింది సీత.

లెమన్ యెల్లో బాటమ్ పైన ప్యూర్ వైట్ కమీజ్ వేసుకుంది. దానిపై మాచింగ్ రంగులో అల్లిబిల్లి డిజైన్ ఉంది. లైట్ గ్రీన్ చున్నీ తలమీదుగా చుట్టు కుంది. చెప్పులు తడిచిపోతాయేమో అనుకుంటూ జాగ్రత్తగా నడిచింది. అందువలన తను బయటకు వచ్చిన తర్వాత అక్కడే ఆగి ఉన్న తెల్లటి మారుతి ఓమ్ని వాన్ తన వెనకే కదలడం ఆమె గమనించలేదు.

ఆ వాన్‌లో డ్రైవర్ కాకుండా మరో ఇద్దరు ఉన్నారు. గేటు దాటి రోడ్డు మీదకు వచ్చి అటూ ఇటూ చూసి సెంటర్ వైపు సీత నడక ప్రారంభించ గానే డ్రైవర్ బండి స్టార్ట్ చేసి ఆమె వెనక మెల్లగా పోని మ్మని చెప్పాడు మిగిలిన ఇద్దరిలో ఒకడు. 'రేయ్ లక్కీ ఎందుకురా మెల్లగా వెళ్ళాలి... స్పీడుగా వెళ్ళి దాన్ని గుద్దేస్తే శని విరగడయిపోతుంది కదరా' అన్నాడు రెండోవాడు. ఆ మాటలు తనకు వినబడనట్లు తాపీగా డ్రైవ్ చేసాడు డ్రైవర్.

'అరే అది మనకేం ఎరుకరా? సారు ఎంత చెప్తే గంతే. ఎక్కువ తక్కువ మాట్లాడితే మనలను లోపలే ఉంచుతాడు. జైలు బయట, లోకం ఎట్లుంటాదో కూడా ఎరిక లేకుండా పోతం' అన్నాడు లక్కీ.

డ్రైవర్ చిన్నగా నవ్వుకున్నాడు. 'వీడికి సారు గురించి బాగానే అర్థమయింది' అనుకున్నాడు మన సులో.

లక్కీ మాటలు విని సణుక్కున్నాడు మోటూ. 'అది చూడు బస్‌స్టాండ్‌లో నుంచుంది. ఇప్పుడు మనమేం చెయ్యాలి. దాని పక్కనుంచి వెళ్ళి బురద గిట్ట దానిపై పడేలా పోవాల్నా' అన్నాడు చిరాకుగా.

'అరే ఏమయిందిరా నీకు. ఊకే లొల్లి పెడు తున్నావ్. సప్పుడు చెయ్యకు' అన్నాడు లక్కీ. చేతిలో ఉన్న మొబైల్ నుంచి ఏదో నంబర్‌కి రింగ్ చేసి కాల్ ఆన్సర్ చేస్తున్నారా లేదా అని స్క్రీన్ వైపు చూస్తూ. ఎప్పటికో ఎత్తాడు అవతల వ్యక్తి.

'హలో'. గరగరలాడింది ఆ గొంతు.

'సారూ, బస్‌స్టాండ్‌లో నుంచుంది' అన్నాడు లక్కీ. ఏదో మాట్లాడదామని నోరు తెరిచిన మోటూ చటుక్కున నోరు నొక్కుకున్నాడు తన చేత్తో తానే!

'ఇప్పుడొక ఆటో వస్తాది చూడు. అది ఆటో ఎక్కుతాది. నువ్వు ఆటోని ఫాలో చెయ్యి' అన్నాడు ఆ వ్యక్తి.

'అట్లనే సారు' అన్నాడు లక్కీ.

'తర్వాత ఏం చేయాలో నేను చెప్తాలే' అన్నాడు అవతల వ్యక్తి కాల్ కట్ చేస్తూ.

మౌనంగా తన మొబైల్ని జేబులోకి కుక్కుకు న్నాడు లక్కీ.

'ఏంటి మాటర్' అడిగాడు మోటూ.

'ఆటో వస్తుంది వెయిట్ చెయ్యమందు' చెప్పాడు లక్కీ.

'రాకుంటే?' అడిగాడు మోటూ.

సీరియస్‌గా చూసాడు లక్కీ.

మోటూ మాట ఇంకా పూర్తి కాకుండానే ఆటో వచ్చి బస్‌స్టాండ్ దగ్గర ఆగింది. సీత ఆటోవాడితో మాట్లాడింది. తర్వాత గొడుగు మడిచి పట్టుకుని ఆటో ఎక్కింది. ఆమె ఎక్కగానే ఆటో బయల్దేరి వేగం పుంజుకుంది. ఆటో డ్రైవర్ పక్కన కూర్చున్న యువకుడు ఆటో కదులుతూ ఉండగానే ముందు నుంచి గిరుక్కున తిరిగొచ్చి సీత పక్కకి వచ్చి కూర్చున్నాడు.

హఠాత్తుగా ఆ యువకుడు రాగానే కంగారు పడింది సీత. "ఏంటిది. ఎందుకు నా పక్కకు వచ్చావు. మర్యాదగా దిగి ముందుకి వెళ్ళు' అరిచింది సీత.

'ఏందే ఊకే నకరాలు చేస్తున్నవ్. మంచిగ వాన పడుతుంటే వేడిగా ఏమైనా కావాలనిపిస్తదా లేదా?' అన్నాడు వెకిలిగా నవ్వుతూ.

'ఛీ నోర్మూయ్. ఏయ్ ఆటో ఆపుతావా లేదా?' గట్టిగా అరిచింది. ఆటోకి ఒక వైపు మాత్రమే ఎక్కడా నికి వీలుగా మరో వైపు అడ్డంగా ఒక ఇనప రాడ్ వెల్డింగ్ చేయబడి ఉంది. అటూ ఇటూ చూసింది సీత కదులుతున్న ఆటోలో నుంచి దుమికేయడానికి వీలు పడుతుందేమో అని మనసులోనే తర్కించుకుంది సీత.

ఆటో వేగం పుంజుకుంది. ఆటో వెనకగా మారుతి వాన్ ఫాలో అవుతూ ఉంది.

మారుతి వెనకగా వేగంగా ఒక బైక్ వెళ్తోంది.

వాన్‌ని ఓవర్‌టేక్ చేసి ఆ బైక్ వేగంగా వచ్చింది. ఆటోని కూడా దాటి వేగంగా ముందుకు వెళ్ళి సడ న్‌గా ఆటో ముందుకి తెచ్చి బైక్ నిలబెట్టాడు. దాన్ని రైడ్ చేస్తున్న యువకుడు. తలకు హెల్మెట్ ఉంది. బ్లూ డెనిమ్ జీన్స్ పైన వైట్ షర్ట్ వేసుకుని ఉన్నాడు. ఒక చేతికి వాచ్ మరో చేతికి కాశీతాడు కట్టుకుని ఉన్నాడు, ఆ తాడుకి ఆంజనేయస్వామి వెండి లాకెట్ వేలాడు తోంది.

హఠాత్తుగా తన ఆటో ఎదురుగా వచ్చి బైక్ ఆగే సరికి ఆటోడ్రైవర్ సడన్ బ్రేక్ వేసాడు. అంతే గాకుండా హాండిల్ కూడా పక్కకు తిప్పి బైక్‌ని గుద్దిం చకుండా తప్పుకుందామనుకున్నాడు. అదృష్టంవ శాత్తు పల్టీ కొట్టకుండా నిలబడింది ఆటో. అప్పటికి ఆటోలో నుంచి దూకడానికి ప్రయత్నిస్తున్న సీత, తనను ఆపడానికి ప్రయత్నించిన దుండగుడి ముఖాన్ని గోళ్ళతో రక్కి, ఆగిన ఆటోలో నుంచి బయ టకు దూకింది.

వెంటనే ఆమె పక్కగా వచ్చి ఆగింది బైక్. ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా బైక్ ఎక్కింది సీత. వెంటనే బైక్‌ని ముందుకు ఉరికించాడు ఆ యువ కుడు.

సడన్‌గా ఆగిన ఆటోను గుద్దుకోబోయిన మారుతి వాన్‌ని నేర్పుగా ఆపాడు డ్రైవర్. బైక్ ముందుకి ఉరకడం గమనించి ఆ బైక్‌ని ఛేజ్ చేయడం మొదలెట్టాడు. వెంటనే జరిగింది సారుకి ఫోన్ చేసి చెప్పాడు లక్కీ.

'వాడెవడు పానకంలో పుడకలా! ఆ బైక్‌ని గుద్దిం చెయ్యండి కావల్సివస్తే! అది ఈ రోజు కోర్టుకి వెళ్ళ కూడదు, అంతే' అన్నాడు అవతల వ్యక్తి ఆవేశంగా!'

అప్పటివరకు ఎలుకతో చెలగాటం ఆడుతున్న పిల్లికి ఎదురుదెబ్బ తగిలినట్లయేసరికి, ఎక్కడలేని ఫ్రస్ట్రేషన్ వచ్చింది ఫోన్‌లో ఆదేశాలు ఇస్తున్న వ్యక్తికి.

బైక్ ముందుకి వేగంగా పోతుంటే అతని మీద పడకుండా ఉండడానికి ప్రయత్నిస్తూ, ఇద్దరికి మధ్యలో తన హ్యాండ్ బాగ్ పెట్టింది. కేసే పేపర్లు తడిచిపోకుండా వాటిని ముందే హాండ్ బాగ్‌లో పెట్టడం మంచిదైంది అనుకుంది. సరిగ్గా సమయా నికి తనను ప్రమాదంలో కాపాడిన అతడికి థాంక్స్ చెప్పింది గట్టిగా.' ఇట్సాల్ రైట్. జాగ్రత్తగా

కూర్చోండి. స్పీడు పెంచాలి' అంటూ బైక్ వేగాన్ని మరింత పెంచి మైన్ రోడ్డులు వదిలి గల్లీల్లోనికి పోని చ్చాడు బైక్‌ని.

తనమీద దాడి చేయిస్తున్నదేవరో అర్థం అయ్యింది సీతకు. ఏదో విధంగా తనను ఇరకాటంలో పెట్టడమే అతని ముఖ్యోద్దేశం. అంతకు ముందుసారి వాయిదాలో న్యాయమూర్తికి తాను చెప్పింది గుర్తుకి వచ్చింది ఆమెకు.

'ఈ కేసుని ఎన్నో ఏళ్ళుగా సాగేలా చేయడానికి ప్రతివాది తన అధికారం, తెలివితేటలు వాడు తున్నాడు మిస్టర్ జస్టిస్. నేరు నిరూపణ అయ్యేలోపు ఎంత జాప్యం చేయాలో అంతా చేస్తే ఈ విషయాన్నే అంతా మరచిపోతారు అనుకుంటున్నాడు. చూడండి ఈరోజు కూడా ఆలస్యంగా వచ్చి కావాలని వాయిదా కోరుతున్నాడు' అంది తను బాధ, నిస్సహాయతలతో గుండెలు మండుతుంటే.

'పబ్లిక్ లైఫ్‌లో ఉండే ప్రముఖులను కేసుల్లోకి లాగితే చీప్ పబ్లిసిటీ వస్తుందని ఈ జూనియర్ లాయ రొకి కెరీర్‌లో చాలా ముందే తెలియడం వల్ల వచ్చిన సమస్య ఇది మిలార్డ్. నా క్లయింట్ ఎన్నో బాధ్యత లను నిర్వహించే ప్రభుత్వోద్యోగి. అవి ప్రజాసమస్య లతో ముడిపడి ఉన్నాయనే కనీస ఇంగితం లేకుండా నా క్లయింట్‌పై లేనిపోని నిందలు వేస్తోంది' అని ఘాటుగా వాదించింది కామిని, క్రిమినల్ లాయర్. ఆమె బాగా పేరున్న లాయర్ మాత్రమే కాదు. ఆ కేసులోని ప్రతివాది మనోహర్ భార్య కూడా.

ఆ రోజు మనోహర్ కోర్టు బయట తనను చూసి వెకిలిగా నవ్వడం, తన రేబాన్ కళ్ళద్దాలలో నుంచి కన్ను కొట్టి 'నెక్స్ట్ టైమ్ నువ్వు కోర్టుకి సమయానికి రా. నేను నీ కంటే ముందు వస్తాను' అనడం గుర్తుకి వచ్చాయి సీతకి.

దాని అర్థం ఏమిటో ఇప్పుడు తనకు తెలుస్తోంది. ఒక వేళ తను ఆలస్యంగా వెళ్తే వాయిదాకి కారణం అని అతన్ని నిందించడానికి కుదరదు. పోనీ అతని వల్లే తనకు ఆలస్యం అయిందంటే కల్పించి చెప్తున్నా నని వాదిస్తుంది కామిని. ఈ పరిస్థితి నుంచి బయట పడాలంటే వేళకు కోర్టుకి వెళ్ళడం మినహా తనకు మరో మార్గం లేదు.

'నేను కోర్టుకి వెళ్ళాలి. దయచేసి అక్కడకు తీసు కెళ్తారా?' రిక్వెస్ట్ చేసింది బైక్ వీరుడిని.

'అలాగే' అంటూ కోర్టు డైరక్షన్‌లో బైకు పోనివ్వ సాగాడు ఆ యువకుడు.

కాని అతను ఊహించని విధంగా మారుతి వాన్



## పిచ్చి



ఓ పిచ్చివాడు, ఆసుపత్రి గది గోడకి చెవి ఆనించి రోజంతా వింటూ ఉండడాన్ని డాక్టర్ గమనిం చాడు. ఏం వింటున్నాడతను? తెలు సుకోవాలనుకున్నాడు. ఒకరోజు గది గోడకి చెవి ఆనించి వినసాగాడు డాక్టర్. ఏదీ వినరాలేదు.

"ఏదీ వినిపించడం లేదే" అన్నాడు డాక్టర్, పిచ్చివాడితో.

"అదే చిత్రం, ఏడాదిగా చెవి ఆనించి వింటు న్నాను, ఏదీ వినిపించడం లేదు." అన్నాడు పిచ్చి వాడు.


పక్క వీధిలోనుంచి వాళ్ళు వెళ్తున్న దారిలోకి వచ్చి బైకుకి అడ్డంగా నిలిచింది. సడన్‌గా వాన్ అడ్డు వచ్చే సరికి బైక్ కంట్రోల్ అవ్వలేదు. ఫ్రంట్ బ్రేక్ వేసేసరికి బైక్ స్కిడ్ అయింది. బైక్ పైన ఉన్న ఇద్దరూ పల్టీ కొట్టి కిందపడ్డారు.

లక్కీ, మోటూలు ఇద్దరూ మారుతి వాన్ తలు పులు తెరుచుకుని బయటకు దుమికారు. కిందపడి లేవబోతున్న బైక్ వీరుడిని కాలితో తన్నాడు మోటూ. సీత చేయి పట్టుకుని ఆమెను తన వైపుకి గుంజాడు లక్కీ.

బైక్ వీరుడు తనను తన్న బోతున్న మోటూని కాలు పట్టుకుని విసురుగా తన వైపుకి లాక్కున్నాడు. అన్ బాలన్స్ అయి ఘోరంగా దెబ్బతిన్నాడు మోటూ. తగలరాని చోట తగిలిన దెబ్బకు ఉండలు చుట్టుకు పోతూ, 'మర్ గయారే' అంటూ కేక పెట్టి కిందపడ్డాడు.

మోటూని కిందకు లాగే ఊపులోనే పైకి లేచిన ఆ యువకుడు లక్కీని చాచి పెట్టి చెంపపైన కొట్టాడు. ఆ దెబ్బకు లక్కీ కళ్ళ ముందు నక్షత్రాలు రంగురంగుల్లో కనిపిస్తుంటే సీతను పట్టుకున్న చేయి దానంతట అదే కిందకు జారిపోయింది.

అంత చురుకుగా కదిలిన బైక్ వీరుడిని ఆశ్చ ర్యంగా చూసింది సీత. అక్కడ జరిగిన గొడవ చూడ డానికి చేరిన పౌరులను చూసి కొంచెం ధైర్యం తెచ్చు కుంది. కింద పడిన గొడుగుని, హాండ్ బాగ్‌ని పట్టు కుని బట్టలు దులుపుకుంది. కింద పడిన బైక్‌ని ఎత్తి స్టార్ట్ చేసాడు బైక్ వీరుడు.



తాపీగా వెళ్ళి బైక్ పైన కూర్చుంది సీత. అతని పక్కన కూర్చుంటే ఆమెకి కలిగిన ధైర్యం అంతా ఇంతా కాదు. ఇలాంటి వాడు తన తోడుంటే ఆ మనోహర్‌ని ఒక ఆట ఆడించేదాన్ని అనుకుంది సీత.

'వెళ్దామా' అడిగాడు బైక్ వీరుడు.

'నేను రెడీ' అంది సీత. ఈ సారి అతనికి తనకు మధ్య బాగ్ పెట్టాలనిపించలేదు ఆమెకి.

వర్షం తగ్గిపోయి జనాలు బయటకు రావడం మొదలు పెట్టారు. ఆటోలు, స్కూటర్లు కూడా బాగానే తిరుగుతున్నాయి రోడ్డుమీద. కోర్టు దగ్గరవు తోంది. సీత మనసులో 'హమ్మయ్య, వచ్చేసాను. మనోహర్ నన్ను ఆపలేకపోయాడు' అని ధీమాగా అనుకుంది. బైక్ రోడ్డు క్రాస్ చేసి కోర్టుదగ్గరకు వెళ్తుంటే రక్షక్ వాహనం సైరన్ కొట్టుకుంటూ వచ్చింది. బైకుని రోడ్డు పక్కకు ఆపమని సైగ చేసాడు కానిస్టేబుల్.

బైకు వీరుడు తన బైకుని రోడ్డు పక్కకు తీయ బోయాడు.

'వద్దు, వద్దు ఆపకు' అంది సీత రక్షక్ వెహికల్ చూసి.

'ఎందుకు భయపడడం? మనమేం తప్పు చేసాం? జరిగింది చెప్పి వెళ్దాం' అంటూ ఆమె మాట వినిపించుకోకుండా బైక్ ఆపాడు బైకు వీరుడు.

బైకు ఆగీ ఆగకుండానే కిందకు దుమికి 'థాంక్స్' అంటూ ఒక్క పరుగున రోడ్డు క్రాస్ చేసి కోర్టు ఆవర ణలోకి వెళ్ళిపోయింది సీత, వెనక్కి కూడా చూడ కుండా!

'ఏయ్, ఏయ్' అంటూ ఆపడానికి ప్రయత్నిం చాడు బైకువీరుడు. వర్షం వస్తోందని, అనవసరంగా తడవడం ఎందుకని, బస్‌స్టాండ్ దగ్గర బైకు ఆపుకుని కూర్చున్న తను ఈ అమ్మాయి ఆటో ఎక్కడం, ఆటోలో డ్రైవర్ పక్కన కూర్చున్న వ్యక్తి ఆటో కదు లుతూ ఉండగానే ఆటో వెనక్కి వెళ్ళడం, మారుతి వాన్ వెంట పడడం గమనించి, పాపం అమ్మాయి ఆపదలో ఉందేమో రక్షిద్దామనుకున్నాడు.

కానీ ఈ అమ్మాయి పోలీసులు రాగానే తనను వారి ముందు నుంచోపెట్టి చల్లగా జారుకుంది. ఇప్పుడు వీళ్ళు అడిగే ప్రశ్నలకు జవాబు చెప్పి జాగ్ర త్తగా బయటపడడం ఎలా? అనుకున్నాడు రామ్ (అదే మన బైకు వీరుడు).

కోర్టు ఆవరణలోనికి వెళ్ళాక వెనక్కి తిరిగి చూసింది సీత. బైకు వీరుడు పోలీసులతో మాట్లాడు తుంటే, అయ్యో పాపం అతనికి సపోర్ట్ ఇవ్వలేక పోయాను అనుకుంది బాధగా. కనీసం పేరైనా తెలు సుకోలేదు. మళ్ళీ కలుస్తాడో లేదో అనుకుంది.

కోర్టుకి వెళ్ళడం ఆలస్యం అవుతుండటం మాత్రమే ఆమె అక్కడ ఆగకుండా వెళ్ళడానికి కారణం కాదు. పోలీసులంటే ఆమెకున్న అను మానం, దాని వెనక ఉన్న విషాదభరితమైన గతం అసలు కారణం.

మనోహర్ కోర్టు ఆవరణలో కనిపించాడు కళ్ళకు రేబాన్ కళ్ళద్దాలతో, పెదవులపై వంకర నవ్వుతో.

అతని పక్కన యూనిఫారంలో ఉన్న ఇద్దరు పోలీసులు ఉన్నారు.

'ఛీ' అనుకుంది ముఖం పక్కకు తిప్పుకుంటూ. పోలీసులపై ఆమెకు సదభిప్రాయం లేకపోవడానికి నిలువెత్తు సాక్ష్యం మనోహర్. అతను ఆమెకు బద్ధ శత్రువు మాత్రమే కాదు, డిఐజి హోదాలో ఉన్న పోలీస్ అధికారి!

(ఇంకా వుంది)



# అందాల ఓ చిలుకా...

2

- గొర్లి శ్రీనివాసరావు

యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

## ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల

కంప్యూటర్ ముందు కూర్చుని మానిటర్ స్క్రీన్ వైపు ఆందోళనగా, ఆశగా చూస్తున్నాడు శ్యామ్‌సుందర్.

'ఎందుకండీ అంత టెన్షన్? కాస్త రిలాక్స్‌గా ఉండొచ్చు కదా?' అంది వసంత. ఆమె పక్కన వాళ్ళ ఒక్కగానొక్క కూతురు రాధ ఉంది. ఆమె సన్నగా ఉంది. చూడగానే బ్రిలియంట్ అమ్మాయి అన్నట్లు కనిపిస్తుంది. చేతిలో ఉన్న న్యూస్‌పేపర్ చదువుతూ ఏమీ పట్టనట్లు కూర్చుంది.

'నీకు నీ కూతురుకి టెన్షన్ ఉండకపోతే నాకైనా ఉండొద్దా? నోరు తెరుచుకుని చకోరంలా ఎంత సేపు చూసినా ఒక్క చుక్క కూడా ఉపయోగం లేదు' నిట్టూరుస్తూ అన్నాడు, శ్యామ్‌సుందర్.



## జరిగిన కథ

సీనియర్ అడ్వకేట్ మూర్తి దగ్గర జూనియర్‌గా పనిచేస్తోంది సీత. డి ఐ జీ ర్యాంకు పోలీసు అధికారి మనోహర్ కేసును డీల్ చేస్తోంది సీత. ఆ రోజు ఎలాగైనా సీతను కోర్టుకు రానీయకూడదని ఆమెను కిడ్నాప్‌చేసేందుకు ప్లాన్ చేశాడు. ఇంతలో ఒక బైక్ వీరుడు మెరుపులా దూసుకువచ్చి ఆమెను ఆటోలో, తర్వాత వ్యాన్‌లో తీసుకుపోనీయకుండా అడ్డుపడి ఆమెను కోర్టుకు పంపించాడు. ఇదంతా మనోహర్ పనే అని సీత గ్రహించింది. తర్వాత...

ఎమ్‌సెట్ రిజల్ట్ గురించి ఎదురుచూస్తున్నాడు శ్యామ్‌సుందర్. ఆ రోజు ఉదయం పదకొండు గంటల నుంచీ వెబ్ సైట్లలో ఎమ్‌సెట్ ఫలితాలను పెడతారు అని తెలిసినప్పటి నుంచి కాలు నిలవలేదు అతనికి. చిన్నప్పటి నుంచి రాధ చదువులో ఫస్ట్. శ్యామ్ సుందర్ స్కూల్ మాస్టర్ కావడం వల్ల చిన్నప్పటి నుంచి రాధ చదువుపై ఎక్కువ శ్రద్ధ పెట్టేవాడు. వసంత కూడా తన కలలన్నీ రాధపైనే పెట్టుకుని అనుక్షణం ఆమె చదువు సంధ్యల గురించి ఎక్కువ పట్టించుకునేది.

రాధను మెడిసిన్ చదివించాలని తల్లిదండ్రులు ఇద్దరికీ ఉంది. చిత్రంగా రాధ కూడా చిన్నప్పటి నుంచి డాక్టర్ అవ్వాలనే కోరికను ఏదో విధంగా వ్యక్తపరుస్తూనే ఉండేది. ఆమె ఆటపాటలు డాక్టర్ - నర్స్ వృత్తుల చుట్టూ తిరిగేవి. ఉత్తుత్తి ఇంజక్షన్లను తెచ్చి తల్లికి చేసేది. తండ్రి గుండెకు చెవి ఆనించి చప్పుడు వినేది.

ఆమె డాక్టర్ అయ్యే క్షణం కోసం ఆ ఇంట్లో వాళ్ళే కాదు ఆవీధంతా కూడా ఎదురుచూస్తోంది అంటే అతిశయోక్తి కాదు!

కంప్యూటర్ స్క్రీన్ పైన తనకు కావలసిన సమాచారం ఎప్పుడు దొరుకుతుందా అని ఆశతో చూస్తూనే ఉన్నాడు శ్యామ్‌సుందర్.

'అక్కా గుడ్ న్యూస్' అంటూ అప్పుడే లోపలికి వచ్చాడు రామ్.

'ఒరే రామ్ ఎప్పుడొచ్చావురా నువ్వు?' అంది వసంత చాన్నాళ్ళ తర్వాత చూస్తున్న తమ్ముడిపై ప్రేమాభిమానాలు కళ్ళల్లో మెరుస్తుండగా.

'ఉదయాన్నే అక్కా. పొద్దున్నే ఓ కేసులో ఇరుక్కున్నాను. పోలీసులు వేధించి, నన్ను వేయించుకుని తిన్నారు. వాళ్ళకు నమ్మకం కలిగి నన్ను వదిలేసరికి ఈ టైమ్ అయింది' అన్నాడు రామ్.

'నువ్వుండవే ఒకటే నస. తమ్ముడు కనబడితే మొగుడు కూతురు గుర్తుండవు దీనికి. ఒక పక్కన వాడేదో గుడ్ న్యూస్ అన్నాడు, అది తెలుసుకోవా?' అన్నాడు శ్యామ్‌సుందర్ స్క్రీన్ పై నుంచి ముఖం తిప్పకుండానే.

'అవున్రా అడగడం మరచిపోయాను. ఏంట్రా ఆ గుడ్ న్యూస్?' వసంత.

'బావ అడిగితే చెప్తా. కనీసం రాధ అడిగినా చెప్తా' అన్నాడు రామ్,

'రాధ ఏమీ పట్టించుకోదులేరా. దాని రిజల్ట్ వచ్చాయి.. ఇంకా ఆ రాంక్ ఎంత అనేది ఆ కంప్యూటర్‌లో నుంచి బయటకు రాలేదు. అది వచ్చేవరకు వాళ్ళ నాన్న కంప్యూటర్‌లో నుంచి తల బయటకు తీయరు. నువ్వు నాకు చెప్పు ముందు' అంది వసంత.

'నేను గుడ్ న్యూస్ అని చెప్పింది నా గురించి కాదు..' అన్నాడు రామ్.

చటుక్కున పేపర్‌లో నుంచి తల అతని వైపు తిప్పింది రాధ. చురుకైన ఆమె చూపులు రామ్ ఏం చెప్పబోతున్నాడో అని ఆత్రంగా చూసాయి.

'రామ్, రిజల్ట్ ఏమైనా తెలిసిందా? త్వరగా చెప్పు' అన్నాడు శ్యామ్‌సుందర్, కంప్యూటర్ దగ్గర నుంచి లేస్తూ.

'చెప్పాడుగా, గుడ్ న్యూస్ అని. ఏదో మంచి రాంకే వచ్చి ఉంటుంది' అంది వసంత కాస్త తేలికగా నిట్టూరుస్తూ.

'ఊ బాగానే పట్టేసారే అసలు విషయాన్ని' అంటూ వాళ్ళను ఊరించాడు రామ్.

రాధ చేతిలోని పేపర్ పక్కన పడేసి రామ్ ఏం చెప్తాడా అని టెన్షన్‌గా చూసింది.

'మమ్మల్ని పొగడటం సరే గాని అసలు విషయం చెప్పరా నాయనా, ఈ టెన్షన్ తట్టుకోలేకపోతున్నా' అన్నాడు శ్యామ్‌సుందర్.

'చెప్తా గాని, ముందు నాకు ఏమిస్తావో చెప్పు బావా' అన్నాడు రామ్ శ్యామ్‌సుందర్‌తో.

'చెప్పరా నాయనా చంపక. గంట నుంచి కంప్యూటర్ ముందు కూర్చుని కళ్ళు కాయలు కాసాయి' అన్నాడు శ్యామ్‌సుందర్.



లోపలికి వెళ్ళి స్వీట్ బాక్స్ తెచ్చింది వసంత. 'ఒరే త్వరగా చెప్పరా మీ బావకు ఆత్రం ఎక్కువ' అంది.

'టెన్త్ రాంక్ బావా' అన్నాడు జేబులోని కంప్యూటర్ ప్రింటవుట్ తీసి శ్యామ్‌సుందర్‌కి ఇస్తూ. రాధ వైపు తిరిగి 'కంగ్రాట్స్ రాధా' అన్నాడు.

'థాంక్స్ మావయ్యా' అని రామ్‌కి షేక్ హాండిచ్చి తల్లిని కావలించుకుంది రాధ.

శ్యామ్‌సుందర్ కళ్ళు తుడుచుకుంటూ, 'చూసావా', అది నా కూతురు' అన్నాడు.

'ఏమీ కాదు అది నా కూతురు. మీ కూతురయితే మీలాగే టెన్షన్ పడుతూ ఉండేది' అంది వసంత, కూతురికి, రామ్‌కి స్వీట్స్ పెడుతూ.

'రాధకి కూడా టెన్షనే అక్కా. మన ముందు ఆ టెన్షన్ దాచుకోవడానికి పేపర్ పట్టుకొని ఫోజు కొడుతుంది అంతే' అన్నాడు రామ్.

'ఏం కాదు. అయినా నీకెలా తెలుసు' అంది రాధ కొంచెం కోపం నటిస్తూ.

'ఏమనుకున్నావే, మావయ్య సైకాలజీలో పిజి చేసాడు తెలుసా' అంది వసంత.

'అంతేకాదు కాబోయే డిటెక్టివ్ కూడా' అన్నాడు శ్యామ్‌సుందర్ స్వీట్ కోసం చేయి చాస్తూ.

చిన్న ముక్క తుంపి అతని చేతిలో పెట్టింది వసంత. దాని వైపు ఆమె వైపు మార్చి మార్చి చూసాడు శ్యామ్‌సుందర్.

'చాల్లెండి. మీకసలే షుగర్' అంది వసంత.

'చూస్తుండవే, నా కూతురు డాక్టరయి షుగర్ వ్యాధి పూర్తిగా నయమయ్యేలా మంచి మందు కనిపెడుతుంది, అప్పుడు నీకు ఒక్క ముక్క పెట్టకుండా అన్నీ నేనే తింటాను' అన్నాడు శ్యామ్‌సుందర్ ఆ చిన్న ముక్క నోట్లో జాగ్రత్తగా వేసుకుంటూ.

***

ఇంతలో మీడియా వాళ్ళకు కూడా ఎమ్‌సెట్ రాంక్ విషయం తెలిసిపోయింది. వాళ్ళు వచ్చి రాధతో మాట్లాడారు. తన విజయానికి తల్లితండ్రుల ప్రోత్సాహం కారణం అంది రాధ. ఆనందంతో తబ్బిబ్బు అయ్యారు శ్యామ్‌సుందర్, వసంతలు. మీడియా సందడి నుండి తగ్గి జనాలు బయటకు వెళ్ళిపోయాక, 'నా చిట్టి తల్లికి దిష్టి తగిలి ఉంటుంది' అంటూ మెటికలు విరిచింది వసంత.

'సరేలే, మీ తమ్ముడికి భోజనం పెట్టవా?' అన్నాడు శ్యామ్‌సుందర్.

'రెండు నిముషాలు. మీరు మాట్లాడుకుంటూ ఉండండి, నేను వంట రెడీ చేసి పిలుస్తాను' అని వంట గదిలోకి వెళ్ళింది వసంత.

'ఏంటి రామ్. చదువు అయిపోయింది కదా, ఏం చేయాలనుకుంటున్నావు' అన్నాడు శ్యామ్‌సుందర్.

'ఉద్యోగం అంటూ ఏదో ఒకటి చేసి ఫిక్స్‌డ్ అవర్స్ కష్టపడి, నెలాఖరుకి వాడిచ్చే జీతం తీసుకుని ఆ బడ్జెట్‌లో బ్రతకడం నా వల్ల కాదు బావా' అన్నాడు రామ్.

'అంటే ఏదైనా స్వంతంగా పెట్టే ఆలోచన ఉందా' అన్నాడు శ్యామ్‌సుందర్.

'నీకు తెలుసు కదా బావా, డిటెక్టివ్ ఏజన్సీ ఒకటి పెట్టాలని ఉంది నాకు. కానీ స్వంతంగా పెట్టే ముందు ఆ వృత్తిలోని లోటు పాట్లు తెలుసుకోవడానికి ఎవరి దగ్గరైనా అప్రెంటిస్‌గా చేయాలని ఉంది' అన్నాడు రామ్.

'మన బంధువుల్లో ఒకాయన ఉన్నాడు ఈ ఊర్లోనే. ఆయన పేరు మధుసూధనరావు. ఆయన ఒక ప్రైవేట్ డిటెక్టివ్ ఏజన్సీ నడుపుతున్నాడు. కావాలంటే అతని దగ్గర చేరొచ్చు. నేను ఫోన్ చేసి మాట్లాడుతాను నీకిష్టమైతే' అన్నాడు శ్యామ్‌సుందర్.

'మాట్లాడు బావా. ఆయన పేరు నేను కూడా విన్నాను. నువ్వు చెప్తే నాకు ఒక అవకాశం ఇవ్వొచ్చు ఆయన' అన్నాడు రామ్ సంతోషంగా.

'ఇంకా ఏంటి విశేషాలు? సినిమాలు ఏం చూసావు?' అంటూ కబుర్లలోకి దిగాడు శ్యామ్ సుందర్.

ఈలోగా వసంత వచ్చి భోజనాలకు లేవమంది. అంతా సరదాగా కబుర్లు చెప్పుకుంటూ భోజనం చేసారు.

'ఎన్నాళ్ళకి ఇంటి భోజనం తిన్నానో. మా అక్క చేతి వంట అమృతం' అన్నాడు శ్యామ్‌సుందర్.

'అవున్రా నాయనా, అందుకే తిని తిని ఈ మాయదారి షుగర్ వ్యాధి వచ్చింది నాకు' అన్నాడు శ్యామ్ సుందర్ కాస్త వెటకారంగా.

'మీరు మరీను, మా తమ్ముడు నన్ను పొగిడితే అసూయ మీకు' అంది వసంత.

భోజనాలు చేసి కాసేపు విశ్రమించాక 'ఇక బయల్దేరుతాను బావా' అన్నాడు రామ్.

'అప్పుడేనా.. నాలుగు రోజులు ఉండరా..' అంది వసంత.

'లేదులే అక్కా నాకు కొన్ని పనులున్నాయి. మా ఫ్రెండ్ గదిలో ఉంటున్నా. మళ్ళీ వస్తాగా' అన్నాడు రామ్.

'సరే వెళ్ళనియ్, వాడికి ఏదో ముఖ్యమైన పనే ఉండుంటుంది. ఎవరికైనా పార్కులో కలుసుకోమని అప్పాయింట్‌మెంట్ ఇచ్చాడేమో' అన్నాడు శ్యామ్ సుందర్.

'బావా, పరువు తీసేస్తున్నావు' అన్నాడు రామ్ నవ్వుతూ.

గట్టిగా నవ్వాడు శ్యామ్‌సుందర్. 'అవునా.. సరేలే అవన్నీ నాకెందుకులేగాని, ఈ లెటర్ తీసుకెళ్ళు. నేను మధుసూధనరావుతో మాట్లాడాను నిన్ను రమ్మన్నాడు' అన్నాడు శ్యామ్‌సుందర్.

అతనిచ్చిన లెటర్ చూసి పైనున్న అడ్రస్ చదువుకుని, 'ఓకె బావా. రాధా ఆల్ ద బెస్ట్, వస్తా అక్కా' అంటూ అందరికీ వీడ్కోలు చెప్పి తన బైక్‌మీద బయల్దేరాడు రామ్.

***

కోర్టు నుంచి సీత ఇంటికి వచ్చేసరికి సాయంత్రం అయింది. కోర్టులో మనోహర్ వెకిలి చేష్టలకు అతని భార్య కామిని చేసే 'అతి' వాదాలకు విసిగిపోయి, అలసిపోయి ఇల్లు చేరుకుంది సీత. ఆమె నడుస్తూ ఇంటి ఆవరణ లోనికి వస్తుంటే పనిమనిషి ముత్యాలు కనబడి 'అమ్మా! బాబు గారు మిమ్మల్నోసారి రమ్మన్నారు' అంది.

ముత్యాలు ఆ అపార్ట్‌మెంట్లలో ఓ నాలుగు ఇళ్ళల్లో పని చేస్తూ ఉంటుంది. కాని ఆమె బాబు గారు అని పిలిచేది మాత్రం జేమ్స్‌నే అని సీతకు తెలుసు.

**రామ్‌కు సాహసాలపైనే మక్కువ. డిటెక్టివ్ మధుసూదనరావు దగ్గర అసిస్టెంట్‌గా జేరేందుకు రికమెండేషన్‌తో వెళ్ళాడు. అక్కడ సీతని చూసి ఆశ్చర్యపోయాడు. పోలీసు అధికారి మనోహర్ వేధింపుల కారణంగా పదేళ్ళక్రితం చనిపోయిన టెన్నిస్ క్రీడాకారిణి ప్రజ్ఞ కేసులో సాక్ష్యాలు సంపాదించే పనిని రామ్‌కు తొలి అసైన్‌మెంట్‌గా అప్పగించాడు మధుసూదనరావు.**

## మొదలైన 'ప్రేమకథ'



శింబు, నయనల ప్రేమ వ్యవహారాన్ని సినీ ప్రేక్షకులు ఎప్పుడో మరిచిపోయారు. కానీ ఈ విషయాన్నీ ఇద్దరూ మరిచిపోలేదు. అందుకే తెగిపోయిన బంధాన్ని తిరిగి కొనసాగించాలని డిసైడ్ అయ్యారన్న వార్తలు కోలీవుడ్‌లో గుప్పుమంటున్నాయి. మొన్నటి దాకా శింబు పేరు వినబడితే కస్సుమనే నయన ఇప్పుడు ఏకంగా శింబుతో ఓ సినిమా చేస్తోంది. ఆ సినిమా షూటింగ్ సమయంలో ఇద్దరూ క్లోజ్ అయ్యారని సమాచారం! హన్సికను వదిలించుకున్న తరువాత శింబు కొన్ని రోజుల పాటు ఒంటరిగానే వున్నాడనీ, ఇప్పుడు నయనకు దగ్గరయ్యాడని తమిళ తంబిలు అంటున్నారు. శింబు నిజస్వరూపం తెలిసిన తరువాత కూడా నయన అతగాడికిఎలా దగ్గరయ్యిందని ఆమె అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారట!

తనను రమ్మంటున్నాడంటే కేసు విషయం మాట్లాడడానికే అనుకుంది. తనకు మానసికంగా అలసట తెప్పించే ఆ కేసు గురించి ఎవరితో మాట్లాడటం ఆమెకు అంతగా రుచించకపోయినా జేమ్స్‌తో మాట్లాడటం వల్ల తన మనసులో పేరుకుపోయిన అసహనం, నిరుత్సాహం పోతాయని ఆమెకు తెలుసు. ఇన్నాళ్ళుగా తను ఈ కేసుని ఓపికగా పట్టుకుని వేళ్ళాడటానికి ముఖ్యకారణాలలో జేమ్స్ ఒకడు. తనకు ఉత్సాహం కలిగేలా మాట్లాడి తనలో ధైర్యాన్ని నింపుతాడు జేమ్స్. అందుకే లిఫ్ట్ ఎక్కి ఇంటికి చేరుకుని విశ్రమించే ఆలోచనకు తాత్కాలికంగా శలవిచ్చి జేమ్స్ ఆఫీసు వైపు నడిచింది సీత.

అంతలో ముత్యాలు దగ్గరకు పరిగెత్తుకుని వచ్చి ఆమె కొంగు పట్టుకుని తిరుగుతూ కనిపించాడు ఆమె మూడేళ్ళ కొడుకు. వెంటనే ఆగి వాడిని దగ్గరకు పిలిచింది సీత. 'ఏరా శివా, మీ అమ్మను ఎవరూ ఎత్తుకెళ్ళకుండా కాపలా కాస్తున్నావా' అంటూ తన దగ్గరకు వచ్చిన ఆ పసివాణ్ణి ముద్దు చేసింది. వాడు నడుము కిందకు జారుతున్న చిన్న లాగూని పైకి లాక్కుని మరో చేయి చాస్తూ 'చాక్లెట్' అన్నాడు.

'ఊరుకోరా యెదవా, ఎప్పుడూ చాక్లెట్లు ఇవ్వడానికి అమ్మాయిగారు ఏమైనా సూపర్ మార్కెట్ నుంచొత్తన్నారేటి' అంది ముత్యాలు.

'నీ కొడుకుని స్కూల్లో వేసావా, లేదా?' అంది సీత ముత్యాలి కొడుకు తల నిమురుతూ 'ఇంకా నేదమ్మా' అంది ముత్యాలు.

'బాగ్‌లో నుంచి చాక్లెట్ తీసి ఆ పిల్లవాడికి ఇచ్చింది సీత. వాడు ఆ చాక్లెట్ అందుకుని తల్లి కొంగు వదిలి ఆడుకోవడానికి ఆవరణలోకి పరిగెత్తాడు.

'జాగ్రత్తగా ఆడుకో! బయటకు వెళ్ళకు. బళ్ళు తిరుగుతుంటాయ్!' అని అరిచి చెప్పింది ముత్యాలు.

'ఏటోనమ్మా మీకు మా శివగాడంటే బలే యిది. ఆడికి కూడా మిమ్మల్ని సూత్తే ఎంత ఇదో సెప్పలేను' అంది ముత్యాలు తబ్బిబ్బుపడుతూ.

'సర్లే పని చూసుకో, మళ్ళీ నీకు లేటౌతుంది' అంటూ జేమ్స్ ఆఫీసులోకి వెళ్ళింది సీత.

లోపల తన టేబుల్ దగ్గర కూర్చుని తన ఎదురుగా పేపర్ కటింగులు పెట్టుకుని తదేకంగా చూస్తే ఏదో ఆలోచనలో మునిగి ఉన్నాడు జేమ్స్.

'హాయ్ జేమ్స్‌బాండ్' అంది సీత తెచ్చి పెట్టుకున్న ఉత్సాహంతో.

'ప్రజ్ఞ కేసు ఏమయింది' సూటిగా విషయంలోకి వచ్చాడు జేమ్స్. మనసులో దుఃఖం బయటకు రాకుండా పై పై మేకప్ చేస్తే ఉపయోగం ఉండదు. లోపల దుఃఖాన్ని ముందు బయటకు పంపిస్తే మనసు ప్రశాంతంగా ఉంటుంది అని అతని నమ్మకం. అందుకే సీతను పిలిచి ఆమెతో మాట్లాడాలనుకున్నాడు.




'వాయిదా పడింది, జేమ్స్' అంది సీత నిరుత్సాహంగా. 'మనోహర్ ఆ కేసుని ఎటూ తేలనీకుండా సంవత్సరాల తరబడి సాగదీస్తున్నాడు' అంది.

'కేసులు ఆలస్యం కావడం మన దేశంలో మామూలే కదా' ఆమెను ఊరడించడానికి ప్రయత్నించాడు జేమ్స్.

'కాని ఈ పదేళ్లలో మనోహర్ వలన ఎన్ని రకాలుగా ఇబ్బందులు పడ్డామో తెలుసా జేమ్స్. పిల్లి-ఎలుక ఆటలా కొనసాగిస్తున్నాడు. ఎటూ తేలనీయడు, చీకటి పడుతుంటే రాక్షసుల బలం పెరిగినట్లు, ఏళ్ళు గడుస్తుంటే అంచెలంచెలుగా ప్రమోషన్లు కొట్టి అధికార బలం పుంజుకుంటున్నాడు. దానితో వాడిని ఎదుర్కోవడం కష్టంగా ఉంది' మనసులోని బాధను వ్యక్తపరిచింది.

'బాధ పడకు సీతా! నువ్వు ఎంచుకున్న పద్ధతి నేరము-శిక్ష. ఆ రెంటికి నడుమ సాక్ష్యం ఒకటి ఉండాలి. నీ దగ్గర అది బలహీనంగా ఉంది. ఈ పద్ధతిలో ఆలస్యం అవ్వక తప్పదు' అన్నాడు.

'ఇది గాక వేరే పద్ధతి ఉందా?' అంది సీత.

'ఉంది, యుద్ధము-శిక్ష. అన్నాడు.

'విచిత్రంగా చెప్తున్నావు జేమ్స్. ఇదేం పద్ధతి. నేనెప్పుడూ వినలేదు' అంది సీత కొంచెం నవ్వుతూ.

'నువ్వు లాయర్‌వి గనుక కోర్టుల చుట్టూ తిరుగుతూ న్యాయం కోసం వేచి చూస్తున్నావు. అదే మిలిటరీలో పనిచేసి వచ్చిన నాకు కోర్టు కంటె కోర్ట్ మార్షల్ అంటే బాగా అర్థమవుతుంది. ఎవరైనా నీకు నొప్పి కలిగిస్తే నువ్వు వెంటనే వాడికి నొప్పి కలిగేలా చెయ్యాలి. అదే యుద్ధము-శిక్ష. నేరము-శిక్షలో సాక్ష్యం కావాలి. యుద్ధము-కక్షలో మనస్సాక్షి చాలు' అన్నాడు.

'ఓహ్, హింస నాకు నచ్చదులే జేమ్స్!' అంది సీత.

'నీకు నచ్చకపోతే చాలా. అవతల వ్యక్తులు నీ పై హింస ప్రయోగించడం లేదా' అడిగాడు జేమ్స్.

'నీ దాకా వచ్చిందా పొద్దున్న జరిగిన విషయం' అంది సీత.

'అదేమైనా చిన్న విషయమంటావా?' కాస్త వ్యంగ్యంగా అన్నాడు జేమ్స్.

' నీ ప్రొఫెషన్ గురించి తక్కువ చేసానని అనుకోకు జేమ్స్. ఆ విషయం ఇంట్లో తెలియడం నాకు ఇష్టం లేదు' అంది సీత.

'సరేలే. నీలాగా అందరూ భయపడబట్టే ఎన్నో నేరాలు ధైర్యంగా చేస్తున్నారు నేరస్తులు' అన్నాడు జేమ్స్.

'హలో, ఎవరికి భయం. ఏమనుకుంటున్నావు నీతంటే. నా జోలికి వస్తే డొక్క చించేస్తాను' అంది కళ్ళు పెద్దవి చేసి జేమ్స్ వైపు కోపంగా చూస్తూ.

'చాల్లే తగ్గు. ఆపద వస్తే ఎలా ఎదుర్కోవాలి అన్నది ఒక ఎత్తు. మళ్ళీ అలాంటి ఆపద రాకుండా ఏం చేయాలి అన్నది మరో ముఖ్యమైన ఎత్తు' అన్నాడు జేమ్స్.

'అంటే నాకు ఎత్తులు వేయడం రాదనుకుంటున్నావా'అంది సీత కళ్ళెగరేస్తూ.

'చూడు సీతా నేను చెప్పేదాన్ని నువ్వు సీరియస్‌గా తీసుకోవడం లేదు. అమ్మా నాన్నలకి తెలిస్తే వాళ్ళు భయపడి నిన్ను మరీ కట్టడి చేస్తారేమో అని ఆలోచిస్తున్నావు. దాన్నే నేను పొరపాటుగా భయం అన్నాను. అంతేగాని నిన్ను కించపరచాలని కాదు. కానీ ఒక అబ్బాయి నిన్ను రక్షించాడని తెలిసింది. ఆ అబ్బాయి ఆ సమయానికి అక్కడ లేకపోతే పరిస్థితి ఎలా ఉండేది ఒకసారి ఊహించుకోమంటున్నా, అలాంటి ఇబ్బంది భవిష్యత్తులో కలగకూడదనుకుంటే సెక్యూరిటీ ఏర్పాటు చేసుకోమంటున్నా' అన్నాడు జేమ్స్.

'ఖరీదైన మనుషులకు సెక్యూరిటీలు ఉన్నా వాళ్ళు భరించగలరు. నాలాంటి వాళ్ళకి ఇన్స్యూరెన్స్ ఉండటమే గొప్ప. అదెప్పుడో చేయించాను' అంది సీత.

'సరేలే మనసు పెట్టి ఆలోచిస్తే ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది' అన్నాడు జేమ్స్.

'ఏమిటి ఉండేది. నీకు తెలియదూ నా పైన అంత దుర్మార్గపు పని చేయించింది ఆ మనోహర్ అని. ఇప్పుడు నా పైన ఇలాంటి అఘాయిత్యం జరిగిందని నేను కంప్లయింట్ ఇస్తే ఆ పోలీసులు కేసు రిజిష్టర్ చేస్తారంటావా? అనుమానితుడిగా ఆ మనోహర్ పేరు నేను అతనితో నాకు ఉన్న పాతకక్షల మూలంగా ఉన్నత స్థానంలో ఉన్న తనపై నేను కావాలని బురద చల్లాలని చూస్తున్నాను అంటాడు. ఇంకా క్రిమినల్ బుర్రతో ఆలోచిస్తే ఏం చేస్తాడో చెప్పమంటావా?' అంది సీత.

ఆమె మనసులో ఉన్న ఘర్షణ బహిర్గతం కాబోతుందని గమనించిన జేమ్స్ మౌనంగా ఆమెనే చూస్తూ ఉండిపోయాడు.

'చెప్పనా?' అంది సీత.

'చెప్పు' అన్నట్లు తల ఊపాడు జేమ్స్.

'నా పైకి పంపిన మనుషులు ఏ జైలు లోనో శిక్ష పడున్న వాళ్ళయి ఉంటారు. ఐడెంటిఫికేషన్ పరేడ్ పెట్టిస్తాను నిందితులను గుర్తించమంటారు. నేను వాళ్ళని గుర్తిస్తే వాళ్ళు రికార్డు చూపించి, ఆ టైమ్‌లో వాళ్ళు జైలు గోడల మధ్య ఉన్నారు. నేను అబద్ధపు కేసు పెట్టాననో లేక నాకు మనస్థిమితం లేదనో చెప్పినా చెప్తారు' అంది సీత.

ఆ మాట అన్నాక ఆమె మొఖంలో రిలీఫ్ కనిపించింది. మనసులో గూడు కట్టుకున్న తెలియని గుబులు పోయింది. ఒక్కసారిగా మనసు ఉదయం తనకు తోడుగా నిలబడ్డ బైకు వీరుడి పైకి మళ్ళింది. 'అయ్యో కనీసం పేరైనా కనుక్కోలేదే' అనుకుంది. అంతేకాకుండా అతను పోలీసులకు సమాధానం

చెప్పుకునే సందర్భంలో తను ఉండి సాయపడాల్సింది పోయి మనోహర్ తనను వెక్కిరించకుండా చూసుకోవాలి అన్న స్వార్థంలో పడిపోయింది.

నిజానికి తన మనసులో ఉన్న బాధ ఆ బైకు వీరుడి పట్ల తన ప్రవర్తన సరిగా లేకపోవడం వల్ల కలిగి ఉంటుంది అని గుర్తించింది సీత. అతను మళ్లీ ఒక్కసారి కనిపిస్తే బాగుండు అనుకుంది. అన్ని విషయాలు చెప్పి క్షమించమని అడగొచ్చు అనుకుంది. ఇలా తను ఆలోచించడానికి ప్రేరేపించిన జేమ్స్‌కి థాంక్స్ చెప్పాలానుకుంది సీత.

ఇంతలో బయట నుంచి పెద్దపెట్టున ఏడుపులు వినిపించాయి. ఏమి జరిగిందో తెలుసుకోవడానికి వాళ్లిద్దరూ గబగబా గదిలోనుంచి బయటకు వెళ్లారు.

***

బయట ఐరన్ ఫెన్సింగ్ దగ్గర జనం గుమికూడి ఉన్నారు.

పనిమనిషి ముత్యాలు కొడుకు శివ తల ఫెన్సింగ్‌లో ఇరుక్కుని ఉంది. తన తలను లాక్కోవడానికి శివ ప్రయత్నం చేస్తూ ఏడుస్తున్నాడు. చుట్టూ చేరిన ఒకరిద్దరు వాడిని లాగడానికి ప్రయత్నిస్తున్నారు. శివ ఏడుపు విన్న ముత్యాలు పరిగెత్తుకుంటూ అక్కడకు వచ్చింది.

తన కొడుకి తల ఫెన్సింగ్‌లో ఇరుక్కుపోవడం చూసి ఏడుస్తూ వాడి తలని బయటకు లాగడానికి ప్రయత్నించింది ముత్యాలు. అది రాకపోయే సరికి, గుండెలు బాదుకుంటూ గట్టిగా ఏడవడం మొదలెట్టింది. క్షణాల్లో రోడ్డు మీద నడిచే జనం అక్కడ గుమి గూడి పోయారు.

అందరూ తలో ప్రయత్నం చేశారు. శివ తలను పైకి కిందకు జరిపి ఎక్కడ నుంచి వస్తుందో అని ఒకరు చూసారు. మరొకరు ఫెన్సింగ్ కట్ చేయడానికి వెల్డింగ్ ఎక్విప్‌మెంట్ తేవాలని చెప్పారు. ఈ గందరగోళానికి బాగా బెగిలిపోయి శివ కూడా ఏడవడం మొదలుపెట్టాడు.

అదే సమయంలో మధుసూధనరావు (జేమ్స్) అడ్రస్ వెతుక్కుంటూ రామ్ అక్కడకు వస్తున్నాడు.

'అయ్యో, వాడితల ఇరుక్కుపోయింది. దాన్ని ఎలా తీయాలి?' ఆందోళనగా అంది సీత.

'అదే ఆలోచిస్తున్నా' అన్నాడు జేమ్స్ తన ఫ్రెంచ్ గెడ్డం అరచేత్తో రుద్దుకుంటూ.

అంతలో అక్కడకు చేరుకున్న రామ్ బయట ఫెన్సింగ్ దగ్గర పరిస్థితి చూసాడు, కాని తన నడక ఆపకుండా తెరిచి ఉన్న గేట్‌లో నుంచి సూటిగా లోపలికి వెళ్లాడు. 'ఎవరు ఇతను, ఇంత గోల జరుగుతుంటే ఏమి పట్టనట్లు ఇలా లోపలికి వస్తున్నాడు', కాస్త చిరాకుగా అన్నాడు జేమ్స్ సీతతో. అప్పుడు అతన్ని గమనించింది సీత.

ఆమె మొఖంలో ఒక్కసారిగా వేయి పున్నముల కాంతి కనిపించింది జేమ్స్‌కి.

'నీకు తెలుసా' అన్నాడు జేమ్స్ మెల్లగా.

'పొద్దున్న నన్ను రక్షించింది అతనే' అంది సీత. ఆమె బుగ్గలు ఎర్రబడ్డాయి.

లోపలికి వచ్చిన రామ్ ఆ ఫెన్సింగ్ దగ్గరకు వెళ్లి అవతల నుంచున్న వాళ్లను శివను విడిచి పెట్టమని చెప్పాడు. అందరూ ఆశ్చర్యంగా చూసారు రామ్ వైపు. ముత్యాలు శివను వదిలి పెట్టింది.

శివ శరీరం ఫెన్సింగ్ అవతల వైపు ఉంది, వాడి తల రామ్ ఉన్న వైపు ఉంది. వాడి ముఖం కన్నీళ్లతో తడిచిపోయి ఉంది. వాడు బాగా భయపడి పోయి ఏడుస్తున్నాడు.

రామ్ శివతో మెల్లగా మాట్లాడుతూ, తనవైపు ఉన్న వాడి తల నిమిరి, ఫెన్సింగ్‌కి అవతల వైపు ఉన్న వాడి శరీరాన్ని మెల్లగా తన వైపు లాగాడు. శివ ఒక పక్కగా నుంచుంటే భుజాలవైపు ఈజీగా రామ్ నుంచున్న వైపు వచ్చేయ గలిగాడు.

అది చూసి అక్కడ చేరిన వాళ్ళు ఆనందంగా చప్పట్లు కొట్టారు. పిల్ల వాడి తల్లి పరుగున గేటులో నుంచి లోపలికి వచ్చి పిల్లవాడిని గుండెలకు హత్తుకొని కనుల వెంట నీరు కారుతుండగా రెండు చేతులతో రామ్‌కి దణ్ణం పెట్టింది.

అసలు జరిగిందేమిటంటే శివ ఆడుకుంటున్నప్పుడు ఒకసారి ఫెన్సింగ్ లోనుంచి దూరి బయట వైపుకివెళ్ళాలని ప్రయత్నించాడు. సన్నగా ఉన్న శరీరం అటు వెళ్ళింది గాని వాడి తల మాత్రం అటు వైపుకి వెళ్ళలేదు. తల రావడం లేదని కంగారు పడి వాడు తన తలను గుంజుతూ ఏడుస్తుంటే చుట్టు పక్కల వాళ్ళు తలో చేయి వేసి శివ తలను ఫెన్సింగ్‌లో నుంచి లాగడానికి ప్రయత్నించి అంతా కన్‌ఫ్యూజ్ చేసారు. శరీరం ఉన్న వైపుకి తల లాగాలని అందరూ చూసారు. ఫెన్సింగ్‌లో తల ఇరుక్కోవడం అసంబద్ధం అనే విషయం రామ్ గ్రహించగలిగాడు. అతను ఒక్కడే తల ఉన్న వైపుకి శరీరాన్ని పంపాలని ఆలోచించింది. తక్కిన వాళ్ళందరూ శరీరం ఉన్న వైపుకి తలను లాగాలని ప్రయత్నించారు.

రామ్ చేసింది చూసిన తరువాత ఆ విషయం అర్థం చేసుకొని వారంతా తేలికగా నిట్టూర్చారు. రామ్ సమయస్ఫూర్తికి అతన్ని మెచ్చుకున్నారు.

సీత రామ్ వేపు ప్రశంసగా చూసింది. సీతను చూసి పలకరింపుగా నవ్వాడు.

'హాయ్, మీరేంటి ఇక్కడ' అన్నాడు రామ్.

'నేను ఉండేది ఇక్కడే. మీరేంటి ఇక్కడ' అంది సీత.

'మధుసూధనరావు గారిని కలవడానికి వచ్చాను. ఎడ్రస్ ఇదే కదా' అన్నాడు తన చేతిలో ఉన్న లెటర్‌పై ఉన్న చిరునామాను మరోసారి చదివి అటూ ఇటూ చూస్తూ.

'ఏ మధుసూధనరావు' అడిగాడు జేమ్స్.

'జె. మధుసూధనరావు, ప్రైవేట్ డిటెక్టివ్' అన్నాడు రామ్.

జేమ్స్ తనే మధుసూధనరావుని అని చెప్పాడు.

రామ్ తను తెచ్చి లెటర్ తీసి జేమ్స్‌కి ఇచ్చాడు.

ఆ లెటర్ చదివి, 'ఓకే, నువ్వు తెలివైనవాడివిలానే కనిపిస్తున్నావు. కాని డిటెక్టివ్ కావాలని ఉంటే ఇంకాస్త కఠినమైన పనులు చేయాలి. ముందు నీకో చిన్న పరీక్ష పెడతాను' అన్నాడు జేమ్స్.

పరీక్షకు రామ్ ఉత్సాహంగా ఒప్పుకున్నాడు.

'మనోహర్ అనే ఒక పోలీస్ ఆఫీసర్ పదేళ్ళ క్రితం ఎనిమిదో తరగతి చదువుతున్న ఒక టెన్నిస్ క్రీడాకిరిణిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. దాని పర్యవసానంగా ఆ అమ్మాయి చనిపోయింది. ఆ అమ్మాయి సీత స్నేహితురాలు. ఆ కేసులో మనోహర్‌కి శిక్ష పడాలని సీత న్యాయపోరాటం చేస్తోంది. మనోహర్‌పై కేసు నిలబడడానికి తగిన సాక్ష్యం ఒకటి సంపాదించాలి నువ్వు' అన్నాడు, జేమ్స్.

'ఎప్పుడో జరిగి పోయిన సంఘటనకు ఇప్పుడు సాక్ష్యం ఎలా దొరుకుతుంది? అసాధ్యం' అన్నాడు రామ్.

'దేన్నైనా ఛాలెంజిలా తీసుకుంటే సాధించగలం. అసాధ్యం అనుకుంటే మన కళ్ళు నిజాన్ని వెతకడం మానేస్తాయి. మన చెవులు సత్యాన్ని వినవు', అన్నాడు జేమ్స్.

జేమ్స్ మాటలకు రామ్ ఉత్తేజితుడయ్యాడు. జేమ్స్ దగ్గర పని చేయడంలో చాలా తెలుసుకోవచ్చు అన్న భావం స్థిరపడింది అతని మనసులో. క్షణకాలం ఆలోచించుకుని 'ప్రయత్నం చేస్తాను' అన్నాడు రామ్.

'వివరాలు సీతను అడిగి తెలుసుకో' అన్నాడు జేమ్స్.

'అడగడం మరిచిపోయాను. రాధను హాస్టల్‌లో చేర్పించాడా మీ బావ?' అన్నాడు జేమ్స్.

'ఏదో ప్రైవేట్ హాస్టల్‌లో చేర్పిస్తానన్నాడు' అన్నాడు రామ్ సీత పైనుంచి చూపులు తిప్పుకుంటూ.

**(ఇంకా వుంది)**

## ప్రపంచ సుందరికి అత్త పోరు?



**క**డివెడు గుమ్మడికాయ కత్తిపీటకు లోకువ అన్న చందంగా....ప్రపంచం మెచ్చిన అందాన్ని సొంతం చేసుకున్న ఐశ్వర్యకు అత్త పోరు తప్పడం లేదట! ఐశ్వర్య అత్త జయాబచ్చన్ కోడలికి ఆంక్షలు పెడుతోందనీ, ఆమె ఆంక్షలు తట్టుకోలేని ఐశ్వర్య, అభిషేక్‌లు వేరు కాపరానికి ప్లాన్ చేసుకుంటున్నారని బాలీవుడ్‌లో గుసగుసలు బాగానే వ్యాపిస్తున్నాయి. అత్తగారు తనకు వ్యక్తిగత స్వేచ్ఛ లేకుండా చేస్తోందని ఐశ్వర్య కోపంగా వుందట!



# అందాల ఓ చిలుకా...

3 - గొర్లి శ్రీనివాసరావు

## యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

## ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల

బైకు పైన స్పీడుగా వెళ్తున్నాడు రామ్. జేమ్స్‌ని కలిసిన తర్వాత అతను చెప్పిన ఛాలెంజి గురించి బాగా ఆలోచించాడు రామ్. అసాధ్యమైన పని ఒప్పుకున్నానా అనే అనుమానం మనసులోంచి తొలగిపోలేదు ఇంకా. అప్పటికీ జేమ్స్‌ని రెండు మూడు సార్లు కలిసి వీలైనన్ని వివరాలు సేకరించాడు. అయితే అవి చాలా చాలా తక్కువగా ఉన్నాయి.

పదేళ్ళ క్రితం మనోహర్ ఒక మైనర్ అమ్మాయిపై అత్యాచారం చేసాడని, దాని కారణం గానే ఆ అమ్మాయి తన ప్రాణాలు తీసుకుందని తెలుసుకున్నాడు రామ్. మరిన్ని వివరాలు జేమ్స్‌ని అడిగి తెలుసుకోవాలను కున్నాడు, కాని జేమ్స్ బాగా బిజీగా ఉండ టంతో వీలుపడలేదు. అదీగాక వీలైనంత వరకు రామ్ తనకు తానుగా వివరాలను సేక రించాలని వాటి ఆధారంగా పరిశోధిస్తే మంచి ఫలితం ఉంటుందని జేమ్స్ అభి ప్రాయం. ఎందుకంటే ఏ పరిశోధకుడైనా తను మరొకరికి వివరాలు చెప్పేటప్పుడు ఫాక్ట్స్ మాత్రమే కాక తన అభిప్రాయాలు కూడా జోడించి చెప్తాడు అని జేమ్స్‌కి అను భవం. దానికి తను కూడా మినహాయింపు కాదు. అలా తన అభిప్రాయాలు రామ్



## జరిగిన కథ

సీనియర్ అడ్వకేట్ మూర్తి దగ్గర జూనియర్‌గా పనిచేస్తోంది సీత. మైనర్‌బాలిక ప్రజ్ఞపై అత్యాచారానికి పాల్పడి ఆమె మరణానికి కారకుడైన డి ఐ జీ ర్యాంకు పోలీసు అధికారి మనోహర్ కేసును డీల్ చేస్తోంది సీత. ఆ రోజు ఎలాగైనా సీతను కోర్టుకు రానీయకూడదని మనోహర్ చేసిన కిడ్నాప్ ప్లాన్‌ను ఒక బైక్ వీరుడు మెరుపులా దూసుకువచ్చి భగ్నం చేశాడు. ఆమెను సురక్షితంగా కోర్టుకు చేర్చాడు. డిటెక్టివ్ జేమ్స్ (మధుసూదనరావు) దగ్గర సహాయకుడుగా చేరిన రామ్ ప్రజ్ఞ కేసులో సాక్ష్యాలు సేకరించే అసైన్‌మెంట్ చేపడతాడు. డిటెక్టివ్ ఆఫీసులో సీతా,రామ్ తారసపడతారు. తర్వాత...

స్వంతంగా చేసే ఆలోచనలను ప్రభావితం చేయడం జేమ్స్‌కి ఇష్టం లేదు. అందుకే వీలైనంత వరకు సింపుల్ ఫాక్ట్స్ చెప్పి తక్కినవి రామ్‌ని పరిశోధించమన్నాడు.

జేమ్స్ చెప్పిన వివరాల ఆధారంగా లైబ్రరీకి వెళ్ళి పాత పేపర్లు తీయించి ఆ కేసుకి సంబంధించిన పూర్వాపరాలు తెలుసుకున్నాడు రామ్. కానీ జర్నలిజం కూడా ఒక రకంగా వ్యక్తుల అభిప్రాయమాలికే కాబట్టి క్లూస్ మరుగున పడే అవకాశం ఉండనే ఉంటుంది అనుకున్నాడు.

అందుకే సీతను కలిసి ఆమె ద్వారా మరి కొన్ని వివరాలను తెలుసుకోవాలనుకున్నాడు. సీతను కలవడం ప్రొఫెషనల్‌గా ఉన్న ఆసక్తి మాత్రమే కాదు. ఆమెను మళ్ళీ చూడాలని అతనికి అనిపించినా, తన గురించి జేమ్స్‌కి దురభిప్రాయం ఏర్పడకూడదనే ఉద్దేశంతో వెంటనే కలవడానికి సంకోచించాడు రామ్. అదీ గాక ఈ కేసు గురించి ఎక్కువ వివరాలు సేకరించి సీతని బాగా ఇంప్రెస్ చేయొచ్చని కూడా అనుకున్నాడు. అతని ఆలోచనలు ఇంకా పూర్తికాకుండానే కోర్టు అవరణ దగ్గర పడింది.

అప్పటికి లంచ్ టైమ్ అయినందున సీత క్యాంటీన్‌లో ఉండొచ్చని ఊహించి తిన్నగా క్యాంటీన్ వైపు వెళ్ళాడు రామ్.

కోర్టు బయట క్యాంటీన్‌లో సీత ఒంటరిగా కూర్చుని ఉంది. ఆమె మొఖంలో బాధ, పట్టుదల ఒక దానితో ఒకటి దోబూచులాడుతున్నట్లున్నాయి. ఆమెను పలకరించే సాహసం చేయలేక దూరం నుండి విష్ చేసి తప్పుకుంటున్నారు యువ లాయర్లు. సీత తన టిఫిన్ బాక్స్ ఓపెన్ చేసి అన్యమనస్కంగానే లంచ్ చేస్తూ ఉంది.

ఆ సమయంలో అధికార దర్పం ప్రదర్శిస్తూ సివిల్ డ్రస్‌లో ఉన్న మనోహర్ తన వెంట యూనిఫాంలో ఉన్న ఒక ఎస్సై తోడుగా అక్కడకు వచ్చాడు.

వాళ్ళను చూడగానే క్యాంటీన్ ఓనర్ పరిగెత్తుకుని వచ్చి మనోహర్‌కి నమస్కారం చేసాడు. 'ఏమి కావాలి సార్, ఏమి తీసుకుంటారు' అన్నాడు.

'నాక్కావలసింది ఇక్కడే ఉంది గాని, నువ్వు ఇవ్వలేవులే' అన్నాడు మనోహర్ సీత వైపు చూస్తూ.

సీత అతనివైపు అసహ్యంగా చూసి తన మానాన్న తను నిదానంగా లంచ్ కొనసాగిస్తూ ఉంది.

'కూల్ డ్రింక్ తీసుకురా' అన్నాడు ఎస్సై అక్కడే నుంచుని ఉన్న క్యాంటీన్ ఓనర్‌తో.

'అలాగే సార్' అంటూ కూల్ డ్రింక్స్ తేవడానికి వెళ్ళాడు కాంటీన్ ఓనర్.

మనోహర్ తిన్నగా సీత కూర్చున్న టేబుల్ దగ్గరకు వెళ్ళి ఆమె ఎదురుగా కూర్చున్నాడు. అతను అక్కడకు వచ్చాడు అన్న విషయాన్ని కూడా పట్టించుకోనట్లుగా తన పనిలో తను ఉంది సీత. ఆమె తనని అలక్ష్యం చేసినా ఆమెనే పరిశీలనగా చూస్తూ 'చిలక బాగుంది' అన్నాడు మనోహర్ అన్యాపదేశంగా.


మనోహర్ 'చిలక' అని తననే అంటున్నాడని తెలిసి రక్తం కుతకుతలాడింది సీతకు. కాని అవతల వారిని ఆవేశపడేలా చేసి ఘర్షణ ముందుగా వారివల్లే జరిగేలా చేయడం అతనికి అలవాటు అని తెలుసు కాబట్టి తనను తాను ప్రయత్నం మీద సంభాళించుకుని, అతన్ని లక్ష్య పెట్టకుండా తను లంచ్ బాక్స్ మూత పెట్టేసింది.

'ప్రజ్ఞ కేసు పట్టుకుని వేళ్ళాడితే ఏమొస్తుంది? వృధాగా నాతో శతృత్వం తప్ప ఏమి సాధిస్తావు? నా శతృవులను ఊరికే వదలనని నీకు తెలుసుగా! కాని నీ అందం చూస్తే నీపైన కోపం రావటం లేదు. నువ్వు ఊ అంటే నీ పొజిషనే మార్చేస్తాను. ఒక వైపు లాయరగా పేరు! మరోవైపు హై క్లాస్ లైఫ్‌లో షేరు!! అంతా మహారాణీ యోగం!' వెకిలిగా నవ్వుతూ అన్నాడు మనోహర్.

'నీకు తొందర లోనే ఉంది, ఊరికొయ్యకు వేళ్ళాడే యోగం!' ఘాటుగా బదులిచ్చింది సీత.

'కూల్ బేబీ! నువ్వెప్పుడు రావాలనుకున్నా నేను రెడీ. నీ లాంటి పోట్లగిత్తలతోనే మస్తు మజా' అంటూ కళ్ళ జోడు కిందకి దించి ఆమె వైపు వంకరగా చూస్తూ కన్ను కొట్టి టేబుల్ దగ్గర నుంచి లేచాడు మనోహర్. అప్పుడే కూల్ డ్రింకులు అక్కడకు తెచ్చిన కాంటీన్ ఓనర్‌తో 'దానికియ్యి చల్లబడతాది' అనేసి నవ్వుకుంటూ వెళ్ళాడు మనోహర్.

అదే సమయానికి రామ్ కాంటీన్ లోపలికి వస్తున్నాడు. అతనికి మనోహర్ ఎదురుపడ్డాడు. వెనక్కి తిరిగి సీతను చూస్తూ నడుస్తున్న మనోహర్ పొరపాటున రామ్‌ని గుద్దుకున్నాడు. అనుకోకుండా జరిగిన ఆ సంఘటనకు తడబడిన మనోహర్ అన్ బాలన్స్ అయ్యాడు. అతని కళ్ళ జోడు జారి కింద పడింది.



మనోహర్ కిందకి వంగి తన రేబాన్ కళ్ళజోడు తీసుకున్నాడు. చూసే వాళ్ళకి అతను రామ్ కాళ్ళు తాకుతున్నట్లు కనబడింది.

కళ్ళజోడు తీసుకుని పైకి లేచి 'చూసి నడవలేవా' అన్నాడు మనోహర్ కోపంగా రామ్‌ని చూస్తూ.

తన తప్పు లేకపోయిన మనోహర్ తనను నిందిస్తున్నందుకు నవ్వుకుని 'ప్రయత్నిస్తాను అంకుల్' అన్నాడు రామ్ కొంటెగా. రామ్ రెస్పాన్స్‌కి మనోహర్‌కి తిక్కరేగింది. పళ్ళు కొరుకుతూ అటూ ఇటూ చూసాడు ఏమి చేయాలో తెలియక.

మనోహర్ తడబాటు చూసి సీత ఫక్కున నవ్వింది. తను కోపంతో చేయలేని పనిని రామ్ నవ్వుతూ చేసినందుకు ఆశ్చర్య పోయింది. ఎదుటి వారిని ఇరిటేట్ చేసి ఆనందించే మనోహర్ తానే రామ్ చేతిలో ఇరిటేట్ అవడం ఆమెకు బాగా నచ్చింది. లోపల మనసులో ఏ మూలో ఉన్న కక్ష కొంత తీరినట్లనిపించి హాయిగా ఫీలయింది.

ఆమె నవ్వు మరింత అవమానం కలిగించింది మనోహర్‌కి. కోపం బాగా హెచ్చినా ఏమి చేయలేని అసహాయ స్థితిలో చేతిలోని కళ్ళజోడు విసిరికొట్టి రుసరుస లాడుతూ వెళ్ళాడు మనోహర్.

ఇంకా నవ్వుతూ ఉన్న సీతను చూసి, 'ఇక్కడున్నావా?' అన్నాడు రామ్ ఆశ్చర్యం నటిస్తూ.

'మరీ అంత వద్దు. నేను కోర్టు దగ్గర కనబడడం ఆశ్చర్యమేం కాదు, నువ్వు కనబడడమే ఆశ్చర్యం' అంది సీత.

'ప్రజ్ఞ కేసు హియరింగ్ ఉందని తెలిసి వచ్చాను' అన్నాడు రామ్.

'నీకు ఎదురుపడింది ఎవరో తెలుసా?'నవ్వు ఆపి అడిగింది సీత.

'ఎవరు?' అన్నాడు రామ్.

'అతనే మనోహర్. వాళ్ళ లాయర్ రాలేదని కేసు వాయిదా చేయించుకున్నాడు' అని నిరుత్సాహంగా చెప్పింది సీత.

'అతని భార్యే కదా అతని లాయర్' అన్నాడు రామ్ ఆశ్చర్యంగా.

'అవును. నన్ను ఏదో విధంగా సతాయించడమే వాడి ఉద్దేశం. అంతా వాడు కావాలనుకున్నట్లు జరుగుతోంది' బాధగా అంది.

'మనోహర్ కొంచెం తేడాగా కనిపిస్తున్నాడే!' అన్నాడు రామ్ ఏదో ఆలోచిస్తూ.

'కొంచెం కాదు, బాగా తేడా! వాడు ఎంత మంది అమ్మాయిల జీవితాలతో ఆడుకున్నాడో తెలిస్తే వాడిని ఏమి చేసినా పాపం ఉండదనిపిస్తుంది' కోపంగా అంది సీత.

'కాస్త వివరంగా చెప్పు' అన్నాడు రామ్.

'పదేళ్ళ క్రితం వాడొక ఎస్‌పి మాత్రమే. ఇప్పుడు డిఐజి స్థాయిలో ఉన్నాడు. వీడికి అమ్మాయిల పిచ్చి. దానికి అనుకూలంగా ఉండేలా టెన్నిస్ అసోసియేషన్‌కి ప్రెసిడెంట్ పదవి కూడా వెలగబెట్టే వాడు. ఆ టెన్నిస్ ఆట కారణం గానే వాడి కన్ను నా ఫ్రెండ్ ప్రజ్ఞ పైన పడింది. ప్రజ్ఞ చని పోయిన తర్వాత చాలా మంది టెన్నిస్ క్రీడాకారిణులు మనోహర్ తమను కూడా వేధించాడని చెప్పారు. కాని కేసు పెట్టడానికి భయపడి ముందుకు రాలేదు' అంటూ చెప్పింది సీత.

'అబ్బా, ఈ వెధవకి బోడి తెలివితేటలు బాగానే ఉన్నాయే. వీడిని తప్పకుండా ఒక చూపు చూడాలి. సరే, ఒక పని చేద్దాం! మనం సాయంత్రం శిల్పారామంలో కలుసుకుందాం' అన్నాడు రామ్.

'అయితే నువ్వు రావలసింది శిల్పారామానికి కాదు మెంటల్ హస్పిటల్‌కు' అంది సీత గంభీరంగా.

రామ్ ఆశ్చర్యంగా చూసాడు సీత వైపు.

***

రోడ్లన్నీ వాహనాలతో కిక్కిరిసి ఉన్నాయి. అవి వెలువరించే కాలుష్యాలతో నిండి ఉంది వాతావరణం. నెమ్మదిగా కదులుతున్న వాహనాల వలన కలిగే ఆలస్యాన్ని భరించలేని వాహన చోదకుల అసహనం హారన్ల మోతల రూపంలో శబ్దకాలుష్యాన్ని కలిగిస్తోంది. ఆ ఉదయం వేళ సూర్యుడు తన ప్రతాపాన్ని అంతగా చూపనివ్వకుండా మబ్బులు అడ్డుపడ్డాయి. ఆ కారణంగా కొంచెం వెసులుబాటు కలిగి ఆనంద పడుతున్నారు సామాన్య జనులు. ఈ కాలంలో ఎక్కడికక్కడ తృప్తి నటించి ముందుకి సాగకపోతే జీవితం మరీ హింస అయిపోదూ!

బస్సులు పిగిలిపోతున్న కాటన్ బస్తాల్లా ఉన్నాయి. కొంచెం ముందు బయల్దేరితే ఎటువంటి తొందర లేకుండా గమ్యం చేరవచ్చు అని అందరికీ తెలుసు. కాని ఆఖరు నిముషంలో పరిగెత్తడానికి అందరూ అలవాటు పడిపోయారు. ఎవరికీ పక్కవారి గురించి పట్టదు. తమ కళ్ళ ముందు అన్యాయం జరిగినా, తనకు కాదుగా జరిగింది అని సరిపుచ్చుకుని వెళ్ళిపోయే నీరస మనస్తత్వం అలవాటు అయిపోయింది జనాలకు.

ఆ రోజు శ్యామ్‌సుందర్ తన కూతురుని హాస్టల్‌లో అడ్మిట్ చేయడానికి భార్యతో సహా బస్‌స్టాండ్‌లో బస్ కోసం వెయిట్ చేస్తున్నాడు.

'కాలేజి హాస్టల్‌లో చేరితే బాగుండేది' అన్నాడు శ్యామ్‌సుందర్. కాలు పెట్టడానికి కొంచెం చోటు కూడా లేని ఆ బస్సుల్ని చూస్తుంటే అతనికి తన కూతురు ఈ బస్సుల్లో ఎక్కి క్షేమంగా వెళ్ళగలదా అని సందేహం వచ్చింది.

'నాన్నా! చెప్పానుగా నాకు ప్రైవేట్ హాస్టల్ అయితేనే మంచిది' అంది రాధ గొంతు తగ్గించి. తమ సంభాషణ ఇతరులకు వినబడకూడదనేదే ఆమె ఆలోచన! గొంతు తగ్గించి మాట్లాడటం నేర్పుతుంటాము మన పిల్లలకి. గొంతు పెంచి మాట్లాడటం అమర్యాదగా భావిస్తుంటాము. అలా మన పిల్లలు పెద్ద గొంతుతో మాట్లాడితే చుట్టూ ఉండేవాళ్ళు మనకు మర్యాద తెలియదని, అనాగరికుల మని అనుకుంటారని మన భయం. కాని అలా చేయడం వల్ల మన పిల్లలు తమకు ఎదురయ్యే అవమానాలను మౌనంగా భరించడానికి అలవాటు పడుతున్నారు అనేది తెలుసుకోము!

'అదేంటమ్మా, హాస్టల్ ఒక చోట, కాలేజి మరో చోట! అంతంత దూరం రోజూ ఈ బస్సుల్లో పోయి రావద్దూ!' అన్నాడు శ్యామ్‌సుందర్, తమ ముందు ఆగి వెళ్తున్న బస్సుల్ని చూపిస్తూ.

'మీకు తెలియదు, మీరూరుకోండి! దానికి రాగింగ్ అంటే చచ్చేంత భయం. కాలేజీలో కంటే హాస్టల్ లోనే రాగింగ్ బాగా సీరియస్‌గా చేస్తారట!' అంది వసంత, కూతురిని వెనకేసుకొస్తూ.

'రాగింగ్‌కి భయపడితే ఎలా? ఆడపిల్లలు మరీ అంత సుకుమారంగా ఉండకూడదు. ధైర్యంగా ఉండాలి' అన్నాడు శ్యామ్ సుందర్.

'ఉంటుందిలే గాని మీరు కాస్త నసపెట్టడం ఆపండి, అమ్మాయి చిన్నబుచ్చుకుంటుంది' మెత్తగా మందలించింది వసంత.

తన నోటిలో మాటలను నోటిలోనే అదుముకుంటూ సణుక్కున్నాడు శ్యామ్ సుందర్.

అంతలో శ్యామ్‌సుందర్‌కి పక్కనే నుంచున్న ఒక సన్నటి అమ్మాయి దగ్గరికి ఒక బొద్దుగా ఉన్న యువకుడు వచ్చాడు. అతని చేతిలో ఒక అందమైన పింక్ కలర్ కవర్ ఉంది. దానితో పాటు ఒక సింగిల్ రెడ్ రోజ్ కూడా పట్టుకొచ్చాడు ఆ యువకుడు. అదేంటో చూడగానే అర్థం అయింది శ్యామ్ సుందర్‌కి. అదెక్కడ తన కూతురు గమనిస్తుందో అనే భయంతో తను ఉన్న చోటి నుంచి కొంచెం పక్కకు జరిగి రాధకు ఆ అమ్మాయి కనబడకుండా కవర్ చేసాడు.

లవ్‌లెటర్ తీసుకొచ్చిన యువకుడు అందమైన స్మైల్ ఇచ్చి ఆ సన్నటి అమ్మాయికి ముందు తను తెచ్చిన రోజాని తర్వాత పింక్ కలర్ కవర్‌ని ఇచ్చాడు.

## మళ్ళీ నోరు జారిన నిత్య!



**నిత్యామీనన్‌లో** అందం, నటనతో పాటు పొగరు పాళ్ళు కూడా ఎక్కువే అన్న విషయం అందరూ అంగీకరిస్తారు. ఎప్పుడూ ఏదో ఒక వివాదాస్పద వ్యాఖ్య చేస్తూ వార్తల్లో ఉండందే నిత్యకు నిద్ర పట్టేట్టు లేదు. తాజాగా నిత్య చెప్పిన మాటలు మరోసారి వివాదాన్ని లేపేటట్టుగా ఉన్నాయి. "నేను పెద్ద హీరోలతో చేయను. వారిపక్కన నేను సరిపోను. నా వయస్సు వున్న వారితోనే చేస్తాను. అది కూడా కథ నచ్చితేనే..." అంటూ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో నిత్య చేసిన వ్యాఖ్యలకు పెద్ద హీరోలు చాలా మంది బాధపడ్డారట! తన మాటకు కట్టుబడే రవితేజాతో సినిమాను వదులుకుందట! ఈ విధంగా అవకాశాలు వదులుకుంటూ పోతే చివరికి అవకాశం ఇచ్చే వారే ఉండరని ఆమె సన్నిహితులు వాపోతున్నారు. ఏది ఏమైనా 'నా రూటే సపరేటు' అని అంటోంది నిత్య.

వాడి మొఖంపై ఉన్న నవ్వు చూస్తుంటే ఆ అబ్బాయి కొంచెం అమాయకంగా కనిపించాడు శ్యామ్‌సుందర్‌కి. కానీ వాడు చేసే పనికి వాడీ ఫేసుకి ఏ మాత్రం పొంతన లేదు. 'వీడికిదేం బుద్ధి. చక్కగా చదువుకోకుండా, వెధవ్వేషాలు వేస్తున్నాడు. అమ్మాయిలంటే అలుసులా ఉంది ఈ కుర్రాళ్ళకి. డీసెంట్‌గా కనబడ్డ కుర్రాళ్ళని కూడా నమ్మడానికి లేదు' అనుకున్నాడు శ్యామ్‌సుందర్.

ఆ అమ్మాయి అతనిచ్చిన పువ్వుతీసి పక్కన నుంచున్న స్నేహితురాలికి ఇచ్చి పింక్ కలర్ కవర్ ఓపెన్ చేసింది.

ఆ యువకుడు నవ్వు మొఖంతో ఆమె స్పందన కోసం ఎదురుచూస్తున్నాడు. ఆ నవ్వు చూస్తుంటే ఒళ్ళు కంపరమెత్తి పోయింది శ్యామ్‌సుందర్‌కి.

ఆ అమ్మాయి లవ్‌లెటర్ చదివి, 'నీ వయసెంతరా?' అంది.

'పద్దెనిమది' అన్నాడు అబ్బాయి.

'రేయ్ నాకు ఇరవై ఏళ్ళు తెలుసా?' అంది ఆ అమ్మాయి చిరాకుగా.

'ఫరవాలేదులే రెండేళ్ళయ్యాకే పెళ్ళి చేసుకుందాం. నాకు కూడా అప్పుడు ఇరవై వస్తాయి' అన్నాడు అబ్బాయి.

వాళ్ళ మాటలు వింటున్న వసంత, శ్యామ్‌సుందర్ మొఖమొఖాలు చూసుకున్నారు. పద్దెనిమిదేళ్ళ వాడు లవ్, పెళ్ళి గురించి ఆలోచిస్తున్నాడే అని ఏడవాలో, రెండేళ్ళాగితే పెళ్ళి చేసుకోవచ్చు అన్న వాడి అమాయకత్వానికి నవ్వాలో అర్థం కాలేదు వాళ్ళిద్దరికీ.

రాధ మొఖం పక్కకు తిప్పుకుని సన్నగా నవ్వింది.

అంతలో వాళ్ళు ఎక్కాల్సిన బస్ కొంచెం ఖాళీగా వచ్చింది. పోనీలే వెయిట్ చేసినందుకు కాలు పెట్టే వీలున్న ఖాళీతో బస్ వచ్చింది అనుకున్నాడు శ్యామ్‌సుందర్. ఇతరులతో పాటు తాము ముగ్గురు కూడా బస్ ఎక్కారు.

బస్‌లో కాస్త రద్దీగానే ఉంది. బస్ ఎక్కిన ఆడపిల్లలను చూసి బస్సులో ఉన్న రౌడీ కుర్రాళ్ళు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. నోటికి వచ్చిన కామెంట్లు విసిరి అమ్మాయిలను ఇబ్బంది పెట్టి అదే హీరోయిజంగా ఫీలవుతున్నారు కొందరు.

'ఫిగర్ కత్తిలాగుంది' అంటూ ఒక కుర్రాడు కామెంట్ విసిరాడు. అలాంటి కామెంట్లు విని తమను కాదులే అనుకుంటూ బయటికి ఏమీ పట్టనట్లు ఉన్నా అమ్మాయిలు మౌనంగా బాధ పడుతూనే ఉన్నారు.

వట్టి కామెంట్లతో వాళ్ళ కోరికలు తీరలేదో లేక మౌనంగా భరిస్తున్న అమ్మాయిలంటే అలుసనుకున్నారో గాని అక్కడితో ఆగకుండా అమ్మాయిల మీద పడి వాళ్ళపై ఎక్కడ పడితే అక్కడ చేతులు వేయడం కూడా మొదలెట్టారు కొందరు రౌడీ గ్యాంగ్.

'మీద పడతావెందుకు?' ఒక అమ్మాయి ధైర్యం చేసి కసురుకుంది.

'బస్సన్నాక కిందా మీదా పడమా?' వెకిలిగా నవ్వుతూ అన్నాడు ఒకడు. మిగిలిన కుర్రాళ్ళు అదో జోకు అన్నట్లు విరగబడి నవ్వారు.

'ఛీ' అంది ఆ అమ్మాయి.

'నిన్ను ఎవ్వరూ టచ్ చేయకుండా వెళ్ళాలంటే నీ బాబునడిగి ఏసి కారులో వెళ్ళకూడదే?' అన్నాడు ఒకడు.

'అంతెందుకు మామా, నాతో వస్తే చక్కగా బైకు మీద తీసుకెళ్తా' అన్నాడు మరొకడు.

'ఎక్కడికి మామా?' అన్నాడు మరొకడు.

మొదటి వాడు వెకిలిగా సైగ చేసాడు. మళ్ళీ అందరూ విరగబడి నవ్వారు. అమ్మాయిల కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి, మొఖం పక్కకు తిప్పుకున్నారు వాళ్ళ మాటలు విననట్లు.

అంతా చూస్తున్న శ్యామ్‌సుందర్‌కి కోపం వస్తోంది.

**ప్రజ్ఞ కేసులో సాక్ష్యాధారాలు సంపాదించేందుకు సొంత ఆలోచనతో పూనుకున్నాడు రామ్. సీత దగ్గరకు వెళ్ళాడు. కోర్టులో సీతను అవమానించి వెనుదిరిగి వస్తున్న మనోహర్, రామ్‌ని ఢీకొట్టి ఫూల్ అయ్యాడు. ప్రజ్ఞ కేసు గురించి వివరాలు ఒక్కొక్కటీ రామ్‌కి చెప్పడం ప్రారంభించింది సీత.**

'ఏయ్ ఎందుకురా అలా మీద పడతారు. తిన్నగా నిలబడలేరా?' అన్నాడు శ్యామ్‌సుందర్ గొంతుపెంచి.

'ఒరేయ్ అంకుల్‌కి కోపం వచ్చిందిరా?' అన్నాడు ఒకడు.

'అంకుల్ కూతురిని మనం పట్టించుకోటం లేదని అంకుల్ బాధ పడుతున్నాడురా' మరొకడు కామెంట్ చేసాడు.

'బుద్ధి లేదురా మీకు?! అడ్డగాడిదల్లా పెరిగారు' అంది వసంత.

'నువ్వేంటి ఊరికే రెచ్చిపోతున్నావు?' అంటూ ఆమెకు పక్కగా నుంచున్న శ్యామ్‌సుందర్‌ని మొరటుగా నెట్టాడు ఒకడు.

శ్యామ్‌సుందర్ తూలి పక్కనే ఉన్న వసంత పైన పడబోయి, నిలదొక్కుకోవడానికి చేసిన ప్రయత్నంలో బస్ రాడ్ అతని తలకి తగిలింది.

'ఊరుకోండి సార్! ఆ టికెట్, టికెట్' అంటూ వాళ్ళ మధ్యలోకి వచ్చి అడ్డంగా నిలబడ్డాడు కండక్టర్.

తన తల్లిదండ్రులకు జరిగిన అవమానానికి ఏమీ చేయలేని నిస్సహాయత వెక్కిరిస్తుంటే రాధ కళ్ళు నీళ్ళతో నిండాయి.

పరిస్థితి గమనించిన శ్యామ్‌సుందర్ తన ఆవేశాన్ని బలవంతంగా అణుచుకున్నాడు. వసంత అతని చెయ్యి పట్టుకుని 'ఊరుకోండి' అంది మెల్లగా.

రోజూ మన దేశంలో ఎన్నో లక్షల బస్సులు తిరుగుతూ ఉంటాయి. వాటిల్లో కొన్ని వేలమంది అమ్మాయిలు అవమానాలు పడుతున్నారు. ఈ దుస్థితికి కారణం ఏమిటి? ఎందుకిలా అమ్మాయిలను అలుసుగా తీసుకుంటున్నారు. ఆటవికంగా ఎందుకు ప్రవర్తిస్తున్నారు అనేది అంతుపట్టని విషయం. ఎప్పటికి ఈ పరిస్థితి చక్కబడుతుందో ఎవరికీ తెలియదు. అసలు బాగుపడుతుందా, లేక మరింత దిగజారుతుందా అని ఆలోచిస్తే పిల్లల్ని కనాలంటే భయం వేస్తోంది. ముఖ్యంగా ఆడపిల్లలను!

***

లేడీస్ హాస్టల్ అనే బోర్డు పెద్దక్షరాలతో దూరం నుంచే కనిపిస్తోంది. ఎత్తైన కాంపౌండ్ వాల్, దానిపైన ఎలక్ట్రిక్ ఫెన్స్ ఉన్నాయి. గేటు దగ్గర ప్రైవేట్ సెక్యూరిటీ గార్డు కాపల ఉన్నాడు. లోపలికి వెళ్ళే వాళ్ళకి పాస్ ఇస్తూ వారి వివరాలు రిజిస్టర్‌లో రాయిస్తున్నాడు. వాడిని దాటుకుని వెళ్తే ఒక పక్కగా పెద్ద షెడ్ ఉంది. దానికి ఆనుకునే వంటగది కూడా ఉంది. ఆ షెడ్‌ని డైనింగ్ హాల్‌గా వాడుతారని ఊహించాడు శ్యామ్‌సుందర్.

రెండంతస్తుల బిల్డింగ్ ఒకటి ఆ కాంపౌండ్‌లో ఉంది. మెట్లకు పక్కనే వార్డెన్ ఆఫీసు ఉంది. దానికి ఆనుకుని ఆమె ఉండడానికి రెండు రూములు కేటాయించబడి ఉన్నాయి. హాస్టల్ వార్డెన్ అక్కడే నివాసం ఉంటుందని తెలిసి సెక్యూరిటీ బాగుంటుందని సంతోషించాడు శ్యామ్‌సుందర్.

రాధను వెంటబెట్టుకుని హాస్టల్ వార్డెన్ ఆఫీసులోకి వెళ్ళారు శ్యామ్‌సుందర్, వసంత. అప్పటికే అక్కడ కొందరు పేరెంట్స్ తమ పిల్లలతో వచ్చి ఉన్నారు. అక్కడ తమ పిల్లలని చేర్పించడానికి వచ్చిన తల్లిదండ్రులు కూడా ఉన్నారు. వాళ్ళు వార్డెన్‌తో మాట్లాడుతున్నారు.

'రూమ్‌లో ఫాన్లు ఉన్నాయా?' అని అడిగింది ఒక తల్లి.

'స్నానానికి వేణ్ణీళ్ళ కోసం గీజర్లు ఉన్నాయా?' ఒక తండ్రి అడిగాడు.

'నాన్ వెజ్ పెడతారా? అది లేకపోతే మా పాప ఆకలితో అయినా ఉంటుంది కాని అన్నం ముట్టదు' మరొక తల్లి వాపోయింది.

అందరికీ ఓపికగా సమాధానాలు చెప్తోంది వార్డెన్. 'అన్ని వసతులు ఉన్నాయి మా దగ్గర. అయినా హాస్టల్‌లో భోజనము, మీ ఇంట్లో ఉన్నంత బాగా ఉండకపోయినా ఆరోగ్యకరంగా ఉంటుంది'.

ఈలోగా హాస్టల్‌లో పని చేసే పనిమనిషి అన



సూయ వచ్చి అందరికీ టీ, స్నాక్స్ ఇచ్చింది. ఆమె వెనకే వచ్చిన వంటవాడు రాజయ్య 'స్నాక్స్ తిన్నారా, బాగున్నాయా?' అని అడిగాడు అందరినీ.

అక్కడ ఉన్నతల్లిదండ్రులు 'బాగున్నాయి' అన్నారు.

కాని ఒక పేరెంట్ మాత్రం 'ఏంటి లేడీస్ హాస్టల్లో పని చేయడానికి మగ వాళ్ళా?'అన్నాడు.

'అదేంటండి బాబూ వంటన్నాక జెంట్సే కదండి బాగా చేస్తారు' అన్నాడు రాజయ్య అమాయకంగా.

'అవును, మా నాన్నగారు బిర్యానీ బాగా చేస్తారు. కదమ్మా!' అంది ఆ పేరెంట్ కూతురు.

'నువ్వుండవే' అని గదమాయించింది వాళ్ళ అమ్మ.

రాధ తల్లిదండ్రులు మాత్రం తనను ఏమీ అడగ లేదని గమనించిన వార్డెన్ 'మీ కేమి ప్రశ్నలు లేవా?' అంది.

'పిల్లల సేఫ్టీ గురించి మీరు జాగ్రత్త తీసుకున్నారా?' అని అడిగింది వసంత.

'మంచి ప్రశ్న అడిగారు. తల్లిదండ్రులంతా నిజంగా ఈ ప్రశ్న అడగాలి. కాని ఇది తప్ప అన్నీ అడుగుతారు' అంది వార్డెన్ ఆమెను అభినందిస్తూ.

'చూడండి మా హాస్టల్ వేరే హాస్టల్స్ లా కాదు అని చెప్పడానికి గర్వపడుతున్నాను. మా హాస్టల్ బిల్డింగ్ లోనికి అనుమతి లేకుండా ఎవరినీ రానివ్వము. ఇరవై నాలుగు గంటలూ సెక్యూరిటీ గార్డ్ కాపలా ఉంటాడు. హాస్టల్‌లో ఉన్న మీ పిల్లలను చూడడానికి ఎవరైనా వస్తే ముందు మీ సెల్ నుంచి మాకు ఫోన్ చేసి వివరాలు ఇస్తేనే అనుమతిస్తాం. ఒక్కమాటలో చెప్పాలంటే మీ పిల్లలకు మీ ఇంట్లో పెట్టే భోజనమంత రుచికరమైన భోజనం పెట్టలేమేమో గాని మీ ఇంట్లో కంటే ఎక్కువ భద్రత ఇస్తాము'. అంటూ వార్డెన్ అక్కడ సెక్యూరిటీ ఏర్పాట్లను గురించి వివరించింది.


ఆమె మాటలకు ప్రభావితం అయిన శ్యామ్‌సుందర్ వసంతలు తమ ఒక్కగానొక్క కూతురిని ఆ హాస్టల్‌లోనే వేయాలని నిశ్చయించుకున్నారు.

***

సీత తనకు కోర్టులో లంచ్ తర్వాత ఇంపార్టెంట్ మాటర్స్ లేవంది. 'అయితే నేను కూడా ఫ్రీ' అన్నాడు రామ్.

'సరే గాని నా స్కూటీపై వస్తాను నేను' అంది సీత సీరియస్‌గా.

'నో ప్రాబ్లమ్' అన్నాడు రామ్ నవ్వుతూ.




అదోలా చూసి తన స్కూటీ దగ్గరకు వెళ్ళింది సీత, 'ఫరవాలేదు, నా బైక్ మీద వెళ్దాం అని అడిగితే అరిగి పోతాడా ఏంటి' అనుకుంటూ.

చెరో బండిపై బయల్దేరి వెళ్ళారు ఇద్దరూ. కావాలని స్లోగా వెళ్ళింది సీత. తన వెనకగా రామ్ కూడా స్లోగా డ్రైవ్ చేయాల్సిందే అనుకుంటూ. మెంటల్ హాస్పిటల్‌కి వెళ్ళి అక్కడ డ్యూటీలో ఉన్న డాక్టర్ దగ్గరకు తీసుకెళ్ళింది సీత.

సీత, రామ్‌లు వెళ్ళే సమయానికి డాక్టర్‌తో మాట్లాడుతున్న ఒక యువకుడు గదిలో నుంచి బయటకు వెళ్తూ సీత వైపు ఆసక్తిగా చూసుకుంటూ వెళ్ళాడు.

'రామ్మా సీతా' అన్నారు డాక్టర్ గారు సీతను చూడగానే. సీత , రామ్‌లు డాక్టర్ గారి రూమ్‌లోకి వెళ్ళి ఆయన ఎదురుగా ఉన్న కుర్చీలలో కూర్చున్నారు.

'ఎవరూ.. ' అన్నారు డాక్టర్ గారు రామ్ వైపు చూసి.

'నమస్తే డాక్టర్ గారు. ఈయన రామ్ అని జేమ్స్ గారి అసిస్టెంట్' అంది సీత.

'ఓ.. అలాగా.. నైస్ మీటింగ్ యు యంగ్ మాన్' అని రామ్‌తో కరచాలనం చేసి, 'ఏంటి ఫణి గురించి కనుక్కోవడానికి వచ్చావా' అన్నారు డాక్టర్ గారు సీతతో.

'అవును డాక్టరు గారు. ఫణి పరిస్థితి ఎలా ఉంది?' అడిగింది సీత.

'ఫరవాలేదమ్మా. కొంచెం కొంచెం ఇంప్రూవ్‌మెంట్ కనిపిస్తోంది, చూస్తావా ఒకసారి?' అన్నారు డాక్టర్ గారు.

'ఇప్పుడు వీలుపడుతుందంటే ఒకసారి చూసి వెళ్తాం' అంది సీత.

'వై నాట్' అంటూ రూమ్ బాయ్‌ని పిలిచి సీత వాళ్ళ వెంట వెళ్ళి ఫణిని చూపించమన్నారు డాక్టర్ గారు.

వార్డ్ బాయ్ వెంట నడిచారు సీత రామ్‌లు. మెంటల్ హాస్పిటల్‌లో గురించి వినడమే తప్ప ఎప్పుడూ చూడలేదు రాం. సినిమాలలో కొన్ని మెంటల్ హాస్పిటల్స్‌లో పేషంట్లతో కామెడీ చేసే కొన్ని సన్నివేశాలలో తప్ప మరో విధంగా అతనికి మెంటల్ హాస్పిటల్ గురించి తెలియదు.

గదుల లోని పేషెంట్లను చూస్తుంటే చాలా మంది నార్మల్‌గా కనిపిస్తున్నారు. రామ్ వాళ్ళను కుతూహలంగా చూస్తూ ముందుకు వెళ్ళాడు. సీత ముఖం చాలా టెన్షన్‌గా ఉంది. సీతను చూసిన రామ్‌కి ఆ పేషెంట్ ఎవరో ఆమెకు బాగా కావల్సిన వాడని అర్థమయింది.

ఆమె టెన్షన్ కాస్త తగ్గించడానికి ఆమెను కొంచెం డైవర్ట్ చేద్దామనుకున్నాడు రామ్. అలా చేయడం కోసం తమతో వచ్చిన వార్డ్ బాయ్‌ని మాటల్లో పెట్టాడు.

'ఎంత కాలం నుంచి పని చేస్తున్నావు?' అడిగాడు రామ్.

'మూడేళ్ళనుండి చేస్తున్నా సార్' చెప్పాడు వార్డ్ బాయ్.




**జీరో**

**భార్య:** ఏమండీ, నాకివాళ అల్లావుద్దీన్ అద్భుత దీపం దొరికింది.

**భర్త:** రాక్షసుణ్ణి ఏమడిగావు?



**భార్య:** ఏమడిగానంటే...మీ బ్రెయిన్‌పవర్‌ని పదింతలు చెయ్యమన్నాను.

**భర్త:** నిజం! ఐ లవ్ యు!

**భార్య:** కాని, ఏమన్నాడో తెలుసా?

**భర్త:** ఏమన్నాడు?

**భార్య:** జీరోని ఎంత గుణించినా ఫలితం లేదన్నాడు.

'ఇక్కడ పేషెంట్లు అందరూ నార్మల్‌గానే కనిపిస్తున్నారు. అసలు పిచ్చివాళ్ళకు మామూలు వాళ్ళకు తేడా మీకెలా తెలుస్తుంది?' కుతూహలంగా అడిగాడు రామ్.

'చాలా సింపుల్ సార్. ఒక బాత్ టబ్ నిండా నీరు నింపి పక్కనే ఒక స్పూన్, ఒక మగ్, ఒక బకెట్ పెడతాం. టబ్ ఖాళీ చేయమంటాము. వాళ్ళు ఏది వాడతారో చూసి నిర్ణయిస్తాము' చెప్పాడు వార్డ్ బాయ్.

'ఓహో మామూలు వాళ్ళైతే బకెట్ వాడతారు కదా!' అన్నాడు రామ్.

అతని వైపు విచిత్రంగా చూసి, 'మామూలు వాళ్ళు టబ్‌కి ఉన్న ప్లగ్ తీసేస్తారు. ఇప్పుడైతే హాస్పిటల్‌లో బెడ్‌లు ఖాళీ లేవు' అన్నాడు వార్డ్ బాయ్.

సీత తన టెన్షన్ మరచి నవ్వింది. రామ్ తన ప్రయత్నం ఫలించినందుకు సంతోషించి తను కూడా నవ్వాడు.

అంతలో స్కిజోఫ్రినిక్ పేషెంట్లు ఉన్న వార్డుకి వాళ్ళని తీసుకుని వెళ్ళాడు వార్డు బాయ్. రెండు మూడు ఖాళీ రూముల తర్వాత ఒక రూమ్‌లో ఒంటరిగా బెడ్‌పై కూర్చుని ఉన్న ఒక యువకుడు కనిపించాడు. సీత అతన్ని పలకరించింది. సీతతో ముందు బాగానే మాట్లాడినా రామ్‌ని చూసిన తర్వాత వైలెంట్‌గా అయ్యాడు ఆ యువకుడు. లేచి రామ్ వైపు ఆవేశంగా రాబోయాడు. కాని అతని కాళ్ళు బెడ్‌కి చైన్స్‌తో బంధించి ఉండడం వల్ల రామ్‌ని పట్టుకోలేకపోయాడు ఆ యువకుడు.

సీత మొఖం దిగులుతో వాడి పోయింది. పరిస్థితి అదుపు తప్పేలా ఉండడంతో అక్కడ నుంచి వెళ్ళడం పేషెంట్‌కి మంచిది అని వార్డ్ బాయ్ చెప్పడంతో అంతా బయటకు నడిచారు. దిగులుతో తలదించుకుని నడిచింది సీత. సీతకి అక్కడ ఉన్న పేషెంట్‌కి సంబంధం ఏమిటో అర్థం కాని రామ్ తనలో తాను తీవ్రమైన ఆలోచనలలో మునిగిపోతూ అన్యమనస్కంగా నడిచాడు. సీత మూడు బాగయిన తర్వాత ఆమె అసలు విషయం చెప్పే వరకు ఓపిక పట్టక తప్పదు అనుకుని నిట్టూర్చాడు.

(ఇంకావుంది)



# అందాల ఓ చిలుకా...

4

- గొర్లి శ్రీనివాసరావు

## యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

## ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల

హాస్పిటల్ నుంచి వచ్చేదారిలో ఒక చిన్న రెస్టారెంట్ కనిపిస్తే ఆగారు రామ్, సీత. 'కాఫీ?' అడిగాడు రామ్.

మౌనంగా తల ఊపింది సీత. రెస్టారెంట్‌లో కూర్చుని కొంచెం స్థిమిత పడింది సీత. కాఫీ ఆర్డర్ ఇచ్చాడు రామ్. వేడి వేడి కాఫీ తీసుకు వచ్చి వారి ముందుపెట్టి వెళ్ళిపోయాడు వెయిటర్. కాఫీ ఘుమ ఘుమలను ఆస్వాదించి మళ్ళీ మామూలుగా అవ్వడానికి ప్రయత్నిస్తూ సన్నగా నవ్వింది సీత.

రామ్ కూడా ఆమె కన్నులలోకి చూస్తూ మృదువుగా నవ్వాడు. ఆ నవ్వులో 'నీకు నేనున్నాను, ధైర్యంగా ఉండు' అన్న సందేశం తోచిందో ఏమో, సీతకు హాయిగా అనిపించింది. కాఫీ తాగాక మళ్ళీ మామూలు మనిషి అయింది సీత. అక్కడ నుంచి లేచి దగ్గరలో ఉన్న పార్కుకి వెళ్ళి ఒక చోట కూర్చున్నారు. 'నీ మనసులో ఎన్నో సందేహాలు వచ్చి ఉంటాయి. వాటిలో కొన్నిటికైనా సమాధానం చెప్పడానికి ప్రయత్నిస్తాను' అంది సీత.

'సరే చెప్పు' అన్నాడు రామ్ కుతూహలంగా.

'మనం హాస్పిటల్‌లో చూసినతని పేరు ఫణి. చాలా తెలివైనవాడు. నా ఫ్రెండ్ అన్న. అప్పట్లో మెడిసిన్ చదువుతుండేవాడు. మనోహర్ నా ఫ్రెండ్ పై తన చూపు పెట్టాక వాళ్ళను నానా హింసలు పెట్టాడు. ఆ ఇంట్లో వాళ్ళల్లో ఒక్కరినీ వదలకుండా అందరినీ ఏదో రకంగా వేధించాడు. అతను పెట్టే హింసలకు తట్టుకోలేక ఫణి ఇలా అయిపోయాడు' అంటూ మొదలు పెట్టి ఫణి ఆ స్థితికి ఎలా వచ్చాడో చెప్పసాగింది సీత.

గతం ఆమె వివరిస్తుంటే అప్పుడు జరిగిన విషయాలు తన కళ్ళ ఎదుట జరుగుతున్నట్లుగా అనిపించింది రామ్‌కి.

ఎంతో మంది టెన్నిస్ క్రీడాకారిణులను లొంగదీసుకున్నట్లే ప్రజ్ఞను కూడా లొంగదీసుకోవాలి అనే కాంక్ష ఫలించక పోవడంతో మనోహర్ వేరే మార్గాల ద్వారా తన పని సానుకూలం చేసుకోవాలని ఆలోచించేవాడు. అందులో భాగంగా ఆమె అన్న ఫణిని ఒక తప్పుడు కేసులో ఇరికించాలని పక్కాగా ప్రణాళిక రచించాడు మనోహర్. పోలీసు అధికారి దారి తప్పితే ఎంత దుర్మార్గమైన పనులైనా చేయగలడు అన్నదానికి అతను రచించిన రాక్షస ప్రణాళిక ఒక ఉదాహరణ.

ఎప్పటినుంచో తప్పించుకు తిరుగుతున్న 'జాస్' అనే స్కూటర్ లిఫ్టర్ల ముఠా నాయకుడు దొరికాడు పోలీసులకు. అతన్ని వాడుకుని ఫణిని ఇరికించాలని ప్రణాళిక వేసాడు మనోహర్. తనకు సహకరిస్తే తక్కువ శిక్షతో బయట పడేలా చేస్తానని 'జాస్'ని ప్రలోభపెట్టాడు. దానికి సంతోషపడి మనోహర్ ఆడమన్న అబద్ధాలన్నీ ఆడాడు 'జాస్'.

ఆ రోజు సిటీలోని ఒక కోర్టులో 'జాస్'ని ప్రవేశపెట్టారు పోలీసులు.

'జాగర్లమూడి సుబ్బారావు అలియాస్ 'జాస్', బైకుల దొంగతనము కేసు' అనౌన్స్ చేసాడు కోర్ట్ క్లర్క్.

'జాస్ అని పిలవబడే ఈ ముద్దాయి ఇప్పటికి నూటికి పైగా బైకులు దొంగలించాడు మిలార్డ్' అన్నాడు పబ్లిక్ ప్రాసిక్యూటర్, బోనులోకి వచ్చిన జాస్ గురించి చెప్తూ.

ఒక అడ్వొకేట్ లేచి 'నేను ముద్దాయి సుబ్బారావు తరుపున వకాలత్ వేసాను మిలార్డ్. నా క్లయింట్ అప్రూవర్‌గా మారటానికి అనుమతి కోరుతున్నాడు' అన్నాడు.

'పర్మిటెడ్' అన్నాడు మేజిస్ట్రేట్ తన ముందు ఉన్న పేపర్లను ఒకసారి చూసి.

' మా లీడర్ వివరాలు ఇస్తాను దొరా! నన్ను క్షమించి వదిలేస్తే బుద్ధిగా బ్రతుకుతా దొరా' అన్నాడు జాస్ అలియాస్ సుబ్బారావు.

' ఆ వ్యక్తి వివరాలు చెప్పు' అన్నాడు పబ్లిక్ ప్రాసిక్యూటర్.

'వివరాలన్నీ అఫిడవిట్‌లో ఉన్నాయి' అన్నాడు డిఫెన్స్ అడ్వొకేట్.

' ఆ వ్యక్తిని కూడా విచారించి కేసు ఫైల్ చేయండి' అని ఆదేశించాడు మెజిస్ట్రేట్.

ఆ వ్యక్తి వివరాలు కోర్టు గుమాస్తా చదివాడు, 'ఆకుల ఫణికుమార్, సన్నాఫ్ ఆకుల శేఖర్, వృత్తి: విద్యార్థి' అంటూ.

కోర్టు హాల్లో ఒక చోట కూర్చుని ఉన్న మనోహర్ సన్నగా నవ్వాడు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ న్యాయమూర్తికి కనబడకుండా మనోహర్ వైపు బొటన వేలు చూపించి తమ పని విజయవంతం అయిందన్నట్లు సైగ చేసాడు.

***

ఫణి చదువుతున్న మెడికల్ కాలేజీకి పోలీసులు వెళ్ళారు. ప్రిన్సిపాల్ చాంబర్‌కి వెళ్ళి అయన్ని కలిసి తాము ఫణిని అరెస్ట్ చేయడానికి వచ్చామని చెప్పారు. అంత మెరిట్ స్టూడెంట్ ఒక క్రిమినల్ అనేసరికి ఆశ్చర్యపోయాడు ప్రిన్సిపాల్. కాని వారెంట్‌తో వచ్చిన

### జరిగిన కథ

సీనియర్ అడ్వకేట్ మూర్తి దగ్గర జూనియర్‌గా పనిచేస్తోంది సీత. మైనర్‌బాలిక ప్రజ్ఞపై అత్యాచారానికి పాల్పడి ఆమె మరణానికి కారకుడైన డి ఐ జీ ర్యాంకు పోలీసు అధికారి మనోహర్ కేసును డీల్ చేస్తోంది సీత. ఆ రోజు ఎలాగైనా ఆమెను కోర్టుకు రానీయకూడదని మనోహర్ వేసిన కిడ్నాప్ ప్లాన్‌ను ఒక బైక్ వీరుడు మెరుపులా దూసుకువచ్చి భగ్నం చేశాడు. ఆమెను సురక్షితంగా కోర్టుకు చేర్చాడు. డిటెక్టివ్ జేమ్స్ దగ్గర సహాయకుడుగా చేరిన రామ్ ప్రజ్ఞకేసులో సాక్ష్యాలు సేకరించే అసైన్‌మెంట్ చేపట్టాడు. డిటెక్టివ్ ఆఫీసులో సీతా, రామ్ ఒకర్నొకరు తారసపడతారు. రామ్ ప్రారంభించిన పనికి సీత తనవంతుగా పూర్వపరాలను, అవసరమైన సమాచారాన్ని అందించడం ప్రారంభించింది. తర్వాత...



పోలీసులను చూసి ఏమీ చెప్పలేక, పర్మిషన్ ఇచ్చాడు. ఫణిని వెతుక్కుంటూ కాలేజీ ఆవరణలోకి వెళ్ళారు పోలీసులు.

కాలేజి కాంటీన్ బయట ఉన్న కుర్చీలలో కొందరు విద్యార్థులు కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. వారిలో ఫణి కూడా ఉన్నాడు.

'ఏరా రవి, నిన్న సుజాతతో బాగా తిరిగినట్లున్నావు?' అని అడిగాడు ఫణి తన గ్రూపులోని ఒక ఫ్రెండ్‌ని 'అవునురా నూన్ షోకి వెళ్ళాము' అన్నాడు రవి.

'వాడికేంట్రా బాబూ వాడి లైఫే లైఫ్. ఫుల్ ఎంజాయ్ చేస్తున్నాడు' అన్నాడు మరో ఫ్రెండ్.

'సినిమా చూసాక ఏం చేసావురా?' అన్నాడు ఫణి.

'మెక్ డొనాల్డ్ లో లంచ్ చేసాం రా' అన్నాడు రవి కొంచెం ఇబ్బందిగా.

'నీ అయ్య! బాగా బలిసిందిరా నీకు. ఎంత ఖర్చయింది?' అన్నాడు ఇంకో ఫ్రెండ్.

'ఎనిమిది వందల యాభై' అన్నాడు రవి.

'ఎందుకురా అంత తక్కువ ఖర్చుతో ఊరుకున్నావు? సాయంత్రం షాపింగ్‌కి కూడా వెళ్ళాల్సింది' అన్నాడు మరో ఫ్రెండ్ ఉక్రోషంగా.

'దాని దగ్గర ఎనిమిది వందలే ఉన్నాయిరా. నా యాభై కూడా ఖర్చయిపోయాయి' అన్నాడు రవి.

'వీడికి సిగ్గు లేదురా. గాళ్ ఫ్రెండ్ దగ్గర డబ్బులు తీసుకుంటున్నాడు' అన్నాడు ఫణి గట్టిగా నవ్వుతూ.

అప్పుడే ప్రిన్సిపాల్‌ని వెంట పెట్టుకుని అక్కడకు వచ్చిన పోలీస్ ఇన్‌స్పెక్టర్, 'అవును.. వాడికి సిగ్గు లేదు.. నువ్వైతే ఏదైనా బైక్ కొట్టేసి అమ్మేస్తావు. కావలసినంత డబ్బు' అంటూ వ్యంగ్యంగా అన్నాడు. ఫణి అయోమయంగా చూసాడు అతని వైపు.

'వీడిని అరెస్ట్ చేయండి' అని ఫణి కాలర్ పట్టుకుని మొరటుగా లాగాడు ఇన్స్‌పెక్టర్. కానిస్టేబుల్స్ వెంటనే అతని చేతులకు బేడీలు వేసారు.

'మీరంతా మర్యాదస్తుల్లా ఉన్నారు, మరి వీడితో తిరుగుతున్నారేంటి. వీడు బైకుల దొంగ. పెద్ద గ్రూప్ మెయిన్‌టైన్ చేస్తున్నాడు' అన్నాడు ఇన్‌స్పెక్టర్.

తమ స్టూడెంట్ బైకులు దొంగిలించే ముఠాకి నాయకుడని తెలిసి తనకు చాలా బాధగా ఉందన్నాడు ప్రిన్సిపాల్.

తనకేమీ తెలియదని, అరిచి చెప్పాడు ఫణి. పోలీసులు అతని చేతులకు బేడీలు వేసి నెట్టుకుంటూ, అవమానకరంగా మాట్లాడుతూ తీసుకువెళ్ళి జీప్ ఎక్కించారు.

తక్కిన స్టూడెంట్స్ అంతా జరిగిన దాన్ని చూసి నమ్మాలో నమ్మకూడదో తెలియక అచేతనంగా చూస్తూ ఉండిపోయారు. ఫణి ఫ్రెండ్ రవి మాత్రం తన మొబైల్ తీసి రింగ్ చేసి 'అంకుల్ ఫణిని పోలీసులు అరెస్ట్ చేసి తీసుకెళ్తున్నారు' అని చెప్పాడు, ఫణి తండ్రితో.

***

ఇంట్లో ప్రజ్ఞ, సీత, శేఖర్, సీత తల్లి అరుంధతి కూర్చుని ఉన్నారు. అంతా గంభీరంగా ఉన్నారు. ఒకళ్ళనొకరు పలకరించుకోవడం లేదు. ఎవరికి వారే దీర్ఘాలోచనలలో మునిగి ఉన్నారు. చిన్న శబ్దం అయినా వీధి గుమ్మం వైపు ఆశగా చూస్తున్నారు ఫణి వచ్చాడేమో అన్నట్లు.

అంతలో ఫణిని బెయిల్ పై విడిపించుకుని ఇంటికి తీసుకువచ్చాడు సీత తండ్రి ఆనందరావు. ఫణి తన తండ్రిని 'నువ్వు చేతకానివాడివి. అందుకే ఆ మనోహర్ నన్ను తప్పుడు కేసులో ఇరికించినా ఏమీ చేయలేకపోయావు' అని ఆవేశంగా నిందిస్తూ ఏడ్చాడు.

పోలీసులు పెట్టే హింస ఎలా ఉంటుందో ఊహించగల పెద్దలు ఫణి బాధను అర్థం చేసుకున్నారు. అందరికీ కోపం వస్తోంది కాని పోలీసులను ఎలా ఎదుర్కోవాలో తెలియదు.

'మనోహర్ దుర్మార్గం గురించి హోమ్ మినిస్టర్‌కి కంప్లైంట్ చేస్తాను' అన్నాడు ఆనందరావు పళ్ళు కొరుకుతూ.

***

అది జరిగిన కొద్ది రోజులకు పోలీసులు ఫణి ఇంటికి వెళ్ళారు. ఇంట్లో ప్రజ్ఞ, ఫణి ఉంటారు. ప్రజ్ఞను చూసుకుంటూ సీత తల్లి అరుంధతి కూడ అక్కడే ఉంది. ప్రజ్ఞ తండ్రి శేఖర్ ఏదో పనిపైన బయటకు వెళ్ళాడు.

'ఏరా బెయిల్ తీసుకున్నాక బుద్ధిగా ఉంటారు అనుకుంటే, మనోహర్ సార్ పైన హోమ్ మినిస్టర్‌కే కంప్లైంట్ చేస్తారా? ఎంత పొగ్రా మీకు?' అంటూ పోలీసులు ఫణిని లాక్కెళ్ళి జీపులో పడేసారు.

ప్రజ్ఞ అది చూసి భయపడిపోయి ఏడవడం మొదలు పెట్టింది. అరుంధతి తన భర్త ఆనంద్‌కి ఫోన్



చేసి విషయం చెప్పింది. అప్పుడే బయట నుంచి వచ్చిన శేఖర్ జరిగింది విని తల పట్టుకుని నేలపైన కూలబడ్డాడు.

మనోహర్ పంపిన పోలీసులు గుర్తు తెలియని చోటికి తీసుకెళ్ళి చిత్ర హింసలకు గురి చేసారు. అతనితో తెల్ల కాగితాల మీద సంతకాలు తీసుకున్నారు. ఆ తర్వాత ఫణి చేత అతని తండ్రికి ఫోన్ చేయించారు.

'నాన్నా నన్ను ఎలాగైనా కాపాడు, ఈ హింస తట్టుకోలేక పోతున్నాను' అంటూ ఫణి గుండెలు పగిలేలా ఏడవడం మొదలుపెట్టాడు.

గత్యంతరం లేని స్థితిలో శేఖర్ మనోహర్‌పై చేసిన ఫిర్యాదు వెనక్కి తీసుకోవడానికి ఒప్పుకున్నాడు.

***

'మనోహర్ నా ఫ్రెండ్ ప్రజ్ఞను వేధించడమే కాక, ఆమె కుటుంబాన్ని కూడా హింసలకు గురిచేసాడు. వాటి పర్యవసానంగానే ప్రజ్ఞ చనిపోయింది. ఫణి పిచ్చివాడు అయిపోయాడు' అంటూ జరిగిన విషయాలను వివరంగా చెప్పింది సీత.

సీత ఆ వివరాలు చెప్తుంటే ఆమె కళ్ళు వర్షించాయి. ఆమె చెప్పేది వింటూ రామ్‌నోట మాటరానట్లుయి ఉండిపోయాడు.

చెప్పడం పూర్తి చేసి తన కళ్ళు తుడుచుకుంది సీత.

సీత చెప్పింది విన్న రామ్‌కి ఒక పక్క చిన్నారి ప్రజ్ఞను ఆమె కుటుంబాన్ని వేధించిన మనోహర్‌పై కోపం, మరో పక్క చిన్ననాటి స్నేహితురాలి కోసం పట్టుదలగా న్యాయ పోరాటం చేస్తున్న సీతపైన అభిమానం ఒక్కసారిగా కలిగాయి.

'అయామ్ సారీ సీతా! పోలీసు డిపార్ట్‌మెంట్‌కే మాయని మచ్చ ఈ మనోహర్' అన్నాడు రామ్ సానుభూతిగా!

'మనోహర్‌కి శిక్ష పడాలి అని న్యాయపోరాటం చేస్తూనే ఉన్నాము. కాని కేసుని సాగదీస్తూ తమాషా చూస్తున్నాడు మనోహర్. ఈ పదేళ్ళలో అతని పలుకుబడి మరింత పెరిగింది. నా స్నేహితురాలికి జరిగిన అన్యాయం మరే ఆడపిల్లకు జరగకూడదు. దోషి ఎంత గొప్ప స్థానంలో ఉన్నా చట్టానికి అతీతుడు కాదు. శిక్ష నుంచి తప్పించుకోలేడని నా నమ్మకం. దాన్ని ఋజువు చేయాలని చూస్తున్నా. డాక్టర్ కావాలనుకున్న నేను మనసు మార్చుకుని లా చదవడం కూడా అందుకే' అంది సీత.

'నీ సంకల్పం నెరవేర్చడానికి, కేసు గెలవడానికి కావల్సిన సాక్ష్యాన్ని సాధిస్తాను. ప్రామిస్' అన్నాడు రామ్.

'ప్రజ్ఞ సంఘటన జరిగాక నాకు పోలీసులంటనే అపనమ్మకం ఏర్పడింది' అంది సీత.

'పోలీసుల్లో మంచివాళ్ళు కూడా ఉంటారు' అన్నాడు రామ్ కాస్త ఇబ్బందిగా.

'ఏమో నేను నమ్మలేను' అంది సీత.

'మా నాన్నగారు కూడా పోలీసే. అర్ధరాత్రి ఒక అమ్మాయిని రేప్ చేస్తున్న వీధి రౌడీలను ఎదిరించి ఆమెను కాపాడే సమయంలో వాళ్ళ కత్తిపోటులకు ఆయన బలయిపోయారు' అన్నాడు రామ్, నింపాదిగా.

'అయామ్ సారీ. పోలీసుల్లో మంచివాళ్ళు కూడా ఉంటారని ఈరోజు తెలిసింది నాకు' నొచ్చుకుంటూ అంది సీత.

'ఇట్సాల్ రైట్. నీ ఫ్రెండ్ తండ్రి ఇప్పుడు ఎక్కడ ఉంటున్నారు?' అన్నాడు రామ్.

'ఆయన ఈ ఊర్లోనే ఒక ఓల్డ్ ఏజ్ హోమ్‌లో మానేజర్‌గా ఉన్నారు. ఆయన ఉండేది కూడా అక్కడే' అంది సీత.

'ఆయనని కూడా కలిస్తే మనకు ఏదైనా ఒక క్లూ దొరకొచ్చు. నీకు అభ్యంతరం లేకపోతే వెళ్ళి వద్దాం' అన్నాడు రామ్.

'అలాగే వెళ్దాం. రేపెలాగూ ఆదివారమే కదా! ఉదయాన్నే వెళ్దాం' అంది సీత.

'సరే రేపు తొమ్మిది గంటలకల్లా నేను జేమ్స్ ఆఫీసు దగ్గర వెయిట్ చేస్తుంటాను' అన్నాడు రామ్.

'అక్కడెందుకు. తిన్నగా మా ఫ్లాట్‌కి రా, కాస్త అమ్మానాన్నలను చూసినట్లుంటుంది, ఓ కప్పు కాఫీ




## బొట్టెట్టి...

**హో**టల్లో టిఫిన్ చేస్తూ గొంతెత్తి పెద్దగా పాడాడతను. పాట పూర్తయింది. హోటల్లో అంతా ఆనందించారు ఆ పాటకి. చప్పట్లు కొట్టారు. ప్లేటులో చేయి కడుక్కుని వెళ్ళిపోతుంటే అతన్ని అడ్డగించాడు సర్వర్.



"బిల్ కట్టవా?" అడిగాడు.

"పాడాను, మీరంతా ఆనందించారు, చాలదా?"

"నిన్ను పాడమని బొట్టెట్టి చెప్పామా?" కోపగించుకున్నాడు సర్వర్.

"టిఫిన్ చేసినందుకు డబ్బులివ్వాలని నాకూ ఎవరు బొట్టెట్టి చెప్పలేదు మరి." అన్నాడతను.

తాగి బయల్దేరొచ్చు' అంది సీత.

***

ఆ రోజు మెడికల్ కాలేజి నుంచి హాస్టల్‌కి వస్తున్న అమ్మాయిల వెనకగా ఒక ఓపెన్ జీప్‌లో కొందరు యువకులు ఫాలో అయ్యారు. అంతా ట్రెండీ బట్టలు వేసుకుని స్టైల్‌గా ఉన్నారు. అమ్మాయిలకు ఫోజులు కొడుతూ వాళ్ళ దృష్టిలో పడాలని వాళ్ళ శక్తి కొద్దీ ప్రయత్నించారు ఆ కుర్రాళ్ళు. అమ్మాయిల గుంపులోని కొందరు వాళ్ళను చూసి నవ్వారు. కొందరు చేతులు ఊపారు. తర్వాత బస్సు ఎక్కి వెళ్ళిపోయారు. అమ్మాయిలు వాళ్ళు. జీప్ కొంత దూరం ఆ బస్సుని వెంబడించింది. రోజూ ఉండే రొటీన్‌కి భిన్నంగా ఆ రోజు గడిచినందుకు అమ్మాయిలలో కొందరికి హుషారు కలిగింది.

అమ్మాయిల స్పందన చూసి అబ్బాయిలకు ఆనందం కలిగింది. హుషారుగా వాళ్ళు కూడా చేతులు ఊపి గోల చేసారు.

ఆ జీప్‌ని వంశీ డ్రైవ్ చేస్తున్నాడు. అతని పక్కన మదన్ కూర్చుని ఉన్నాడు. వంశీకి అమ్మాయిల నుంచి వచ్చిన స్పందన చూసి 'అమ్మాయిలను పడేయడంలో నీ స్టైల్ సూపర్' అన్నాడు వెనక నిఖిల్ వంశీతో.

'చేతిలో కావలసినంత డబ్బుంటే కోరుకున్న సుఖం కాళ్ళ దగ్గరకు వస్తుంది' కన్ను కొట్టి అన్నాడు వంశీ.

'నీకేం తక్కువరా, ఎన్నైనా చెప్తావు. మీ తాత మినిస్టర్ కదా' అన్నాడు వెనక నుంచి ఒక ఫ్రెండ్.

'మదన్‌కి మాత్రం ఏం తక్కువ, వాళ్ళ నాన్న పెద్ద పోలీస్ ఆఫీసర్' అన్నాడు మరో ఫ్రెండ్. మనోహర్ ఒక్కగానొక్క కొడుకు మదన్!

'అవును మదన్, నువ్వు ట్రై చేస్తే నీకూ పడతారు అమ్మాయిలు. మరి ఎందుకు ట్రై చేయవో నాకు అర్థం కాదు?' అన్నాడు వంశీ మదన్‌తో.

'ఎందుకో అమ్మాయిలు కౌగిలిలో కదులుతూ ఉంటే నాకు బాగుండదు' అన్నాడు మదన్, వేదాంతిలా చూస్తూ. అతనికి అటువంటి ఆలోచన కలగడానికి ఒక ప్రత్యేకమైన కారణం ఉంది.

మదన్ చిన్నతనంలో అతని తండ్రి మనోహర్ టెన్నిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఉండేవాడు. తన అఫీషియల్ బంగళాకి అనుబంధంగా టెన్నిస్ కోర్టుని డెవలప్ చేయించాడు. బంగళా గారేజికి ఏసి పెట్టించి దాన్నే తన టెన్నిస్ ఆఫీస్ రూమ్‌గా వాడుకునేవాడు.

ఆ గదిలోనే ఎందరో టెన్నిస్ క్రీడాకారిణులను టోర్నమెంట్లకు ఆడిస్తానని ప్రలోభపెట్టి లొంగదీసుకునేవాడు. చిన్నతనంలో రోజూ ఆ గారేజి సందులో నుంచి చూడడం ఎలాగో మదన్‌కి అలవాటయింది. కాని ఆ రోజు మదన్ లోపలికి చూసినప్పుడు మాత్రం అతనికి కనిపించిన సీన్ ఎప్పటిలాగా లేదు. ఆ రోజు మనోహర్ చేతుల్లో నుంచి తప్పించుకోవడానికి పెనుగులాడుతూ గింజుకుంటోంది ఒక అమ్మాయి.

ఆ దృశ్యం అతని స్మృతిపథంలో చెరిగిపోకుండా నిలిచిపోయింది. ఆమె రూపం మళ్ళీ అతని మనసులో మెదిలింది. ఆమె ఎవరో అయితే తను మరిచిపోయేవాడేమో గాని ఆమె తన క్లాస్‌మేట్. అంతే కాదు ఆ అమ్మాయి అంటే మనసులో ఎంతో ఇష్టం ఉండేది మదన్‌కి! ఆ సంఘటన అతని మనసుపై తీవ్రమైన ప్రభావం చూపింది! అది అతని ఆరోగ్యాన్ని దెబ్బతీసింది. సైకియాట్రిస్టులకు చూపించి ట్రీట్‌మెంట్ ఇప్పించాడు మనోహర్. శారీరకంగా లోపం లేకపోయినా మదన్ ఆలోచనా విధానంలో చాలా స్పష్టమైన మార్పు ఉంది. అమ్మాయిలతో అతను మాట్లాడటం వాళ్ళ ఫ్రెండ్స్‌లో ఎవరూ చూడలేదు.

ఏదో జోక్ గుర్తుకి తెచ్చుకుని గట్టిగా నవ్వాడు నిఖిల్. 'ఏదో సినిమాలో చూసాను. ఒక స్టిల్ ఫోటోగ్రాఫర్ బతికున్న మనుషులను ఫోటో తీయను అంటాడు. ఎందుకో తెలుసా?'

'ఎందుకు?' అన్నాడు వంశీ నవ్వుతూ.

మదన్ మాత్రం సీరియస్‌గా బయటకు చూస్తూనే ఉంటాడు తన ఆలోచనల్లో మునిగి.

'బతికున్న వాళ్ళు కదులుతుంటారు కదా. అందుకే స్టిల్‌గా కదలకుండా ఉంటారని శవాలనే ఫోటోలు తీస్తుంటాడు' నవ్వుతూ అన్నాడు ఆ ఫ్రెండ్. అది విన్న వంశీ పెద్దగా నవ్వుతూ 'విన్నావా' అని మదన్ వీపు మీద చరిచాడు.

మదన్ ఒక బలవంతపు నవ్వు నవ్వాడు.

***

చిమ్మ చీకటి అంతటా పరుచుకున్న అమావాస్య రాత్రి అది. ఊరికి దూరంగా విసిరేసినట్లుగా ఉంది ఆ ఏరియా. ఇప్పుడిప్పుడే రియల్ ఎస్టేట్ అభివృద్ధి చెందుతుండటంతో అపార్ట్‌మెంట్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి. స్ట్రీట్ లైట్లు ఇంకా వేయని కారణంగా రోడ్డు మీద ఎవరు నడుస్తున్నారో కూడా తెలియని పరిస్థితి. ఊరకుక్కలు అప్పుడప్పుడు అరిచే అరుపులు తప్ప అంతటా నిశ్శబ్దం పరుచుకుని ఉంది. దూరంగా ఒక ఆకారం ఊగుతూ, తూలుతూ నడుస్తున్నట్లు కనిపించింది.

చేతిలో ఉన్న చిన్న టార్చ్ దారి చూపుతుండగా అతను చీకటిలో నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఒళ్ళు ఊగుతున్నా, మెదడు మత్తులో తూగుతున్నా తనకి కావలసిందేమిటో బాగానే తెలుసు అతనికి. పగటి పూట ఆ ప్రాంతాలు బాగా తిరిగిన వాడిలా ఉన్నాడు. అలవాటు చొప్పున నడుస్తున్నట్లున్నాడు. ఎక్కడికి వెళ్తున్నాడో బాగా తెలిసినట్లే ఉంది. ఒక పాత ఇంటి దగ్గర ఆగాడు. గిరిజన బాలికల హాస్టల్ అని దాదాపుగా చెరిగిపోయినట్లు ఉన్న అక్షరాలు ఉన్నాయి ఆ బోర్డుపై. అవి పగలే స్పష్టంగా కనబడవు, ఇక చీకటి రాత్రిలో కనిపించే ప్రసక్తే లేదు.

ఆ డాబా పక్కన నిర్మాణంలో ఉన్న భవనంలోకి వెళ్ళాడు అతను. మొదటి అంతస్తుకి వెళ్ళి అక్కడ నుంచి గిరిజన హాస్టల్ డాబా మీదకు సుళువుగా దుమికాడు. ఆ డాబా పైన వరుసగా అమ్మాయిలు పడుకుని నిద్ర పోతున్నారు. అడవిలో వేటకు వెళ్ళిన పులి జింకల గుంపులో ఆఖరున ఉన్న జింకను తన ఆహారంగా మార్క్ చేసుకున్నట్లు అతను అక్కడ పడుకుని ఉన్న అమ్మాయిల్లో చివరగా పడుకుని ఉన్న ఒక చిన్న అమ్మాయిని తన టార్గెట్‌గా ఎంచుకున్నాడు.

## నీదనేది అందరిదీ!



**స**మయానికీ సందర్భానికీ మధ్య
సయోధ్యలా ఉండాలిప్పుడు

హృదయం అదృశ్యవీణా తంత్రులు మ్రోగిస్తుంటే
తెలియాల్సింది నిన్నటి జాడలే

అస్వాధీనశక్తి, నిష్కృతిబంధక స్వేచ్ఛగా మారాలంటే
మనో లోకంలో దారితప్పి తిరుగుతున్న భావాల్ని
పట్టుకోవాల్సిందే!
పరస్పర వైరుధ్యాలు తేనె పట్టు చుట్టున్న తేనెటీగలు
మహీనభాలు దీర్ఘ ఉచ్ఛ్వాస నిశ్వాసలు, పక్కన చేరే
మంచీ చెడులు

నిశాంధకారాల్లా ఎత్తుపల్లాల మైదానం
మనసునల్లుకున్న ఆకారశూన్య చలనశూన్య భావాలు
దిక్కులు మారుస్తున్న గాలి మోసుకొచ్చే ముచ్చట్లు –
ఊహలు చేసే గిలిగింతలు
వాన ఆగగానే ఆకాశం శుభ్ర పడ్డట్టు ఒక దృశ్యం!
అనిశ్చయ కలగాదు! జీవన సాగుబడిలో!!
సదవకాశాల కోసం సత్యం రహస్యాల్లో
గడ్డ కట్టుకుపోయినట్లున్నా సాగాలి ప్రయత్నాలు

నిర్మానుష్య ఆకాశంపై భయ సంతోషాలు
విహరించడం
కాలనాగు బుసలు, సీతాకోక రంగులు
దుఃఖం మనస్సులోని ఒకానొక రూపం,
అంతరి వస్తువు.
కష్టకాలంలో నిర్గమన ద్వారం కొరకు అన్వేషణ
తన్ను తాను వశమొనర్చుకుంటే కలిగే ఉపశమనం
ఒక పచ్చని అడవిలో ఎండిపోని చెట్టు
చిగురులు చిరునవ్వులు చిందించేందుకు
సంకటాల చెరల నుండి విడిపోవాలంటే
చివరాంకం వరకు తప్పని ఈ ప్రయాణంలో
తనదైన ప్రత్యేకతతో ఆలోచన సాగించ
తప్పదిక ఒప్పుకోక నలుగురితో నడక

–కొండపల్లి నీహారిణి

సెల్: 98663 60082

శబ్దం కాకుండా మెల్లగా తన టార్గెట్‌ని చేరుకున్నాడు. దారిలో ఏదో బరువైన వస్తువును పికప్ చేసినట్లు న్నాడు, అతని చేయి పైకి ఎత్తినప్పుడు పులి పంజా నీడలా కనిపించింది ఆ వస్తువు.

వేగంగా చేతిని కిందకు దింపాడు అతను. 'దబ్' మన్న శబ్దం వచ్చింది. కొంచెం సేపు అక్కడ పడుకున్న వారిలో ఎటువంటి కదలికలు కనిపిస్తాయేమో అని ఎదురుచూసి అలాంటి సూచనలేమీ కనపడకపోవ డంతో దెబ్బతిన్న అమ్మాయి శరీరాన్ని ఈడ్చుకుని ఆ డాబాలోనే మరో మూలకు లాక్కెళ్ళిపోయాడు ఆ మృగాడు.

అమ్మాయి ఉన్న చోట ఇప్పుడు ఖాళీ స్థలం కని పించింది. అక్కడ చిందిన ఆ పసిదాని రక్తం మాత్రం సూర్యోదయం తర్వాతే కనిపిస్తుంది! అప్పటికి ఆ మృగాడు ఎక్కడుంటాడో ఎవరికీ అంతుపట్టదు!!

***

డైనింగ్ రూమ్‌లో ఆడపిల్లలు టీవీ చూస్తూ ఉంటారు. చిన్న పిల్లల పాటల కార్యక్రమం ఒకటి వచ్చింది. అది అవుతూనే బ్రేకింగ్ న్యూస్ అని వచ్చింది.

'నగరంలో సంచలనం సృష్టిస్తున్న సంఘటన నగర శివార్లలోని గిరిజన హాస్టల్‌లో జరిగింది. పద్నా లుగేళ్ళ బాలిక అమానుష హత్య, అత్యాచారం' అంటూ న్యూస్ రీడర్ చెప్పింది. కొన్ని విజువల్స్ కూడా చూపించారు. పోలీసులు కేసుని పరిశోధిస్తు న్నామని మీడియా ప్రతినిధులతో చెప్పారు.

ఆ వార్త వినగానే అమ్మాయిలు అలర్ట్ అయ్యారు. చెవులప్పగించి న్యూస్ వింటూ ఆ విజువల్స్ చూసారు. వాళ్ళంతా ఆ సంఘటన గురించి భయం భయంగా మాట్లాడుకుంటూ ఉన్నారు.

అప్పుడే అటుగా వచ్చిన రాజయ్య. భయం, ఆందోళన కలగలిపిన భావాలు అమ్మాయిల ముఖాల్లో తాండవించడం చూసి, 'ఏంటమ్మా అంతా సీరియస్‌గా ఉన్నారు?' అన్నాడు, అమ్మాయిలతో.

'ఎవడో దుర్మార్గుడు ఒక అమ్మాయిని హాస్టల్‌లో మర్డర్ చేసేసాడు' అంది ఉష.

'ఏదో లవ్ ప్రోబ్లమ్ అయ్యుంటాది. ఈ మధ్య ఆడపిల్లల పైన అలాంటి అటాక్స్ ఎక్కువయ్యాయి' అన్నాడు అంతా తెలిసినట్లు.

'చాల్లే రాజయ్యా, తెలియకుండా మాట్లాడకు. ఆ అమ్మాయి చిన్నపిల్ల. ఎనిమిది చదువుతుంది అంతే' అంది ఉష.

'అయితే వాడు సైకో అయింటాడు. చిన్న పిల్లల మీద వాడికి మద పిచ్చి ఉండి ఉంటది' అన్నాడు సర్వం నాకు తెలుసు అన్నట్లు ఫోజు పెడుతూ.

'మాకు అదే భయంగా ఉంది' అంది కావ్య.

'ఎందుకమ్మా భయం. కావాలంటే మన అన సూయ ఫోటో పెద్దది చేసి గేటు దగ్గర కట్టేద్దాం' అన్నాడు రాజయ్య. గదులు ఊడుస్తూ అప్పుడే అక్క డకు వచ్చిన పనిమనిషి అనసూయతో 'ఏమే నీ ఫోటో అంట ఒకటియ్యి అమ్మాయిగారికి' అన్నాడు.

ఫోటో మాట వినగానే అనసూయ కులుకుతూ ఒళ్ళంతా వంకర్లు పోయింది.

'నా ఫోటో ఎందుకు?' అంది సిగ్గు పడుతూ.

'నీకు సంబంధాలు సూత్తారంట' అన్నాడు రాజయ్య.

# మనిషన్నాక....




**మ**నిషన్నాక
పరుగెత్తే కాలం మీద
పచ్చబొట్టై కనిపించాలి!
దుఃఖాన్ని
అమ్మలా హత్తుకొని
జీవన గమనం మార్చే ఆలోచనలకు
ఆలంబనమై నిలవాలి!
లోన నిద్రావస్థలో విత్తై దాగిన ఆనందం



జీవధాతువై అంకురించాలంటే
జీవితాన్ని పోరాటంతో దున్నుకోవాలి!

తెలుసుకోవాలేగాని జీవితంలో
వసంత శిశిరాల చక్రగమనం
పూవు ముళ్ళకున్న సంబంధమే!
కాలరేఖ మీద లక్ష్యాన్ని వెతుక్కోవాలి

బతుకు జంజాటం అన్నాక
నిప్పుల వానల్లో నానక
విషాదపు ఉబ్బలిలో చిక్కక
అంతరంగం అరవిందమై
విరబూయదని తెలియాలి!
పోగేసే సంపద
సమతుల్యం లోపిస్తే
విషతుల్యమై చివరకు
చిప్పకూడే సిద్ధిలాసమని ఎరగాలి!
మనసు ఉపరి తలంపై
కన్నెప్పల తెరల మాటున కలల వాన
చినుకు చినుకు జతగట్టి
ఎంచక్కా...
ఏరువాక పదునై అదునే యిస్తుందో
అత్యాశల ఉప్పెనై ఉసురే తీస్తుందో
అనుభవ నిష్ఠతోనే ఆకళించుకోవాలి

–కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి
సెల్: 99487 74243

'నన్నెవరు సేసుకుంటారులే, నీకు ఆసికాలకు తక్కువలేదు' మూతి ముడుచుకుంటూ అంది అన సూయ.

'అది కాదు అనసూయా, నీ ఫోటో పెద్దది చేయించి గేటు దగ్గర పెడతాడంట' అంది ప్రశాంతి.

'ఎందుకమ్మా' అంది అనసూయ అయోమయంగా.

'ఎందుకేంటే పిచ్చిమొగమా, నీ ఫోటో గేటు దగ్గర ఉంటే ఈ హాస్టల్ లోకి అడుగు పెట్టే దమ్ము ఏ దొంగోడికి ఉండదు అంటున్నా. ఒక్కసారి సూత్తే వందసార్లు పీడకలలొస్తాయి. భయపడి సస్తారంతే' సీరియస్‌గా అన్నాడు రాజయ్య.

పిల్లలందరూ తమ టెన్షన్ మరిచి కిలకిలా నవ్వారు.

'నువ్వో పెద్ద అందగాడివనుకున్నావా? వార్డెన మ్మకు చెప్తా ఉండు నీ సంగతి' అని చీపురు తీసుకుని విసవిస వెళ్ళిపోయింది అనసూయ.

టివిలో వచ్చిన బ్రేకింగ్ న్యూస్ గురించి ఆలోచిం చడం మాని నవ్వుకుంటూ ఉషారుగా తమ పనులు చేసుకోవడం మొదలుపెట్టారు అమ్మాయిలంతా.

***

ఆ న్యూస్ అయిటమ్‌ని సీత ఇంట్లో అందరూ చూసారు. అరుంధతి ఆ వార్తకు చాలా డిస్టర్బ్ అయింది. చూడండి ఆడపిల్లలకు రక్షణ ఎంత ఉందో మన సమాజంలో. మీరేమో ఇంకా దుస్సాహసాలు చేస్తుంటారు. అమ్మాయితో చేయిస్తుంటారు. నాకు ప్రాణం పోయినంత బాధగా ఉంది ఇవన్నీ చూస్తుంటే' అంటూ కన్నీళ్ళు పెట్టుకుంది.

ప్రతి దాన్నీ మన ఇంటి వాళ్ళతో పోల్చుకుని బాధపడతావేంటి అరుంధతి! ఒకప్పుడు నువ్వు ఎంత ధైర్యంగా ఉండేదానివి. ఇప్పుడు మరీ పిరికిగా తయా రయ్యావు' అన్నాడు ఆనందరావు.

'అది కాదులే నాన్నా ప్రజ్ఞకు జరిగిన అన్యాయం, ఆమె పడిన చిత్ర హింస అమ్మ మనసుని బలహీనం చేసాయి అంతే' అంది సీత నిర్లిప్తంగా.

' నా బాధ అర్థం చేసుకున్నావు గాని, నా మాట విని ఆ దుర్మార్గుడి జోలికి వెళ్ళకపోతే నేనెంత సంతోషి స్తానో తెలుసా' అంది అరుంధతి.

'అది మాత్రం జరగదమ్మా, ఆ నీచుడిని వదలను, కావాలంటే నా ప్రాణాలన్నా వదిలేస్తాను' అంది సీత.

'ఛీ, ఏమిటా మాటలు, పైన తథాస్తు దేవతలుం టారనే భయం కూడా లేకుండా' అని అక్కడ నుంచి లేచి వెళ్ళి పోయింది అరుంధతి. ఆమెను ఊరడించ డానికి ఆనందరావు కూడా లేచి వెళ్ళాడు.

ఒంటరిగా కూర్చున్న సీత 'హాస్టల్‌లో అంత మంది అమ్మాయిలు ఉంటే వారి భద్రతకు ఏం ఏర్పాట్లు చేసారు' అని ఆలోచిస్తూ ఉంది.

***

అదే సంఘటనను తమ ఇంట్లో టివిలో చూసిన శ్యామ్ సుందర్ వసంతలు, రాధను సెక్యూరిటీ బాగా ఉన్న హాస్టల్‌లో చేర్పించాలని తాము తీసుకున్న నిర్ణయం ఎంత మంచిదో అర్థం చేసుకొని 'హమ్మయ్య' అనుకున్నారు. మనిషికి భవిష్యత్తులో ఏం జరుగు తుందో తెలుసుకునే శక్తి లేదు. ఉంటే వాళ్ళు మరోలా ఆలోచించేవారు!

(ఇంకా వుంది)



**మ**రుసటి రోజు ఉదయం ఎనిమిది గంటలకే సీత వాళ్ళు ఉండే ఫ్లాట్‌కి వెళ్ళిపోయాడు రామ్. అరగంట పాటు బయట వెయిట్ చేసి అప్పుడు ఆమెకు కాల్ చేద్దామనుకున్నాడు. కాని బాల్కనీలోకి వచ్చి టవల్ ఆరబెడుతున్న సీతకు రామ్ కనిపించి ఆశ్చర్యపోయింది. వెంటనే పైకి రమ్మని సైగ చేసింది.

'లోపలికి రాకుండా కిందే ఉండిపోయావే' అంది సీత రామ్‌ని ఫ్లాట్ డోర్ దగ్గరే నిలబెట్టి.

ఏం చెప్పాలో తెలియక నసుగుతున్న రామ్‌ని సీత తండ్రి ఆనందరావు రక్షించాడు. 'రావయ్యా రా, సీత నీ గురించి అంతా చెప్పింది' అంటూ లోపలికి పిలిచాడు.

'నమస్కారమండీ' అంటూ చేతులు జోడించి నమస్కరించాడు రామ్.

'ఏమోయ్, అమ్మాయి ఫ్రెండ్ వచ్చాడు టిఫిన్ పట్టుకురా' అని అరిచి చెప్పాడు ఆనందరావు.

'నాకు తెలియదనుకున్నారా అతిథి మర్యాదలు. హోటల్‌లో సర్వర్‌లా అరుస్తున్నారేంటి' అంటూ హాల్‌లోకి వచ్చింది అరుంధతి.

సోఫాలో కూర్చున్న రామ్ లేచి 'నమస్కారమండీ' అన్నాడు చేతులు జోడించి.

'లక్షణంగా ఉన్నావు నాయనా. పెద్దలంటే గౌరవం ఉంది. ఈ కాలం పిల్లలలో ఎంత వెతికినా కనబడని గుణమిది. కూర్చో కాఫీ టిఫిన్ పట్టుకొస్తాను' అంది.

రామ్ మొగమాట పడినా వినకుండా అతనికి దోశలు వేసి ఇచ్చింది. దోశలలోకి వేసిన టమోట చట్నీ, పొడి అద్భుతంగా ఉన్నాయి. కమ్మటి ఫిల్టర్ కాఫీ కూడా ఇచ్చింది అరుంధతి.

'ప్రజ్ఞ కేసులో రామ్ మన అమ్మాయికి సహాయపడాలని ప్రయత్నిస్తున్నాడు' అన్నాడు ఆనందరావు.

'నువ్వేమీ అనుకోకు బాబూ, ఈ తండ్రి కూతుళ్ళు నా మాట వినిపించుకోరు. దేవుడే ఆ దుర్మార్గుడిని శిక్షిస్తాడు, లేని పోని పగలు ప్రతీకారాలు పెట్టుకుంటే ఆ దుర్మార్గుడికి మనం ఎదురు నిలవగలమా అంటే వినిపించుకోరు. చక్కగా పెళ్ళి చేసుకుని సుఖంగా ఉండొచ్చు కదా అంటే అది నామాట వినదు' అంది అరుంధతి.

'అబ్బ, నువ్వు నస పెట్టకే అమ్మా! నాన్నా అమ్మ చూడు, మళ్ళీ మొదలు పెట్టింది' అంది సీత బుంగ మూతి పెట్టి.

'నేను చెప్తాలే గాని మీరు వెళ్ళి రండి' అన్నాడు ఆనందరావు.

సీత, రామ్‌లు అపార్ట్‌మెంట్ నుంచి బయటకు వచ్చి లిఫ్ట్‌లో సెల్లార్‌కి వెళ్ళారు. సీత తన స్కూటీ దగ్గరకు వెళ్తుంటే' నా బైకు మీద రావాలంటే వర్షం పడుతూ ఉండాలా?' అన్నాడు రామ్.

ముందుకు నడుస్తున్న సీత ఆగి వెనక్కి చూసి 'ఊహూ, రౌడీలు వెంట తరుముతూ ఉండాలి' అని నవ్వుతూ అతని వైపు నడిచి 'పద నీ బైకు మీదే వెళ్దాం' అంది.

గట్టిగా విజిల్ వెయ్యాలన్న కోరికని బలవంతంగా



# అందాల ఓ చిలుకా...

5 - గొర్లి శ్రీనివాసరావు

యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల



## జరిగిన కథ

సీనియర్ అడ్వకేట్ మూర్తి దగ్గర జూనియర్‌గా పనిచేస్తోంది సీత. మైనర్‌బాలిక ప్రజ్ఞపై అత్యాచారానికి పాల్పడి ఆమె మరణానికి కారకుడైన డి ఐ జీ ర్యాంకు పోలీసు అధికారి మనోహర్ కేసును డీల్ చేస్తోంది సీత. ఆ రోజు ఎలాగైనా సీతను కోర్టుకు రానీయకూడదని మనోహర్ చేసిన కిడ్నాప్ ప్లాన్‌ను ఒక బైక్ వీరుడు మెరుపులా దూసుకువచ్చి భగ్నం చేశాడు. ఆమెను సురక్షితంగా కోర్టుకు చేర్చాడు. డిటెక్టివ్ జేమ్స్ దగ్గర సహాయకుడుగా చేరిన రామ్ ప్రజ్ఞ కేసులో సాక్ష్యాలు సేకరించే అసైన్‌మెంట్ చేపడతాడు. జేమ్స్ ఆఫీసులో సీతా, రామ్ ఒకర్నొకరు తారసపడతారు. రామ్ ప్రారంభించిన పనికి సీత తనవంతుగా పూర్వపరాలను, అవసరమైన సమాచారాన్ని అందించడం ప్రారంభించింది. మనోహర్ ఏకైక వారసుడు మదన్. తండ్రి ఒకప్పుడు చేసిన అరాచకాన్ని తలుపు సందులోంచి చూశాడు. ఆ ఘటన అతడి హృదయాన్ని దొలిచేస్తూ ఉంటుంది. తర్వాత...

ఆపుకుని 'ఓ కె. పద పద' అన్నాడు రామ్ తన బైక్ పైన కూర్చుని స్టార్ట్ చేస్తూ. సీత బైక్ పైన కూర్చుంది. రామ్ సెల్లార్ నుంచి బయటకి వెళ్తుంటే జేమ్స్ తన గది కిటికీలోనుంచి నవ్వుకున్నాడు.

సీత తన బైక్ పై కూర్చుని వచ్చినందుకు ఉల్లాసంగా అనిపించింది రామ్‌కి. తాము చేస్తున్న పని ఒక విషాద ఘటనకు సంబంధించినది కావడం వల్ల బయటకు మరీ జాలీగా కనిపించలేదు కాని అతని మనసు మాత్రం ఆనందంలోనే ఉంది. ప్రజ్ఞ తండ్రి శేఖర్ ఉంటున్న వృద్ధాశ్రమం సిటీకి కొంచెం అవుట్‌స్కర్ట్స్‌లోనే ఉంది.

అక్కడకు చేరుకోవడానికి అరగంట పైనే పట్టింది వారికి.

***

శేఖర్ ఉండే వృద్ధాశ్రమం పేరు 'చివరి తోడు'. అక్కడ ఉండే వృద్ధులలో తమ పనులు తాము చేసుకోలేని వారే ఎక్కువ. అలాంటి వారికి నర్సింగ్ సౌకర్యం ఏర్పాటు చేసారు నిర్వాహకులు. డాక్టర్ల సలహా మేరకు వారికి ఇవ్వాల్సిన మందులు సకాలంలో వేస్తూ, ఇవ్వవలసిన డైట్ క్రమం తప్పకుండా ఇస్తూ వారిని చక్కగా చూసుకుంటారు. వారిని చూడడానికి వాళ్ళ పిల్లలు వీలున్నప్పుడు వస్తుంటారు. ఒక వేళ రాలేని పరిస్థితిలో వారితో ఫోన్‌లో మాట్లాడించి అక్కడ ఉన్న వృద్ధులకు సాంత్వన కలిగిస్తుంటారు.

రామ్‌ని వెంటబెట్టుకుని సీత తిన్నగా శేఖర్ ఆఫీసు గదికి తీసుకువెళ్ళింది. ఆఫీసు గదికి అనుబంధంగా ఉన్న గదిలోనే శేఖర్ నివసించేది. శేఖర్ గదిలో కూర్చుని ఆఫీస్ పేపర్లు చూసుకుంటున్నాడు.

'అంకుల్ బాగున్నారా?' అంది సీత పలకరింపుగా.

తలెత్తి పైకి చూసాడు శేఖర్. సీత కనిపించగానే ఆయన కళ్ళల్లో చిన్న మెరుపు కనిపించింది.

'రామ్మ, అమ్మా నాన్నా బాగున్నారా' అన్నాడు, రామ్ వైపు కుతూహలంగా ఒక చూపు విసిరి. సీత మగవాళ్ళకు చాలా దూరం అని విషయం ఆయనకు తెలుసు. అటువంటిది ఒక అబ్బాయిని వెంటబెట్టుకుని తన దగ్గరకు వచ్చింది అంటే ఏదో విశేషమే అనుకున్నాడు.

'ఈయన రామ్. జేమ్స్ అంకుల్ అసిస్టెంట్. మన కేసు విషయంలో నాకు సహాయం చేస్తున్నారు' అంటూ పరిచయం చేసింది.

'నమస్తే, అండీ' అన్నాడు రామ్.

శేఖర్ రామ్ చేయి అందుకుని షేక్ హాండ్ ఇచ్చాడు.

'వివరాలు సీత మీకు చెప్పి ఉంటుంది. ఇంకా ఏమైనా తెలుసుకోవాలని ఉంటే అడగండి' అన్నాడు శేఖర్ కాస్త నిరాసక్తంగా.

'మీ అమ్మాయికి సంబంధించిన వస్తువులు చూడాలనుకుంటున్నా' అన్నాడు రామ్.

ప్రజ్ఞకు సంబంధించిన పర్సనల్ వస్తువులను అన్నిటినీ ఒక పెట్టెలో ఉంచి జాగ్రత్త చేసాడు ఆయన. మౌనంగా తన గదిలోకి వాళ్ళిద్దరినీ తీసుకెళ్ళి ఆ పెట్టెను తెరిచి చూపించాడు శేఖర్.

ఆ పెట్లో ఆమె స్కూల్ బ్యాగ్, కొన్ని బట్టలు, టెన్నిస్ రాకెట్, టెన్నిస్ డ్రెస్ ఉన్నాయి. 'నోట్ బుక్స్, డైరీలు ఏమైనా ఉన్నాయా?' అడిగాడు రామ్.

'ప్రజ్ఞకు డైరీ రాసే అలవాటు లేదు' అన్నాడు శేఖర్.

నోట్ బుక్స్ తీసి వెతికాడు రామ్. 'అవన్నీ సీత క్షుణ్ణంగా వెతికింది, వాటిలో ఏమీ లేవు' అన్నాడు శేఖర్.

టెన్నిస్ రాకెట్ ఉన్న కవరును పెట్టెలో నుంచి బయటకు తీసాడు రామ్. కవర్‌కి ఉన్న జిప్ తీసి రాకె

టేని చూసాడు. అది ఒక వైపు చితికి వుంది.

'ప్రజ్ఞకు ఆఖరి పుట్టినరోజు నాడు నేను ఇచ్చిన గిఫ్ట్ అది. అదే ఆమె ప్రాణం పోవడానికి కారణం అయింది' అన్నాడు ఆయన బాధగా.

'ఊరుకోండి అంకుల్ మనోహర్ దుర్మార్గానికి ప్రజ్ఞ బలయింది. దానికి మిమ్మల్ని కారణంగా ఊహించుకుని బాధపడకండి' అంది సీత.

'మొదట్లో మనోహర్‌ని చూసి మంచివాడు అని పొరబడ్డాను. టెన్నిస్‌లో నా కూతురికి మంచి భవిష్యత్తు కలిగేలా చేస్తాడనుకున్నాను. కాని నా పిల్లలిద్దరికి భవిష్యత్తు అనేదే లేకుండా చేస్తాడని ఊహించలేకపోయాను. 'క్యారెక్టర్ బాడ్' అని నా కూతురిని స్కూల్ నుండి డిస్‌మిస్ చేయించాడు. 'బైకుల దొంగ' అని ఫణి పై ముద్ర వేయించాడు. తప్పుడు పత్రాలతో నా ఉద్యోగం పోగొట్టాడు. పుణ్యానికి పోతే పాపం ఎదురైనట్లు మాకు సాయం చేసినందుకు మీ నాన్న ఉద్యోగం పోయేలా చేసాడు. నా బంగారు తల్లి ప్రజ్ఞను ఎంతో ఘోరంగా వేధించాడు. ఫణిని పోలీసులతో ఎత్తుకెళ్ళి చిత్రహింసలు పెట్టించాడు..' అంటూ రెండు చేతుల్లో ముఖం దాచుకుని నిశ్శబ్దంగా రోదించాడు ఆయన.

ఆయన భుజంపై చేయి వేసి, 'ఊరికే బాధపడకండి అంకుల్. ఆ దుర్మార్గుడిని వదిలిపెట్టను. రామ్ కూడా నాకు సాయం చేస్తున్నాడు. ఎలాగైనా వాడికి తగిన శిక్ష పడేలా చేస్తాము' అంది సీత పట్టుదలగా!

'అవును అంకుల్. మీకు కలిగిన కష్టం, మీ హృదయానికి అయిన గాయం సామాన్యమైనవి కావు. ప్రజ్ఞ మరణం కారణం లేనిది కాదు. ఆమె పసితనంలోనే నూరేళ్ళు నిండేలా చేసిన వాడిని ఊరికే వదిలే ప్రసక్తి లేదు. ఆమెలా మరెవ్వరూ బలికాకుండా చూడాలి' అన్నాడు రామ్ దృఢంగా.

'అది అంత సులభం కాదు నాయనా, ఇప్పటికే ఇంత మంది నష్టపోయాం. వాడి ఖర్మకు వాడే పోతాడు మీ జీవితాలను పాడు చేసుకోకండి' అన్నాడు శేఖర్ అశ్రువులు నిండిన కళ్ళతో తల ఎత్తి చూస్తూ.

ఆయన బాగా డిస్టర్బ్ అయ్యాడని గ్రహించిన సీత రామ్‌కి సైగ చేసింది. ఇక వెళ్దాము అన్నట్లు.

'సరేలెండి అంకుల్. మేము వెళ్ళొస్తాం. మీరు జాగ్రత్త' అంటూ శెలవు తీసుకుంది సీత.

***


తిరిగి వచ్చేటప్పుడు కాఫీ డేలో కూర్చుని చాలా సేపు కేసు గురించి మాట్లాడుకున్నారు ఇద్దరూ. అంతకు ముందు తనకు సీత ద్వారా తెలిసిన విషయాలనే రామ్ మళ్ళీ మళ్ళీ అడిగాడు. అడిగిన విషయాన్నే మళ్ళీ కొత్త కోణంలో అడుగుతూ, సీత జ్ఞాపకాలను సున్నితంగా కదిలించాడు. మంద్రస్థాయిలో మాట్లాడుతూ అతను మెల్లమెల్లగా తన మనసులో మరుగున పడిన స్మృతులను కదిలిస్తుంటే ఆమె అనుకూలంగా స్పందిస్తూ అతను అడిగిన ప్రశ్నలన్నిటికీ సమాధానాలు ఇచ్చి సహకరించింది. ఆమెకే ఆశ్చర్యం కలిగేలా మరుగున పడిన అనేక విషయాలను వెలికితీసాడు రామ్.

కాఫీ తాగుతూ ఒక అరగంటకు పైగా ఆ సెషన్‌లో రామ్‌తో మాట్లాడిన తర్వాత సీత బాగా రిలాక్స్ యింది. రామ్ మొఖంలో ఏదో ప్రత్యేకమైన ఆకర్షణ ఉంది అనుకుంది. తన గురించి ఏమనుకుంటున్నాడో అనే ఆలోచన మెదిలింది ఆమె మనసులో.

'నువ్వు సామాన్యుడివి కాదు బాబూ!' అంది సీత.

'ఏం ఎందుకని?' అడిగాడు రామ్.

## టాలెంట్ చూపిస్తుందట!



ఇప్పటి వరకూ అందాల ఆరబోతలో తన టాలెంట్ చూపించిన కంగనా రనౌత్ ఇప్పుడు దర్శకురాలిగా అవతారమెత్తబోతోంది. అయితే ఆమె తన టాలెంట్‌ను చూపబోతోంది మన భారతీయ సినీ పరిశ్రమలో మాత్రం కాదు. హాలీవుడ్‌లో ఓ సినిమా డైరెక్ట్ చేసే అవకాశం కంగనాకు వచ్చింది. దాంతో ఎగిరి గంతేసి నా టాలెంట్ ఏమిటో నిరూపించుకుంటాను అంటూ జనాల్ని ఊదరగొట్టేస్తోంది. నటిగా, ఆమె టాలెంట్ భారతీయులకు బాగా తెలిసిందే! ఇక దర్శకురాలిగా ప్రపంచ వ్యాప్తంగా ఆమె టాలెంట్ తెలియబోతోందన్నమాట!

'నువ్వు మాట్లాడుతుంటే ఏదో మాయలోకి వెళ్ళినట్లు అవుతోంది నాకు. నా మనసులో మరుగున పడిన స్మృతులను నేనే పొరలు పొరలుగా తిప్పి చూసేలా చేసావు. నన్ను హిప్నొటైజ్ చేసావా ఏంటి?' అంది సీత.

'నా మొఖం! నాకు హిప్నాటిజం రాదూ ఏమీ రాదు. ఏదో నీ అనుమానం, కాదు కాదు అభిమానం' అంటూ నవ్వాడు రామ్.

'నిజం చెప్పనా' అంది సీత.

'చెప్పు' అన్నాడు రామ్ ఆమె కళ్ళల్లోకి కుతూహలంగా చూస్తూ.

'నువ్వెవరితోనూ ఎక్కువ సేపు మాట్లాడకు. నీ గొంతు వింటే వాళ్ళు కూడా నీ మాయలో పడిపోతారు' అంది సీత సీరియస్‌గా.

'అబ్బ, భలే కామెడీ చేస్తావు నువ్వు, పద పద, నిన్ను ఇంటి దగ్గర దింపేసి వెళ్తా. అర్జంట్‌గా కొన్ని పనులు గుర్తుకొచ్చాయి నాకు' అంటూ హడావుడి చేసాడు రామ్.

'నువ్వే పెద్ద దొంగవి' అంటూ అక్కడ నుంచి లేచింది సీత.

రామ్‌తో పరిచయం అయిన తర్వాత తనలో మగవాళ్ళ పైన ఉండే నిర్హేతుకమైన భయం పోవడం గమనించింది సీత. మంచి, చెడు అనేవి గాని అటు ఆడవారికో ఇటు మగవారికో మాత్రమే పరిమితమవ్వవు అని ఆమె మేధకు తెలుసు. అయినా మనోహర్ పెట్టిన చిత్రహింసలు భరిస్తూ పెరిగింది కాబట్టి ఆమె హృదయం మాత్రం మొత్తం మగజాతినే అనుమానించేది. కుంచించుకుపోయిన తన వ్యక్తిత్వం వికసించడం ప్రారంభించిందని తెలుసుకుని సంతోషించింది సీత.

***

లేడీస్ హాస్టల్లో పిల్లలందరు డైనింగ్ హాల్‌లో కూర్చుని వున్నారు.

డైనింగ్ హాల్‌లో కూర్చుని ఉన్నా భోజనానికి సిద్ధంగా ఉన్నట్లు లేవు వాళ్ళ మొఖాలు. కాలేజీలో లెక్చరర్ సెలవు పెడితే ఆ క్లాస్ ఖాళీగా ఉంటుందనుకుని ఆనందంగా ఉన్న సమయంలో హఠాత్తుగా ప్రిన్సిపాల్ వచ్చి క్లాస్ తీసుకుంటే హతాశులయిన విద్యార్థులలా ఉన్నారు. మొఖాల్లో సీరియస్‌నెస్, కన్నుల్లో దాచిపెట్టిన బోర్‌డమ్! వాళ్ళకు అటువంటి స్థితి కలగడానికి కారణం అయిన వార్డెన్ వాళ్ళందరికి ఎదురుగా నుంచుని ఉంది.

సామాన్యంగా అందరినీ ఉద్దేశించి మాట్లాడాలి అనుకున్నప్పుడు వార్డెన్ అలానే చేస్తుంది. హాస్టల్ డైనింగ్ రూమ్ వాళ్ళకు ముఖ్యమైన మీటింగ్ ప్లేస్ కాబట్టి అక్కడే అందరినీ ఉద్దేశించి మాట్లాడుతుంది. ఆమెకు తన వృత్తిపట్ల అంకిత భావం ఉంది అనడంలో సందేహం లేదు. ఆడపిల్లలు తన సంరక్షణలో ఉన్నారు అనే బాధ్యతను ఆమె ఎప్పటికీ తేలికగా తీసుకోదు. అంతకుముందు రోజు గిరిజన హాస్టల్ లో జరిగిన పాశవిక హత్యాచారం పట్ల ఆమె అలా స్పందించింది.

తన హాస్టల్ లో అంతమంది ఆడపిల్లలు ఉంటున్నారు. వారి తల్లిదండ్రులకు తమ మీద భరోసా ఉండడంవలనే వారిని అక్కడ తన రక్షణలో వుంచి వెళ్ళారు అనే ఆలోచన వలన ఆమెకు తనపై ఉంచబడిన బాధ్యత మరింత పెరిగినట్లు భావించింది. అందుకే అత్యవసరంగా వాళ్ళందరినీ భోజనాలకు ముందు సమావేశ పరిచింది.

హాస్టల్‌లో తాము ఎంత రక్షణ కల్పించినా పిల్లలకు క్రమశిక్షణ అవసరం చాలా ఉంది. అదే లేకపోతే ఆడపిల్లలు అనేక సమస్యలు కొని తెచ్చుకున్నట్లు అవుతుంది. అందుకే క్రమశిక్షణ గురించి పిల్లలకు జాగ్రత్తలు చెప్పింది వార్డెన్.

'పర్మిషన్ లేకుండా ఎవరూ బయటకు వెళ్ళకూడదు. అలాగే బయటివాళ్ళను హాస్టల్ లోనికి రానివ్వము. మీతో మాట్లాడడానికి వచ్చేవాళ్ళు రిజిస్టర్‌లో పేరు రాసి కింద లౌంజ్‌లో మాత్రమే మాట్లాడాలి.

'కాలేజి నుంచి ఎక్కడికైనా వెళ్ళాల్సివస్తే కనీసం ఇద్దరు వెళ్ళేలా చూసుకోండి. అయితే ఎక్కడకు వెళ్ళారు మళ్ళీ ఎప్పుడు హాస్టల్‌కి వస్తారు అనేది నాకు వెంటనే ఫోన్ చేయాలి. కనీసం మెసేజి చేయాలి. ఆటో ఎక్కితే ఆటో నెంబర్ నాకు మెసేజి చేయడం మరిచిపోకండి'

'మళ్ళీ చెప్తున్నా, కాలేజి నుంచి తిన్నగా హాస్టల్‌కి రావాలి. ఎవరైనా లేటయితే వెంటనే మీ పేరెంట్స్‌కి ఫోన్ చేసి మీ ముందే చెప్తాను. రాత్రి పది గంటలకు లైట్లు ఆపి నిద్ర పోవాలి. ఉదయం అయిదు గంటలకు లేవాలి'.

'మీ తల్లిదండ్రులు మిమ్మల్ని మాపై నమ్మకంతో

ఇక్కడ పెట్టారు. వాళ్ళనమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది'.

'భోజనాల దగ్గర టైమ్ పాటించండి. అలాగే శుభ్రత కూడా పాటించండి. ఇక భోజనాలు కానివ్వండి' అని చెప్పి వెళ్ళింది వార్డెన్.

'ఈ వార్డెన్ మా అమ్మకంటే రాకాసి' అంది ఉష.

రాధ సన్నగా నవ్వింది.

ప్లేట్స్ తీసుకుని తమకు కావల్సిన పదార్థాలు అడిగి వడ్డించుకుంటూ భోజనాలు చేయడం మొదలు పెట్టారు ఆడపిల్లలంతా.

అనసూయ పిల్లలకు కావలసిన పదార్థాలు వడ్డిస్తోంది.

రాజయ్య అటూ ఇటూ కలియ తిరుగుతూ ' ఆ అమ్మాయికి సాంబారు వెయ్యి, ఇక్కడ కూర వడ్డించు, అదిగో అక్కడ మంచినీళ్ళు' అంటూ అనసూయను హడావుడి పెట్టాడు.

'సాంబారులో ఉప్పు ఎక్కువయింది' అంది ఒక అమ్మాయి.

'కూరలో ఉప్పు తక్కువయిందని సాంబారులో కొంచెం ఎక్కువ వేసా. రెండూ బ్యాలన్స్ అవుతాయిలే' అన్నాడు రాజయ్య.

'పెరుగేంటి నీళ్ళలా ఉంది' అంది మరో అమ్మాయి.

'ఈ రోజు పెరుగు లేదమ్మా. అది మజ్జిగ. మరీ చిక్కగా ఉంటే నీళ్ళు కలుపుకో' ఉచిత సలహా ఒకటి ఇచ్చాడు రాజయ్య.

'సాంబారులో నాకు ములక్కాయ వచ్చింది' అంది ఒక అమ్మాయి.

'నీకు దణ్ణం పెడతా తల్లీ గోల చేయకు. అందరికీ కావాలంటే తెచ్చివ్వలేను' అన్నాడు రాజయ్య.

***

సిటీలోని బాగా పోష్‌గా ఉండే ప్రాంతాలలో అది కూడా ఒకటి. వయ్యారి వాలుజెడలా నల్లగా నిగనిగలాడుతున్న రోడ్డులు, ఎత్తుపల్లాలతో ఆకర్షణీయంగా ఉన్నాయి. ఖరీదైన ఎలివేషన్లతో రాజభవనాల లాంటి గృహాలు, పచ్చటి చెట్లు చిక్కగా అలుముకున్నట్లు కనిపిస్తూ ఉద్యానవనాలలో ఇల్లు కట్టు కున్నారా... అనిపించేలా ఉంది ఆ ప్రాంతం.

అక్కడ మినిష్టర్లు, పారిశ్రామికవేత్తలు, బడా బిజినెస్‌మెన్స్, ప్రభుత్వంలో ఉన్నత పదవులలో ఉన్న అధికారులు, సినిమా స్టార్లు ఉంటారు. వీళ్ళతో పాటు చక్రం తిప్పడానికి అలవాటు పడ్డ పైరవీకారులు కూడా ఉంటారు. ఒకరి దగ్గర ఉన్నది పదిమందికి ఉపయోగపడుతుందంటే ఆ విషయాన్ని అవసరమైన వారందరికి తెలిసేలా చేసి ఒకరినొకరు లబ్ధి చేసుకునేలా చేయడం వారికి పుట్టుకతో అబ్బిన విద్య. అక్కడ డబ్బు కంటే సుఖానికి, స్టేటస్‌కే విలువ.

అటువంటి చోట ఉంది కరుణాకర్ నివసించే భవనం. దానిలో అతను తన ఇద్దరు కొడకులతో కలిపి ఉమ్మడిగా ఉంటున్నాడు.

సాయంత్రం చల్లగా, ప్రశాంతంగా ఉంది. వెలుతురు చీకటికి దారి ఇచ్చి తప్పుకునే సమయం. కొన్ని పనులకు తను సాక్షిగా ఉండకూడదని సూర్యుడు భావించాడేమో, తనకు మారుగ చంద్రుడిని పంపించడానికి ఏర్పాటు చేసాడు. యవ్వనంలోకి బిడియంగా అడుగుపెట్టిన టీనేజి కుర్రాడిలా చంద్రుడు మెల్ల మెల్లగా, ఎవరూ తనను చూడకూడదు అన్నట్లుగా మబ్బులు చాటు చేసుకుని ఆకాశంలో ఎదురు ఈదుతున్నాడు.

బిజినెస్ వ్యవహారాలు మాట్లాడుకోవడానికి కూర్చున్నాడు కరుణాకర్. అక్కడ డీవజి మనోహర్, వంశీ తండ్రి వాసుదేవ్ కూడా ఉన్నారు. కరుణాకర్ ఒక మాజీ మంత్రి. పదవిలో ఉన్నప్పుడు చాలా కూడబెట్టాడు. డబ్బుతో పాటు పెద్దపెద్ద వాళ్లతో సన్నిహిత సంబంధాలను కూడా పెంచుకున్నాడు. వాటి వలనే పదవి లేకపోయినా ఉన్న వారికంటే ఎక్కువగానే అధికార ఠీవి కనబరుసుస్తుంటాడు. వంశీ అతని మనవడు. అతను కరుణాకర్ పెద్ద కొడుకు వాసుదేవ్‌కి ఒక్కగానొక్క కొడుకు.

**రామ్, సీత ఇద్దరూ వృద్ధాశ్రమానికి వెళ్ళి ప్రజ్ఞ తండ్రి దగ్గర వివరాలు సేకరించారు. లేడీస్ హాస్టల్‌లో వార్డెన్ క్రమశిక్షణ గురించి హెచ్చరించింది. అయినా వినకుండా ప్రశాంతి, కావ్యలు కాలేజీ దుమ్మాకొట్టి మాజీ మంత్రి మనవడు వంశీతో జీపులో ఎంజాయ్ చెయ్యడానికి వెళ్ళిపోయారు. రాధా, ఉష ఈ విషయాలే చర్చించుకున్నారు.**

'వంశీకి త్వరగా పెళ్ళిచేస్తే ఊళ్ళో తిరుగుళ్ళు తగ్గుతాయి. నీ బిజినెస్ అప్పచెబితే కాస్త బాధ్యత వంటపడుతుంది' అన్నాడు కరుణాకర్.

'పెళ్ళి గురించి ఇంట్రస్ట్ చూపించడం లేదు. బిజినెస్ చూసుకోరా అంటే మొత్తం బరువు నేనే చూడాలా, ఇప్పుడు ఏదో చేస్తూనే ఉన్నానుగా అంటున్నాడు' అన్నాడు వాసుదేవ్.

మనోహర్ చిన్నగా దగ్గాడు. కరుణాకర్, వాసుదేవ్‌లు మనోహర్ వైపు చూసారు. అతను ఏదో చెప్పాలనుకుంటున్నాడని వాళ్ళకు అర్థం అయ్యింది.

'కొంచెం జాగ్రత్తగా ఉంటే మంచిది. స్పెషల్ టీమ్స్ దిగుతున్నాయని డిపార్ట్‌మెంట్‌లో కాన్ఫిడెన్షియల్ వార్తలు వస్తున్నాయి' అన్నాడు మనోహర్.

'ఏమవుతుంది? మన పనులపై ఎవరి కన్ను పడే అవకాశం లేదు. అయినా నువ్వు ఉన్నావు కదా మీ వాళ్ళు అటు రాకుండా చూడడానికి' అన్నాడు వాసుదేవ్.

'వచ్చేది స్పెషల్ టీమ్స్. అంతా మన అదుపాజ్ఞలలో ఉండరు' కోరగా అన్నాడు మనోహర్.

'రేయ్, లేనిపోని గొడవలెందుకు? మనం చోటు మారుద్దాం' అన్నాడు కరుణాకర్ వాసుదేవ్‌తో.

'ఎక్కడికి' కుతూహలంగా అడిగాడు వంశీ తండ్రి.

అప్పుడే గోల గోలగా నవ్వుకుంటూ వంశీ తన ఫ్రెండ్స్‌తో లోపలికి వస్తున్నాడు.

'వీళ్ళు ఎక్కడికి పోయి వస్తున్నారో!' కొడుక్కి ప్రశ్న వినిపించకుండా స్వగతంగా అనుకున్నాడు మనోహర్.

'వంశీ, భోజనం అయ్యాక మీ నాన్నా నువ్వు నా గదికి రండి' అన్నాడు కరుణాకర్ మనమడు వంశీతో.

అలాగే అన్నట్లు తల ఎగరేసి ఫ్రెండ్స్‌ని వెంట పెట్టుకుని మేడ మీద ఉన్న తన గదిలోకి వెళ్ళాడు వంశీ.

మదన్ తండ్రిని చూసి తల పక్కకి తిప్పుకున్నాడు. మనోహర్ కొంచెం బాధగా నిట్టూర్చాడు.

'ఏమయ్యా మనోహర్, మీ వాడు అలా ఉన్నాడేమిటి?' అన్నాడు కరుణాకర్. తండ్రీ కొడుకులకు సరిపడదని తెలిసి కూడా మనోహర్‌ని గుచ్చి చూద్దామనుకున్నాడు. అదో ఆనందం అతనికి.

'వాడికి నాకంటే మీ మనుమడు వంశీ అంటే ఇష్టం. మీ వాడు ఎంత చెప్తే అంత వాడికి' అన్నాడు మనోహర్ ఉదాసీనంగా.

'అదేంటి. వాడు దూకెయ్యమంటే కొండ మీద నుంచి దూకేస్తాడా?' అన్నాడు వాసుదేవ్, వెటకారంగా.

'ఆ దూకేస్తాడు. అంతే కాదు నిన్ను తోసేయమని నీ కొడుకు చెప్తే అదే కొండ మీద నుంచి నిన్ను తోసేస్తాడు కూడా' వ్యంగ్యంగా అన్నాడు మనోహర్.

పరిస్థితి అదుపు తప్పుతున్నట్లనిపించింది కరుణాకర్‌కి. మరో మాట విసరబోతున్న కొడుకుని చేతితో వారించాడు.

'నువ్వెప్పుడు గమనించావు?' ఆరా తీసాడు కరుణాకర్, అక్కడ చెలరేగబోయిన మాటల పోరాటాన్ని గమనించనట్లు.


'అంటే ఫీలవుతారు గానీ మీ మనమడికి అన్నీ మీ పోలికలే! తన చేతికి మట్టి అవకుండా డర్టీ పనులన్నీ వేరే వాళ్ళతో చేయిస్తాడు. మీ వాడు చెప్పాడని మదన్ రెండు సార్లు ఎవరినో చావగొడితే మా ఇనెస్పెక్టర్ తీసుకొచ్చి నాకు అప్పచెప్పాడు' అన్నాడు మనోహర్, తనకు వచ్చిన కోపాన్ని దిగమింగుకుంటూ.

'సర్లేవయ్యా, నువ్వుండగా మీ వాడికేంటి? మహారాజులా ఉన్నాడు. ఇప్పటికే బోల్డు దాచావు మీ వాడి కోసం' అన్నాడు కరుణాకర్.

'సర్లెండి. మీతో పోలిస్తే నా సంపాదన ఎంత? కోడి మీకు, ఈకలు నాకు అన్నట్లుంటుంది. మీ పనులు చక్కబెట్టుకుంటారని చెప్పడానికి వచ్చాను. మరి నేను వెళ్తాను' అంటూ లేచాడు మనోహర్.

***

మెడికల్ కాలేజిలో పార్కింగ్ ఏరియాలో వంశీ అతని ఫ్రెండ్స్ ఓపెన్ జీప్‌లో కూర్చుని ఉన్నారు. కాలేజీలో క్లాసులు జరుగుతూ ఉండటం వల్ల కాలేజి ఆవ



రణలో స్టూడెంట్స్ అక్కడొకరు ఇక్కడొకరుగా కనిపిస్తున్నారు. అంతలో ఏదో విధంగా క్లాసులు బంక్ చేసి ప్రశాంతి, కావ్య వచ్చేసారు.

వాళ్ళని అంత దూరంలో చూసి 'వస్తున్నారు' అన్నాడు మదన్. ప్రశాంతిని చూసి వంశీ కళ్ళు మెరిసాయి.

దగ్గరకొచ్చిన ప్రశాంతిని 'ఏంటి ఇంత లేటు' అన్నాడు వంశీ.

'ఏదో చెప్పి బయట పడాలి కదా. టైమ్ పడుతుంది మరి' అంది ప్రశాంతి.

'జ్వరం వచ్చిందని చెప్పకపోయావా' అన్నాడు వంశీ తేలికగా.

'మరిచిపోయావా, ఇది మెడికల్ కాలేజి. ఒంట్లో బాగాలేదంటే పక్కనే ఉన్న హాస్పిటల్‌కి పంపిస్తారు' అంది ప్రశాంతి నవ్వుతూ.

'నిజమే సుమా, ఇంజక్షన్ చేసినా చేస్తారు, మీ లెక్చరర్లు' అన్నాడు నిఖిల్ పెద్దగా నవ్వుతూ.

'కాదు కాదు, వీళ్ళను మోడల్‌గా నిలబెట్టి జ్వరం మీద పాఠం చెప్తారు' అన్నాడు వంశీ.

అందరూ నవ్వారు గొల్లుమంటూ. మదన్ మొగ మాటంగా నవ్వాడు.

అమ్మాయిలు వంశీ జీప్‌లో ఎక్కేటప్పుడు వంశీ పనివాడు గోపీ జీప్‌లో నుంచి దిగిపోయాడు. 'మా ఆడోళ్ళ దగ్గరికెళ్ళి రేపొస్తా సారు' అని వంశీ అనుమతి అడిగాడు గోపి.

'ఏం మీ వాళ్ళు ఇక్కడ లేరా' అడిగాడు వంశీ.

'లేరు సారు పుట్టింటికి పోయి ఇంకా రాలా' అన్నాడు గోపి.

'సరే వెళ్ళు' అన్నాడు వంశీ గోపీకి అనుమతి ఇస్తూ.

'వీడు వాళ్ళ ఆవిడ దగ్గరకు వెళ్తున్నాడంటావా?' అన్నాడు మదన్.

'ఎక్కడి కన్నా పోనియ్. ఎలాగైనా చావనీ, మనకేం' అన్నాడు వంశీ.

'గేట్ దగ్గర ఎవరూ ఆపలేదా మిమ్మల్ని' అంది ప్రశాంతి.

'ఎందుకు ఆపుతారు?' అన్నాడు వంశీ.

'మీరు స్టూడెంట్లలాగా లేరు. అమ్మాయిలను ఎత్తుకెళ్ళిపోయే గ్యాంగ్‌లా ఉన్నారు. సెక్యూరిటీ మిమ్మల్ని గ్యారంటీగా ఆపి ఉంటాడు' అంది ప్రశాంతి.

ఆ సమయానికి వంశీ డ్రైవ్ చేస్తున్న జీపు గేటు దగ్గరకు వచ్చింది.

సెక్యూరిటీ వాడు గబగబా వచ్చి గేటు తెరిచాడు. తర్వాత పక్కగా నిల్చుని స్టిఫ్‌గా శాల్యూట్ చేసాడు వంశీకి.

అది చూసి ఆశ్చర్యపోయింది ప్రశాంతి.

'మా గ్యాంగ్ పవర్ తెలిసిందా?' అన్నాడు వంశీ నవ్వుతూ.

'మేము బయటకు వెళ్తుంటే పర్మిషన్ లెటర్స్ ఉన్నాయా అంటూ సతాయిస్తాడు. వాడిని నువ్వెలా ఏమార్చావు' అంది ప్రశాంతి ఆశ్చర్యంగా.

'వెయ్యి పుచ్చుకుని కొడితే అలా అయ్యాడు' అన్నాడు నిఖిల్ కావ్య భుజం మీద చేయి వేసి ఆమెను నిమురుతూ. అతను తన పైన చూపిస్తున్న అటెంషన్‌కి సంతోషిస్తూ అతని చర్యలకు అడ్డు చెప్పలేదు కావ్య.

'అదా సంగతి. అయితే ఇక చూడు, వాడిని ఎలా ఆడిస్తానో' అంది ప్రశాంతి.

'ఎక్కడికి వెళ్దాం' అన్నాడు వంశీ.

' నీ ఇష్టం' అంది ప్రశాంతి.

'ఓషెన్ పార్క్ ఓకేనా' అన్నాడు వంశీ.

'ఐ లవ్ ఇట్' అంది ప్రశాంతి.

యవ్వనం వేడిలో ఉన్న యువత తాము పొందుతున్న ఆనందం తాత్కాలికమైనా జీవితంలో మరవలేనిది అన్నతంగా పొంగిపోతూ కబుర్లు చెప్పుకుంటూ సరదాగా సాగిపోయారు.

***

ఆ రోజు రాత్రి హాస్టల్‌లో భోజనాలు చేసిన తర్వాత ఉష రాధ తమ గదికి వెళ్ళిపోయారు. ప్రశాంతి వాళ్ళు క్లాసులు డుమ్మా కొట్టి అబ్బాయిలతో బయట షికార్లు చేయడం గురించి ఉష రాధతో చర్చించాలని అనుకుంది.

'వదిలేయ్. వాళ్ళిష్టం వాళ్ళది. నువ్వు పట్టించుకోవద్దు' అంది రాధ, ఆ విషయంలో తనకు ఆసక్తి లేదన్నట్లు. తన చేతిలో ఉన్న పుస్తకం నుంచి చూపు కూడా మరల్చలేదు ఆమె.

'అదేంటి రాధా, అలా అంటావు. హాస్టల్ వార్డెన్ ఎంత శ్రద్ధ తీసుకుని మనకు జాగ్రత్తలు చెప్పింది ఆ రోజు. కాలేజి అయిపోయాక తిన్నగా హాస్టల్‌కి రమ్మని, లేకపోతే ఇంటికి ఫోన్ చేసి చెప్తానని కూడా బెదిరించింది కదూ' రాధ దగ్గరగా వచ్చి మరీ అడిగింది ఉష.

'చెప్పిందిలే! అందుకే మన వాళ్ళు కాలేజి అయిపోయే వరకు వెయిట్ చేయకుండా కాలేజి టైమ్‌లోనే బంక్ చేసి ఎంజాయ్ చేస్తున్నారు' అంది రాధ, పుస్తకం టేబుల్ పైన పెట్టి.

'సరే పద, మనం కూడా వాళ్ళతో పాటు ఎంజాయ్ చేద్దాం. ఇంటర్‌లో మనల్ని క్రమశిక్షణ పేరుతో పచ్చడి పచ్చడి చేసారు అందరూ' అంది ఉష అక్కసుగా.

'ఏయ్, ఏం చెప్తున్నావు నువ్వు. ప్రశాంతి వాళ్ళ పైన జాలి పడుతున్నావా, లేక మన మీద జాలి పడుతున్నావా' అడిగింది రాధ ఉష మాటలకు తెల్లబోతూ.

'నాకదేం తెలియదు. నాకు మాత్రం బాగా డిస్టర్బ్ అవుతోంది. వాళ్ళు కాలేజి బంక్ చేసి అలా షికార్లకు వెళ్తుంటే భరించలేకపోతున్నాను. పైగా నువ్వు కూడా వాళ్ళు ఎంజాయ్ చేస్తున్నారని అన్నావుగా. అందుకే నాకు అనిపించింది మనం కూడా ఎంజాయ్ చేస్తే పోలేదా అని' అంది ఉష.

'ఊరుకో ఉషా, మీ నాన్నగారు, మా నాన్నగారు గవర్నమెంట్ స్కూల్ టీచర్లు. ప్రశాంతి, కావ్య అలా కాదు. బాగా డబ్బున్న బిజినెస్ కుటుంబాల నుంచి వచ్చారు. వాళ్ళకు చెల్లినట్లు మనకు చెల్లదు. మన జాగ్రత్తలో మనం ఉండాలి. అందులో డాక్టర్ కాబోయే చదువు చదువుతున్నాం. ఈ వయసులో మన మనసు ఎలా వుంటుంది, హార్మోన్ల ప్రభావం ఎలా ఉంటుందో నీకు తెలియంది కాదు. క్రమశిక్షణ ఒక్కటే చాలా ముఖ్యమైన మార్గం. అంతే కాదు వీలైనంత వరకు మన చేతినిండా పని ఉండేటట్లు చూసుకుంటేనే గాని మన మనసు అదుపు తప్పకుండా కాపాడుకోలేము' అనునయంగా చెప్పింది రాధ.

ఉష లేచి తన బెడ్ దగ్గరకు వెళ్ళి పుస్తకం తెరిచింది. కానీ ఆమె చూపు పుస్తకం మీద నిలబడలేదు. ఏవో ఆలోచనలు చుట్టు ముడుతూ ఉంటే, మొబైల్ తీసి ఇయర్ ఫోన్స్ పెట్టుకుని తనకు నచ్చిన మ్యూజిక్ వింటూ పుస్తకం మూసి మంచంపై వాలింది.

తన మాటలు ఆమెను ఆలోచింప చేసాయి అని అర్థం అయిన రాధ సంతృప్తిగా తన చదువులో మునిగిపోయింది.

కాని ప్రశాంతి, కావ్యల గురించే పదే పదే ఆలోచిస్తూ ఉష బాగా డిస్టర్బ్ అయింది. ఆ రాత్రి ఆమె సరిగా నిద్రపోలేకపోయింది. రాధ మాత్రం తన చదువు పూర్తి చేసుకుని డైరీ రాసుకుని హాయిగా నిద్రపోయింది.

'దీనికి ఎలా నిద్ర వస్తుందో' అని ఆశ్చర్యపోయింది ఉష.

(ఇంకావుంది)



## త్రిష రేంజ్ పడిపోయిందా?

ఒకప్పుడు కోటిన్నరకు పైగా పారితోషికం, మినిమం స్టార్ హోటల్స్‌లో మకాం, మమ్మీకీ, పప్పీకి పాలు పోసేందుకు అసిస్టెంట్లు...ఇలా రాజభోగం అనుభవించింది చెన్నయ్ చంద్రం త్రిష! ఇంత వెలుగు వెలిగిన త్రిష రేంజ్ ఇప్పుడు ఒక్కసారిగా దిగజారిపోయింది. చేతిలో సినిమా ల్లేక ఖాళీగా వున్న త్రిషకు కన్నడ పరిశ్రమ నుంచి మంచి ఆఫర్ వచ్చింది. తెలుగులో 'దూకుడు'ను కన్నడంలో రీమేక్ చేస్తున్నారు. తెలుగులో సమంత చేసిన పాత్రను కన్నడంలో త్రిష చేస్తోంది. ఈ సినిమాకు త్రిషకు అక్షరాలా 20 లక్షలు మాత్రమే ఇస్తానన్నారట! అయినా సరే అంటూ మారు మాట్లాడకుండా ఒప్పేసుకుంది. ఒకప్పుడు కోటిన్నర తీసుకున్న త్రిష ఇలా 20 లక్షలకు దిగజారడం ఆమె సన్నిహితులకు కొరుకుడు పడడంలేదట! సినిమాల్లేకపోతే తక్కువ మొత్తంలో తీసుకుని సినిమాలు చేస్తే ఉన్న ఇమేజ్ కాస్తా డ్యామేజ్ అవుతుందని వారు గోలపెడుతున్నారట! తప్పతాగి చెన్నయ్ రోడ్ల మీద త్రిష చిందులు వేసినప్పుడే ఆమె ఇమేజ్ దెబ్బతింది ఇప్పుడు ప్రత్యేకించి ఏం దెబ్బతింటుందని కోలీవుడ్ జనాలు అంటున్నారు.



# అందాల ఓ చిలుకా...

6

- గొర్లి శ్రీనివాసరావు

యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

## ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల

రామ్ చిన్ననాటి స్నేహితుడు మస్తాన్. సిటీలో అతనో చిన్న రెస్టారెంట్ నడుపుతున్నాడు. రామ్ సిటీకి వచ్చినప్పటి నుంచీ అతన్ని తన గదిలో తనతోనే ఉండమని బలవంతపెట్టాడు మస్తాన్. అదీగాక మస్తాన్‌కి కూడా డిటెక్షన్ అంటే చెప్పలేనంత ఆసక్తి. రామ్ ఒక కేసుని పరిశోధిస్తున్నాడు అని తెలిసిన తర్వాత మస్తాన్‌కి డిటెక్షన్‌పై తనకున్న ఆసక్తి విజృంభించింది. చిన్నప్పుడు చదువుకున్న డిటెక్టివ్ సాహిత్యం అంతా ఒకసారి గుర్తుకి వచ్చింది. ఎలాగైనా తన వంతు కృషి ఆ కేసుని పరిష్కరించడంలో రామ్‌కి సాయం చేయాలని మహా ఉత్సాహంగా ఉన్నాడు మస్తాన్.

ఆ రోజు ఉదయం నుంచి ఆలోచనలలోనే గడిపాడు రామ్. మస్తాన్ తెచ్చి ఇచ్చిన కాఫీని ఎటువంటి కామెంట్ చేయకుండానే గొంతు దాటించాడు. ఎక్కడో శూన్యంలోకి చూస్తూ ఉన్నట్లుండి కుర్చీలో నుంచి లేచి గదిలో నాలుగైదు అడుగులు అటూ ఇటూ నడిచి మళ్ళీ మంచం పైన పడి దొర్లడం వంటివి చేస్తున్నాడు. ఒక ఉలుకూ లేదు పలుకూ లేదు. మాట్లాడించాలని చూసినా మస్తాన్ వైపు కన్నెత్తి చూడలేదు, పన్నెత్తి



పలకరించలేదు.

గదిలో వేడి పెరగడానికి తన మిత్రుడి తీవ్రమైన పరిశోధనకు చెందిన ఆలోచనలే అని పసి కట్టిన మస్తాన్ ఎందుకైనా మంచిదని కిటికీలు తెరిచి ఉంచాడు. వాళ్ళు ఉండేది ఒక పెంట్ హౌస్ కాబట్టి ధారాళంగా గాలి వచ్చింది. గది కొంచెం చల్లబడింది. రామ్‌ని మాట్లాడించి ఉపయోగం లేదనుకుని మస్తాన్ తన రెస్టారెంట్ చూసుకోవడానికి వెళ్ళాడు.

రామ్ మాత్రం, తన ముందు ఉన్న ఛాలెంజిని ఎలా ఎదుర్కోవాలో అన్న ఆలోచనలతో తలమునకలుగా ఉన్నాడు. ఎపుడో పదేళ్ళ క్రితం జరిగిన విషయాలను గురించి పరిశోధన చేయడంలో ఉండే సాధక బాధకాలు మెల్లమెల్లగా అర్థం అవుతున్నాయి అతనికి. అన్నిటికంటే ముఖ్యమైన సమస్య కాలహరణం జరగడం. దాని వల్ల మనసులో నిక్షిప్తమైన జ్ఞాపకాలు మరుగున పడిపోతాయి. అదే విధంగా భౌతికంగా ఉండే సాక్ష్యాల నామరూపాలు మారిపోతాయి. వాటిని కనుక్కోవడం ఎలా? ఒక వేళ కనుక్కోగలిగినా ఉపయోగకరమైన దశలో ఉంటాయా లేదా అన్న ఆలోచనలు అతన్ని చికాకు పెడుతున్నాయి. ఆలోచనలలో పడి ఎంత కాలం గడిచిందో కూడా గమనించలేదు రామ్.

చేతిలో కారియర్ పట్టుకుని వచ్చాడు మస్తాన్. టేబుల్‌పై తను వెళ్ళేటప్పుడు ఉంచిన బ్రేక్‌ఫాస్ట్ అలాగే ఉండడం చూసి, 'అదేంటి రామ్ టిఫిన్ చెయ్యలేదా?' అన్నాడు.

## జరిగిన కథ

సీనియర్ అడ్వకేట్ మూర్తి దగ్గర జూనియర్‌గా పనిచేస్తోంది సీత. మైనర్‌బాలిక ప్రజ్ఞపై అత్యాచారానికి పాల్పడి ఆమె మరణానికి కారకుడైన డి ఐ జీ ర్యాంకు పోలీసు అధికారి మనోహర్ కేసును డీల్ చేస్తోంది సీత. ఆ రోజు ఎలాగైనా సీతను కోర్టుకు రానీయకూడదని మనోహర్ చేసిన కిడ్నాప్ ప్లాన్‌ను బైక్ వీరుడు రామ్ మెరుపులా దూసుకువచ్చి భగ్నం చేశాడు. ఆమెను సురక్షితంగా కోర్టుకు చేర్చాడు. డిటెక్టివ్ మధుసూదనరావు దగ్గర సహాయకుడుగా చేరిన రామ్ ప్రజ్ఞకేసులో సాక్ష్యాలు సేకరించే అసైన్‌మెంట్ చేపడతాడు. డిటెక్టివ్ ఆఫీసులో సీతా,రామ్ తారసపడతారు. రామ్ ప్రారంభించిన పనికి సీత తనవంతుగా పూర్వాపరాలను, అవసరమైన సమాచారాన్ని అందించడం ప్రారంభించింది. ప్రజ్ఞ తండ్రిని కూడా కలిసి సమాచారం సేకరిస్తారు. ఈ క్రమంలో రామ్,సీత మధ్య మెల్లగా సాన్నిహిత్యం ఏర్పడుతోంది. మనోహర్ ఏకైక వారసుడు మదన్. తలుపు సందునుంచి తండ్రి అరాచకాన్ని చూసి అతడి మనసు వికలమవుతుంది. తర్వాత...

'లేదు' అన్నాడు రామ్ ముక్తసరిగా.

'ఏమైనా కొలిక్కి వచ్చాయా నీ ఆలోచనలు' అడిగాడు మస్తాన్, అటూ ఇటూ పచార్లు చేస్తున్న రామ్‌ని.

పెద్దగా నిట్టూర్చాడు రామ్.

'ఖాళీ కడుపుతో ఆలోచనలు ఫలించవు' సిద్ధాంతీకరించాడు మస్తాన్.

ఉరిమి చూడాలనుకున్నాడు రామ్. కాని కడుపులో ఒక్కసారి ఎలుకలు పరిగెడుతున్న ఫీలింగ్ కలిగి, ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నాడు.

టేబుల్ పైన కారియర్ గిన్నెలు తీసి సర్ది 'రామ్ భోజనం వచ్చేసింది. రా లంచ్ చేస్తే ఒక పనయిపోతుంది' అన్నాడు మస్తాన్.

'తింటే మన పనయిపోతుంది'అన్నాడు రామ్ తిరగడం ఆపకుండా.

'ఇది మన రెస్టారెంట్ నుంచి తెచ్చింది కాదులే రామ్' అన్నాడు మస్తాన్, ధైర్యం చెప్తూ.


'ఎందుకో నాకు తినాలని లేదురా'అన్నాడు రామ్, కిటికీ ముందు ఆగి బయటకు చూస్తూ.

టేబుల్ మీద గిన్నెలు సర్దడం ఆపి రామ్ వైపు ఆశ్చర్యంగా చూసాడు మస్తాన్. బాగా 'డిస్టర్బ్ అయినట్లున్నావే' అన్నాడు మాస్తాన్.

'డిస్టర్బా! అదేం లేదు. అయినా నాపైన నీకు లేనిపోని అనుమానాలు ఎందుకు' అన్నాడు రామ్, ఉలిక్కిపడుతూ.

'ఛీ! ఛీ! నీ పైన నాకు అనుమానమా, ఎంత మాట! నమ్మకం నాయనా నమ్మకం! ఆ సీతతో నీకు లవ్ ఎట్ ఫస్ట్ సైట్ అని నా నమ్మకం!!' అన్నాడు మస్తాన్.

రామ్ ఏదో అనబోతూ ఉంటే కాలింగ్ బెల్ మోగింది. తలుపు తెరిచిన మస్తాన్‌కి ఎదురుగా సీత కనిపించింది. తను ఏదో సరదాగా ఆమె పేరు ఎత్తడం వెంటనే ఆమె ప్రత్యక్షం కావడం చూసి ఆశ్చ



ర్యపోయాడు. ఏదో తమాషాగా రామ్‌ని ఆటపట్టించడానికి, ఆలోచనల నుంచి అతన్ని బయటకు రప్పించడానికి ఏదో ఒక మాట విసిరాడు. కాని అది నిజమయ్యేసరికి నోట మాట రాక చూస్తూ ఉన్న మస్తాన్‌ని 'హాయ్... రామ్.. లేడా' అని పలకరించింది సీత.

సీత గొంతు విని ఠక్కున అక్కడకు వచ్చాడు రామ్. ఆమె కనబడగానే అతని మొఖం వెలిగిపోయింది. మస్తాన్ ఆమె లోపలికి రావడానికి వీలుగా పక్కకు జరిగాడు.

'మస్తాన్! నా ఫ్రెండ్!' అంటూ పరిచయం చేసాడు రామ్.

'సారీ డిస్టర్బ్ చేసానా?' అంది సీత.

మస్తాన్ రామ్ వైపు చూసి గట్టిగా నవ్వాడు. సీత అయోమయంగా చూసింది.

రామ్ ఇబ్బందిగా కదిలి గుర్రుగా చూసాడు మస్తాన్ వైపు.

'అబ్బే ఏమీ లేదు. మీ గురించే ఆలోచిస్తున్నాం' అన్నాడు మస్తాన్ నవ్వు ఆపి.

'నా గురించా?!' అంది సీత ఆశ్చర్యంగా.

'అంటే నీఫ్రెండ్ కేసు గురించి అని వాడి ఉద్దేశం' అన్నాడు రామ్, సర్దిచెప్తూ.

'ఓ.కె. నేను మీకు కేసు పేపర్లు ఇచ్చి వెళ్దామని వచ్చాను. ఇవి చదివితే మీకు మనోహర్ వాళ్ళ వాదన కూడా తెలుస్తుంది కదా' అంది సీత.

'కూర్చోండి. లంచ్ చేసి వెళ్దురుగాని' అన్నాడు మస్తాన్.

'నాకు వద్దు' అంది సీత.

'ఫరవాలేదు భోజనం బాగుంటుంది. మీరు భయపడాల్సిన పనిలేదు. ఇవి మేము చేసినవి కాదు. హోటల్ నుంచి తెప్పించినవే' అన్నాడు రామ్.

రామ్ ఆహ్వానాన్ని మన్నించి భోజనానికి కూర్చుంది సీత.

మస్తాన్ ముగ్గురికి ఆకులు వేసి సర్వ్ చేసాడు. అందరూ భోజనం చేయడం మొదలు పెట్టారు.

'మీకు వంట రాదా?' రామ్‌ని అడిగింది సీత.

'మీరు నేర్చుకోమంటే నేర్చుకుంటాడు మావాడు' అన్నాడు మస్తాన్.

'నువ్వూరుకోరా!' అని మస్తాన్‌తో అని, 'నేర్చుకుందామని ప్రయత్నించాను కాని కుదరలేదు'అన్నాడు రామ్, సీతతో.

'ఏం' అంది సీత.

'నేను చెప్తా. ఏ వంట తయారు చేద్దామని వంటల పుస్తకం తెరిచినా 'ముందుగా , 'ఒక శుభ్రమైన గిన్నె తీసుకుని', అని ఉంటుంది! అన్నాడు మస్తాన్.

'ఊ ఉంటే' కుతూహలంగా అడిగింది సీత.

'బ్రహ్మచారుల గదిలో శుభ్రమైన గిన్నెలు దొరకడం ఎంత కష్టం' అన్నాడు మస్తాన్.

సీత గట్టిగా నవ్వి, 'అందుకేనా ఆకుల్లో వడ్డించారు. రక్షించారు!' అంది.

'మీకో విషయం తెలుసా' అన్నాడు మస్తాన్ సీతతో.

'ఏంటి' అంది సీత.

'రామ్ ఎప్పుడూ మీ ఫ్రెండ్ కేసు గురించే ఆలోచిస్తుంటాడు. నాతో కూడా ఆ కేసు గురించి బాగా డిస్కస్ చేస్తుంటాడు. ఒక తిరుగులేని సాక్ష్యం సంపాదించాలని ఎంతో తాపత్రయ పడుతున్నాడు మావాడు' అన్నాడు మస్తాన్.

'నిజంగానా!' అంది సీత రామ్ కళ్ళల్లోకి చూస్తూ. ఆమె చూపుల్లో ఉన్న మెప్పుకి రామ్ పొంగిపోయాడు.

'మీకు మరో విషయం చెప్తా వినండి' అన్నాడు మస్తాన్.

**రామ్ స్నేహితుడు మస్తాన్. డిటెక్షన్ విషయంలో రామ్‌తో పోటీ పడాలని మస్తాన్ గట్టి పట్టుదల పట్టాడు. రామ్, సీతలతో మస్తాన్ కూడా జత కలిసి ప్రజ్ఞ కేసు గురించి ఆలోచించే పథకం వేశాడు. 'తనవద్ద సాక్ష్యాలు ఉన్నాయి' అని మనోహర్‌కి ఫోన్ చేసి బెదిరించాడు మస్తాన్. ఆ ఆగంతకుడెవరో అంతు చూడాలని నిర్ణయించాడు మనోహర్.**

'ఏంటి' అంది సీత ఆసక్తిగా చూస్తూ.

'రామ్‌కి నేనో అద్భుతమైన సలహా ఇచ్చాను. దాన్ని ఉపయోగిస్తే సాక్ష్యం సంపాదించడం క్షణాల్లో జరిగిపోతుంది' అన్నాడు మస్తాన్ ఆత్మ విశ్వాసం పెల్లుబుకుతుండగా!

***

ఆ రోజు సాయంత్రం కరుణాకర్ ఇంట్లో చిన్న బిజినెస్ గేదరింగ్ జరిగింది. కరుణాకర్ కొడుకు వాసుదేవ్, మనోహర్ కూర్చుని వున్నారు. వారికి ఏదో వివరంగా చెప్తున్నాడు కరుణాకర్. అంతకు ముందు మనోహర్ హెచ్చరించినట్లు సిటీలో ప్రతి అనుమానాస్పద ప్రాంతాన్ని నిఘా టీములు జల్లెడ పట్టడం వల్ల వారికి రక్షిత ప్రాంతాల అవసరం స్పష్టంగా కనిపించింది.

'ఏంటయ్యా మనోహర్ నీ ప్రమోషన్ విషయం ఎందాకా వచ్చింది?' అన్నాడు కరుణాకర్. బిజినెస్ మాటలు మాట్లాడుతూ మధ్య మధ్య పరామర్శలు చేయడం తన రాజకీయ జీవితంలో నేర్చుకున్నాడు ఆయన. ఎంత దారుణమైన ప్రణాళికలైనా బీరు తాగినంత సులభంగా చేసేయడానికి అలవాటుపడ్డాడు. తను చేస్తున్న పని ఒత్తిడి ఎంత మాత్రం తన మొఖంలో కనబడకుండా జాగ్రత్త పడుతూ ఉంటాడు.

'దాని కేసు ఇంకా నడుస్తూనే ఉంది. అది తేలితే గాని ప్రమోషన్ వచ్చేలా లేదు' అన్నాడు మనోహర్, చేతిలోని మందు గ్లాసుని అటూ ఇటూ తిప్పుతూ.

'ఇన్ని సంవత్సరాలుగా నత్త నడక నడిపించింది నువ్వే కదా' వెటకారంగా అన్నాడు వాసుదేవ్.

అతని మాటలకు రోషపడకుండా, 'మరి దాని ఓపిక కరిగేవరకూ చెలగాటం ఆడొద్దా' అన్నాడు సన్నగా నవ్వుతూ.

'అంతేలే, దాన్ని ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్ళు తాగించావు' అన్నాడు కరుణాకర్. సమయం చూసి మనోహర్‌ని పొగుడుతూ అతన్ని మాయ చేస్తుంటాడు. అతనితో తమకు చాలా పని ఉందని తెలుసు కరుణాకర్‌కి.

'కాని త్వరగా డిసైడ్ చేయించేద్దామనుకుంటున్నాను. కొద్దిరోజుల్లో కేసు కొట్టించేయాలనుకుంటున్నా' అన్నాడు మనోహర్ గంభీరంగా. చేతిలోని గ్లాసులోని మందు కొంచెం సిప్ చేసి ప్లేట్లో ఉన్న చికెన్ పీస్ అందుకున్నాడు.

'ఏంటో ఈ మధ్య నువ్వు చిలకల గురించి పట్టించుకోవడం లేదు' అన్నాడు. వాసుదేవ్ కొంచెం నిష్టూరంగా. తాగుతున్న విదేశీ మద్యం కోరికలను విచ్చలవిడిగా కవ్విస్తుంటే బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటూ

## మళ్ళీ నోరు జారింది...



సమంతకు తానేం మాట్లాడుతుందో, ఏమేం ట్వీట్ చేస్తోందో అర్థం కానట్లుంది. ఏదో ఒకటి ట్వీట్ చేయందే ఆమెకు తోచేటట్లు లేదు. ఏదో తనకు సంబంధించిన విషయాలు ఫ్యాన్స్‌తో పంచుకుంటే బాగుంటుంది కానీ, ఇతర హీరోల సినిమాల మీద నోరు పారేసుకుంటూ వార్తల్లో నిలుస్తోంది. మొన్నటికి మొన్న మహేష్ బాబు 'వన్' సినిమా పోస్టర్ గురించి నోటికొచ్చింది ట్వీట్ చేసి ప్రిన్స్ అభిమానులకు కోపం తెప్పించింది. ఇప్పుడు తాజాగా తాను నటిస్తున్న సినిమా మీదే ట్వీట్ చేసి మరోసారి వివాదానికి తెర లేపింది. ఆమె జూనియర్ ఎన్టీఆర్‌తో కలిసి నటిస్తున్న 'రభస' సినిమా షూటింగ్ బ్యాంకాక్‌లో జరిగింది. అక్కడి నుంచి తిరిగి వచ్చి 'రెస్ట్ తీసుకోవాలని ఉన్నా తప్పనిసరి అయి షూటింగ్‌కు వెళ్ళాను. ఐ హేట్ దిస్ స్టేట్' అంటూ ట్వీట్ చేసింది. ఈ రాష్ట్రం అంటే అంత అసహ్యంగా వున్నప్పుడు తెలుగు సినిమాలు చేయడం ఎందుకంటే టాలీవుడ్ అభిమానులు అంతెత్తున లేస్తున్నారు. మనస్సు, శరీరం బాగా లేకపోతే నోరు మూసుకోవాలి కానీ, పారేసుకోకూడదు అంటూ కొందరు ఉచిత సలహా కూడా ఇస్తున్నారు.

అన్నాడు వాసుదేవ్.

'చిలకలు గురించి ఆలోచించే వయసా నీది?' అన్నాడు మనోహర్ కొంచెం చిరాకుగా, చికెన్ పీస్ నోట్లో వేసుకొని మెల్లగా నములుతూ. మగవాడికి మందుతో పాటు మగువ కూడా గుర్తుకొస్తుంది. తిండితో పాటే స్త్రీ సౌఖ్యం పైకి కూడా పోతుంది ఆకలి.

అంతలో పనివాడు గోపి వచ్చాడు.

'అయ్యా, మహేష్ వచ్చాడు' అన్నాడు.

'పంపించు' అన్నాడు కరుణాకర్.

'మహేష్ అంటే ఆ హాస్టల్ వార్డెన్ మొగుడేనా?' అడిగాడు మనోహర్.

'అవును. మనకు ఇప్పుడు వాడితో చాలా అవసరం ఉంది' అన్నాడు వాసుదేవ్.

***

మహేష్ లోపలికి వచ్చాడు. అతను కాస్త పొట్టిగా పీలగా ఉన్నాడు. పెదాలు నిరంతర సిగరెట్ సాంగత్యం వల్ల అసహ్యంగా మచ్చలు పడి ఉన్నాయి. కళ్ళు ఎర్ర జీరలతో కొంచెం భయంకరంగా ఉన్నాడు. ఎటువంటి వెధవ పనైనా చేయడానికి జంకని వాడిలా ఉన్నాడు.

లోపలికి వస్తూనే అందరికీ చేతులు జోడించి 'నమస్కారమయ్యా. కబురంపించారంట' అన్నాడు వినయంగా చేతులు కట్టుకుని నుంచుంటూ.

'హాస్టల్ ఎట్లా నడుస్తోంది' అడిగాడు కరుణాకర్.

'భేషుగ్గా ఉందయ్యా. అయినా మీ దయ ఉంటే అంతా బాగానే ఉంటాదయ్యా' అన్నాడు మహేష్. అతని గొంతు గరగరలాడింది బొంగురుగా.

'నీ పెళ్ళాం బాగా స్ట్రిక్ట్‌గా ఉంటుందట' అన్నాడు కరుణాకర్.

'ఏదైనా ఇబ్బందికరమైన పని చేసిందా అయ్యా, చెప్పండి దాన్ని...' అన్నాడు వార్డెన్ భర్త.

'అది కాదు లేరా. నీతో పనిబడి పిలిపించానులే' అన్నాడు కరుణాకర్ మహేష్ మాటలకు అడ్డు తగులుతూ.

మౌనంగా తల ఊపాడు, మహేష్.

తనకు కావలసిన పని గురించిన వివరాలు చెప్పాడు కరుణాకర్. ఎటువంటి అడ్డు ప్రశ్నలు వేయకుండా శ్రద్ధగా విన్నాడు మహేష్.

'ఇవన్నీ ఎవరికీ తెలియకూడదు. మీ ఆవిడ క్కూడా...' అన్నాడు కరుణాకర్.

'మీరు అంతగా చెప్పాలా అయ్యా!' అన్నాడు మహేష్ వినయంగా.

'సరే నువ్వింక వెళ్ళు' అన్నాడు కరుణాకర్.

మరోసారి అందరికీ నమస్కరించి అక్కడనుంచి వెళ్ళిపోయాడు మహేష్.

అతను వెళ్ళేదాకా చూసి, అప్పుడు అడిగాడు మనోహర్ సందేహంగా చూస్తూ, 'ఫరవాలేదుగా వీడు...' అంటూ.

'నాకోసం ప్రాణం ఇస్తాడు వాడు. అవసరమనుకుంటే ప్రాణం తీయడానికి కూడా వెనకాడడు. వాడు నమ్మకస్తుడు. సమర్థుడు' అన్నాడు కరుణాకర్.

***

ఆ రాత్రి హాస్టల్‌లో పిల్లలు పడుకునే సమయంలో పెద్దగా అరుపులు, శబ్దాలు వినిపించాయి. వాటి వెంట సన్నగా రోదన ధ్వనులు కూడా వినిపించాయి. నిద్రకు ఉపక్రమిస్తున్న పిల్లలు ఒక్కసారిగా ఉలిక్కి పడి మొఖ మొఖాలు చూసుకున్నారు అయోమయంగా. వారిలో కాస్త ధైర్యంగా ఉన్న ప్రశాంతి 'పదండే ఆ గొడవేమిటో చూద్దాం' అంది. గదులలో నుంచి బయట బాల్కనీలోకి రాగానే వారికి ఆ శబ్దాలు ఎక్కడ నుంచి వస్తున్నాయో అర్థమయింది. వార్డెన్ భర్త ఏదో విషయంపై వార్డెన్‌తో గొడవ పడుతున్నట్టున్నాడు.

వార్డెన్ గది నుంచి గట్టిగా వార్డెన్ భర్త అరుపులు, వార్డెన్ ఏడుపులు బయటకు వినిపించాయి. ఆ శబ్దాలు విని అప్పటికే పడుకున్న అమ్మాయిలు లేచి తమ గదుల నుంచి బయటకు వచ్చి ఏమి జరుగుతోందా అని గమనించసాగారు.

వార్డెన్ భర్త వార్డెన్‌ని కొడుతున్నాడని అమ్మాయిలకు అర్థమయింది. కొంచెం సేపటికి ధడేల్ మన్న శబ్దంతో తెరుచుకున్న తలుపుల నుంచి వార్డెన్ భర్త విసురుగా బయటకు వచ్చాడు. బాల్కనీలో నుంచుని చూస్తున్న అమ్మాయిలను చూస్తూనే, కళ్ళు పెద్దవి చేసి చూస్తూ, 'పొండి లోపలికి. తమాషా చూస్తున్నారా?' అంటూ గబగబా బయటకు వచ్చి తన బైక్ స్టార్ట్ చేసి బయటకు వెళ్ళిపోయాడు.

అతని వెనకే పరిగెత్తుకుంటూ వచ్చింది వార్డెన్. జారిపోతున్న చీర సర్దుకుంటూ 'ఏమండీ ఆగండి' అని గట్టిగా అరుస్తూ ఏడ్చింది. అతను వినిపించుకోకుండా వెళ్ళిపోయాడు.

చుట్టూ ఉన్న అమ్మాయిలను గమనించిన వార్డెన్ తల దించుకుని కళ్ళు తుడుచుకుంటూ తన గదిలోకి వెళ్ళిపోయింది. ఆమె వైపు జాలిగా చూస్తున్న అమ్మాయిలకి వార్డెన్ నడుముపైన బెల్ట్ దెబ్బలు తగిలినట్లు వాతలు కనిపించాయి.

***

మరుసటి రోజు సాయంకాలం.

డైనింగ్ హాల్లో ఆడపిల్లలు టీ తీసుకుంటూ టీవీ చూస్తున్నారు. వాళ్ళకి టీతో పాటు బిస్కట్స్ ఇచ్చింది అనసూయ.

'ఏమిటి ఎప్పుడూ ఈ కుక్క బిస్కెట్లు! మాకు పకోడి కావాలి' అంది కావ్య.

'వార్డెన్ గారినడగండమ్మా' అంది అనసూయ.

'వద్దులేవే, ఎందుకు గొడవ. నా దగ్గర చెగోడీలు ఉన్నాయి, ఇస్తాలే' అంది ఉష.

అంతలో ప్రశాంతి మొబైల్ రింగయింది. స్క్రీన్ పైన కనిపించిన బొమ్మ చూసి 'హాయ్' అంది మొఖం వెలిగిపోతూ ఉండగా.

అటునుంచి వినిపించిన మాటలు విని 'నిజంగా' అంది.

'యా నిజంగా' అన్నాడు గుమ్మం దగ్గర ప్రత్యక్షమైన వంశీ. ప్రశాంతి పరిగెత్తుకుంటూ వెళ్ళి 'వాట్ ఎ సర్‌ప్రైజ్. పద లౌంజ్‌లో కూర్చుందాం' అంది.

వంశీతో పాటు అతని స్నేహితులు కూడా హాస్టల్‌కి వచ్చారు. వాళ్ళంతా లౌంజ్‌లో కూర్చుని అమ్మాయిలతో కబుర్లు మొదలెట్టారు.

వంటవాడు, రాజయ్య వాళ్ళకు ఫలహారాలు చేసి తీసుకెళ్ళాడు. వార్డెన్ భర్త మహేష్ వచ్చి వంశీకి నమస్కరించి మౌనంగా వెళ్ళిపోయాడు.

'ఏమిటి రాజయ్యా!' మాకు స్నాక్స్ చేయమంటే విసుక్కుంటావు. ఆ అబ్బాయిలకు స్పెషల్స్ చేసి ఇస్తున్నావే ఏమిటి సంగతి?' అడిగింది కావ్య.

'నాదేముందమ్మా, వార్డెన్ గారు చేయమన్నారు' అన్నాడు.

'లేడీస్ హాస్టల్‌లోకి అబ్బాయిలను రానివ్వడమే కాక వాళ్ళకు ఇంటల్లుళ్ళా మర్యాదలా' అంది ఉష.

'ఈ హాస్టల్ ఆ బాబుగారిదే తెలుసా?' అంది అనసూయ.

'నోరు ముయ్యవే బాబూ. పెద్దవాళ్ళ గొడవల్లో తలదూరిస్తే మెడకాయ మీద తలకాయ ఉండదు' హెచ్చరించాడు రాజయ్య భయంగా అటూ ఇటూ చూస్తూ.

***

ఒక పార్కులో కూర్చుని ఉన్నారు మిత్ర త్రయం. తీవ్రమైన ఆలోచనలో ఉన్నాడు మస్తాన్. అప్పటికే అక్కడ పెరిగిన గడ్డిపరకలను చాలా వరకు పీకేసాడు. ఆలోచనలు సరిగా సాగక పోతే జుత్తు పీక్కునే టైపు కాదు అతను. తనకు నష్టం కలగకుండా మరేదైనా పీకేసే టైపు. నేల మీద పెరిగిన గడ్డైనా సరే లేక అవతలి వారి జుత్తైనా సరే.

సాక్ష్యం సంపాదించడం కోసం ఆలోచిస్తున్న రామ్‌కి ఆలోచనలు ఎంతకీ ఒక కొలిక్కి రావడం లేదు. సాక్ష్యం సంపాదించడం అంత ఈజీ కాదని అర్థమయింది అతనికి.

'నేను ప్రత్యక్షంగా చూసాను ఆ మనోహర్ దౌర్జన్యం. అయినా నా సాక్ష్యం పనికి రావడం లేదు'

## గోల్డెన్ లెగ్ కాదట!
## ఐరన్ లెగ్ అట!



**నిన్న** మొన్నటి దాకా సోనాక్షిసిన్హాను గోల్డెన్ లెగ్ అంటూ నెత్తిన పెట్టుకున్నవారే ఇపుడు కాస్తా ఆమెను ఐరెన్ లెగ్ అంటూ దూరం చేస్తున్నారు. తాజాగా ఆమె నటించిన రెండు సినిమాలు బాక్సాఫీసు వద్ద బోల్తా కొట్టడంతో బాలీవుడ్‌లో సోనాక్షి హవాకి బ్రేకులు పడ్డట్టు అయింది. ఆమెతో సినిమా చేయడానికి ఇప్పుడు దర్శకనిర్మాతలు ఒకటికి రెండు సార్లు ఆలోచిస్తున్నారని వినికిడి!

బాధగా అంది సీత.

'ఎవరు చెప్తే నమ్ముతుంది న్యాయస్థానం? బాధితురాలు ప్రజ్ఞ లేదు. చూసిన నీ సాక్ష్యం ఉపయోగపడటం లేదు. ఇక ఆ మనోహరే స్వయంగా చెప్తే అప్పుడు నమ్ముతుందేమో' అన్నాడు మస్తాన్.

'వందమంది దోషులు తప్పించుకున్నా ఫరవా లేదు, ఒక్క నిర్దోషికి కూడా శిక్ష పడకూడదు అనే ఉన్నత భావంతో చట్టాలు చేసారు. వాటిని తమకు అడ్వాంటేజి కలిగేలా వాడుకుని తప్పించుకుంటున్నారు కొందరు దోషులు. అదే ట్రాజెడీ' అంది సీత.

రామ్ ఆమె బాధను అర్థం చేసుకున్నట్లు సానుభూతిగా చూసాడు.

'అయిడియా!' అని అరిచాడు మస్తాన్. రామ్, సీత అతనివైపు కుతూహలంగా చూసారు.

'ఆ మనోహర్‌తోనే సాక్ష్యం చెప్పిద్దాం' అన్నాడు, మస్తాన్.

'ఎలా?' అంది సీత నివ్వెరపోతూ.

'అదే నా అయిడియా. నాకు మీతో సంబంధం ఉందని అతనికి తెలియదు. ప్రజ్ఞ కేసులో అతన్ని ఇరుకున పెట్టగల బలమైన సాక్ష్యం నా దగ్గర ఉందని ఫోన్ చేస్తాను. దాని కోసం అతను నాకు డబ్బు ఇచ్చి ఆ సాక్ష్యం సంపాదించడానికి నేను చెప్పిన చోటికి వస్తాడు. అప్పుడు అతని నోటితో అతనే ప్రజ్ఞ విషయంలో తను చేసిన అన్యాయం బయట పెట్టేలా చేసి అది రికార్డు చేస్తాను. ఎలా ఉంది నా అయిడియా' అన్నాడు ఉత్సాహంగా.

'ఇది వర్కవుట్ కాదేమో?' అన్నాడు రామ్.

'ఎందుకు కాదు?' అన్నాడు మస్తాన్.

'మనోహర్ మామూలు మనిషి కాదు. పోలీస్ ఆఫీసర్. తేడా వస్తే ప్రాణాలకే ప్రమాదం' అన్నాడు రామ్.

'మనం అంత తేలికగా బయట పడతామేంటి. వాడిని ఎలా ఆడించాలో నాకు బాగా తెలుసు. మనం ఎవరమో తెలియకుండా జాగ్రత్తలు తీసుకుందాం' అన్నాడు మస్తాన్ ఆత్మవిశ్వాసం పెల్లుబుకుతుండగా.

'సరేలే! ఏమీ చేయకుండా ఉండడం కంటే చిన్న ప్రయత్నమైనా సరే చేయడమే మంచిదేమో' అంటుంది సీత.

'తొందర పడొద్దు' అన్నాడు రామ్.

***

రామ్ హెచ్చరికలతో మస్తాన్ తన పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయాలని నిశ్చయించుకున్నాడు. డిటెక్టివ్‌గా అపరాధ పరిశోధనా రంగంలో తను రామ్ కంటే తెలివిగా వ్యవహరించగలను అని నిరూపించుకోవడానికి ఇదే మంచి అవకాశం అని భావించాడు మస్తాన్.



**క్లాక్**

ప్రేమ అనేది అంతులేని అందమయిన కల. పెళ్ళి అనేది ఆ కలను చెడగొట్టే అలారం క్లాక్.



ఆ మరుసటి రోజు రాత్రి మనోహర్‌కి ఊరవతల ఉన్న పబ్లిక్ ఫోన్ నుంచి కాల్ చేసాడు. రెండు రింగుల తర్వాత కాల్ ఆన్సర్ చేసాడు మనోహర్.

'హలో' అన్నాడు మనోహర్ సహజమైన పోలీసు దర్పం గొంతులో స్పష్టంగా వినబడేలా.

అప్పటికి నాలుగైదు సార్లు రిహార్సల్ వేసుకున్న డైలాగ్స్ సడన్‌గా గుర్తుకి రావడం మానేసాయి. బుర్రంతా బ్లాంక్ అయిపోయింది మస్తాన్‌కి. కంగారు పడి కాల్ కట్ చేసాడు.

మొఖానికి పట్టిన చెమటలు తుడుచుకుని తన జేబులో రాసి పెట్టుకున్న ఒక చిన్న చీటిని తీసాడు.

మళ్ళీ కాయిన్ వేసి రింగ్ చేసాడు. ముందు జాగ్రత్తగా తన చేతిలో ఉన్న పేపర్‌ని మౌత్ పీసుకి అడ్డంగా ఉంచాడు.

ఈసారి మనోహర్ త్వరగానే ఆన్సర్ చేసాడు. గొంతులో కొంచెం చిరాకు ధ్వనిస్తుండగా 'హలో, హూ ఈజ్ దిస్' అన్నాడు.

'నేనెవరన్నది నీకు అనవసరం. నీ మేలు కోరే వాడిని అని తెలుసుకుంటే చాలు' అన్నాడు మస్తాన్ బింకంగా.

'సరే, విషయం ఏమిటి' అన్నాడు మనోహర్. ఏదైనా క్రిమినల్ యాక్టివిటీ గురించి సమాచారం ఇవ్వబోతున్నాడు ఎవడో అనుకుని.

'కోర్టులో ఉన్న ప్రజ్ఞ కేసులో నీకు వ్యతిరేకంగా బలమైన సాక్ష్యం ఉంది' అన్నాడు మస్తాన్.

'ఉంటే' అన్నాడు మనోహర్ కేర్‌లెస్‌గా.

'నీకు శిక్ష తప్పదు' అన్నాడు మస్తాన్. అవతల వ్యక్తి భయపడకపోతే, తన పని సానుకూలమయేలా బేరసారాలు నడపడం జరగని పని.

'కోర్టులో చూసుకుందాం' అన్నాడు మనోహర్.

'అంత శ్రమ ఎందుకు, సరైన రేటు ఇస్తే ఆ సాక్ష్యం నీకే ఇస్తా' అన్నాడు మస్తాన్, ఎర విసురుతూ.

'అది నీ దగ్గర ఉందా? అసలు అది ఏమిటో తెలియకుండా అది అంత ముఖ్యమైనదని ఎలా అనుకుంటావు?' అన్నాడు.

'అది తెలుసుకున్నాక అది ముఖ్యమైనదని నువ్వే ఒప్పుకుంటావు' అతిశయించిన ఆత్మవిశ్వాసంతో అన్నాడు మస్తాన్. మనోహర్ కంఠంలో వచ్చిన స్వల్పమైన మార్పుని అతను పసికట్టాడు.

'సరే చెప్పు. అది విన్నాక చెప్తాను అది ముఖ్యమైందో కాదో' అన్నాడు మనోహర్.

'అది ఫోన్లో చెప్తే ఎలా తెలుస్తుంది. దాన్ని నీకు చూపిస్తే అప్పుడు అర్థం అవుతుంది' అన్నాడు మస్తాన్.

'గో టు హెల్' అన్నాడు మనోహర్ కోపంగా.

'నీ ఇష్టం. కాని నీకు నాతో డీల్ చేసుకోవాలనుకుంటే పాత బస్తీలో హనుమాన్ వ్యాయామశాల పక్కన ఉన్న హమీద్ చాయ్ దుకాణం దగ్గరకు రేపు సాయంత్రం అయిదు గంటలకు ఒక్కడవేరా' అని ఫోన్ పెట్టేసాడు మస్తాన్.

చీకట్లో రాయి విసిరాడు తను. అది తగలవలసిన చోట తగిలిందా లేక మిస్ అయిందా తెలుసుకోవాలంటే మరుసటి రోజు సాయంత్రం వరకు వేచి ఉండాల్సిందే అనుకుని పెద్దగా నిట్టూర్చి దూరంగా ఉన్న బైక్ దగ్గరకు నడిచాడు మస్తాన్.

మస్తాన్‌తో మాట్లాడి ఆలోచనలో పడిన మనోహర్‌ని 'ఎవరు మాట్లాడారు?' అని అడిగింది భార్య కామిని. ఆమె సన్నగా పొడవుగా ఉంది. బాయ్ కట్ చేసుకుని ఉంది. డైటింగ్‌లు, ఫిట్ నెస్ క్రేజులతో బక్క చిక్కిన తోడేలులా ఉంది.

''ఎవడో మెంటల్ వెధవ. ప్రజ్ఞ కేసులో నన్ను శిక్షించడానికి సాక్ష్యం ఉందట వాడి దగ్గర.''

''బ్లాక్ మెయిలా?''

''అలాంటిదే. నాకు ఆ సాక్ష్యం అమ్ముతాడట. డీల్ సెటిల్ చేసుకోవడానికి రమ్మంటున్నాడు.''

''ప్లేస్ చెప్పాడా?''

''చెప్పాడు.''

''ఇంకేం నలుగురు పోలీసులను పంపితే ఈడ్చుకుని వస్తారు' కచ్చగా అంటుంది. 'నాలుగు తగలనిస్తే ఈ ప్లాన్ వెనక ఉన్నది ఆ సీత, దాని నాన్న అని తెలుస్తుంది. ఆ ఎవిడెన్స్ కోర్టులో వేసానంటే దెబ్బకు జైల్లో కూర్చుంటారు తండ్రీ కూతుళ్ళిద్దరూ' అంది కామిని.

''వాడెవడో తెలియాలిగా?''

''అలా అయితే మీరు వాడి గుర్తులు అడగండి'' ఆలోచిస్తూ అంది.

''వాడే నా దగ్గరికి వస్తానని చెప్పాడు?''


''సరే వదిలెయ్యండి. ఏం చేస్తాం.''

''అలా వదిలేస్తే ఎలా. నాకే ఫోన్ చేసి డీల్ చేస్తాననే దమ్ము ఉన్నవాడెవడో తెలుసుకోవద్దా. అదీగాక వాడి చేతిలో ఏ సాక్ష్యం ఉందో అది కూడా తెలుసుకోవాలి కదా'' అన్నాడు మనోహర్.

''మరి ఎలా?''

''వేస్తా. ప్లాన్ వేస్తా. బోను పెట్టి ఎలకను పట్టినట్లు వాడిని పడతాను. నాతోనే పరాచికాలా?! జీవితంలో మళ్ళీ నడవడానికి లేకుండా కాళ్ళు విరిచేస్తాను'' కోపంగా అన్నాడు మనోహర్.

(ఇంకా వుంది)





# అందాల ఓ చిలుకా...

7 - గొర్లి శ్రీనివాసరావు

## యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

## ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల

**ఉదయం పది అయింది. జేమ్స్ తన ఆఫీసులో ఏదో కేసుకి సంబంధించిన ఫైల్ చూస్తూ తీవ్ర మైన ఆలోచనలో ఉన్నాడు. టేబుల్ పైన వేడి వేడిగా పొగలు చిమ్ముతున్న కాఫీ కప్పు ఉంది.**

ఆఫీసు తలుపు పైన చప్పుడయింది. తలెత్తి తన కంప్యూటర్ స్క్రీన్ వైపు చూసాడు జేమ్స్. గుమ్మం దగ్గర సీత రామ్ నుంచుని ఉన్నట్లు కెమెరా కన్ను చూపించింది. కంప్యూటర్‌లో 'అన్ లాక్' అని ఉన్న చోట క్లిక్ చేసాడు. తలుపుకి ఉన్న లాక్ ఆటోమేటిక్‌గా పక్కకు తొలగింది. డోర్ బయట ఫిక్స్ చేసి ఉన్న స్పీకర్‌లో జేమ్స్ గొంతు వినిపించింది, 'కమ్' అంటూ.

తలుపు తెరుచుకుని లోపలికి వెళ్ళారు సీత రామ్.

'ఎంత వరకు వచ్చింది మీ ప్రయత్నం' అన్నాడు జేమ్స్, తను చూస్తున్న ఫైల్ పక్కనపెట్టి.

'ఇంకా ఏమీ దొరకలేదు జేమ్స్' అంది సీత.

'రామ్ మరి నీ ప్రయత్నం ఏమయింది' అడిగాడు జేమ్స్.

రామ్ సమాధానం కోసం తడుముకున్నాడు. రామ్ మాట్లాడే లోపే సీత బదులు చెప్పింది.

'రామ్ చాలా ట్రై చేస్తున్నాడు. ఏదో బ్రేక్ దొరక్క పోతుందా అని. మనం ఇంతకాలం ప్రయత్నించినా కాని జటిలమైన సమస్య పాపం రామ్ ఒక్కడే చేయాలి అనుకోవడమే పెద్ద ఆశ. అందులోనూ తక్కువ టైమ్‌లో చేయాలనుకోవడం అత్యాశ!' అంది నవ్వుతూ.

'నిజమే అనుకో, కాని రామ్ పైన నాకు చాలా నమ్మకం ఉంది' అన్నాడు జేమ్స్ నిట్టూరుస్తూ.

పరిస్థితి గంభీరంగా మారిపోతుంది అనిపించింది సీతకు. సంభాషణను కొంచెం తేలికగా ఉండే విషయాలపైకి మళ్ళిస్తే మంచిదనిపించింది ఆమెకి.

'అవునూ, వచ్చిన వెంటనే అడగాలనుకున్నాను. కళ్ళజోడు తీసేసావే, ఏమైనా ప్రాబ్లెమా?' అంది సీత.

'ఏం కళ్ళజోడు పెట్టుకోకపోతే నేను బాగా లేనా?' అన్నాడు జేమ్స్ నవ్వుతూ.

'అలా అని కాదు నీ గ్లాసెస్ ఏమైనా డామేజి అయ్యాయేమో అని అడుగుతున్నా' అంది సీత.

'కాంటాక్ట్స్ వాడుతున్నాడేమో' యథాలాపంగా అన్నాడు రామ్.

'ఎందుకొచ్చింది ఆ అనుమానం?' అడిగాడు జేమ్స్.

'కళ్ళజోడు లేకుండా నేను బాగా లేనా అనే ప్రశ్న కాంటాక్ట్స్ ట్రై చేసే వాళ్ళకు కలిగే ముఖ్యమైన సందేహం. కళ్ళజోడు లేకుండా తాము ఇంకా బాగుంటామనుకునే చాలా మంది కాంటాక్ట్స్ ట్రై చేస్తారు' అన్నాడు రామ్.

'గుడ్ అబ్జర్వేషన్' అన్నాడు జేమ్స్.

'వావ్. ఇంట్రెస్టింగ్' అంది సీత టేబుల్ పై చేత్తో తడుతూ.

అంతలో సన్నగా బీప్ సౌండ్ వినవచ్చింది. జేమ్స్ టేబుల్ పై ఉన్న కంప్యూటర్ వైపు చూసాడు. స్క్రీన్ పైన డోర్ దగ్గర ఎవరో కొత్త మనిషి ఉన్నట్లు చూపించింది. కొత్త వ్యక్తి కాలింగ్‌బెల్ బటన్ నొక్కుతున్నాడు. దాని శబ్దం లోపలి వారికి వినిపించదు. కాని తక్కువ వాల్యూమ్‌లో బయట వ్యక్తికి మాత్రమే వినిపిస్తుంది. అలా వినిపించకపోతే, కొత్త వాళ్ళు మళ్ళీ మళ్ళీ కాలింగ్‌బెల్ నొక్కుతూనే ఉంటారు. నిజానికి దాని అవసరం లేకుండానే ఎవరైనా తన ఆఫీసుకి వస్తే జేమ్స్‌కి తెలుస్తుంది.

బయట నుంచున్న వ్యక్తి ఆహార్యం వింతగా ఉంది. లాంగ్ కోట్ వేసుకుని హేట్ పెట్టుకున్నాడు. చేతిలో ఒక ఫైల్ ఉంది.

బాయ్‌ని అలర్ట్ చేసాడు జేమ్స్. బాయ్ వెళ్ళి తలుపు తెరిచి అతన్ని లోపలికి రానిచ్చాడు.

ఆ వ్యక్తి కాన్ఫిడెంట్‌గా లోపలికి వచ్చాడు. అతనికి సీట్ ఆఫర్ చేసి, అతను వచ్చిన పని గురించి అడిగాడు జేమ్స్.

'నాకు డిటెక్టివ్ కావాలని వుంది. మీదగ్గర అసిస్టెంట్‌గా కొన్నాళ్ళు చేస్తాను' అన్నాడు, కొత్త వ్యక్తి.

అతని కోరిక మన్నించకపోతే ఊరుకోను అన్న ధోరణిలో ఆ కొత్త వ్యక్తి మాట్లాడుతుంటే కొంచెం ఫన్నీగా అనిపించింది జేమ్స్‌కి.

'ఏమి చదువుకున్నారు?' అడిగాడు జేమ్స్, అతని యాటిట్యూడ్ భరించడం కష్టంగా ఉన్నా ఎలాగో భరిస్తూ.

'చాలా చదివాను. కొమ్మూరి సాంబశివరావు. టెంపోరావు ఇంకా చాలా మంది పుస్తకాలు చదివాను' అన్నాడు ఉల్లాసంగా.

అతని సమాధానానికి జుత్తు పీక్కోవాలనే కోరికను అతి బలవంతంగా ఆపుకున్నాడు జేమ్స్.

'డిటెక్టివ్ ఉద్యోగం చేయాలని ఉంటే చిన్న పరీక్ష పెడతాను' అన్నాడు జేమ్స్.

కాలు మీద కాలు వేసుకుని దర్జాగా కూర్చొని, 'పెట్టుకో' అన్నట్లు తల ఎగరేసాడు ఆ కొత్త వ్యక్తి.

తన ప్రొఫైల్ ఫోటో ఒకటి తీసి అతనికి చూపించి ' ఈ ఫోటోలోని వ్యక్తిని అబ్జర్వ్ చేసి నువ్వు గమనించిన ముఖ్యమైన విషయం చెప్పు' అన్నాడు జేమ్స్.

కాంటాక్ట్స్ పెట్టుకున్నాక అతను తీసుకున్న ప్రొఫైల్ ఫోటో అది.

కొత్త వ్యక్తి ఆ ఫోటోని పరిశీలనగా చూసి కొంచెం సేపు ఆలోచించి నోరు తెరిచాడు.

''అతను కాంటాక్ట్స్ లెన్స్ వాడుతున్నాడు.''


ఆ మాట విన్న ముగ్గురు షాకయ్యారు. ఆశ్చర్యార్థకం మొఖాలలో ప్రస్ఫుటంగా వేసుకుని ఒకరివైపు ఒకరు చూసుకున్నారు.

కాస్త తేరుకున్న జేమ్స్, ' ఆ విషయం ఎలా చెప్ప గలవు?' అన్నాడు.

### జరిగిన కథ

మైనర్ బాలిక ప్రజ్ఞపై అత్యాచారానికి పాల్పడి ఆమె మరణానికి కారకుడైన డి ఐ జీ ర్యాంకు పోలీసు అధికారి మనోహర్ కేసును డీల్ చేస్తోంది సీత. ఆమె ఒక సీనియర్ అడ్వొకేట్ దగ్గర జూనియర్‌గా చేస్తోంది. సీతను కోర్టుకు రానీయకూడదని మనోహర్ చేసిన కిడ్నాప్ ప్లాన్‌ను రామ్ భగ్నం చేశాడు. ఆమెను సురక్షితంగా కోర్టుకు చేర్చాడు.

తర్వాత రామ్ డిటెక్టివ్ జేమ్స్ దగ్గర సహాయకుడుగా చేరి ప్రజ్ఞ కేసులో సాక్ష్యాలు సేకరించే అసైన్‌మెంట్ చేపట్టాడు. జేమ్స్ ఆఫీసులో సీతా,రామ్ తారసపడ్డారు. అప్పట్నించీ ఈ కేసులో సాక్ష్యాల సేకరణకు రామ్‌కు అన్ని విధాలా సహాయ పడుతోంది సీత. ప్రారంభించిన పనికి సీత తన వంతుగా పూర్వాపరాలను, అవసరమైన సమాచారాన్ని అందించడం ప్రారంభించింది. ఈ క్రమంలో వారి మధ్య సాన్నిహిత్యం ఏర్పడుతోంది. మనోహర్ ఏకైక వారసుడు మదన్. ఒకప్పుడు తండ్రి చేసిన అరాచకాన్ని చూసి అతడి మనసు వికలమవుతుంది. తర్వాత...



'చాలా సింపుల్. ఫోటోలోని వ్యక్తికి ఒకే కన్ను' అన్నాడు . సీత నోటికి చెయ్యి అడ్డం పెట్టుకుని నవ్వు ఆపుకుంటోంది.

'అది ప్రొఫైల్ ఫోటో, అంటే ఒక పక్కనుంచి తీసిన ఫోటో. ఇంకో కన్ను అటువైపు ఉంటుంది' అన్నాడు, జేమ్స్ ఓపికగా.

'ఆ వ్యక్తికి ఒకటే చెవి' అన్నాడు కొత్త వ్యక్తి జేమ్స్ మాటలు వినిపించుకోకుండా. సీత కిసుక్కున నవ్వింది. వెంటనే ముఖం పక్కకు తిప్పుకుని కవర్ చేసుకుంది.

ఇక అతనికి ఎక్స్‌ప్లైన్ చేయడం వృధా అన్నట్లు, చూసి, 'అయితే?' అన్నాడు జేమ్స్.

'ఒకే కన్ను, ఒకే చెవితో కళ్ళద్దాలు పెట్టుకోవడం కష్టం కదా!' అన్నాడు కొత్త వ్యక్తి, కాలు మీద వేసుకున్న కాలుని స్టైల్‌గా ఊపుతూ.

అందరూ గంభీరంగా చూసారు అతని వైపు.

'మీరు వెళ్ళండి, ప్రస్తుతం నా దగ్గర మీరు చేసేంత పని లేదు. మీకు తగ్గ పని రాగానే కబురు చేస్తాను' అన్నాడు జేమ్స్.

'ఒకే' అని వెళ్ళిపోయాడు కొత్త వ్యక్తి.

అతను అలా వెళ్ళగానే అందరూ పొట్టలు పట్టుకుని విరగబడి నవ్వారు.

'అర్థం పర్థం లేని లాజిక్‌తో సరైన కన్‌క్లూజన్‌కు రావడం విచిత్రంగా లేదూ?' అంది సీత నవ్వు ఆపుకుంటూ.

'అవును. ఒక్కోసారి ఇటువంటి కారెక్టర్లు తగులుతుంటారు మనకు' అన్నాడు జేమ్స్.

'సరే మేము వెళ్తాం. ఒక సారి నిన్ను కలిస్తే మాకు ఏమైనా కొత్త ఆలోచనలు వస్తాయేమో అనుకున్నాం' అంది సీత పైకి లేస్తూ.

'ఆల్ ద బెస్ట్' అన్నాడు జేమ్స్ చేతిని ముందుకు చాచి సీతకు, రామ్‌కు షేక్ హాండ్ ఇస్తూ.

రామ్ కూడా లేచాడు, వెళ్ళడానికి సిద్ధపడుతూ.

'మన మస్తాన్ వేసిన అయిడియా కూడా లాజికల్‌గా లేదు అనుకున్నాం కదా' అంది సీత రామ్‌తో.

'అది అవుట్ రైట్ ఫూలిష్‌నెస్' అన్నాడు రామ్.

'ఏమిటి?' కూల్‌గా అడిగాడు జేమ్స్.

మస్తాన్ ఆలోచనను గురించి పూర్తిగా వివరించింది సీత. అంతా విని కొద్దిసేపు ఆలోచనలో మునిగిపోయాడు జేమ్స్. ఇటువంటివి ఇప్పుడు అందరికీ తెలిసిపోయాయి. బాగా అవుట్‌డేటెడ్ టెక్నిక్ ఇది. అందులోనూ మనోహర్ లాంటి సీనియర్ పోలీస్ ఆఫీసర్ ఇటువంటి వాడికి పడతాడు అంటే నమ్మలేం. కాని...' అన్నాడు జేమ్స్.

'చెప్పు, జేమ్స్' అంటూ ప్రాంప్ట్ చేసింది సీత.

'ఒక చాన్స్ ఇద్దాం. ఏమో కొన్ని సార్లు కళ్ళు మూసుకుని విసిరిన రాయి లక్ష్యాన్ని తాకవచ్చు' అన్నాడు జేమ్స్.

భుజాలు ఎగరేసి, 'ఏమో' అన్నాడు రామ్.

'సరే' అంది సీత.

''ఓ కె. ఆల్ ద బెస్ట్' అన్నాడు జేమ్స్ మరోసారి.

వాళ్ళ సహాయం కోరకుండానే ఒన్ మాన్ ఆర్మీలా ఫీలవుతున్న మస్తాన్ తానొక్కడే ఆ పని నెత్తిన వేసుకున్నాడని, ముందుకు దూసుకుపోతున్నాడని వాళ్ళకి ఇంకా తెలియదు.

***

పోలీస్ కంట్రోల్ రూమ్.

ఆ రోజు పెండింగ్ క్రిమినల్ కేసెస్ రివ్యూ మీటింగ్ జరుగుతూ ఉంది.

అడిషనల్ కమిషనర్ అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక తబ్బిబ్బు పడుతున్నారు జూనియర్ ఆఫీసర్లు.

'ఇప్పటి వరకు రాష్ట్రంలో ఒంటరి మహిళలపై జరుగుతున్న రేప్ అండ్ మర్డర్ కేసులు అన్నీ ఒకే ప్యాటర్న్‌లో ఉన్నాయి. వీటి గురించి ఏం చేస్తున్నారు?' అడిగాడు అడిషనల్ కమీషనర్.

డిసిపి తన ముందున్న ఫైల్ చూసి, 'కొన్ని అరెస్టులు చేసాము. ఇంకా ఇన్వెస్టిగేషన్ జరుగుతూ ఉంది' అన్నాడు.


''ఎంతమంది ఉన్నారు మన కస్టడీలో?''

''పదకొండు మంది ఉన్నారు''

''వాళ్ళల్లో హంతకుడు లేడు కదా?''

''అప్పుడే ఎలా చెప్పగలం, సర్''

'ఎందుకు చెప్పలేం. నాలుగు రోజుల కింద కూడా ఒక సంఘటన జరిగింది రింగ్‌రోడ్‌లో. మోడస్ ఆపరెండి ఒకటే. ఇప్పటి వరకు మర్డర్ అయిన ఆడవాళ్ళ



లాగానే ఈ మహిళ కూడా మర్డరయింది. రేప్ కూడా జరిగింది' అన్నాడు అడిషనల్ కమీషనర్.

'కాని ఎవరి సహకారం లేకుండా ఒక్కడే ఆపరేట్ చేయడం ఇంపాజిబుల్ సర్. అదీగాక ఏదో ఒక ఏరియాలో మాత్రమే జరగడం లేదు. రాష్ట్రమంతా చెదురు మదురుగా ఈ సంఘటనలు జరుగుతున్నాయి' అన్నాడు డిసిపి.

'నీకేమైనా లీడ్స్ దొరికాయా?' అడిగాడు అడిషనల్ కమీషనర్.

''అన్ని కేసులలోనూ ఒక విషయం ప్రత్యేకంగా కనిపిస్తోంది సార్.''

''ఏంటది?''

''హంతకుడు ముందు రేప్ చేయడం లేదు. వాడు ముందు ఆ ఆడవాళ్ళను హత్య చేస్తున్నాడు. తర్వాత వాళ్ళను రేప్ చేస్తున్నాడు. రేప్ అనే మాట ఈ సందర్భంలో లీగల్‌గా వాడొచ్చునో లేదో కొంచెం సందేహంగా ఉంది. ఎందుకంటే ప్రాణమున్న మనిషితో కాదు, శవంతో సంభోగిస్తున్నాడు.''

'నెక్రోఫీలియా! మోస్ట్ డిస్గస్టింగ్. సైక్రియాట్రిస్టులను కలిసి డిస్కస్ చేయండి. కీప్ మి పోస్టెడ్ అబవుట్ దిస్ కేస్ ఎవ్విరీ డే. నెక్స్ట్...' అన్నాడు అడిషినల్ కమీషనర్.

ఆ మీటింగ్ మరో మూడు గంటలు నడిచింది. సాయంత్రం ఆరుగంటల తర్వాత మీటింగ్ నుంచి బయటకు నడిచిన డిసిపి వెంట ఏసిపి విక్టర్ కూడా నడుస్తూ 'సార్, నెక్రోఫీలియా అంటే ఏమిటి' అని అడిగాడు.

'ఓ అదా. కొందరికి అసహజమైన లైంగిక వాంఛలు ఉంటాయి. కొంతమంది చిన్న పిల్లలతో లైంగిక వాంచలు తీర్చుకోవాలనుకుంటారు, మరి కొందరు పశువులతో సంభోగించాలని చూస్తారు. మనస్తత్వ శాస్త్రవేత్తలు వాటికి తగ్గ పేర్లను పెట్టారు. అలాంటి వాటిలో ఈ నెక్రోఫీలియా ఒకటి. ఇదొక మానసిక రుగ్మత అనుకోవచ్చు. ఈ జబ్బు ఉన్నవాళ్ళు శవాలతో సంభోగించాలని చూస్తారు' అన్నాడు డిసిపి జయరాజు.

ఆయన చెప్పిన విషయాలు విని ఒళ్ళు జలదరించింది విక్టర్‌కి. 'వీళ్ళకు క్షుద్ర పూజల వంటివి ఉంటాయంటారా, సార్' అనుమానంగా అడిగాడు.

'ఏం విక్టర్, భయపడ్డావా?' అన్నాడు జయరాజు.

'లేదు సార్. నాకెందుకు భయం. ఒక వేళ క్షుద్ర శక్తుల గొడవ ఉంటే అటునుంచి నరుక్కొద్దామని చూస్తున్నా, అంతే' అన్నాడు కవర్ చేసుకుంటూ.

'లేదు క్షుద్ర శక్తుల గొడవ కాదు. నువ్వు కలవాల్సింది మాంత్రికులను, భూతవైద్యులను కాదు. సైకియాట్రిస్టులను. అర్థమయిందా?' అన్నాడు జయరాజు.

'ఎస్ సర్' అని స్టిఫ్‌గా సెల్యూట్ చేసాడు విక్టర్.

***

ఓల్డ్ సిటీ ఏరియా.

సాయంత్రం వేళ జన సమ్మర్దంతో హడావుడిగా వుంది. ఎవరి పనులలో వాళ్ళు బిజీగా ఉన్నారు. తోపుడు బండ్లపై ద్రాక్ష, యాపిల్స్ అమ్ముకునేవాళ్ళు, పేవ్‌మెంట్ పక్కన చీపుగా దొరికే టి షర్టులు, బనియన్లు, కుప్పలు పోసి అమ్మేవాళ్ళు, యాచకులు, ఆటోవాళ్ళు ఎవరి గొడవల్లో వాళ్ళు ఉన్నారు.

హమీద్ దుకాణానికి ఆపోజిట్‌గా రోడ్డుకి అవతల ఉన్న, స్కూటర్ మెకానిక్ దగ్గర కూర్చుని ఒక డొక్కు బండికి రిపేర్లు చేయిస్తున్నాడు. అయితే అతన్ని మస్తాన్‌గా ఎవరూ గుర్తుపట్టలేరు. సర్దార్జీ వేషంలో ఉన్నాడు అతను. మనోహర్‌ని అంతటి జన సమ్మర్దంలో కలుసుకోవాలనుకోవడానికి ముఖ్యకారణం ఆ ఏరియా అతనికి కొట్టిన పిండి కావడం. అటూ ఇటూగా ఏమైనా జరిగితే అక్కడ నుంచి జంప్ పై పోవడానికి ఏర్పాట్లు చేసుకునే వచ్చాడు.

హమీద్‌కి డెబ్బయ్యేళ్ళు ఉంటాయి. అయినా చురుకుగా ఉంటాడు. చాయ్ అతనే తయారు చేస్తాడు. ఆ చుట్టుపక్కల అతని చాయ్ అంటే పడి చస్తారు. వేడి వేడి సమోసాలు, బిస్కత్తులు కూడా దొరకుతాయి అతని దుకాణంలో. మనోహర్‌కి చెప్పిన టైమ్ కంటే రెండు గంటల ముందే వచ్చి కాపు కాసాడు మస్తాన్. అన్నిగంటలు ఒకే చోట ఉండడానికి తగ్గవని ఎంచుకుని డొక్కు సామాన్లు అమ్మే గల్లీలో ఆ పాత టు వీలర్ కొన్నాడు. ఎప్పుడో మార్కెట్ నుంచి మాయమయిపోయిన సువేగా మోపెడ్ అది. దాన్ని రిపేర్ చేయడం మామూలు మెకానిక్స్ వల్ల కాదు. రహమాన్ దగ్గర మ్యూజియమ్‌లో పెట్టాల్సిన బాపతు బండ్ల స్పేర్ పార్టులు దొరుకుతాయి. అతని షెడ్ చాయ్ దుకాణానికి ఎదురుగా ఉండడం మస్తా

న్‌కి పనికి వచ్చింది.

మనోహర్ వస్తే ఎలా హాండిల్ చేయాలి అనే విషయం గురించి మస్తాన్ మనసులో కొన్ని వందల సార్లు రిహార్సల్స్ చేసుకున్నాడు. ఒక వేళ మనోహర్ మందీ మార్బలంతో వస్తే ఏం చేయాలి అని కూడా ఆలోచించుకున్నాడు. సైలెంట్‌గా జంప్ పై పోవడమే ముఖ్యం అన్నీ ముందే అనుకున్నాడు. ఎట్టి పరిస్థితిలోనూ అతనికి గాని అతని మనుషులకు గాని చిక్కకూడదు అని గట్టిగా తీర్మానించుకున్నాడు మస్తాన్.

కాని అతనికి తెలియని విషయం ఏమిటంటే. ఆ ఏరియాలో మనోహర్ మనుషులు జట్లు జట్లుగా ఉదయం నుంచే పని మొదలు పెట్టారు అని.

ఎవరూ కూడా గంటకంటే ఎక్కువగా ఒక చోట ఉండడం లేదు. మనుషులు మారుతున్నారు. ప్లేసులు మారుతున్నాయి. కాని హమీద్ చాయ్ దుకాణాన్ని, ఆ చుట్టు పక్కల కీలకమైన ప్రాంతాలను కనురెప్ప వేయకుండా గమనిస్తున్నారు.

'జల్దీ చెయ్ రహమాన్ భయ్యా' అన్నాడు మస్తాన్.

'ఇంతెజార్ కర్' అన్నాడు రెహమాన్ తను చేస్తున్న పని నుంచి తల కూడా తిప్పకుండా.

దూరంగా పోలీస్ జీపు కనిపించి అలర్ట్ అయ్యాడు మస్తాన్. తన లాగే ఇంకా ఎవరైనా ఆ జీపును చూసి అలర్ట్ అయ్యారా అని చుట్టు పక్కల వాళ్ళను ఒకసారి గమనించాడు. అతని కంటే అనుభవం ఎక్కువ ఉన్న పోలీసులు బయట పడలేదు. కాని ఒక మోస్తరు పోలికలు, ధృఢకాయం, ఆరడుగుల ఎత్తు గల నలుగురు నాలుగు మూలల నుంచి హమీద్ దుకాణాన్ని మాత్రమే పట్టి పట్టి చూడడం అతని దృష్టిని ఆకర్షించింది. కాని వాళ్ళు అక్కడకు వస్తున్న పోలీస్ జీపు వైపు అసలు చూడకపోవడం అతనిలో కలిగిన అనుమానాల్ని తొక్కేసింది.

కాని అలా జీపు వైపు చూడడం సహజం అనీ, అలా చూడకుండా ఉండడం వారి ట్రెయినింగ్ ఫలమని అతనికి తెలియదు. నిజానికి అలా చూడకపోవడమే అనుమాన హేతువుగా భావించాలి.

జీపు వచ్చి హమీద్ చాయ్ దుకాణం దగ్గర ఆగింది. ఠీవీగా దిగాడు మనోహర్. సివిల్ డ్రెస్‌లో ఉన్నాడు. బ్లాక్ కలర్ టీ షర్ట్‌ని లైట్ బ్రౌన్ కలర్ పాంట్‌లోకి టక్ చేసాడు. రే బాన్ కళ్ళద్దాలు మొబైల్‌లో ఎవరితోనో మాట్లాడుతూ హమీద్ దుకాణంలో కూర్చుని టీ తాగుతున్న వాళ్ళను గమనిస్తూ జీప్ దగ్గరే నిలబడ్డాడు.

పోలీస్ జీప్ వచ్చి ఆగడం గమనించిన జనాలు కొద్ది సేపు తమ చూపుని అటు తిప్పారు. కాని అక్కడ పెద్దగా యాక్టివిటీ ఏమీ లేకపోవడంతో మళ్ళీ తమ పనులలో తాము మునిగిపోయారు. సృష్టిలో ఎక్కడైన కదిలే వస్తువులే మన చూపుని ఆకర్షిస్తాయి అనేది కాదనలేని సత్యం.

ఆ నల్లటి కళ్ళద్దాల వెనక ఎర్రటి కళ్ళు తనతో మాట్లాడి సాక్ష్యం అమ్మబోయినవాడు కోసం చుట్టూ పక్కల జల్లెడ పడుతున్నాయి.

'అచ్చా, మై చాయ్ పీకే ఆతా' అంటూ లేచాడు మస్తాన్.

**మారు వేషంవేసి డిఐజి మనోహర్‌ని ఉచ్చులో బిగించడానికి మస్తాన్ చేసిన ప్రయత్నం బెడిసికొట్టింది. చావు తప్పి కన్నులొట్ట పోయి రామ్ సహాయంతో బైక్‌పైన పారిపోయి వచ్చాడు మస్తాన్. ఈలోపు లేడీస్ హాస్టల్‌లోకి చొరబడిన ఆగంతకుడు అమ్మాయిని రాయితో కొట్టి చంపి రేప్ చెయ్యాలని చేసిన ప్రయత్నం విఫలమైంది. అమ్మాయి గబుక్కున లేచి గట్టిగా కేకలు పెట్టింది.**

మెల్లగా నడుస్తూ వెళ్ళి మనోహర్ దగ్గర ఆగాడు మస్తాన్. మొబైల్‌లో సంభాషణ అప్పుడే ముగించిన మనోహర్ తన దగ్గర ఆగిన మస్తాన్‌ని ప్రశ్నార్థకంగా చూసాడు.

'నమస్తే సాబ్' అన్నాడు మస్తాన్.

'నమస్తే' అన్నాడు మనోహర్.

'చాయ్ తాగుతారా?' అన్నాడు మస్తాన్.

'ఎవరు నువ్వు?' అన్నాడు మనోహర్ అనుమానంగా చూస్తూ.

'దోస్త్! మీ దోస్త్! మీకు కావలసిన సాక్ష్యం ఎక్కడ ఉందో చెప్తా. కాస్త చాయ్ తాగుదాం రండి' అన్నాడు మస్తాన్. బయటికి మేకపోతు గాంభీర్యం కనబరచినా లోపల బితుకు బితుకు మంటూ ఉన్నాడు.

'నేను ఎక్కడ బడితే అక్కడ చాయ్ తాగుతాను అనుకున్నావా?' అన్నాడు మనోహర్.

'పోనీ కంపెనీ ఇవ్వండి' అంటూ సమాధానం కోసం చూడకుండా దుకాణం లోకి నడిచాడు మస్తాన్, 'బాబా దో చాయ్' అన్నాడు హమీద్‌తో.

మనోహర్ ఒకసారి కళ్ళ జోడు తీసి మళ్ళీ పెట్టుకుని మస్తాన్ వెంట నడిచాడు.

మనోహర్ ఇచ్చిన సిగ్నల్ అందుకున్న అతని మనుషులు దుకాణం చుట్టూ కమ్ముకున్నారు. అందరి చూపులు మస్తాన్‌పైనే ఉన్నాయి.

మస్తాన్ ఒక టేబుల్ దగ్గర కూర్చున్నాడు. మనోహర్ కూర్చోలేదు.

'బైఠో సాబ్' అన్నాడు మస్తాన్ చొరవగా.

తన మనుషులు దుకాణం దగ్గరకు వస్తుండడం గమనించాడు మనోహర్. అప్పుడే రెండు గాజు గ్లాసుల్లో చాయ్ తెచ్చి పెట్టాడు ఓ కుర్రాడు. ఉన్నట్లుండి మనోహర్ మస్తాన్ పైకి దుమికి అతని కాలర్ పట్టుకున్నాడు.

'ఏమిట్రా నన్నే బెదిరించాలనుకుంటున్నావా?' అంటూ కర్కశంగా చూసాడు.




అనుకోని దాడి జరిగే సరికి ఏం చేయాలో తెలియలేదు మస్తాన్‌కి. చుట్టు పక్కల నుంచి కూడా తన వైపుకి మనోహర్ మనుషులు వస్తున్నట్లు అనుమానం కలిగింది. వాళ్ళ చేతికి చిక్కడం అంటే ఏ టెర్రరిస్ట్ పేరో పెట్టి తనను ఎన్‌కౌంటర్ చేయడం గ్యారంటీ అని భయపడ్డాడు. కనీసం బాడీలోని ఎముకలలో సున్నం లేకుండా చేయడం ఖాయం అని అర్థమయింది.

బలమంతా చేతుల్లోకి తెచ్చుకుని మనోహర్‌ని వెనక్కి నెట్టాడు. మనోహర్ పట్టుకోసం పెనగులాడాడు. మస్తాన్ పెట్టుడు గడ్డం ఊడి వచ్చింది. తల పైన టర్బన్‌ని ఒక చేత్తో పట్టుకుని మరో చేత్తో చాయ్ గ్లాస్ అందుకుని వేడిగా ఉన్న చాయ్‌ని మనోహర్ మొఖంపైకి విసిరాడు. మొఖంపై వేడి చాయ్ పడే సరికి మంటకు తాళలేక గగ్గోలు పెట్టాడు మనోహర్. మస్తాన్‌ని పట్టుకోవడానికి పరిగెత్తుకు వస్తున్న మనోహర్ మనుషులు తమ బాస్‌కి ఏదో అయిందని మస్తాన్ నుంచి తమ దృష్టిని మనోహర్‌పైకి మళ్ళించారు. అతనికి సాయం చేయడానికి వెళ్ళారు.

ఆ సమయాన్ని చక్కగా వినియోగించుకున్నాడు మస్తాన్. ఒక్క ఉదుటున హమీద్ దుకాణం నుంచి రోడ్ మీదకు గెంతాడు. కనబడ్డ గల్లీలోకి వేగంగా దూసుకు వెళ్ళాడు. పారిపోతున్న మస్తాన్‌ని గమనించిన మనోహర్ 'పట్టుకోండిరా వాడిని' అని గట్టిగా అరిచాడు.

నలుగురు ప్లైన్ బట్టలలోని పోలీసులు మస్తాన్ వెంట రేసు కుక్కల్లా పరిగెత్తారు. తన వెనకబడ్డ మనుషులను గమనించిన మస్తాన్‌కి పై ప్రాణాలు పైకే పోయాయి. 'దేవుడా రక్షించు' అని మనసులోనే ప్రార్థించుకుంటూ కాలికొద్దీ పరిగెత్తాడు.

భయంకరంగా అరుస్తూ అతని ధైర్యాన్ని దిగజారేలా చేసారు అతని వెంట పడ్డవాళ్ళు. కాని వారి కంటే పెద్దగా శబ్దం చేసుకుంటూ వచ్చింది ఒక టూ వీలర్. దానికి లారీలకు పెట్టే పెద్ద హారన్ ఉండడం వల్ల వివరీతమైన శబ్దం చేస్తోంది అది. గల్లీల్లో దాని శబ్దం మరింత దారుణంగా వినబడింది.

దానిపై హెల్మెట్ పెట్టుకుని ఉన్నాడు రామ్. వేగంగా వచ్చి మస్తాన్ వెంట పడుతున్న వారి మధ్యలో నుంచి నేర్పుగా పోనిస్తూ మస్తాన్ పక్కకు వెళ్ళి 'త్వరగా ఎక్కు' అన్నాడు రామ్.

ప్రాణమిత్రుడు సమయానికి వచ్చి తనను కాపాడినందుకు సంతోషించలేదు మస్తాన్. 'వచ్చేవాడివి కాస్త ముందు రావచ్చు కదా. ఇంత లేట్ చేస్తావా. ఇప్పుడు చూడు నన్ను ఖైమా చేయడానికి ఎలా వస్తున్నారో' అంటూ తిడుతూ అదే పరుగులో బండి ఎక్కాడు మస్తాన్. అసలు రామ్ తను సేఫ్టీగా ఉండడానికి ఆ ప్లాన్ వేసాడని మస్తాన్‌కి అర్థమయింది కాని ఫ్రెండ్స్‌కి థాంక్స్ చెప్పకూడదు, కావాలంటే రెండు తిట్లు ఆప్యాయంగా కురిపించవచ్చు అని అతని ఉద్దేశ్యం.

తరుముతున్న పోలీసులకు అందకుండా, వారి గుండు దెబ్బ తమకు తగిలే అవకాశం ఇవ్వకుండా నేర్పుగా డ్రైవ్ చేసుకుంటూ గల్లీలో ప్రయాణిస్తూ సురక్షితమైన ప్రదేశానికి చేరుకున్నారు.

బైక్‌కి నెంబర్ ప్లేట్ పై ఫేక్ రిజిస్ట్రేషన్ అంటించి పెట్టాడు రామ్ ముందు జాగ్రత్తతో.

ఆ నెంబర్ నోట్ చేసుకున్న మనోహర్ మనుషులు వెంటనే రవాణా శాఖ అధికారులకు ఫోన్ చేసి వివరాలు ఇవ్వమని అడిగారు. వాళ్ళు రికార్డులు చూసి ఆ

నెంబర్ గల బైక్ ఎవరి పేరున ఉందో తెలియజేసారు. ఆ వివరాలను చెప్పడానికి మనుషులు సంకోచిస్తుంటే మనోహర్ గట్టిగా తిట్టి మరీ అడిగి తెలుసుకున్నాడు. వాళ్ళు చెప్పిన వివరాలను విని ఆ బైక్ తన పేరు మీద రిజిస్టర్ అయినట్లుందని తెలుసుకుని నిప్పు తొక్కిన కోతిలా గెంతులు వేసాడు, తనను ఫూల్ చేసారని మండిపడ్డాడు.

మనోహర్ నుంచి తప్పించుకుని వచ్చాక రామ్‌తో 'ఇంకో బ్రిలియెంట్ అయిడియా వచ్చింది' అన్నాడు మస్తాన్.

'ఇప్పుడు చేసింది చాలు ఇంక ఈ విషయాన్ని వదిలెయ్' అన్నాడు రామ్. 'వదలడం ఎలా? రెండు రోజుల్లో ఫైనల్ హియరింగ్ ఉంది' అన్నాడు, మస్తాన్ బాధగా.

***

అది ఒక అమావాస్య రాత్రి. సిటీకి దూరంగా ఉన్న ప్రాంతం కావడం వల్ల స్ట్రీట్ లైట్లు కూడా వెలగడం లేదు. రోడ్డు పక్కగా ఉన్న ఒక పాత సినిమా హాల్లో సెకండ్ షో తర్వాత జనాలు బయటకు వచ్చారు. రెచ్చగొట్టే పేరుతో ఉన్న ఒక మళయాళ డబ్బింగ్ సినిమా అది. నిజానికి ఆ సినిమాలో ఏమీ అశ్లీల దృశ్యాలు లేవు. కాని వాటిలో అశ్లీల దృశ్యాలను చొప్పించి సినిమా ఆడిస్తుంటారనే అనుమానంతో జనాలు వస్తుంటారు. వాళ్ళ అనుమానం అబద్ధం కాదు. మనుగడ సాగించుకోవడానికి మరో మార్గం లేదు అంటాడు ఆ డొక్కు హాలు మేనేజర్.

హాల్లో నుంచి వచ్చిన వాళ్ళు సైకిళ్ళ మీద, బైకుల మీద ఇళ్ళకు వెళ్తున్నారు. కొంచెం కొంచెంగా రోడ్డు పై జనాల కదలికలు తగ్గిపోయాయి. ఒకే ఒక మనిషి తప్ప మరో ప్రాణి ఆ రోడ్డు పై సంచరించడం లేదు. కుక్కలు కూడా సద్దు చేయకుండా ఏదో మూల నిద్ర పోతున్నాయి.

మైన్ రోడ్డు మీద నుంచి పక్కకు మళ్ళాడు ఆ ఆగంతకుడు. చీకటిలో కూడా ఏమాత్రం తడబడకుండా నడుస్తున్నాడు. ఎక్కడికి వెళ్ళాలో బాగా తెలిసి ఉంటే తప్ప అలా వెళ్ళడం వీలుపడదు. కటిక చీకటిలో స్థిరమైన అడుగులు వేస్తూ నడుస్తున్నాడు.

అలా పది నిముషాలు నడిచాక ఒక పెద్ద బిల్డింగ్ ముందు ఆగాడు. బయట చీకటిగానే ఉన్నా ఆ బిల్డింగ్‌లో అక్కడక్కడ ట్యూబ్ లైట్లు వెలుగుతూ ఉన్నాయి.

బిల్డింగ్ పోర్టికో పైన మహిళా పాలిటెక్నిక్ అనే పేరు పెద్ద అక్షరాలలో ఉంది. దానికి ఒక పక్కగా ఉన్న మరో బిల్డింగ్ పైన హాస్టల్ అని రాసి ఉంది. హాస్టల్ గదులలో లైట్లు అన్నీ ఆరి పోయి ఉన్నాయి. అక్కడక్కడ బాల్కనీలో మాత్రం లైట్లు వెలుగుతున్నాయి.

ఆగంతకుడు హాస్టల్ బిల్డింగ్ వైపు చూసి తన చేతులకు గ్లోవ్స్ వేసుకుని ముందుకు నడిచాడు. హాస్టల్ పక్కనే ఉన్న వేపచెట్టు దగ్గరకు వెళ్ళి ఒకసారి చుట్టూ చూసి ఎవరూ తనను గమనించడం లేదని రూఢి చేసుకుని మెల్లగా చెట్టు ఎక్కడం ప్రారంభించాడు. అతను వేసుకున్న కాన్వాస్ షూ ఫ్లెక్సిబుల్‌గా ఉండి చెట్టు ఎక్కడంలో అతనికి అవరోధం కల్పించలేదు.

చెట్టుకొమ్మ నుంచి బాల్కనీలోకి నేర్పుగా దుమికాడు. హాస్టల్ వాచ్ మాన్ కింద ఎంట్రన్స్‌లో గ్రిల్ తలుపులు వేసి లాక్ చేసుకుని నిద్రపోతున్నాడు. అతనికి అలికిడి వినిపించలేదు. అటూ ఇటూ చూసుకుంటూ మేడపైన గదులలోకి చూస్తూ నడిచాడు ఆగంతకుడు. గదులలో పడుకున్న అమ్మాయిలు కిటికీలోనుంచి కనిపించారు. వీలైనంత వరకు తను వచ్చిన పని ఏ అవాంతరాలు లేకుండా జరగాలంటే నిశ్శబ్దంగా పని చేసుకోవాలని అతని ఉద్దేశం. దానికి అనుకూలంగా ఉన్న అమ్మాయిని ఎంచుకొంటూ పరిశీలనగా చూసాడు. ఒక గదిలో ఒంటరిగా పడుకుని ఉన్న అమ్మాయి కనిపించి, అతని కళ్ళు మెరిసాయి.

చల్లటి గాలి రావడం కోసం తలుపులు తెరిచే నిద్రిస్తోంది. ఆ గదిలోని అమ్మాయి. అది కూడా అతనికి అనుకూలమైన అంశంగా మారింది. అటూ ఇటూ చూసి తలుపుకి అడ్డంగా పెట్టిన ఒక రాయి అందుకున్నాడు. దాన్ని చేతలతో ఎత్తి బరువు చూసి సంతృప్తి చెందాడు. అడుగులో అడుగు వేసుకుంటూ అమాయకంగా నిద్రిస్తోన్న ఆ అమ్మాయి దగ్గరగా వెళ్ళాడు. ఒక పక్కకు తిరిగి పడుకుంది ఉంది ఆమె. జుత్తు వత్తుగా ఉంది. పొడవైన జడ. తలగడ పైన నిద్రిస్తోన్న పాములా ఉంది. ఆమె తల వెనక భాగాన్ని లక్ష్యంగా పెట్టుకుని చేతులు పైకి ఎత్తాడు అతను.

ఒకే దెబ్బ కొట్టాలి అనుకున్నాడు. రెండో చాన్స్ ఉంటే శబ్దాలు, కేకలు ఉంటాయి. పని మొత్తం చెడిపోతుంది. అందుకే ఫస్ట్ షాట్‌లోనే అనుకున్న పని అయిపోవాలి. తల వెనక భాగంలో దెబ్బ తగిలితే మొఖం ఎప్పటిలాగే అందంగా కనిపిస్తుంటుంది. అతని ఆనందానికి అడ్డు ఉండదు.

ఊపిరి బిగబట్టి చేతులను బలంగా కిందకు దించాడు. ఒక క్షణకాలం అతని టార్గెట్ కదలకుండా ఉంటే ఆ రాయి ఆమె తలకు తగలరాని చోట తగులుతుంది. ప్రాణం పోవడానికి, ఆమె అచేతనంగా మారడానికి అరక్షణం కూడ పట్టదు. శబ్దం కూడా అట్టే ఉండదు.

దోమల వల్ల చాలా నష్టాలున్నాయి. మలేరియా నుంచి చికెన్ గున్యాలదాకా, ఫైలేరియ నుంచి డెంగ్యూ దాకా ఏమైనా రావచ్చు. కాని ఆ క్షణంలో మాత్రం ఆ దోమ వల్ల ఆమె ప్రాణం నిలబడింది. దోమ కుట్టడంతో క్షణంలో ఆమె కదిలింది. అదే సమయంలో రాతిని వేగంగా కిందకు దించి జాగ్రత్తగా ఆమె తల వెనక భాగాన్ని గురి చూసిన అతని ప్రయత్నం ఫలించలేదు. ఆ రాయి నిరపాయకరంగా తలగడకు తగిలింది. ఆ దెబ్బకు ప్రాణం కోల్పోవాల్సిన ఆమెకు మెలకువ వచ్చింది. తన గదిలో ఉన్న ఆగంతకుని చూసి బిత్తర పోయింది. వెంటనే తేరుకుని లేచి కూర్చుని పెద్ద గొంతుతో 'దొంగ, దొంగ' అంటూ కేకలు పెట్టింది.

ఆమె కేకలు వినగానే అప్పటివరకు ఎంతో నింపాదిగా తన పనులను చేస్తున్న అతను ఒక్కసారిగా భయకంపితుడై ఆ రాతిని అక్కడే వదిలేసి వరండాలోకి పరిగెత్తాడు.


ఆమె అతన్ని వెంబడించలేదు. అక్కడే కూర్చుని కంఠాన్ని మరింత పెంచి 'దొంగ, దొంగ' అంటూ ఇంకా పెద్దగా అరిచింది. ఆ కేకలకు నిద్ర నుంచి లేచిన వాచ్‌మాన్, ఇంకా కొందరు అమ్మాయిలు కూడా కోరస్ కలిపారు. వాచ్‌మాన్ కర్ర తీసుకుని మేడమీదకు వచ్చేసాడు. ఈ లోగా ఆగంతకుడు వచ్చిన దోవనే తిరిగి వెళ్ళిపోయాడు. చెట్టు పూర్తిగా దిగకుండానే సంగం ఎత్తు నుంచి దుమికేసాడు. అక్కడ నుంచి అత్యంత వేగంగా గేటు దాటి బయటకు వెళ్ళి చీకటిలో కలిసిపోయాడు.

**(ఇంకావుంది)**

## హృతిక్‌రోషన్ రెండో పెళ్ళి చేసుకోబోతున్నాడట!



ప్రేమించి పెళ్ళిచేసుకున్న భార్య సుజానా నుంచి హృతిక్ విడిపోయిన సంగతి తెలిసిందే! అయితే 2015లో హృతిక్ పెళ్ళిచేసుకోబోతున్నాడని అంటున్నారు. ఇది ఓ ప్రముఖ జ్యోతిష్కుడి మాట. హృతిక్ జ్యోతిష్యం ప్రకారం అతనికి 2015లో రెండో పెళ్ళి జరుగుతుందని బల్లగుద్ది మరీ చెబుతున్నాడట ఆ జ్యోతిష్కుడు. ఆయనగారు బాలీవుడ్ సెలబ్రిటీల గురించి చెప్పిన కొన్ని విషయాలు నిజమవడంతో హృతిక్ రెండో పెళ్ళికూడా జరగవచ్చని కొందరు అంటున్నారు.





# అందాల ఓ చిలుకా...

- గొర్లి శ్రీనివాసరావు
సెల్: 09003160601

8

యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

## ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల

అది ఒక పెద్ద పార్క్. అక్కడ జంటలు జంటలుగా యువతీ యువకులు కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. ఐస్‌క్రీమ్ బండివాడు, చాట్‌లు అమ్మేవాళ్ళు చిల్లర వ్యాపారాలు బాగా చేసు కుంటున్నారు. ఇంట్లో తెలియకుండా ఎవరితోనో వచ్చిన ఆడా మగా చిలక కొట్టుళ్ళు కూడా బాహాటంగానే సాగుతున్నాయి.

రామ్ మస్తాన్‌లు కూర్చుని ఉన్నారు. సీతను అక్కడకు రమ్మని చెప్పాడు మస్తాన్. చుట్టూ చూసిన రామ్, 'ఇదేం ప్లేస్‌రా బాబూ. సీతను ఇక్కడకు రమ్మన్నావు. మన గురించి ఏమనుకుం టుందో ఏమిటో' అన్నాడు కొంచెం బాధగా.

'ఇక్కడైతే ప్రశాంతంగా ఆలోచించవచ్చు. ఎవరూ మనల్ని పట్టించుకోరు. సిటీ గోలలో మనకు కాన్‌సెంట్రేషన్ ఎక్కడ దొరుకుతుంది చెప్పు' అన్నాడు మస్తాన్.

'అదీ నిజమేలే' అన్నాడు రామ్ చేతిలోని మాగజైన్ తీసి పేజీలు తిప్పుతూ.

'ఏది సీత ఇంకా రాలేదు' అన్నాడు మస్తాన్, చుట్టూ చూసి.

'వస్తూ ఉంటుందిలే. ఈ లోపు నీకు ఏమైనా



ఐడియా వస్తే చెప్పు' అన్నాడు రామ్.

'అమ్మాయిలని నమ్మకూడదురా'అన్నాడు మస్తాన్ జీవిత సత్యాన్ని విడమరచి చెప్తున్న 'టివి' బాబాలా.

'అన్యాయం మస్తాన్. ఏదో కాస్త లేటుగా వచ్చి నంత మాత్రాన, నాపైన అంత భారీ కామెంట్ చేయడ మేనా?' నొచ్చుకుంటు న్నట్లు అంది అప్పుడే అక్కడకు వచ్చిన సీత.

'నీ గురించి కాదు, ప్రీతి గురించి అంటున్నాను' అన్నాడు మస్తాన్ ఇంకా గొంతులో కొంచెం బాధ ధ్వనిస్తూ.

'ప్రీతి ఎవరు?' అంది సీత కుతూహలంగా.

ఆమెవైపు ఒకసారి, ఆకాశంలోకి ఒకసారి చూసి దీర్ఘంగా నిశ్వసించాడు మస్తాన్.

'అంత పొడుగు బాధ ఏమొచ్చిందిరా నీకు. కొంప తీసి ప్రీతి గాని నిన్ను వదిలేసి ఎవడితోనైనా చెక్కే సిందా' అన్నాడు రామ్.

'ఎవడితోనో అయితే ఫరవాలేదు. కాని మా ఇంటి ఓనర్ ఆ ముసలాడు రావు లేడూ, అతనితో చెక్కేసింది. అతనిలో ఏం చూసిందో అర్థం కావడం లేదురా' అన్నాడు మస్తాన్.

'ప్రీతి ఏమి చేస్తుంటుంది?' అన్నాడు రామ్.

'ధన్వంతరి డయాగ్నొస్టిక్స్‌లో లాబ్ అసిస్టెంట్‌గా చేస్తోందిరా' బాధగా అన్నాడు మస్తాన్.

'అర్థమయిందిరా, నీలో కనబడంది ఆ ముస లాడిలో ఆమెకు కనబడింది ఏమిటో' అన్నాడు రామ్.

'ఏమిటి' అంది సీత కుతూహలంగా.

'ఆమె ఎందుకు చెక్కేసిందో అర్థమయింది. కొంప

## జరిగిన కథ

మైనర్‌బాలిక ప్రజ్ఞపై అత్యాచారానికి పాల్పడి ఆమె మరణానికి కారకుడైన డి ఐ జీ ర్యాంకు పోలీసు అధికారి మనోహర్ కేసును డీల్ చేస్తోంది సీత. ఆమె ఒక సీనియర్ అడ్వొకేట్ దగ్గర జూనియర్‌గా చేస్తోంది. సీతను కోర్టుకు రానీయకూడదని మనోహర్ వేసిన కిడ్నాప్ ప్లాన్‌ను రామ్ భగ్నం చేస్తాడు. ఆమెను సురక్షితంగా కోర్టుకు చేర్చాడు.

తర్వాత రామ్ డిటెక్టివ్ జేమ్స్ దగ్గర సహాయకు డుగా చేరి ప్రజ్ఞకేసులో సాక్ష్యాలు సేకరించే అసైన్‌మెంట్ చేపడతాడు. జేమ్స్ ఆఫీసులో సీతా,రామ్ తారసపడ తారు. అప్పట్నించీ ఈ కేసులో సాక్ష్యాల సేకరణకు రామ్‌కు అన్ని విధాలా సహాయపడుతూ ఉంటుంది సీత. ప్రారంభించిన పనికి సీత తనవంతుగా పూర్వపరాలను, అవసరమైన సమాచారాన్ని అందించడం ప్రారంభిం చింది. ఈ క్రమంలో వారి మధ్య సాన్నిహిత్యం ఏర్పడు తోంది. వారికి సన్నిహితంగా ఉంటున్న మస్తాన్ కూడా ఎంతో ఆసక్తితో ఈ కేసులో మనోహర్ నుంచి సాక్ష్యం రాబట్టేందుకు దారితప్పి కనులొట్టపొయ్యేలా ఒక విఫల యత్నం చేస్తాడు. తర్వాత...

తీసి కాదు, కొంప కోసం చెక్కేసింది. ఆమె ఆ రావు గారిలో చూసింది కోట్లు ఖరీదు చేసే రావు గారి ఇల్లు, ఆయన ఒంట్లో ఉన్న కొలెస్ట్రాల్ చూసి ఉంటుంది' అన్నాడు రామ్ నవ్వుతూ.

సీత కూడా నవ్వుతూ 'పాపం మస్తాన్' అంది జాలిగా.

'అరేయ్ నాకు మంచి ఐడియా ఇచ్చావురా' అన్నాడు మస్తాన్, ఒక్కసారిగా బాధ అంతా మటు మాయమయినట్లు.

'ఏంటో' అంది సీత, మస్తాన్ మూడ్ మారడం చూసి అతన్ని ఆట పట్టిస్తూ.

'నేను రావు గారి భార్యకి లైన్ వేస్తా' అన్నాడు మస్తాన్, ఉత్సాహం నటిస్తూ.

'ఛీ,ఛీ, అదేంట్రా?' అన్నాడు రామ్ ఆశ్చర్యంగా.

'మరి ఆ ఇల్లు రావు గారి భార్య పేరున ఉందిగా' అన్నాడు మస్తాన్ సీరియస్‌గా.

'భలేవాడివే నువ్వు' సీత నవ్వుతూ అంది.

'ప్రజ్ఞ కేసులో సాక్ష్యం కనుక్కోవడం ఎలా అని ఆలోచించకుండా నువ్వు నీ లవ్ గోలతో మొత్తం దారి తప్పిస్తున్నావు' అన్నాడు రామ్.

'ఏం చేద్దాం చెప్పు' అన్నాడు మస్తాన్.

'మనం ఇక్కడకు వచ్చింది, ప్రజ్ఞ వివరాలు ఒక సారి పూర్తిగా సీత చెప్తుంటే విని సాక్ష్యం సంపాదించే ఏ చిన్ని అవకాశం అయినా ఉందా అని చర్చించడమే' అన్నాడు రామ్ సాలోచనగా.


'సరే' అన్నాడు మస్తాన్.

'ఒకే. నేను స్వయంగా చూసినవి వేరే వాళ్ళ దగ్గర విన్నవి అన్నీ కలిపి మీకు మొత్తం చెప్పడానికి ప్రయత్నం చేస్తాను. మధ్యలో ప్రశ్నలు వేయకుండా వినండి' అంది సీత.

బుద్ధిగా తల ఊపాడు మస్తాన్. నోరు మూసుకుని వేలు అడ్డంగా పెట్టుకున్నాడు, మధ్యలో మాట్లాడను అన్నట్లు, రామ్ కూడా సర్దుకుని కూచున్నాడు.

చెప్పడం మొదలు పెట్టింది సీత.

గతంలోకి ప్రయాణమయ్యాయి ముగ్గురి మన



సులు. ఏదో ఒక ఆచూకీ దొరకక పోతుందా అనే పట్టు దలతో చిత్తం ఏకాగ్రం కాగా!

***

స్కూల్స్ నుంచి డిస్ట్రిక్ట్ ఆటల పోటీకి వెళ్ళారు విద్యార్థినీ విద్యార్థులు. వారిలో సీత, ప్రజ్ఞ కూడా ఉన్నారు. ఆ పోటీలో గెలుపొందిన వారికి అవార్డులు ఇచ్చే ఫంక్షన్ చాలా వేడుకగా ఏర్పాటు చేసారు డిస్ట్రిక్ట్ అధికారులు. ఆ ఫంక్షన్‌లో మనోహర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నాడు.

ముఖ్య అతిథిని అలరించడానికి ఆర్గనైజర్స్ టెన్నిస్ ఫైనల్ మ్యాచ్ ముఖ్య అతిథి సమక్షంలో నిర్వ హిస్తారు. గార్ల్స్ సింగిల్స్‌లో ప్రజ్ఞ ఫైనల్ మ్యాచ్‌లో ఆడింది. మనోహర్ చూపు ఆట జరుగుతున్నంత సేపూ ఆమెపైనే ఉంది. వయస్సుకి మించిన అందాలతో ఆకర్ష ణీయంగా ఉన్న ప్రజ్ఞ స్కర్ట్ వేసుకుని టెన్నిస్ ఆడు తున్నప్పుడు మనోహర్‌ను ఆమె ఆట కంటే ఆమె అందమే ఎక్కువ ఆకర్షించింది. అది జరిగింది పది సంవత్సరాల క్రితం కాబట్టి మనోహర్ కొంచెం యంగ్‌గా కనిపించాడు.

పోటీలో ప్రజ్ఞ గెలిచింది. ఫైనల్‌లో గెలిచిన ప్రజ్ఞను పరిచయం చేసినప్పుడు షేక్‌హాండ్ ఇచ్చే నెపంతో ఆమె చేయి తన చేతులలోకి తీసుకుని వదిలి పెట్టకుండా రెండు చేతులతోను ఆమె చేతిని పట్టు కున్నాడు మనోహర్. మెడలో పతకాన్ని వేసినప్పుడు కావాలని ఆమెను తాకి, ఆమె భుజాలు నిమిరి, 'నీకు టెన్నిస్‌లో చాలా మంచి భవిష్యత్తు ఉంది సీరియస్‌గా ప్రాక్టీస్ చేస్తే తొందర్లోనే నేషనల్ లెవెల్‌లో నెంబర్ ఒన్ అవుతావు' అన్నాడు.

చిన్నారి ప్రజ్ఞ అతని మాటల వెనక ఉన్న విషపు ఆలోచనలను పసిగట్టలేకపోయింది. 'అలాగే అంకుల్' అంది.

తనకు వచ్చిన ట్రోఫీని స్నేహితురాలైన సీతకు చూపించింది ప్రజ్ఞ. ఇద్దరూ సంతోషంగా ఇంటికి వెళ్ళారు.

***

ఆ రోజు ప్రజ్ఞ పుట్టిన రోజు.

చక్కగా తలంటి స్నానం చేసి కొత్తబట్టలు కట్టు కుని మెరిసిపోతూ ఉంది ప్రజ్ఞ.

స్వీట్స్ తీసుకుని సీత ఇంటికి వెళ్ళింది. సీత తల్లి అరుంధతి దగ్గరకు వెళ్ళి పాదాలకు నమస్కరించింది.

అరుంధతి ప్రజ్ఞను లేపి దగ్గరకు తీసుకుని నుదుటి మీద ముద్దు పెట్టుకుంది.

'గుడికి వెళ్ళొచ్చావా?' అంది అరుంధతి.

'ముందు అమ్మ ఆశీస్సులు కావాలి కదా' అంది, ప్రజ్ఞ.

'బాగా మాటలు నేర్చావు. గుడికెళ్ళిరా నీకోసం స్పెషల్స్ చేసాను' అంది అరుంధతి నవ్వుతూ. సీతను వెంట పెట్టుకుని గుడికి వెళ్ళింది ప్రజ్ఞ.

'అమ్మకు నాకంటే నువ్వంటేనే ఇష్టం' అంది సీత.

'మరి నాకు అమ్మలేదు కదా. అందుకని కొంచెం జాలి' అంది ప్రజ్ఞ, కొంచెం దిగులుగా.

**రామ్, మస్తాన్‌లకు గతాన్ని పూస గుచ్చినట్టు తెలియజేసింది సీత. ప్రజ్ఞ, సీత ఇరుగు పొరుగు ఇళ్ళల్లో ఉండటం, మనోహర్ ప్రజ్ఞపై కన్ను వేయడం, ప్రజ్ఞకు కుటుంబాన్ని నాశనం చేసిన విధానంతో సహా పోలీస్‌ల కుట్రల్ని వివరించి చెప్పింది సీత.**

'అలా కాదు. నువ్వు బాగుంటావు. బాగా మాట్లా డుతావు. బాగా చదువుతావు...' అంది సీత.

'ఆపు నీ బాగు గోల' అంది ప్రజ్ఞ. ఇద్దరూ కిల కిలా నవ్వుకుంటూ ముందుకి సాగారు.

'అవునూ, ఆ విషయం మీ డాడీని అడిగావా?' అంది సీత.

'ఇంకా లేదు. ఒప్పుకుంటారో లేదో అని టెన్షన్‌గా ఉంది' అంది ప్రజ్ఞ.

గుడిలో భక్తి శ్రద్ధలతో అర్చన చేయించి దేవునికి నమస్కారం చేసి పూజారి ఇచ్చిన ప్రసాదం తీసుకుని ఇంటికి వెళ్ళారు పిల్లలు ఇద్దరూ. ఆ గుడి వారుండే కాలనీలోనే ఉంది. వాళ్ళ ఇళ్ళు కూడా పక్క పక్కనే ఉన్నాయి. ప్రజ్ఞ తండ్రి బ్యాంకులో పని చేస్తున్నాడు. ప్రజ్ఞ తల్లి ఆమె చిన్నప్పుడే చనిపోయింది. ప్రజ్ఞకు ఒక అన్న ఉన్నాడు. అతనే ఫణి. సీత ఇంట్లో ఆమె ఒక్కతే సంతానం. ఆమె తండ్రి మీడియాలో పని చేస్తున్నాడు.

***

సీత ఇంటి బయట ఉన్న చిన్న గార్డెన్‌లో ప్రజ్ఞ పుట్టిన రోజు పార్టీకి ఏర్పాట్లు జరిగాయి. అదే వీధిలో ఉండే కొందరు స్నేహితులు వచ్చారు. బర్త్‌డే కేక్ ప్రజ్ఞ లాగే అందంగా ఉంది. సీత తల్లి తను చేసిన పిండి వంటలను వచ్చిన పిల్లలకు పెట్టింది. పార్టీ సందడిగా జరిగింది.

అరుంధతి ఒక అందమైన డ్రెస్ ప్రజ్ఞకు గిఫ్ట్‌గా ఇచ్చింది.

ప్రజ్ఞ తండ్రి శేఖర్ ఆమెకు ఖరీదైన టెన్నిస్ రాకెట్ ప్రెజెంట్ చేసాడు. తను ఎప్పటి నుంచో అడుగుతున్న ఆ టెన్నిస్ రాకెట్ చూసిన ప్రజ్ఞ ఆనందంతో గంతులు వేసింది. తండ్రి బుగ్గ మీద ముద్దు పెట్టింది. 'నువ్వు టెన్నిస్‌లో పెద్ద పొజిషన్‌కి వెళ్ళాలి' అన్నాడు శేఖర్.

అదే సమయమని తలిచి, తన మనసులో ఉన్న కోరిక బయటపెట్టాలని అనుకుంది ప్రజ్ఞ. తనకు టెన్నిస్ అసోసియేషన్‌లో చేరాలని వుందని చెప్పి, తండ్రి అనుమతి కోరింది.

'నువ్వు ఒక్కదానివే ఎలా వెళ్తావు? సీత కూడా వెళ్తే నాకు అభ్యంతరం లేదు' అన్నాడు శేఖర్.

ఎలాగూ సీత లేకుండా తను ఎక్కడకూ వెళ్ళదు. ఇద్దరూ కలిసే వెళ్దామని అనుకున్నారు ముందు నుంచే. తండ్రి ఒప్పుకుంటాడో లేదో అని చాలా భయ పడిన ప్రజ్ఞకు ఆయన అంత తేలికగా అనుమతించ డంతో మరింత సంతోషం కలిగింది. ఆనందం పట్టలేక సీత చేతులు పట్టుకుని ఊపేసింది. ఇద్దరూ ఒకరినొకరు కౌగిలించుకుని సంతోషించారు. వాళ్ళిద్దరి మొఖాలు మతాబుల్లా వెలిగిపోయాయి.

పిల్లల సంతోషం చూసి పెద్దలకు కూడా ఆనందం కలిగింది. నవ్వుకుంటూ ఆప్యాయంగా చూసారు వారి వైపు. కళ్ళతో ఒకరొనొకరు సైగలు చేసుకుని ఆ దృశ్యాన్ని ఆస్వాదించారు.

వాళ్ళ ఆనందానికి అడ్డు తగిలినట్లుగా అన్నాడు శేఖర్, 'సీతా, మరి నీకు రాకెట్ ఉందా?' అని.

'లేదంకుల్' అంది సీత.

'రాకెట్ లేకపోతే ఎలా వెళ్తావ్. పర్మిషన్ కాన్సిల్ సీరియస్‌గా అని ఇంట్లోకి వెళ్ళిపోబోయాడు శేఖర్.

ఒక్కసారిగా ఆనందం అంతా ఆవిరైపోయినట్లు అయిపోయి డీలా పడిపోయారు పిల్లలిద్దరు. 'నాన్నా...' అంటూ ఏదో చెప్పబోతున్న ప్రజ్ఞ మాటలు కూడా వినిపించుకోలేదు శేఖర్. వడివడిగా పెద్ద పెద్ద అడుగులు వేస్తూ లోపలికి వెళ్ళిపోయాడు.

పిల్లలిద్దరూ దిగులుగా అయిపోయారు. సీత తల్లి దండ్రులు కూడా శేఖర్ అలా సడన్‌గా కోపం తెచ్చు కోవడాన్ని జీర్ణించుకోలేకపోయారు. పిల్లలని ఓదార్చ డానికి చూసారు.

'నాకు వెంటనే రాకెట్ కావాలి' అని సీత వాళ్ళ నాన్న చేయి పట్టుకుని దీనంగా అడిగింది.

'ఇప్పటికిప్పుడే కొనమంటే ఎలా. కొంచెం ఆలో చించనివ్' అన్నాడు ఆనంద్.

ప్రజ్ఞ కళ్ళల్లో ఉబికి రాబోతున్న కన్నీరు, సీత మొఖంలో పట్టుదల చూసి, 'కొనిస్తారులేవే. రేపు కొను క్కుందువుగాని' అని మాట ఇచ్చింది సీత తల్లి.

అంతలో మళ్ళీ బయటకు వచ్చాడు శేఖర్.

'ఇదిగో ఈ రాకెట్ తీసుకుని వెళ్తే నో అబ్జెక్షన్' అంటూ లోపల నుంచి తెచ్చిన మరో రాకెట్ తీసి సీతకు ఇచ్చాడు శేఖర్. అతని మొఖంలో నవ్వు దోబూచు లాడుతోంది.

నమ్మలేనట్లు చూసింది సీత. ఆ రాకెట్‌ని అందు కుని అటూ ఇటూ తిప్పి కవర్‌లో నుంచి రాకెట్‌ని బయ టకు తీసి చూసాక గాని నమ్మలేకపోయింది. 'థాంక్యూ అంకుల్' అంది అప్పుడు, నవ్వుతూ.

ప్రజ్ఞ కూడా వచ్చి తండ్రిని చుట్టుకుని 'థాంక్స్ డాడ్' అంది. తనకు రాకెట్ ఇచ్చినప్పటి కంటే తన స్నేహితురాలికి రాకెట్ ఇచ్చినప్పుడు ఆమెకు ఇంకా ఆనందం కలిగింది.

పిల్లలిద్దరి మొఖాల్లో ఆనందం మళ్ళీ వెల్లివిరి సింది. పెద్దవాళ్ళు ముగ్గురూ నవ్వుకున్నారు.


***

సాయంత్రం సమయం.

సీత, ప్రజ్ఞ టెన్నిస్ షార్ట్స్‌లో భుజానికి టెన్నిస్ రాకె ట్లున్న బ్యాగ్స్ తగిలించుకుని ఉషారుగా బయల్దేరారు. సీత తల్లి వాకిట్లో నిలబడి ఉంది.

'అమ్మా! వెళ్ళొస్తాం'అన్నారు సీత, ప్రజ్ఞలిద్దరూ.

అందాల ఓ చిలుకా సీరియల్ చాలా ఇష్టం. గొర్లి శ్రీనివాసరావు చాలా బాగా రాస్తున్నారు. కథ మన మధ్య జరుగుతున్నట్టుగానే ఉంది.



–వి. వసుమతి, ఉప్పెరగూడ

'జాగ్రత్త! మరీ అలిసిపోయేలా ఆడకండి' అంది అరుంధతి.

అప్పుడే లోపలి నుంచి వస్తున్న ఆనంద్, 'ఇంకా నయం చెమట పట్టకుండా ఆడుకోమన్నావు కాదు నీ పిల్లలని' అన్నాడు.

'బై అంకుల్' అంది ప్రజ్ఞ.

'బై. బాగా ఆడుకోండి. ఎంజాయ్ చేయండి' అంటూ చేయి ఊపాడు ఆనంద్.

***

వాళ్ళిద్దరూ టెన్నిస్ అసోసియేషన్‌కి వెళ్ళారు. అక్కడ ఉన్న కోచ్‌ని కలిసారు. కోచ్ వాళ్ళను ఆఫీసుకి వెళ్ళి ప్రెసిడెంట్‌ని కలిసి రమ్మన్నాడు. టెన్నిస్ అసోసియేషన్ ఆఫీసు మనోహర్ ఉండే ప్రభుత్వ బంగళాకు అనుబంధంగా ఉన్న గారేజిలో ఉంది. టెన్నిస్ కోర్టులు కూడా మనోహర్ బంగాళాకు ఆనుకుని ఉన్నాయి. ఆ టెన్నిస్ అసోసియేషన్‌కు మనోహర్ ప్రెసిడెంట్.

పిల్లలిద్దరూ అక్కడకు వెళ్ళారు. ప్రజ్ఞకు అంత పెద్ద పోలీస్ ఆఫీసర్‌ని కలవాలంటే, కొంచెం బెరుకుగా ఉంటుంది. ''ఫరవాలేదు ఏముంది ఆయన కూడా మన డాడీ లాగే అనుకో'' అని ధైర్యం చెప్పింది సీత. ''అంతేకాదు ఆయన మన క్లాస్‌మేట్ మదన్ డాడీ'' అని చెప్పింది.

***

మనోహర్ టెన్నిస్ షార్టుల్లో వచ్చిన పిల్లలను చూసాడు. ప్రజ్ఞను ఆ డ్రస్సులో చూడగానే బహుమతి ప్రధానంలో ఆమెను చూసిన విషయం గుర్తుకి వచ్చి అతనిలో కాంక్ష చెలరేగింది.

పిల్లలిద్దరూ అసోసియేషన్‌లో చేరడానికి వచ్చారని తెలుసుకుని, సీతను వెళ్ళి కోచ్‌ని వెంట బెట్టుకుని రమ్మన్నాడు. సీతతో పాటు ప్రజ్ఞ కూడా వెళ్ళబోతుంటే ''నువ్వుండు, తను వెళ్ళి వస్తుంది''అన్నాడు. సీత బయటకు వెళ్ళింది.

మనోహర్ ప్రజ్ఞను తన దగ్గరకు రమ్మన్నాడు.

''నువ్వు టెన్నిస్ బాగా ఆడతావట, మీ ప్రిన్సిపాల్ చెప్పింది. నువ్వు రెగ్యులర్‌గా ప్రాక్టీస్ చేస్తే నిన్ను పెద్ద స్టార్‌ని చేస్తాను. అయితే ఇక్కడ నాకు నచ్చినట్లు ఉండాలి, కోపం తెప్పించగూడదు'' అన్నాడు.

''సరే'' అంది ప్రజ్ఞ.

ఆమె చెయ్యి పట్టుకుని దగ్గరకు లాక్కుని ''నీ వెయిట్ ఎంత? అంటూ ఆమె నడుము చుట్టు చేయి వేసి నిమిరాడు.

అతని చేయి తనను తాకుతుంటే ఏదో ఇబ్బందిగా అనిపించింది ఆమెకు. కొంచెం దూరంగా జరిగింది.

అయినా మనోహర్ ఆగలేదు. ఆమెను చేయి పట్టి తనకు దగ్గరగా లాక్కున్నాడు. ఆమె పసి శరీరాన్ని చేతులతో తడుముతూ తనలోని కాంక్షను బాహాటంగా ప్రదర్శించాడు.

'అంకుల్ వదలండి, ప్లీజ్' అంది ప్రజ్ఞ. ఆమె అభ్యంతరాలను లెక్క చేయకుండా తన దౌష్ట్యాన్ని కొన సాగించాడు మనోహర్. ఇక తట్టుకోలేక ప్రజ్ఞ గట్టిగా కేకలు పెట్టింది తనను విడిచి పెట్టమని.

ఆమె అరుపులు వెనక్కి తిరిగి వస్తున్న సీత వింది. ప్రజ్ఞకు ఏదో ఆపద వచ్చినట్లు గ్రహించి పరిగెత్తుకుంటూ వచ్చింది.

గుమ్మంలో ప్రత్యక్షమయిన సీతను చూసి మనోహర్ తడబడ్డాడు. అతని పట్టు కొంచెం సడలడంతో ప్రజ్ఞ అతన్ని ఒక్క తోపు తోసింది. అనుకోకుండా అలా ఆమె తోసేసరికి బ్యాలన్స్ తప్పి అతను పక్కనే ఉన్న సోఫాలో పడ్డాడు.

''కోచ్‌ని వెంటబెట్టుకుని రమ్మంటే ఒక్కదానివే వచ్చావే, వెళ్ళు. వెళ్ళి అతన్ని వెంట బెట్టుకునిరా.'' అని సీతపై అరిచాడు కోపంతో.

ప్రజ్ఞ అక్కడే ఉన్న తన రాకెట్ తీసుకుంది. ప్రజ్ఞను ఆపడానికి సోఫాలో నుంచి లేచి చెయ్యి చాచాడు మనోహర్.

ప్రజ్ఞ తన కాలికున్న స్పోర్ట్స్ షూతో మనోహర్ మోకాలికి రెండంగుళాల కింద గట్టిగా తన్నింది. ఆ దెబ్బకు భరించలేని నొప్పి కలిగి బాధగా అరుస్తూ మళ్ళీ సోఫాలో కూలబడ్డాడు మనోహర్. అదే అదనుగా పిల్లలిద్దరూ బయటకు పారిపోయారు.

దారిలో సీతకు జరిగిన విషయం చెప్పి ఏడ్చింది ప్రజ్ఞ.

జరిగిన విషయం గురించి ఇంట్లో చెప్పకూడదు అనుకున్నారు పిల్లలిద్దరూ.

***

ఆ రోజు రాత్రి ప్రజ్ఞ ఇంట్లో డిన్నర్‌కి కూర్చున్నారు అందరు.

అంతలో డోర్ బెల్ మోగింది. వెళ్ళి తలుపు తీసింది ప్రజ్ఞ. ఎదురుగా పోలీస్ డ్రెస్‌లో మనోహర్ నిలబడి ఉన్నాడు.

అతన్ని చూడగానే చిన్నారి ప్రజ్ఞకు పై ప్రాణాలు పైకి పోయినట్లు అనిపించింది. అతను ఆమె ముఖం లోకి పట్టి పట్టి చూసి నవ్వాడు. ఆ నవ్వు ఆమెను హేళన చేస్తున్నట్లు, ఎటూ పారిపోలేని ఎలుక పిల్లను చూసి పిల్లి క్రూరంగా నవ్వినట్లు అనిపించి ప్రజ్ఞకు అంతరాంతరాళంలో తెలియని భయం కలిగింది. మనోహర్ నుదుటిపై బాండ్ ఎయిడ్ అంటించి ఉండటం గమనించింది ఆమె. ఇప్పుడు తనను అరెస్ట్ చేయడానికి వచ్చాడా అని భయపడింది ప్రజ్ఞ.

తలుపు తెరిచి అక్కడే నిలబడిపోయిన ప్రజ్ఞను చూసి శేఖర్ టేబుల్ దగ్గర నుంచి లేచి వచ్చాడు. మనోహర్‌ని చూసి, గుర్తు పట్టి లోపలికి ఆహ్వానించాడు. మనోహర్ లోపలికి వచ్చి అందరినీ పరిశీలనగా చూసాడు.

'మీ అబ్బాయా?' అన్నాడు ఫణిని గురించి అడుగుతూ.

'అవును సార్. వీడి పేరు ఫణి. మెడిసిన్ చదువుతున్నాడు' అన్నాడు శేఖర్.

'మీ అమ్మాయికి చాలా టాలెంట్ ఉంది కాస్త సాన బడితే స్టార్ అవుతుంది. నా దగ్గరకు రెగ్యులర్‌గా వస్తే పెద్ద స్టార్‌ని చేస్తాను. కాని డిసిప్లిన్ తప్పకూడదు' అన్నాడు.

'మా అమ్మాయికి టెన్నిస్ అంటే ప్రాణం. బాగా హార్డ్ వర్క్ చేస్తుంది' అన్నాడు శేఖర్.

మనోహర్ చిన్నగా నవ్వాడు. 'టెన్నిస్ అంటే అంత ప్రాణమా! సరే రేపు సాయంత్రం కరెక్ట్ టైమ్‌కి వచ్చెయ్' అన్నాడు ప్రజ్ఞతో.

మనోహర్ వెళ్ళిపోయాక అతని గురించి గొప్పగా చెప్పాడు శేఖర్. అంత పెద్ద పోలీస్ ఆఫీసర్ అయి ఉండి కూడా ఎంతో సామాన్యుడిలా తమ ఇంటికి వచ్చాడంటే ఎంత నిరాడంబరుడో అర్థం అవుతుంది అన్నాడు. కేవలం టెన్నిస్ అంటే ఇష్టం ఉన్న కారణంగా తన కూతురిని ప్రోత్సహించాలనుకుని వచ్చాడని ఎంతో సంతోషించాడు.

తన తండ్రి ఆ దుర్మార్గుడిని పొగుడుతుంటే గరళం మింగినట్లు అనిపించింది ప్రజ్ఞకు. భోజనం చేయకుండా వెళ్ళిపోయింది, తల నొప్పిగా ఉంది అంటూ.

ఆ రాత్రి ప్రజ్ఞకు నిద్ర రాలేదు. తను సమస్యను ఎలా పరిష్కరించాలో తెలియని ఆ చిన్నారి మనసు అల్లకల్లోలం అయిపోయింది.

***

మరుసటి రోజు ఉదయం. స్కూల్ బట్టలు వేసుకుని తయారయింది సీత. రోజూ ఆ టైమ్‌కి వచ్చేసే ప్రజ్ఞ, అప్పటికి ఇంకా రాలేదు. 'అమ్మా నేను వెళ్తున్నా' అంది సీత బయటికి నడుస్తూ.

'సరే, జాగ్రత్త. ప్రజ్ఞను తీసుకెళ్ళు' అంది అరుంధతి.

స్కూల్ బ్యాగ్ తీసుకుని వెళ్ళింది సీత. కొంచెం సేపు తర్వాత వచ్చి బ్యాగ్ సోఫాలో పడేసి 'అమ్మా ప్రజ్ఞకు జ్వరం. నేను కూడా స్కూలుకి వెళ్ళను' అంది.

'నిన్న టెన్నిస్ బాగా ఆడి అలిసిపోయిందేమో. చెడు దృష్టి తగిలి ఉంటుంది. నేను వచ్చి దిష్టి తీస్తానుండు' అంటూ కొంగుకి చేతులు తుడుచుకుంటూ సీత వెంట వెళ్ళింది అరుంధతి.

***

ప్రజ్ఞ మంచంపై పడుకుని ఉంది. ఆమె పక్కనే ఉన్న శేఖర్ చేతిలో థర్మామీటర్ ఉంది. టెంపరేచర్ రీడింగ్ చూస్తున్నాడు.

'ఎంతుంది అన్నయ్యా?' అంది అరుంధతి.

'నూట రెండమ్మా. నిన్న టెన్నిస్‌కి వెళ్ళి వచ్చే వరకు బాగానే ఉంది. రాత్రి మాత్రం అన్నం మానేసింది. తల నొప్పి అంది' అన్నాడు శేఖర్.

'మీరు ఆఫీసుకి వెళ్ళండి. నేను చూసుకుంటానులే. ఏమీ భయం లేదు. బర్త్‌డే పార్టీలోనో టెన్నిస్ కోర్టులోనో దిష్టి తగిలి ఉంటుంది' అంది అరుంధతి.

'సరే అమ్మా. కిచెన్‌లో పాలు ఉన్నాయి. బ్రెడ్ కూడా తెచ్చి పెట్టాను' అన్నాడు శేఖర్. తన బ్యాగ్ తీసు

## ఎంతో నచ్చిందట



ఈ మధ్య కాలంలో చార్మికి అస్సలు సినిమాలే లేవు. తాజాగా 'ప్రతిఘటన' అనే సినిమా చేస్తోంది. అయితే ఈ సినిమాకు ఒక్క రూపాయి కూడా పారితోషికం తీసుకోకుండా చేస్తోంది. దానికి కారణం కథేనట! ఈ సినిమా తనను ఎక్కడికో తీసుకువెడుతుంది అంటోంది చార్మి. గతంలో కూడా ఇలాంటి కబుర్లు చార్మి చాలానే చెప్పినా ఒక్క సినిమా కూడా హిట్ అయిన పాపాన పోలేదు. అందుకే ఆమె మాటలు టాలీవుడ్‌లో ఎవరూ నమ్మడం లేదట! సినిమా చూసిన తరువాత కానీ చార్మి మాటలు ఎంత వరకూ నిజమో తేలవని అంటున్నారు.

కుని బ్యాంక్‌కి వెళ్ళిపోయాడు.

శేఖర్ వెళ్ళిపోయాక కిచెన్‌లోకి వెళ్ళి ఎండు మిరప కాయలు తెచ్చి ప్రజ్ఞకు దిష్టి తీసి స్టవ్ వెలిగించి ఆ మంటలో వేసింది అరుంధతి. పెద్ద మంట వచ్చింది.

' దెబ్బకు దిష్టి పారిపోయింది' అంది సీత తల్లి చేస్తున్న పనిని కుతూహలంగా గమనిస్తూ. అరుంధతి నవ్వింది.


'ప్రజ్ఞకు పాలు కలిపి తెస్తాను. నువ్వు ఈలోగా కాస్త కబుర్లు చెప్తుండు' అని సీతకు చెప్పి అరుంధతి కిచెన్‌లోకి వెళ్ళింది.

సీతతో రాత్రి జరిగినదంతా చెప్పింది ప్రజ్ఞ.

కిచెన్‌లో నుంచి పాలు తీసుకుని వస్తున్న సీత తల్లి పిల్లల టెన్షన్ చూసి 'ఏమయిందర్రా జరిగిందేమిటో భయపడకుండా చెప్పండి' అంది.

ముందు ఏమీ లేదని చెప్పినా తర్వాత ఆమె ప్రేమగా అడుగుతుంటే కరిగిపోయి జరిగనదంతా చెప్పారు పిల్లలు.

వాళ్ళు చెప్పింది విని అపర మహిషాసుర మర్దిని అయింది అరుంధతి. ఇంత దారుణమా, పసిదాని పైన చేతులు వేస్తాడా ఆ కామాంధుడు. వాడికి తగిన గుణ పాఠం చెప్పకుండా వదలకూడదు. అంత పెద్ద పద విలో ఉండి పది మందికి ఆదర్శంగా ఉండాల్సింది పోయి ఇలాంటి రాక్షస ప్రవృత్తా, ఛీ! అనుకుంది అరుంధతి. కోపాన్ని అణచుకుని ఎలా ఈ సమస్య పరిష్కరిస్తే బాగుంటుంది అని ఆలోచన కూడా చేసింది.




'ఇంట్లో వాళ్ళకు తమ చెడు ప్రవర్తన గురించి తెలిస్తే మర్యాదస్తుల ముసుగులో వెధవ పనులు చేసే చాలా మంది వెనక్కి తగ్గుతారు' అంది అరుంధతి.

'అంటే ఏంటమ్మా' అంది సీత.

'వాడు చేసిన వెధవ పని వాడి భార్యకి చెప్తే వాడే సిగ్గుపడతాడు. నీ జోలికి రాడు. ఏ భార్య కూడా తన భర్త ఇలాంటి పని చేస్తే సహించదు. బుద్ధి చెప్తుంది' అంది కాన్ఫిడెంట్‌గా.

మనోహర్ ఇంటి నెంబర్ కనుక్కుని ఫోన్ చేసి అతని భార్యతో విషయం చెప్పింది అరుంధతి.

మనోహర్ భార్య కామిని ఒక లాయర్. అరుంధతి చెప్పినదంతా విని తన భర్త అలాంటి చెడ్డ పని చేసాడంటే నమ్మకపోగా, లేని పోని నిందలు వేస్తున్నదంటూ అరుంధతిపై కోపంగా అరిచింది.

అరుంధతి ఫోన్ చేసి మాట్లాడిన విషయం మనోహర్‌కు వెంటనే చెప్పింది కామిని. అది విని మనోహర్ కోపోద్రిక్తుడయ్యాడు, ఆ రెండు కుటుంబాల్లో ఒక్కరిని కూడా వదలకూడదు అనుకున్నాడు.

***

అరుంధతికి తన ప్రయత్నం బెడిసి కొట్టేసరికి మొదట కోపం వచ్చింది. తర్వాత భయం కూడా కలిగింది. అసలే దుర్మార్గుడైన మనోహర్‌కి ఈ సంఘటనతో ప్రజ్ఞకే కాక, సీతకు కూడా అపకారం తలపెడతాడేమో అని అనుమానించింది. ఇక టెన్షన్ తట్టుకోలేక తన భర్తకి, ప్రజ్ఞ తండ్రి శేఖర్‌కి ఫోన్లు చేసి వెంటనే ఇంటికి రమ్మంది.

హడావుడిగా ఇంటికి చేరుకున్న ఆనంద్, శేఖర్‌లు విషయం అంతా విని ముందు ఆవేశపడ్డారు, తర్వాత ఆలోచనలలో పడ్డారు. పెద్దవాళ్ళు ముగ్గురూ కూర్చుని సీరియస్‌గా చర్చించారు. అరుంధతి చేసిన ప్రయత్నం ఫెయిల్ అయినా కూడా అది సరైన స్టెప్ అని అనుకున్నారు.

బాగా ఆలోచించాక ఈ విషయంలో పోలీస్ కంప్లైంట్ ఇస్తే మంచిదని కూడా నిర్ణయించారు. లేకపోతే మనోహర్ ప్రజ్ఞను ఏమైనా చేయొచ్చు అని భయపడ్డారు. ఆనంద్ ఒక న్యూస్ ఛానెల్ ఎడిటర్ కావడం వల్ల అతను మీడియా ప్రెజర్ పెట్టి కేసు రిజిస్టర్ అయ్యేలా చేస్తానన్నాడు. ముందు తాము కేసు వేయకపోతే, మనోహర్ తమ పైన ఎదురు కేసులు బనాయించి సతాయించే అవకాశం ఉంటుందని అందుకే స్టెప్ తామే వేస్తే మంచిదని అన్నాడు ఆనంద్.

శేఖర్ మనోహర్‌పై కంప్లైంట్ చేసాడు.

***

అప్పటి నుంచి మనోహర్ ఆ రెండు కుటుంబాల మీద పగ పెంచుకున్నాడు. ఆనంద్‌కి న్యూస్ ఛానెల్‌లో ఉన్న ఉద్యోగం ఊడకొట్టించాడు. శేఖర్‌పై అవినీతి ఆరోపణలు చేయించి అతన్ని సస్పెండ్ చేయించాడు. ప్రజ్ఞ స్కూల్‌లో ఆమెపై క్యారెక్టర్ బ్యాడ్ అని రాయించి స్కూల్ నుంచి టిసి ఇప్పించాడు. వేరే ఏ స్కూల్‌లో కూడా ప్రజ్ఞకు సీట్ దొరకకుండా చేసాడు. ప్రతి రోజూ ఫోన్లు చేసి ప్రజ్ఞను పీడించడం మొదలు పెట్టాడు. తన తప్పేంటో తెలియని చిన్నారి ప్రజ్ఞ మగవాళ్ళను చూస్తేనే విపరీతమైన భయభ్రాంతులకు గురయ్యేది.

అక్కడితో ఆగకుండా ఫణిపై చేయని నేరాన్ని మోపి అరెస్ట్ చేయించాడు. తర్వాత శేఖర్ కేసు విత్‌డ్రా చేసుకున్నాక ఫణిని బెయిల్ మీద విడుదల చేయించాడు. తమపై మనోహర్ చేస్తున్న దుర్మార్గం గురించి తెలిసిన వాళ్ళ ద్వారా హోం మినిస్టర్‌కి కంప్లైంట్ చేసాడు ఆనంద్. దానితో డిజిపి మనోహర్‌ని సంజాయిషీ అడుగుతాడు. ప్రజ్ఞ క్యారెక్టర్ గాని ఆమె అన్న తండ్రి క్యారెక్టర్స్ గాని మంచివి కావని, తనను బ్లాక్ మెయిల్ చేయడానికి ఇలా చేస్తున్నారని అంటూ మనోహర్ చిక్కటి అబద్ధం అల్లుతాడు.

కాని తనపైన హోం మినిస్టర్ వరకు వెళ్ళిన ప్రజ్ఞ కుటుంబాన్ని వదల కూడదనుకుని పోలీసులను పంపించి ఫణిని పికప్ చేయించాడు. ఎవరికీ తెలియని చోట ఉంచి అతన్ని హింసించాడు. ఫణి కోసం ఎన్ని పోలీస్ స్టేషన్లు తిరిగినా తమకు ఏమీ తెలియదని చెప్పారు పోలీసులు.

ఇంటి దగ్గర ఒంటరిగా ఉన్న ప్రజ్ఞకు మనోహర్ నుంచి ఫోన్ వచ్చింది.

'ఏమే ఇప్పుడెలా ఉంది నీ పొగరు. ఏమైనా తగ్గిందా ఇంకా అలాగే ఉందా. నీ అన్న ప్రాణం ఇప్పుడు నా గుప్పిట్లో ఉంది. నువ్వు నాకు లొంగక పోతే వాడి ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి' అని బెదిరించాడు మనోహర్.

'నాకు ఒక్క రోజు టైమ్ ఇవ్వు' అంది ప్రజ్ఞ.

'సరే! రేపు సాయంత్రం నువ్వు నా దగ్గరకు రావాలి' అన్నాడు మనోహర్.

ఆ రాత్రే ప్రజ్ఞ తన గదిలో ఫ్యాన్‌కి చున్నీతో ఉరి వేసుకుని చచ్చిపోయింది.

ఫణి కోసం వెతికి వెతికి అతని ఆచూకి తెలుసుకోలేక వేసారి ఇల్లు చేరుకున్న శేఖర్, ఆనంద్‌లకు తన గదిలో ఫ్యాన్‌కి వేళ్ళాడుతున్న ప్రజ్ఞ నిర్జీవ దేహం కనిపించింది. ఆ దృశ్యం వారికి వజ్రాయుధపు దెబ్బలా తగిలింది. గుండెలు బాదుకుంటూ ఆమె శరీరాన్ని కిందకు దింపి, హాలులో పెట్టుకుని అంతా చేరి రోదించారు.

ఆ విషయం తెలిసిన పోలీసులు అక్కడికి వచ్చారు. వాళ్ళను చూసి ఆనంద్ ఆవేశపడ్డాడు. కానీ శేఖర్ అతన్ని అడ్డగించాడు.

'ఆనంద్‌గారూ ఇక ఆపండి! మీరు జోక్యం చేసుకోకండి!!' అని రెండు చేతులు జోడించి దణ్ణం పెట్టాడు శేఖర్. అతని వైపు పోలీసులు ఆశ్చర్యంగా చూసారు.

ఆనంద్ కూడా నివ్వెరపోయి నిలబడి పోయాడు. తర్వాత శేఖర్ పోలీసుల దగ్గరకు వెళ్ళి వాళ్ళ కాళ్ళమీద పడిపోయాడు.' నా కూతురు చచ్చిపోయింది. నా కొడుకు ఎక్కడున్నాడో తెలియదు. వాడి ప్రాణాలు కాపాడండి. మీ జోలికి రాను. ఎక్కడికన్నా పోయి ఏదోలా బ్రతుకుతాం' అని తన నేలకు కొట్టుకుని ఏడ్చాడు శేఖర్. కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరుగుతుండగా మొఖం పక్కకు తిప్పుకున్నాడు ఆనంద్.

ఫోన్ చేసి మనోహర్‌తో మాట్లాడారు పోలీసులు.

ప్రజ్ఞ తండ్రితో కొన్ని కాగితాల మీద సంతకాలు పెట్టించుకున్నారు.

'నీ కూతురి అంత్యక్రియలు అయితే గాని నీ కొడుకు రాడు' అని హెచ్చరించి వెళ్ళారు పోలీసులు.

ఎప్పుడు తెల్లవారుతుందా అని ఎదురుచూసారు అందరూ. తెల్లవారగానే హడావుడిగా ప్రజ్ఞ దేహాన్ని తీసుకెళ్ళి ఖననం చేసాడు శేఖర్. పిచ్చివాడిలా తడబడుతూ తన చిన్నారి కూతురి అంత్యక్రియలు చేసాడు. కళ్ళల్లో ఉబికి వస్తున్న కన్నీటి ధారలతో శేఖర్‌కి సాయం చేసారు సీత తల్లిదండ్రులు. సీత తన ప్రాణ స్నేహితురాలి మరణానికి షాక్ అయిపోయింది.

అంత్యక్రియలు పూర్తి చేసి ఇంటికి వచ్చేసరికి గుమ్మంలో స్పృహ లేని స్థితిలో పడి ఉన్న ఫణి కనిపించాడు శేఖర్‌కి.

ఆ రాత్రే శేఖర్ తన కొడుకుని తీసుకుని ఊరు విడిచి ఎక్కడకో వెళ్ళిపోయాడు.

కొన్నేళ్ళ తర్వాత ఫణి మానసిక స్థితి పూర్తిగా దెబ్బ తినడంతో ఆనంద్ సహాయం కోరాడు శేఖర్. అప్పటి వరకు అతను ఎక్కడెక్కడ తిరిగాడో సీత తల్లిదండ్రులకు తెలియదు.

ఫణి సంరక్షణ తాము తీసుకుని శేఖర్‌కు వృద్ధాశ్రమంలో ఉద్యోగం వేయించాడు ఆనంద్.

***

జరిగిన విషయాలను వివరంగా చెప్పింది సీత. ఆమె కంఠం అప్పటి బాధాకర సంఘటనలను మళ్ళీ చెప్పడం వల్ల వణికిపోయింది. ఆనాటి హృదయ విదారక గాథ విని మిత్రులిద్దరూ గుండెలు భారంగా అయిపోగా మూగవాళ్ళలా చూస్తూ ఉండిపోయారు.

(ఇంకా వుంది)




ఆరోజు క్లాసెస్ త్వరగా అయిపోవడంతో రాధ, ఉష కాలేజి నుంచి హాస్టల్‌కు గంట ముందుగా బయల్దేరారు. ఎప్పటిలాగే ప్రశాంతి, కావ్య బాయ్స్ గ్యాంగ్‌తో చేరి షికార్లకు వెళ్ళిపోయారు. దారిలో కొంచెం షాపింగ్ చేసుకుని వెళ్దామనుకున్న రాధ, ఉషలు మధ్య దారిలో బస్ దిగిపోయారు. వాళ్ళకు కావలసిన వస్తువులు కొనుక్కుని, అక్కడ నుంచి హాస్టల్‌కు షార్ట్ కట్ ఉండటంతో ఆ దారిన నడిచి వెళ్దామనుకున్నారు.

కబుర్లు చెప్పుకుంటూ నడిచి వెళ్తున్న ఆ స్నేహితురాళ్ళను ఒక రౌడీ గ్యాంగ్ అడ్డగించింది. అది వరకు బస్సులో ఆడపిల్లలను అల్లరిపెట్టి, అడ్డు వచ్చిన శ్యామ్ సుందర్‌ని నెట్టిన గ్యాంగే అది.

ఆ గ్యాంగ్ అంతా బైకులపై అమ్మాయిల చుట్టూ ఆగి వాళ్ళను కవర్ చేసారు.

అమ్మాయిలు భయం భయంగా చూస్తూ 'ప్లీజ్ మమ్మల్ని పోనివ్వండి' అన్నారు.

'ఒక ముద్దిస్తే వదులుతా' అన్నాడు ఒకడు. ఆ



# అందాల ఓ చిలుకా...

9 - గొర్లి శ్రీనివాసరావు

యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

## ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల



మాటకు గొల్లున నవ్వారు వాడి చుట్టూ ఉన్న గ్యాంగ్.

దారిన పోయేవాళ్ళు ఒకరిద్దరు ఏమి జరుగుతుందా అని ఆగి చూసినా ఆ రౌడీ గ్యాంగ్ కళ్ళెర్రజేసి 'ఛల్, చల్' అంటే మనకెందుకులే అని తమ దారిన తాము పోయారు.

'మీకు దణ్ణం పెడతాము. మమ్మల్ని పోనివ్వండి' అంది రాధ చేతులు జోడించి.

'అరేయ్ మామా దీన్ని ప్రేమించానురా' అన్నాడు ఒకడు రాధ వైపు కోరికగా చూస్తూ.

'మరి ఐ లవ్ యూ చెప్పావా?' లా పాయింట్ లాగాడు వాడి 'మామ'.

'మీ అందరి ముందు చెప్పాలని ఇన్నాళ్ళు ఆగా మామా. ఇప్పుడు చెప్తాను చూడు. ఏయ్... ఐ....లవ్.. యూ' అనౌన్స్ చేశాడు.

వాళ్ళు నడిరోడ్డులో తమను ఇబ్బంది పెడుతున్నా ఎవరూ పట్టించుకోకపోగా దూరంగా నుంచుని చోద్యం చూడ్డం చూసి రాధ కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి. దుఃఖాన్ని అదిమిపెట్టుకుని, భయం భయంగా చూస్తూ తోడేళ్ళ మధ్య నుంచి బయటపడడానికి ప్రయత్నించే జింక పిల్లల్లా అటూ ఇటూ చూపులు సారించారు రాధ ఉష.

'ఏమే ఒక పక్క మా వాడు ఐ లవ్ యూ చెప్తే వినిపించుకోవా' కోపంగా అరిచాడు 'మామ'.

'అలా వినదు మామా. నే చెప్పిస్తా ఉండు' అంటూ జేబులో నుంచి చిన్న నైఫ్ తీసి రాధ చేయి పట్టుకున్నాడు, 'రాధ ప్రేమికుడు'.

ప్రేమోన్మాదులు ఎంతో మంది అమ్మాయిల గొంతులు కోయడం తెలిసిన విషయమే గనుక రాధ ఫ్రీగా ఉన్న రెండో చేతిలోని పుస్తకాలను గొంతుకి అడ్డంగా పెట్టుకుని 'హెల్ప్, హెల్ప్' అంటూ అరవడం మొదలుపెట్టింది. మరో వైపు తన చేతిని పట్టుకున్న వాడి పట్టు నుంచి విడిపించుకోవడానికి ప్రయత్నం చేసింది.

రాధ భయం చూసి వాడి మొఖంలో పైశాచిక ఆనందం ఒక ఉన్మాదంలా పొంగింది. పిచ్చి పట్టిన వాడిలా నవ్వుతూ ఆమె చేతి మణికట్టుని నైఫ్‌తో కట్ చేసాడు ఆ దుర్మార్గుడు.

ఇదంటే చాలా ప్రేమన్నా నాకు. లవ్ ఎట్ ఫస్ట్ సైట్ అన్నట్లు' వెకిలిగా నవ్వాడు.

ఒక్కసారిగా రక్తం వెయిన్స్ నుంచి ధారలా స్రవిస్తుంటే ఉష, రాధ గోల గోలగా అరవడం మొదలెట్టారు.

అంతలో బైక్ పైన రామ్, సీత అటుగా వెళ్తూ అక్కడకు వచ్చారు.

అక్కడ రౌడీ గ్యాంగ్ ఎవరినో ఏడిపిస్తున్నట్లు కనిపించి అడ్డుకోవడానికి వెళ్ళాడు రామ్. రాధను చుట్టుముట్టిన పిచ్చి కుక్కల్లాంటి ఆ దుర్మార్గులను చూసి కోపం కట్టలు తెంచుకుంది అతనికి.

'ఎవర్రా, మీరు. దాన్ని వదలండి' అంటూ వారి మధ్య చొరబడ్డాడు.

ఆ రౌడీ గ్యాంగ్ అతన్ని కొట్టడానికి చూసారు, కాని రామ్ వేగం ముందు వాళ్ళు ఆగలేక పోయారు. వాళ్ళతో ఫైట్ చేసాడు రామ్.

మణికట్టుకి అయిన గాయం వల్ల రక్తస్రావం జరుగుతుంటే ఉష తన చున్నీ కట్ చేసి రాధకు కట్టు కట్టడానికి ప్రయత్నించింది. కాని భయం వల్ల చేతులు వణుకుతూ ఉంటే ఆ పని సరిగా చేయలేకపోయింది. అప్పుడు సీత వెళ్ళి రాధకు కట్టు కట్టింది.

ఆ గ్యాంగ్‌లో ఒక్కరిని కూడా వదలకుండా అందరినీ విరగదీసాడు రామ్. రాధ చేతిని కోసిన వాడిని పట్టుకుని వాడి చేతిలోని కత్తితోనే వాడి మణికట్టుని

## జరిగిన కథ

మైనర్‌బాలిక ప్రజ్ఞపై అత్యాచారానికి పాల్పడి ఆమె మరణానికి కారకుడైన డి ఐ జీ ర్యాంకు పోలీసు అధికారి మనోహర్ కేసును డీల్ చేస్తోంది సీత. ఆమె ఒక సీనియర్ అడ్వొకేట్ దగ్గర జూనియర్‌గా చేస్తోంది. సీతను కోర్టుకు రానీయకూడదని మనోహర్ చేసిన కిడ్నాప్ ప్లాన్‌ను రామ్ భగ్నం చేసి ఆమెను సురక్షితంగా కోర్టుకు చేరుస్తాడు.

తర్వాత రామ్ డిటెక్టివ్ జేమ్స్ దగ్గర సహాయకుడుగా చేరి ప్రజ్ఞకేసులో సాక్ష్యాలు సేకరించే అసైన్‌మెంట్ చేపడతాడు. జేమ్స్ ఆఫీసులో సీతా, రామ్ తారసపడతారు. అప్పట్నించీ ఈ కేసులో సాక్ష్యాల సేకరణకు రామ్‌కు అన్ని విధాలా సహాయపడుతూ సీత తనవంతుగా పూర్వాపరాలను, అవసరమైన సమాచారాన్ని అందించడం ప్రారంభించింది. ఈ క్రమంలో వారి మధ్య సాన్నిహిత్యం ఏర్పడుతోంది. వారికి సన్నిహితంగా ఉంటున్న మస్తాన్ కూడా ఎంతో ఆసక్తితో ఈ కేసులో మనోహర్ నుంచి సాక్ష్యం రాబట్టేందుకు చావుతప్పి కనులొట్టపొయ్యేలా ఒక విఫలయత్నం చేస్తాడు. అసలు ప్రజ్ఞ కుటుంబం ఎలా నాశనమైపోయిందో రామ్, మనోహర్‌లకు కూర్చోబెట్టి పూసగుచ్చినట్టు చెబుతుంది సీత.

**తర్వాత...**

కోసాడు రామ్. సీత 'వద్దు వద్దు' అని అరుస్తున్నా వినిపించుకోలేదు. రామ్ దెబ్బలకు తాళలేని ఆ రౌడీ గ్యాంగ్ అక్కడ నుంచి తమ బైకులపైన పారిపోయారు.

'అదేంటి రామ్, అలా చేసావు' అంది సీత.

'వాడి ప్రాణం తీసినా తప్పులేదు' అన్నాడు రామ్ కోపంగా.

అతని మొఖంలో కనబడుతున్న ఆవేశాన్ని చూసి మారు మాట్లాడలేదు సీత.

'రాధా, నువ్వు ఓకె కదా' అడిగాడు రామ్, ఆమె చేయి పరిశీలిస్తూ.

'మావయ్యా..' అంటూ బావురుమంది రాధ.

సీత వైపు తిరిగి, 'రాధ. మెడిసిన్ చదువుతోంది. మా అక్కయ్యగారి అమ్మాయి' అన్నాడు రామ్ పరిచయం చేస్తూ.

'అర్థమయింది' అంది సీత.

'ఈమె సీత. లాయర్' అన్నాడు రామ్, సీత వైపు ఆశ్చర్యంగా చూస్తున్న రాధతో.

రాధను, దగ్గరలో ఉన్న హాస్పిటల్‌కి తీసుకెళ్ళి డ్రెస్సింగ్ చేయించాడు రామ్. తర్వాత వాళ్ళిద్దరిని హాస్టల్‌కి తీసుకువెళ్ళారు రామ్, సీతలు.

హాస్టల్ దగ్గర అమ్మాయిలు గాయపడి కట్టు కట్టుకుని వచ్చిన రాధను చూసి ఆందోళనగా చుట్టూ చేరారు. ఉష వాళ్ళకి జరిగినదంతా చెప్పింది. రామ్ తన మావయ్య అని పరిచయం చేసింది రాధ.

రామ్ ఆ దుర్మార్గుల బారి నుంచి రాధను రక్షించాడని వినేసరికి అమ్మాయిలందరికీ రామ్ అంటే అభిమానం కలిగింది.

అతను వెళ్ళిపోయాక, 'ఎవరా బాబు?' అని అనసూయ అడిగింది. 'మావయ్య' అని చెప్పింది రాధ.

ఆ రాత్రి అమ్మాయిలు ఆ సంఘటన గురించే పొద్దుపోయే వరకు డిస్కస్ చేసుకున్నారు.

పడుకునే ముందు ఉష అడిగింది రాధను, 'అదేంటే మీ మావయ్యకు నన్ను పరిచయం చెయ్యలేదే' అని.

'నీకు సిగ్గులేదే. ఇక పడుకో, గోల చెయ్యకుండా' అంది రాధ.

***

రాధను హాస్టల్‌లో దింపిన తర్వాత రామ్ సీతతో వాళ్ళింటికి వెళ్ళాడు. దారిలో సీత ముభావంగా ఉంది. జరిగిన సంఘటన ఆమెపై తీవ్ర ప్రభావం చూపించింది. సాధువులా కనపడే రామ్‌లో అంత ఆవేశం దాగుందని ఆమెకు ఆ రోజే తెలిసింది. హింస అంటే ఆమెకు అసహ్యం. అలాంటిది ఆ రోజు రామ్ అంత హింస చేయడం ఆమెకు మింగుడు పడలేదు. మగ వాళ్ళందరిలో ఏదో ఒక రూపంలో హింసా ప్రవృత్తి దాగి ఉంటుందని అదను చూసి బయట పడుతుందని అనిపించింది ఆమెకు.

మౌనంగా ఉన్న సీతను మాట్లాడించడానికి ప్రయత్నించాడు రామ్. కాని ఆమె నుంచి సమాధానం లేకపోయే సరికి ఊరుకున్నాడు. కాంపౌండ్ బయట సీతను దింపి, 'మరి నేను వెళ్ళనా' అన్నాడు రామ్.

తల ఊపింది సీత. ఆమె మొఖంలో తన పైన అయిష్టంగాని, కోపం గాని కనిపించలేదు రామ్‌కి. పోనీ రాధ గురించి అలా ఫైట్ చేసానని జెలసీ వచ్చిందా అనుకున్నాడు రామ్. కాని అసూయ కూడా ఆమె అందమైన ముఖంలో కనిపించలేదు. భ్రుకుటి ముడిపడి ఏవో ఆలోచనలలో చిక్కుకుంది అని మాత్రమే అనిపించింది. గట్టిగా నిట్టూర్చాడు.

'అర్జెంట్ పని ఏమీ లేకపోతే రెండు నిముషాలు కూర్చుని వెళ్ళొచ్చుగా' అంది సీత.

ఎగిరి గంతేసినంత పని చేసాడు రామ్. ఆలస్యం చేస్తే మనసు మార్చుకుంటుందేమో అని వెంటనే 'సరే' అన్నాడు. అన్నదే ఆలస్యంగా బైక్ ఒక పక్కగా పార్క్ చేసి ఆమె వెంట నడవడానికి సిద్ధపడిపోయాడు. అతని ఆలోచనలు ఎటువంటి దాపరికం లేకుండా అతని మొఖంలో ప్రస్ఫుటంగా కనిపించడం చూసిన సీత పెదవులపై సన్నటి దరహాసం మెరిసింది. రామ్ కూడా నవ్వాడు.

లిఫ్ట్‌లో వెళ్ళేటప్పుడు వాళ్ళిద్దరే ఉన్నారు. ఏదో రొమాంటిక్ పాట గుర్తుకి వచ్చి హమ్ చేసాడు రామ్. కాని సీత చురుకుగా చూసే సరికి ఆ పాట మార్చి భజన అందుకున్నాడు, 'ఓమ్ జగదీశ హరే..' అంటూ.

'ఎందుకు అలా గట్టిగా ఊపిరి పీల్చావ్?' అంది సీత.

ఊపిరి పీల్చడం ఏమిటి అని అయోమయంగా చూసాడు సీతవైపు.

తను చెప్పింది అతనికి అర్థం కాలేదనుకుని 'అదే, నేను వెళ్ళనా.. అని చెప్పి గట్టిగా ఊపిరి పీల్చావు' అంది సీత.

నిట్టూర్పు గురించి చెప్పడానికి ఇన్ని తిప్పలా అనుకుని, 'అది, అది.. ఏం లేదులే. కొంచెం నీరసంగా అనిపించింది బాగా ఆక్సిజన్ పీల్చుకున్నా' అన్నాడు నవ్వుతూ.

'నువ్వేదో దాస్తున్నావు' అంది సీత అతని కళ్ళల్లోకి చూస్తూ.

లిఫ్ట్ ఆగింది. తెరుచుకున్న లిఫ్ట్ తలుపుల్లో నుంచి బయటకు నడుస్తూ 'ఏం లేదు' అన్నాడు రామ్.

## నవ్యవీక్లి-నాటా సంయుక్త నిర్వహణలో

## రూ.1000 బహుమతి పొందిన కవిత

### వాన పాటతో నదినై పోయాను

ఒక్కో చినుకును కలిపి
లెక్కలేనన్ని పలుకుల్ని చేసి
మబ్బుల పైట వేసిన వాన పాటతో
నేల పాపిట నదిగా కదులుతున్నాను

వాన కురుస్తున్నప్పుడు
గట్టిదనం కోల్పోయిన మట్టి
నడుస్తున్న నా పాదాలని
మెల్లగా తనలోకి చల్లగా తీసుకుంటుంది

నా కాలివేళ్ళు చెట్టు వేళ్ళవుతాయి
శరీరం కాండమయి రోమాలు లేలేత ఆకులవుతాయి
బాహువులు ఊగే కొమ్మలవుతాయి
పుట్టబోయే పూల శిశువులు
రాలిపోతాయేమోనని
పట్టుకునే రెమ్మలవుతాయి, నా చేతి వేళ్ళు
నా తనువు నడిచే తరువవుతుంది

వాన అడుగిడిన ప్రతి చోట
పచ్చదనాన్ని తొడుగుతుంది
ముచ్చెమటలు మండించే ఎండపై
మంచురేకులు విప్పుకున్న గొడుగవుతుంది

వాన
సకల జీవరాసుల దాహార్తిని తీర్చే
ఏకైక ప్రాణప్రద ఇంధనం

ఏ రంగు రుచి వాసనలేని
సకల జీవుల వృక్షకోటికి అమృతం
ఇసుక రేణువుల నడుమ చినుకు జారితే
ఎడారిలో సయితం వసంతం పూలు పూస్తుంది



కటిక నేలపై చినుకు చిటికె కొడితే
కరువు కాటకాల కటిక చీకటి కనులు తెరిపిస్తుంది

నదినై నడుస్తూ... నడుస్తూ...
ఎండిన మట్టిపెంకుల పెళ్ళలతో నిండిన
చెలువులోని దాహాన్ని చూశాను
కన్నీరైన మా ఊరికి ఉరుకుల పరుగులతో
నేనో మంచినీటి సముద్రాన్నవుతున్నాను

-వై.రామలక్ష్మమ్మ
సెల్:98851 06001

'నువ్వు అంత రౌడీవా' అంది సీత అతని వెనక చిన్నగా అడుగులు వేస్తూ.

'సారీ. నిన్ను డిస్టర్బ్ చేసానేమో. అక్కడ పరిస్థితి చూసి కోపం ఆపుకోలేకపోయాను' అన్నాడు రామ్.

'రాధకు అలా జరిగిందని కోపం వచ్చిందా' అంది సీత.

ఆమె వైపు చూస్తూ 'కాదు, ఆ స్థితిలో వేరే అమ్మాయి ఉన్నా అలానే చేస్తాను' అన్నాడు ఖచ్చితమైన స్వరంతో.

ఏమీ మాట్లాడకుండా వడివడిగా నడిచి ఇంట్లోకి ఉంది. ఆ ఫోటోకి దండ వేసి ఉంది.

'అది ప్రజ్ఞ ఫోటో కదూ, ఇదివరకు చూడలేదే' అన్నాడు రామ్, ఆశ్చర్యంగా.

'అవును బాబూ. ప్రజ్ఞ నా కూతురుగానే భావించాను నేను' అంది అరుంధతి. 'ఈరోజు ఆమె చనిపోయిన రోజు. అందుకే ఆ ఫోటో తీసి బయట పెట్టాను. ఆ నాటి విషయాలు గుర్తుకు వస్తే తీపి, చేదులు కలగలిపినట్లు ఉంటుంది నాకు' అంటూ ఆ విషయాలు ఒకటొకటిగా చెప్పింది రామ్‌కు.

**రోడ్డుమీద రాధ, ఉష నడిచి వెళుతుంటే వారిని ఓ గ్యాంగ్ ఏడిపిస్తుంది. అందులో ఒకడు రాధ చేతి నరాల్ని కత్తితో కోస్తాడు. ఈ లోపు రామ్, సీత అటువైపుగా వెళుతూ వారిని రక్షిస్తారు. రామ్ అక్క కూతురే రాధ అని సీత తెలుసుకుంటుంది. ఈ లోపు కావ్య, ప్రశాంతిల వంక పెట్టుకుని మెల్లిగా వంశీ గ్యాంగ్ లేడీస్ హాస్టల్‌లో ప్రవేశిస్తూ ఉంటారు.**

దారి తీసింది సీత.

లోపలికి వస్తున్న రామ్‌ని చూసి' రావోయ్ రా. ఏమిటి ఈ మధ్య ఇటు రావడం లేదు' అన్నాడు ఆనందరావు.

హాల్లో కూర్చుని ఆనందరావు, అరుంధతి తీరుబడిగా చెస్ ఆడుకుంటున్నారు.

సీత వంట గదిలోకి వెళ్ళింది కాఫీ తీసుకువస్తాను అంటూ. 'మాకు కూడా' అన్నాడు ఆనందరావు, బుర్ర మళ్ళీ చదరంగం బల్లలోకి పెట్టేసి.

రామ్ వెళ్ళి వాళ్ళ దగ్గర కూర్చుని తను కూడా ఆట గమనించసాగాడు.

'తొందరగా ఎత్తు వెయ్యండి, ఒక్కో ఎత్తుకి ఇంత సేపు తీసుకుంటే నాకు విసుగొస్తుంది' అంది అరుంధతి.

'చదరంగం ఆటలో తెలివితేటలే కాదు, సైకాలజీ కూడా ఉంటుంది. ప్రత్యర్థికి చిరాకు కలిగించానంటే సైకలాజికల్‌గా నేను ఆధిపత్యం సాధించినట్లేగా' అన్నాడు ఆనందరావు.

'బాగున్నాయి మీ తెలివితేటలు. అందుకే చదరంగం ముసలాళ్ళే ఆడుకోవాలంటాను'అంది అరుంధతి.

'అలా అయితే ఆడవాళ్ళు చదరంగం ఆడటానికి ముందుకు రారు' అన్నాడు ఆనందరావు.

'ఏం మాకు తెలివితేటలు లేవా?' అంది అరుంధతి టేబుల్‌పై ఉన్న పేపర్ వెయిట్ తీసి పైకెగరేసి పట్టుకుని.

'నువ్వలా బెదిరిస్తే నేను ఎలా మాట్లాడగలను?' అన్నాడు ఆనందరావు బెదురు నటిస్తూ.

'సర్లెండి ఇంతకీ ఎందుకు ఆడవాళ్ళు ఆడరో చెప్పండి ముందు?' అంది అరుంధతి పేపర్ వెయిట్ పక్కన పెట్టి.

'తాము ముసలి వాళ్ళమని ఒప్పుకుంటారా మీ ఆడవాళ్ళు' సీరియస్‌గా అన్నాడు ఆనందరావు.

'కాఫీ తీసుకోండి' నవ్వుతూ ఇచ్చింది సీత.

'ఉద్ధరించారు లెండి. బ్యూటీ క్లినిక్‌లకు ఎక్కువగా వెళ్ళేది మగవాళ్ళేనట' అంది అరుంధతి. సీత మళ్ళీ నవ్వింది.

'రామ్, ఒక ఎత్తు వేద్దామేంటి' అన్నాడు ఆనందరావు, అరుంధతి ఆట ఆపి మధ్యలో వెళ్ళిపోవడంతో.

'నాన్నా!' అంది సీత అసహనంగా.

'చాల్లెండి మీతో కూర్చుంటే ఆ అబ్బాయి కూడా ముసలివాడయిపోతాడు' అంది అరుంధతి.

అప్పుడు రామ్ దృష్టి గోడకు ఉన్న ఒక ఫోటోపై పడింది. ఆ ఫోటోలో అందమైన టీనేజీ అమ్మాయి

'అప్పటి నుంచి ఆ మనోహర్ తన అధికార మదంతో మమ్మల్ని ఎన్నో రకాలుగా హింసించాడు. ఒక వైపు కంప్లైంట్ విత్‌డ్రా చేయించాలని, మరో వైపు ప్రజ్ఞను ఎలాగైనా లోబరుచుకోవాలని పంతం పట్టాడు దుర్మార్గుడు. చివరికి తన మానరక్షణ కోసం ప్రాణ త్యాగం చేసింది నా ప్రజ్ఞ' దుఃఖంతో ఆమె గొంతు పూడుకుపోయింది.

ఆనందరావు ఆమె తల నిమిరి ఓదార్చాడు.

'ఊరుకోమ్మా!' అంది సీత.

'మా ప్రజ్ఞ ఆత్మకు శాంతి కలిగేలా, ఆ దుర్మార్గుడికి సరైన శిక్ష పడేలా నువ్వే ఏదైనా చేయాలి బాబూ. నిన్ను చూస్తుంటే నాకు ఆ నమ్మకం కలుగుతోంది. సీత ఒంటరి పోరాటం చేస్తుంటే నాకు భయం వేసేది. కాని నిన్ను చూసాక నాకు ధైర్యం వచ్చింది. దైవం అనుకూలించినట్లు అనిపిస్తోంది' అంది అరుంధతి.

'తప్పకుండా ప్రయత్నిస్తాను ఆంటీ. రక్త సంబంధం ఉన్న వాళ్ళకోసమో, స్నేహితుల కోసమో త్యాగాలు చేసిన వారు ఉన్నారు. కాని, పక్కింటి అమ్మాయి కోసం, కష్టాలను కౌగిలించుకున్న వారిని మిమ్మల్నే చూస్తున్నా ఆంటీ. మిమ్మల్ని చూస్తే మాటల్లో చెప్పలేనంత స్ఫూర్తి కలుగుతుంది ఆంటీ' సిన్సియర్‌గా అన్నాడు రామ్.

***

హాస్టల్‌లో డిన్నర్ టైమ్ అయింది.

అందరూ తమతమ గదులలో నుంచి డైనింగ్ హాల్‌కి వెళ్తున్నారు.

వారిలో కొందరు అమ్మాయిలు తమ చెవులకు మొబైల్ ఫోన్లు సహజాభరణాల్లా ఆనించుకుని చుట్టూ ఉన్న వాళ్ళ ధ్యాస కూడా పట్టకుండా చిన్నగా ఏవేవో మాట్లాడుతూ నడుస్తున్నారు. మరి కొందరు తమ స్నేహితులను పలకరిస్తూ, పరీక్షలకు ఎలా ప్రిపేర్ అవుతున్నారో తెలుసుకుంటున్నారు.

ఉష రాధ పక్కపక్కనే నడుస్తున్నారు.

'చూసావా కావ్య వాళ్ళు ఇంకా రాలేదు' అంది ఉష.

'పోనీలే, మనకెందుకు' అంది రాధ.

'అలా కాదే, మొదట్లో మనతోనేగా ఉండేది ఆ కావ్య. ఇప్పుడు చూడు ఆ ప్రశాంతితోనే ఎక్కువ తిరుగుతోంది' అంది ఉష.

'తిరిగితే తప్పేంటి.'

'తప్పేంటి అంటావేమిటే పిచ్చి మొద్దూ. వాళ్ళ నాన్న కూడా మన నాన్నల్లాగే టీచరంట. కానీ అది ఎన్ని టెక్కులు పోతుందో చూసావా, ఆ హైక్లాసు అమ్మాయితో తిరుగుతూ.'

'ఇందులో హైక్లాసు, మిడిల్ క్లాసు ఏమున్నాయి. అందరూ ఒకటే క్లాసు.'

'నీ తలకాయ. ఆ ప్రశాంతి ఎన్నారై కోటాలో సీటు తెచ్చుకుంది. నీకు మెరిట్‌లో సీటు వచ్చింది, కావ్యకు కూడా కష్టపడి చదివితేనే కదా ఈ సీట్లు దొరికాయి.'

'అయితే ఏమిటిప్పుడు?' కొంచెం విసుగ్గా అంది రాధ.

'నీకు అసలు విషయం తెలియక ఏదో లైట్‌గా తీసుకుంటున్నావు.'

'ఒక పక్కన పరీక్షలు పెట్టుకుని, వీళ్ళందరి గురించి ఆలోచించే టైమ్ ఉందా మనకి?'

'పక్కన కొంపలు తగలడుతుంటే ఆ లైట్లో కూడా చదువుకుంటానంటావు నువ్వు' అంది ఉష.

'ఛ, అంత అమానుషంగా కనిపిస్తున్నానా నీ కళ్ళకి' కాస్త నొచ్చుకుంటున్నట్లు అంది రాధ.

భోజనాల బల్ల దగ్గర కూర్చున్నారు అందరూ. డైనింగ్ హాల్లో గిన్నెల మోతలలోను, అందరూ మాట్లాడుతుండడంతో, ఫోనుల్లో మాట్లాడుకునే వాళ్ళకి శబ్ద కాలుష్యం వల్ల అంతరాయం కలిగింది. ఆ చిన్నారులు 'మళ్ళీ చేస్తా' అనే సంక్షిప్త సమాధానాలతో నెట్ వర్క్ నుంచి బయటపడి తమ పొట్టలు నింపుకునే పనిపై దృష్టి పెట్టారు. అదేమీ చకచకా కానిచ్చే పనికాదు. నిదానంగా సాగే ఆహారయజ్ఞం!

ఎప్పటిలాగే రాజయ్య వంటగదిలో నుంచి వచ్చి డైనింగ్ హాల్‌లో హడావుడి మొదలెట్టాడు.

'అన్నం వేడి వేడిగా ఉంది కొంచెం కొంచెం వడ్డించండి, పాపం వాళ్ళ చేతులు కాలిపోతాయి' అంటూ హెచ్చరించాడు వడ్డించే వాళ్ళను.


'చేతులు కాల్చుకోవడానికి వాళ్ళేం నీలా వంట చేస్తున్నారా ఏంటి' అంది అనసూయ.

'పర్లేదే, నీకు కూడా తెలివి ఎక్కువైంది ఈ మధ్య, నా వంట తిని' అన్నాడు రాజయ్య.

'సిగ్గులేకపోతే సరి' అంది అనసూయ.

అంతలో అక్కడకు వచ్చింది వార్డెన్.

ఆమె రాకతో డైనింగ్ హాల్‌లో శబ్దాలు బాగా తగ్గి



పోయాయి. వడ్డన జరిగే విధానం పర్యవేక్షిస్తూ అటూ ఇటూ తిరిగింది గాని ఒక్క మాట కూడా మాట్లాడ లేదు వార్డెన్.

'చూసావా, పులి లాంటి మేడమ్ ఎలా అయి పోయిందో' అంది ఉష రాధతో గుసగుసగా.

ఆ విషయం రాధ కూడా గమనించింది. వార్డెన్ భర్తతో గొడవ జరిగిన రాత్రి నుండి ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి వార్డెన్ ప్రవర్తనలో. ఉత్సాహం గాను, క్రమశిక్షణ పాటిస్తూ, తను పని చేయడమే కాకుండా అందరినీ పనిచేయించే వార్డెన్ అన్యమన స్కంగాను, బెదురు చూపులతో కనిపిస్తూ ఉంది. ఏదో తప్పు చేస్తున్న దానిలా ఎవరితోనూ సూటిగా కళ్ళల్లోకి చూసి మాట్లాడలేని దానిలా ఉంది.

మౌనంగా తల ఊపింది రాధ, ఉష చెప్పిన విష యంతో తనూ అంగీకరిస్తున్నట్లు.

భోజనాలు చేసి బయటకు వచ్చారు రాధ, ఉష. అమ్మాయిలు కొందరు మాగజైన్స్ చూడడానికి లౌంజ్ లోకి వెళ్ళారు. రాధ ఉష తమ గదికి వెళ్తుంటే ఎవరో మగవాళ్ళ గొంతు వినిపించి ఆగింది ఉష.

'ఓకె గుడ్ నైట్. రేపు కలుద్దాం' అంటున్నాడు వంశీ తన చేతిలోని బ్యాగ్‌లను ప్రశాంతికి ఇస్తూ.

'ఓకె. గుడ్‌నైట్' అంది ప్రశాంతి అతని వైపు ప్రేమగా చూస్తూ.

వదల్లేక వదల్లేక వదిలినట్లు ఆమెను వదిలి వెళ్ళాడు వంశీ.

చేతిలో షాపింగ్ బ్యాగ్స్ మోస్తూ కావ్య, ప్రశాంతి తమ గదుల వైపుకి నడిచారు.

వాళ్ళను హాస్టల్ వరకు తమ జీపులో తీసుకు వచ్చాడు వంశీ. వాళ్ళ జీపు కూడా హాస్టల్ కాంపౌం డ్‌లో ఉంది. దానిలో మదన్, గోపీ, నిఖిల్ ఉన్నారు. గోపీ కిందకు దిగి నుంచుని ఉన్నాడు.

అదంతా గమనించింది ఉష.

'సార్, నేను తీసుకెళ్ళేవాడిని కదా ఆ బ్యాగ్‌లు. అమ్మాయిగారు మోస్తున్నారు' అన్నాడు గోపి.

'లేడీస్ హాస్టల్‌రా ఇది. మరీ వాళ్ళ గదుల్లోకి వెళ్తా నంటావేరా' అన్నాడు వంశీ కోపంగా.

'బ్యాగ్‌లు బరువుగా ఉన్నాయి కదా అని ' నసి గాడు గోపి.

'చాల్లే బండెక్కు' అన్నాడు వంశీ జీపులో కూర్చుని స్టార్ట్ చేస్తూ.

వాచ్‌మాన్ టోపీ సర్దుకుని గేటు బార్లా తెరిచి ఓ పక్కన నుంచుని వంశీకి సెల్యూట్ చేసాడు.

బాల్కనీలో నుంచి అంతా చూస్తున్న వార్డెన్ గట్టిగా నిట్టూర్చి తన గదిలోకి వెళ్ళి తలుపులు వేసుకుంది.

'ఏయ్ కావ్యా, చాలా కొన్నట్లున్నావే' అంది ఉష.

'ఏదో...' అంది కావ్య అస్పష్టంగా సమాధానం ఇస్తూ.

'బాగా ఖర్చయినట్లుందే' అంది ఉష, తేలికగా వదలకుండా.

'రాధా బాగా చదువుతున్నట్లున్నావు. ఈ సారి కూడా నువ్వే ఫస్ట్ వస్తావు' అంది కావ్య, ఉష మాట లను తప్పించుకోవడానికి,

'భోజనం చేసావా' అంది రాధ.

'దానికి హాస్టల్ భోజనం ఎందుకు. ఏదో స్టార్ హోటల్‌లో మెక్కి ఉంటుంది' అంది ఉష అక్కసుగా.

'మైండ్ యువర్ టంగ్' అంది ప్రశాంతి జోక్యం చేసుకుంటూ.

ఏదో సమాధానం చెప్పబోతున్న ఉషను వారించి 'పద పద' అంటూ తన గదికి తీసుకెళ్ళిపోయింది రాధ.

గదిలోకి వెళ్ళాక 'ఎందుకు ఉషా... లేనిపోని గొడ వలు. మన గురించి ఆలోచించుకోవడానికే మనకున్న సమయం సరిపోదు. ఇంకా ఇతరుల వ్యక్తిగత విషయా లలో మనం జోక్యం చేసుకోవడం ఎందుకు?' అంది ఉష.

'నాకు అర్థమయింది నీ భాధ. వార్డెన్ చూసు కుంటుంది ఆ విషయం. కావ్య పేరెంట్స్‌కి చెప్పి ఆమెను అదుపులో పెట్టుకోమంటుందిలే' అంది రాధ తను చదువుకోవాల్సిన పుస్తకం ఓపెన్ చేస్తూ.

'వార్డెను మునుపటిలా లేదు రాధా. ఆమె ఏమీ చెయ్యలేకపోతోంది. ఇదివరకు ఇలా మగపిల్లలు హాస్ట ల్‌లోకి రాగలిగేవారా. ఇప్పుడు జీపు కూడా హాస్టల్ లోపలికి వచ్చి ఆగుతోంది. నాకు తెలిసి ఇలా జరగడం వార్డెన్‌కి ఇష్టం లేదు. కాని ఆమె భర్త ఆమెను బలవంతంగా ఇవన్నీ భరించేలా చేస్తు న్నాడు' అంది ఉష.

'మనకెందుకు?' చిరాకుగా అంది రాధ.

'మనకెందుకు అంటే ఇక్కడే మనం కూడా ఉంటున్నాం కదా, అందుకు. ఇక్కడ జరిగే విష యాలను చూసి కూడా మౌనంగా ఉంటే ఆ తప్పు మనది కూడా, అందుకు' కోపంగా అంది ఉష.

పుస్తకం మడిచి పక్కన పెడుతూ, 'సరే ఇప్పుడు ఏం చేద్దాం' అంది రాధ.

'కావ్య వాళ్ళ పేరెంట్స్‌కి విషయం చెపుదాం' అంది ఉష.

'ఫైన్ చెప్పు. నాకేం అభ్యంతరం లేదు' అంది రాధ.

'ఈ ప్రశాంతి ఎవరో నీకు తెలుసా?' అడిగింది ఉష.

'తెలియదు. అయినా ఎందుకు తెలుసుకోవాలి' అంది రాధ.

'కళ్ళు, చెవులు ఉన్నాయి కదా. అందుకు తెలుసు కోవాలి. నీకు పుస్తకం కంటే వేరుగా ఒక లోకం ఉందని, దాని కోసమే మనం ఈ పుస్తకాలు చదువుతు న్నామని తెలుసుకోవడం చాలా ముఖ్యం' అంది ఉష.

'సరే, చెప్పు' అంది రాధ నవ్వుతూ.

'ప్రశాంతి ఈ సిటీలోనే పెద్ద బిజినెస్ మాగ్నెట్ కూతురు. ఆమె ఇంటి అవుట్ హౌస్ కూడా మన రూమ్ కంటే బాగుంటుంది' అంది ఉష.

'మరి ఇక్కడెందుకు చేరింది' అంది రాధ ఆశ్చర్యంగా.

'చదువు పైన శ్రద్ధ పెట్టడానికి. ఏం నమ్మటం లేదా, తను మాత్రం అలా అని చెప్పే ఇక్కడ చేరింది. కాని అసలు విషయం ఏమిటంటే ఆ వంశీకి ప్రశాంతికి ఎప్పటి నుంచో ఉంది. వాళ్ళకు ఫ్రీగా కలుసుకునే అవ కాశం ఉంటుంది, అడిగే వాళ్ళు ఎవరూ ఉండరని ఈ హాస్టల్ ఎంచుకుంది' అంది ఉష.

'నిజమా' ఆశ్చర్యంగా అడిగింది రాధ.

'సిటీలో ఎన్నో హాస్టల్స్ ఉండగా ఇందులోనే ఎందుకు చేరిందో తెలుసా. ఈ హాస్టల్ వంశీ వాళ్ళదే. బినామీ ద్వారా నడుపుతున్నారు. వంశీ తాత ఒక మాజీ మంత్రి. వాళ్ళకు చాలా వ్యాపారాలు ఉన్నా యని, వాటిలో చట్టవ్యతిరేకంగా చేసేవే ఎక్కువని అంటారు' అంది ఉష.

'అమ్మో, ఇన్ని విషయాలు ఎలా పట్టావే నువ్వు' అంది రాధ ఆశ్చర్యంగా.

'వాళ్ళు ఈ హాస్టల్‌లో ఏదో చేస్తున్నారు. అది కూడా చట్టవ్యతిరేకమైనదే అంటూ బాంబు పేల్చింది ఉష.

కళ్ళు పెద్దవిచేసి నోరు తెరిచి, శబ్దం రాకుండా నోటిని నొక్కుకుంది రాధ.

'ఇన్ని విషయాలు చుట్టూ జరుగుతుంటే వాటిని గురించి పట్టించుకోకుండా ఉంటానంటే ఎలా? అందునా కావ్య లాంటి మంచి అమ్మాయి అలా చెడ్డ దార్లో పోతుంటే ఆపకుండా ఉండాలంటే ఎట్లా' అంది ఉష.

రాధ చేయి చాచి ఉషకు షేక్ హాండ్ ఇచ్చింది. 'నీకు మంచి సామాజిక స్పృహ ఉంది. అయామ్ ప్రౌడ్ ఆఫ్ యు' అంది ఉష.




పదకొండేళ్ళకే డేటింగ్ చేసిందట!

మహేష్
భట్ కూతురు ఆలియాభట్ పద
కొండు సంవత్సరాలకే డేటింగ్ మొదలు
పెట్టేసిందట! ఈ విషయం ఆలియాభట్
స్వయంగా చెప్పుకు తిరుగుతోంది. కాకపోతే
అప్పుడు తెలిసీ తెలియని వయస్సనీ, ఇప్పుడు
తనలో పరిణతి వచ్చిందని అంటోంది.
డేటింగ్ అంటే క్లారిటీ కూడా
వచ్చిందట!

'పోనీలే, ఇప్పటికైనా అర్థం చేసుకున్నావు అంతే చాలు. కాని ఇది మీ మావయ్యకు కూడా చెప్తే ఎలా ఉంటుంది' అంది ఉష.

'మావయ్యకా, ఎందుకు' అంది రాధ.

'ఆ రోజు మనల్ని హీరోలాగా కాపాడాడు. నాకు అనిపించింది ఇక్కడ జరిగే అవాంఛనీయమైన వాటిని అతనైతే సరిగ్గా ఎదుర్కోగలడు అని ' అంది ఉష.

'వద్దు ఉషా. మావయ్యకు చెప్తే, అమ్మానాన్నాకు కూడా చెప్తాడు. నన్ను హాస్టల్ మాన్పించి ఇంటికి వచ్చె య్యమంటారు. చదువుకోవడానికి ఇబ్బంది అవు తుంది. మరేదైనా ఆలోచించు' అంది రాధ.

'సరేలే ఆలోచిద్దాం' అంది ఉష, తన పుస్తకం తీస్తూ.

'ఓకె చదువుకుందాం' అంది రాధ కూడా తన పుస్తకం తెరిచి చదువు వైపు దృష్టి మళ్ళిస్తూ.

ఆ క్షణంలో ఆమెకు తెలియదు, తన నిర్ణయం వల్ల ఎటువంటి విపరిణామాలు కలగబోతున్నాయో.

(ఇంకావుంది)



# అందాల ఓ చిలుకా...

- గొర్లి శ్రీనివాసరావు

సెల్: 09003160601

10

## యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

## ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల

రాష్ట్రంలో అమ్మాయిలపై పెచ్చుమీరుతున్న అత్యాచారాల వల్ల మీడియాలో పోలీసులపై అవమానకరమైన వ్యాఖ్యలు వస్తున్నాయి. ప్రతిరోజూ రాష్ట్రం నలుమూలలా మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్న వార్తలు వస్తూనే వున్నాయి. అటువంటి విషాదకర వార్తలు లేకుండా తెల్లవారని దుస్థితి కనబడుతుంటే ప్రభుత్వం గానీ, పోలీసులుగానీ ఏమీ చేయలేక ప్రేక్షక పాత్ర వహిస్తున్నాయని మీడియా ఏకిపారేస్తోంది.

ప్రతిపక్షాలు కూడా విమర్శనాస్త్రాలను ఎక్కుపెట్టి ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెడుతున్నాయి. ఫలితంగా పోలీసు వ్యవస్థపై ప్రభుత్వం నుంచి కూడా ఒత్తిడి పెరిగింది. ఎలాగైనా ఆ సీరియల్ కిల్లర్‌ని గుర్తించి అదుపులోకి తీసుకోవాలని పట్టుదలతో ఉన్నారు.

ఈ నేపథ్యంలో డిసిపి జయరాజుని అడిషనల్ కమీషనర్ ఆఫ్ పోలీస్ తన ఛాంబర్‌కి పిలిపించాడు. జయరాజు, తనతో పాటు విక్టర్‌ని వెంటబెట్టుకుని వెళ్ళాడు.

స్టిఫ్‌గా సెల్యూట్ చేసిన తన సహచరుల వైపు డల్‌గా చూసాడు అడిషనల్ కమీషనర్ ఆఫ్ పోలీస్. చేత్తో సైగ చేసి కూర్చోమన్నాడు. ఆయన దేని గురించి ఆలోచిస్తున్నాడో జయరాజుకి అర్థం అయింది. కఠినమైన చట్టాలను ఎన్నింటిని చేసినా స్త్రీలపై అత్యాచారాలకు అడ్డుకట్ట వెయ్యలేకపోతోంది సభ్యసమాజం. ఈ విపరీత ప్రవర్తనకు మూలాలు ఎక్కడ అని మేధావులు నిరంతరం తలలు పట్టుకుంటూనే ఉన్నారు. కానీ వాటిని గురించి పిచ్చాపాటీ మాట్లాడడానికి తమను పిలవలేదు అని జయరాజుకి బాగా తెలుసు. కాని విక్టర్‌కే తెలియదు. ఎన్నో విషయాలు తెలుసుకోవాలనే కుతూహలం ఎప్పుడూ పరవళ్ళు తొక్కు



తుంటూ ఉంటుంది విక్టర్‌లో.

'ఎంత వరకూ వచ్చింది నీ ఇన్విస్టిగేషన్?' అన్నాడు అడిషనల్ కమీషనర్.

నాలుగు టీములను అన్ని డైరెక్షన్స్‌లోనూ పంపించాను సార్. దర్యాప్తు యాక్టివ్‌గా ఉంది సార్. మన ఆఫీసర్లు ఈ వారంలో ఏదో ఒక క్లూ దొరుకుతుందని హోప్‌ఫుల్‌గా ఉన్నారు సార్' అన్నాడు జయరాజు.

'అంటే ఇంత వరకూ ఏమీ దొరకలేదనే కదా నువ్వు చెప్పేది?' అన్నాడు అడిషనల్ కమీషనర్.

'సార్, అది, అది' అంటూ నీళ్ళు నమిలి, 'అవును సార్' అన్నాడు హెల్ప్ లెస్‌గా చూస్తూ.

'ఏమిటిది రాజూ. మన మీద మీడియా ఒక వైపు దుమ్మెత్తి పోస్తుంది. మరోవైపు పొలిటికల్ బాసులు అమ్మనా బూతులు తిడుతున్నారు. అయినా మీకు చీమ కుట్టినట్లు కూడా లేకపోతే ఎలాగయ్యా?'

'అలా కాదు సార్. మా శక్తి వంచన లేకుండా కష్ట పడుతున్నాము, కావాలంటే విక్టర్‌ని అడగండి సార్' అన్నాడు జయరాజు.

'ఏంటి ఈ విక్టర్ నీకు సాక్ష్యమా? బాగుందయ్యా, మంచి సాక్షినే పెట్టుకున్నావు' అన్నాడు అడిషనల్ కమీషనర్ చిరాగ్గా.

'నిజం సార్. ఈ కేసు గురించి సార్ బాగా కష్ట పడుతున్నారు. పక్క రాష్ట్రాల నుంచి ఎవరైనా ఇలాంటి లక్షణాలు ఉన్న నేరస్తులు ఉన్నారా అని కూడా చూస్తున్నారు. కానీ నాకు ఇంకో డౌట్ ఉంది సార్. అది కూడా మా సార్‌కి చెప్పాను' అన్నాడు విక్టర్.

## జరిగిన కథ

మైనర్‌బాలిక ప్రజ్ఞపై అత్యాచారానికి పాల్పడి ఆమె మరణానికి కారకుడైన డి ఐ జీ ర్యాంకు పోలీసు అధికారి మనోహర్ కేసును డీల్ చేస్తోంది సీత. ఆమె ఒక సీనియర్ అడ్వొకేట్ దగ్గర జూనియర్‌గా చేస్తోంది. సీతను కోర్టుకు రానీయకూడదని మనోహర్ చేసిన కిడ్నాప్ ప్లాన్‌ను రామ్ భగ్నం చేసి ఆమెను సురక్షితంగా కోర్టుకు చేర్చాడు.

తర్వాత రామ్ డిటెక్టివ్ జేమ్స్ దగ్గర సహాయకునిగా చేరి ప్రజ్ఞకేసులో సాక్ష్యాలు సేకరించే అసైన్‌మెంట్ చేపడతాడు. జేమ్స్ ఆఫీసులో సీతా,రామ్ తారసపడతారు. అప్పట్నించీ ఈ కేసులో సాక్ష్యాల సేకరణకు రామ్‌కు అన్ని విధాలా సహాయపడుతూ ఉంటుంది సీత. ఈ క్రమంలో వారి మధ్య సాన్నిహిత్యం ఏర్పడుతోంది. వారికి సన్నిహితంగా ఉంటున్న మస్తాన్ కూడా ఎంతో ఆసక్తితో ఈ కేసులో మనోహర్ నుంచి సాక్ష్యం రాబట్టేందుకు ఒక విఫల యత్నం చేస్తాడు. అసలు ప్రజ్ఞ కుటుంబం ఎలా నాశనమైపోయిందో రామ్,మనోహర్‌లకు కూర్చోబెట్టి పూసగుచ్చినట్టు చెబుతుంది సీత. మరోవైపు కావ్య, ప్రశాంతిలను అడ్డం పెట్టుకుని వంశీగ్యాంగ్ లేడీస్ హాస్టల్‌లో పాగా వేస్తుంది.

తర్వాత...

'ఏమిటది?' అన్నాడు అడిషనల్ కమీషనర్ కొంచెం అనుమానంగా చూస్తూ.

'ఏమీ లేదు సార్. పోయిన సారి మీరు మీటింగ్ పెట్టినాక 'నీగ్రో ఫోబియా' గురించి సైకాలజిస్టులను వాకబు చేసాను. నలుగురు మెంటల్ డాక్టర్లను కూడా విచారించాను. అప్పుడే నాకు ఈ అనుమానం వచ్చింది' అన్నాడు విక్టర్ పెద్ద డిటెక్టివ్ లాగా బిల్డప్ ఇస్తూ.

'అదేదో తిన్నగా చెప్పి చావు, ఊరికే నా టైమ్ వేస్ట్ చేయకుండా' అన్నాడు అడిషనల్ కమీషనర్.

'అదే చెప్తున్నా సార్. మెంటల్ పేషెంట్ ఎవరైనా తప్పించుకుని ఉంటాడా' అని నా అనుమానం సార్' అన్నాడు.

'ఓహో అలాగా, మరి ఎవరైనా మిస్ అయ్యారేమో విచారించలేదా?' అడిగాడు అడిషనల్ కమీషనర్ కాస్త ఎగతాళిగా.

ఆయన వ్యంగ్యంగా మాట్లాడాడు అని కూడా గుర్తించని విక్టర్ ఉత్సాహంగా చెప్పాడు, 'కనుక్కున్నాను సార్, కాని గత కొద్ది నెలలుగా మిస్ అయిన మెంటల్ పేషెంట్లు ఎవరూ లేరు అన్నాడు విక్టర్.

'ఇటువంటి అసిస్టెంట్లు ఉంటే నీ ఇన్విస్టిగేషన్ సవ్యంగా నడిచినట్లే. నెక్రో ఫిలియాని నీగ్రో ఫోబియా చేసాడు. మెంటల్ పేషెంట్లను మర్డరర్లను చేస్తున్నాడు. మనం కష్టపడి ఎవరినైనా పట్టుకుంటే డిఫెన్స్ లాయర్ వాడికి పిచ్చి అని చెప్పి శిక్ష తప్పించి మనల్ని పిచ్చాళ్ళను చేస్తుండటం చూసాం కానీ ఈ విక్టర్ డైరెక్ట్‌గా



నన్నే పిచ్చొడిగా జమ కట్టేసాడు' అన్నాడు అడిషనల్ కమీషనర్ కోపంగా.

'క్షమించండి సార్, విక్టర్ సిన్సియర్ ఆఫీసర్. కొంచెం మాటలు ఎక్కువ అంతే. కానీ సార్ నేను మన నైబరింగ్ స్టేట్స్ కూడా కాంటాక్ట్ చేస్తున్నాను' అన్నాడు జయరాజు.

'ఎందుకు?'

'సిమిలర్ ఇన్సిడెంట్స్ మన రాష్ట్ర బోర్డర్లలో ఏమైనా రికార్డ్ అయ్యాయా అనేది వెరిఫై చేసుకోవ డానికి. ఒక వేళ అలాంటి కేసులు ఉంటే వాటిలో వారి కేమైనా ఆధారాలు లభించాయా అన్నది నా ఉద్దేశం సార్' అన్నాడు.

'గుడ్ ఆ లైన్‌లో ప్రొసీడ్ అవ్వండి' అన్నాడు అడి షినల్ కమీషనర్.

'ఇంకో విషయం కూడా ఉంది సార్' అన్నాడు జయరాజు.

'ఏమిటది?'

'ఇది జస్ట్ నా అనుమానం సార్. ఒక చిన్న ఊహ, అదే సార్, నా ... హంచ్...' ఇంకా ఏదో చెప్పబోతుంటే మధ్యలో అడిషనల్ కమీషనర్ ఛాంబర్‌లోకి ఎంటర్ అయ్యాడు మనోహర్.

అంతా లేచి నుంచున్నారు. చేత్తో సైగ చేసి కూర్చో మంటూ, 'ఏమిటి జయరాజ్ ఏదో హంచ్ అంటు న్నావు' అన్నాడు మనోహర్.

'ఏమీ లేదు సార్ మహిళల అత్యాచారాల కేసు డిస్కస్ చేస్తున్నారు సార్. ఆ విషయం మాట్లా డుతూ...' అన్నాడు జయరాజు.

'చెప్పవయ్యా చెప్పు పర్లేదు' అని ప్రాంప్ట్ చేసాడు అడిషనల్ కమీషనర్.

'ఏమీ లేదు సార్ నా హంచ్ ఏమిటంటే ఒక వేళ ఆర్గనైజ్‌డ్ క్రిమినల్ గ్యాంగ్ ఏదైనా మనల్ని తప్పుదారి పట్టించడానికి ఇలా చేస్తున్నారా అని అనుమానం

**ప్రజ్ఞ కేసు వాదనలు ముగింపు దశకు వచ్చాయి. కానీ ఎలాంటి సాక్ష్యాధారాలు లభించలేదు. సీతను బోనులో నిలబెట్టి కామిని విచారిస్తోంది. రామ్ కోర్టు గ్యాలరీలో కూర్చుని వింటున్నాడు. ఆ రోజు జరిగిన సంఘటనను సీత వివరించింది. అలా వివ రిస్తుంటే, వింటున్న రామ్‌కి ఏదో సాక్ష్యం మెదడులో తళుక్కున మెరిసింది.**

సార్' జయరాజు.

'ఎనీ సపోర్టింగ్ ఎవిడెన్స్?' అడిగాడు మనోహర్.

'ఈ మధ్య డ్రగ్ ట్రాఫికింగ్ గురించి కొంత ఫోకస్ పెరిగింది సార్. పైనుంచి స్పెషల్ టీమ్స్ కూడా వచ్చాయి. వాటి ఇన్వెస్టిగేషన్ నుంచి మనలని డైవర్ట్ చేయడానికి వాళ్ళే ఏమైనా ఇవి చేస్తున్నారా అని కొంచెం సందేహం సార్' అన్నాడు జయరాజు. మనో హర్ ముందు ఆ అనుమానాలని బయటకు చెప్పడం ఇష్టం లేదు. మనోహర్ క్రెడెన్షియల్స్ అంత నమ్మదగ్గవి కావని డిపార్ట్‌మెంట్‌లో అందరికీ తెలుసు. అందుకే ఆ విషయాన్ని ఓపెన్‌గా డిస్కస్ చేయడానికి అతనికి ఎందుకో బెరుకుగా అనిపించింది. నుదుటికి పట్టిన చెమటను హాండ్ కర్చీఫ్‌తో మెల్లగా తుడుచుకున్నాడు.

'బుల్ షిట్ జయరాజు. మీకు రిఫ్రెషర్ కోర్సు అవ సరం. మీ థింకింగ్ సరిగా లేదు'అన్నాడు మనోహర్ సీరియస్‌గా.

రిఫ్రెషర్ కోర్సు అనగానే జయరాజుకి కాళ్ళు చల్ల బడ్డాయి. 'అబ్బే లేదు సార్ ఇది ఒక పాసింగ్ డౌట్ అంతే. అంత కంటే ఏమీ లేదు సార్' అన్నాడు గబగబా.

'ఓకే, మీరు నేను చెప్పిన లైన్‌లో ఇన్వెస్టిగేషన్ చేయండి. లేని పోని కాశీ మజిలీ కథలు చెప్పకండి నాకు' అన్నాడు అడిషనల్ కమీషనర్.

మానం గనుక నిజమైతే తన ఉనికికి తీవ్రమైన ప్రమాదం ఉండే అవకాశం ఉందని అనిపించింది అత నికి. అందుకే ఇక ఒక్క క్షణం కూడా అక్కడ ఉండలేక లేచి వచ్చేసాడు.

ఇక నుంచి ప్రతి అడుగు చాలా జాగ్రత్తగా వేయాల్సి ఉంటుంది. తన ఇన్వెస్టిగేషన్ గురించి వివరా లను సేకరించడానికి మనోహర్ ప్రయత్నిస్తాడని కూడా అర్థమయింది అతనికి.

జయరాజు తనకు ఏమీ సమాధానం చెప్పక పోయేసరికి తన ధోరణిలో తాను మాట్లాడుతూ 'మన డిపార్ట్‌మెంట్ అంతా ఈ కిల్లర్ వెంట పడితే వారి గురించి ఎవరూ ఆలోచించరని, వాళ్ళ పనులు నిరా టంకంగా చేసుకోవచ్చని వాళ్ళ ఉద్దేశమనుకుంటా' అన్నాడు విక్టర్.

'ఇక ఆ డైరెక్షన్‌లో మనం చేయగలిగేదేముంది. డిపార్ట్‌మెంట్ దృష్టిని సక్సెస్‌ఫుల్‌గా ఈ హత్యల వైపు మళ్ళించారు కదా! ఎక్కడ చూసినా ఈ అమ్మాయిల హత్యల గురించే డిస్కషన్ నడుస్తోంది' అన్నాడు జయరాజు.

'సార్ మీరన్నా చెప్పండి ఆ మనోహర్ దుర్మార్గుడు సార్. కాని వాడికి ఎప్పుడో ఎదురుదెబ్బ తగులు తుంది. అప్పుడుంటుంది మజా' అన్నాడు విక్టర్ గొంతు తగ్గించి.

తన ఛాంబర్‌లోకి ఎంటర్ అవుతూ, 'కొంచెం జాగ్రత్తగా ఉండు విక్టర్! నువ్వు మాట్లాడేది మామూలు మనిషి గురించి కాదు' అన్నాడు జయరాజు.

'అసలు వాడు మనిషే కాదు సార్. ఏమనుకోకండి ఇలా అన్నానని. వాడిపైన ఒక అమ్మాయి కేసు పెట్టి ఫైట్ చేస్తోంది. దేవుడు దయ తలచి వాడికి శిక్షపడేలా చెయ్యాలి, మన డిపార్ట్‌మెంట్‌కి పట్టిన చీడ కొంతైనా పోతుంది. నన్ను మీరేమనుకున్నా ఇదే నేను చెప్పాల నుకునేది' అన్నాడు విక్టర్.

'సరే ఇక ఈ టాపిక్ వదిలి పెట్టి మనకు ఇతర స్టేట్ల నుంచి ఏమైనా ఇన్ఫర్మేషన్ దొరికిందేమో చూడు' అన్నాడు జయరాజు విక్టర్‌ని డిస్మిస్ చేస్తూ.

'ఎస్ సార్' స్టిఫ్‌గా శాల్యూట్ చేసి గది బయటకు నడిచాడు విక్టర్.

***

జయరాజు అనుమానం విన్నాక మనోహర్ మన సులో ఎన్నో ఆలోచనలు చెలరేగాయి. కురుణాకర్ దేని కైనా తెగించగలడు అని అతనికి తెలుసు. పైకి సాధు జీవిలా కనిపించినా అతని అడ్డాలో క్రిమినల్స్ చాలా మంది ఉన్నారని మనోహర్‌కి తెలుసు. తన వ్యాపా రాన్ని పోలీసులు పసిగట్టకుండా ఇలాంటి డైవర్షన్ సృష్టించే చాకచక్యం అతనికి ఉంది. కాని అలా చేసే ముందు తనతో చర్చించాలి కదా!

ఆ విషయం గురించి ఆలోచిస్తున్న కొద్దీ మనో హర్‌లో భయం, కోపం చెట్టాపట్టాలు వేసుకుని పెరి గాయి. ప్రమోషన్‌కి దగ్గరలో ఉన్న తనకు రిస్క్ తీసుకో వడం ఇష్టం లేదు. పదవి చిక్కిన తర్వాత విషయం వేరు. చేతిలో అపరిమితంగా అధికారం ఉన్నప్పుడు శత్రువు నోరెత్తలేడు. ఎదిరిస్తే తొక్కిపారేస్తాడు తను. తనలోని కర్కశత్వం అందరికీ తెలుసు.

కాని తనకు తెలియకుండా తన వెనుక ఏదో జరు గుతోంది అనే ఆలోచనే అతన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. కరుణాకర్ తనను సైడ్ లైన్ చేయడం తనకు పనికి వచ్చే అంశమా, లేక తనకు సమస్య తెచ్చే అంశమా అన్న ఆలోచన తెగలేదు మనోహర్‌కి. డైరెక్ట్‌గా అడిగితే బాగుంటుందా లేక తన మనుషులతో ఇంటెలిజెన్స్



## ఆలోచించదట!

'ప్రేమకథా చిత్రం' ద్వారా తెలుగువారికి పరిచయ మైన నందిత ప్రస్తుతం తెలుగులో రెండు, కన్నడంలో ఒక సినిమా చేస్తూ యమ బిజీగా వుంది. తను ఏ భాషలోనైనా సరే చేస్తానని, భాష గురించి ఆలోచించననీ, అది ఒక సమస్యే కాదని అంటోంది నందిత! స్క్రిప్టు విషయంలో మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ కాంప్రమైజ్ కాను అని చెబుతోంది.

'అలాగే సార్. మేము వస్తాం సార్' అంటూ విక్టర్‌కి సైగ చేసి లేచాడు జయరాజు. మళ్ళీ తమ బాసులిద్దరికీ స్టిఫ్‌గా సెల్యూట్ చేసి ఆ ఛాంబర్ నుంచి బయట పడ్డారు.

'మీ సందేహం కరెక్టే అయుంటుంది సార్' అన్నాడు విక్టర్, జయరాజుకి ఒక అడుగు వెనకగా నడుస్తూ. అతనికి జయరాజుపైన హీరో వర్‌షిప్ ఉంది. పోలీసు శాఖలో నిజాయితీగా పనిచేస్తున్న అధికారు లలో అతను ముందుంటాడు అని విక్టర్‌కి నమ్మకం. అందుకే ఎలాగైనా తన బాస్‌కి ఈ కేసు పరిష్కరించ డంలో సాయపడాలి, దానితో బాసుకి మంచి పేరు రావాలని మనసారా కోరుకుంటున్నాడు విక్టర్.

కాని జయరాజుకి వచ్చిన అనుమానం గనుక నిజం అయితే ఈ తీగ లాగితే ఏ డొంక కదులుతుందో అని మనసులో భయం కూడా లేకపోలేదు అతనికి.

అదే భయం జయరాజుకి కూడా ఉంది. తన అను మానం గురించి చెప్పినప్పుడు మనోహర్ ముఖంలో మెదిలిన భావాలను గమనించాడు అతను. తన అను

గేదర్ చేస్తే మంచిదా అని ఆలోచించాడు.

తన మనుషులపై ఆధారపడటమే మంచిది అని నిర్ణయానికి వచ్చాడు.

సెల్ ఫోన్ ఎత్తి రింగ్ చేసాడు మనోహర్.

***

ఆ రోజు కోర్టు ఆవరణ ఎప్పటిలాగే జనాలతో నిండుగా ఉంది. మనోహర్ తన భార్య కామినితో సహా రావాల్సిన సమయానికంటే పది నిముషాలు ముందుగానే వచ్చి కోర్టులో కూర్చున్నాడు. ఆ రోజు 'కాజ్ లిస్టు'లో ప్రజ్ఞ కేసు మూడవది. ఆ రోజు ప్రజ్ఞ కేసులో వాదనలు ముగింపుకి వస్తాయి. న్యాయమూర్తి కోర్టులో జడ్జిమెంట్ చెప్పేయవచ్చు లేదా రిజర్వ్ చేయొచ్చు. కేసులో ఎలాంటి బలమైన సాక్ష్యాధారాలు లేని కారణంగా జడ్జిమెంట్ మనోహర్‌కి అనుకూలంగా వస్తుంది అనేది కామిని ఊహ.

అందుకే మనోహర్, కామిని ఉత్సాహంగా కనిపిస్తున్నారు. ఎప్పుడూ డార్క్ గ్లాసెస్ ధరించే మనోహర్, ఆ రోజు అవి లేకుండా కనిపిస్తున్నాడు. తన కళ్ళల్లో కనిపించే ఎగతాళిని, హేళనను సీత చూసి అవమానపడాలనే ఉద్దేశ్యం అతనిది.

కోర్టులో రామ్, మస్తాన్, సీత తండ్రి ఆనంద్ కూడా కూర్చుని ఉన్నారు. తను ఏ రకమైన సాక్ష్యాన్ని కనుక్కోలేనందుకు రామ్‌కి గిల్టీగా వుంది. తనపై జేమ్స్ గాని, సీత గాని ఎంతో నమ్మకం పెట్టుకున్నారు. అయినా ఏ చిన్న సాక్ష్యాన్ని తను సంపాదించలేకపోయాడు. ఛ. అనుకుంటున్నాడు మనసులో. అతని మనసులోని బాధ మొఖంలో లీలగా గోచరిస్తూనే ఉంది.

సాక్ష్యం సంపాదించలేక పోయినందుకు రామ్ మదనపడుతూ ఉన్నాడని సీత గమనించింది. తను సాక్ష్యం సంపాదించడంలో విఫలమయినట్లు తనకు చెప్పలేక రామ్ బాధపడుతున్నాడని సీతకు అర్ధమయింది.

కాని సీత మాత్రం ధైర్యంగానే కనబడుతూ ఉంది. ఈ కోర్టులో కేసు ఓడిపోయినా తన న్యాయ పోరాటాన్ని ఆపకుండా ఇంకా పై స్థాయికి తీసుకు వెళ్తానని రామ్‌తో ధృడంగా చెప్పింది. న్యాయాన్ని గెలిపించడానికి తాను సుప్రీం కోర్టుకైనా వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నానంది. రామ్ కూడా తోడవడంతో ఎప్పటికైనా తను ఆశించినట్లుగా న్యాయం గెలుస్తుందనే నమ్మకం ఉందని అంది. దానితో రామ్ కాస్త ఊరట చెందాడు.

మొదటి రెండు కేసులు త్వరత్వరగా వాయిదాలు పడ్డాయి.

ప్రజ్ఞ కేసులో చిట్టచివరి వాదనలు మొదలయ్యాయి. కేసు వాదించడానికి లేచిన సీత ఒకసారి తన వాళ్ళవైపు చూసింది. ఆనందరావు ప్రోత్సాహంగా నవ్వాడు. కాని ఆ నవ్వులో ఉండాల్సినంత జీవం లేదు. అంతలో చిన్నగా పొడి దగ్గు వినిపించి చురుకుగా అటు చూసింది సీత. మనోహర్ ఆమె వైపు నవ్వుతూ చూస్తున్నాడు. ఆ నవ్వు చూసి ఆమెకు ఒళ్ళంతా కారం పూసుకున్నంత ఇరిటేషన్ కలిగింది. చిరాకుగా మొఖం పక్కకు తిప్పుకుంది సీత. ఏదో సాధించిన ఆనందంతో హేళనగా నవ్వుకున్నాడు మనోహర్.

కోర్ట్ రూమ్‌లో సీతను క్రాస్ ఎగ్జామిన్ చేయడం ప్రారంభించింది కామిని. ఆమె ప్రశ్నలకు సమాధానంగా 'ఆ రోజు' జరిగిన విషయాల్ని వివరంగా చెప్పడం మొదలుపెట్టింది.

''మనోహర్ ప్రజ్ఞను బలవంతం చేసాడంటున్నావు. మరి ప్రజ్ఞ ఏమీ చేయకుండా అక్కడే ఎందుకు ఉంది.'' అని అడిగింది కామిని వ్యంగ్యంగా.

ఆ విషయాలను ఎన్నో సార్లు విన్న రామ్ మళ్ళీ తన మస్తిష్కాన్ని కేంద్రీకరించి కనులు మూసుకుని ఆనాడు జరిగిన దానిని తన మనోనేత్రంతో చూడడానికి ప్రయత్నించాడు.

జరిగినదంతా అతను మూసిన కళ్ళ వెనుక సాక్షాత్కరించింది.

ఆడపిల్లలిద్దరూ సాయంత్రం టెన్నిస్ అసోసియేషన్‌కి వెళ్ళి కోచ్‌ని కలిసారు. కోచ్ వాళ్ళిద్దరిని ఆఫీసుకి వెళ్ళి ప్రెసిడెంట్‌ని కలిసి రమ్మన్నాడు. అసోసియేషన్ ప్రెసిడెంట్ అంటే మనోహర్ అని, అతనో పెద్ద పోలీస్ ఆఫీసర్ అని వాళ్ళకు తెలుసు. అంత పెద్ద పోలీస్ ఆఫీసర్‌ని కలవాలంటే, ప్రజ్ఞ కొంచెం బెరుకుగా ఫీలయింది.

'ఫరవాలేదు, ఆయన కూడా మన డాడీ లాగే అనుకో' అంటూ ధైర్యం చెప్పింది సీత. అంతేకాదు 'ఆయన మన క్లాస్‌మేట్ మదన్ డాడీ, తెలుసా' అని చెప్పింది.

కోర్టు హాల్లో సీత ఆ విషయం చెప్పినప్పుడు తన కొడుకు మదన్ పేరు సీత తీసుకురావడం మనోహర్‌కి నచ్చలేదు. మొహం చిట్లించి కాస్త కోపంగా చూసాడు సీతవైపు.

కళ్ళు మూసుకుని ఉన్నా మనోహర్ మనసులో మెదిలే భావాలను రామ్ లోని సైకాలజిస్టు చదవగలిగాడు. అతని పెదాలపై సన్నటి నవ్వు క్షణకాలం మెరిసి మాయమయింది. తన మనసుని మళ్ళీ ఆనాటి దృశ్యమాలికపైకి మరలించాడు రామ్.




### కంప్లైంట్

ఓ అందమైన అమ్మాయి కోపంగా వచ్చింది. లైబ్రేరియన్‌ని కలిసింది.



''మీకో కంప్లైంట్ ఇద్దామని వచ్చాను.''


''చెప్పండి మేడం.''

''గతవారం నేను తీసుకున్న పుస్తకం అస్సలు బాగాలేదు. చదవలేకపోయానంటే నమ్మండి.''

''ఏమయింది మేడం?''

''పుస్తకంలో క్షణానికో పాత్ర. కథన్నదే లేదు.''

''ఓ అదా! అయితే మీరు తీసుకెళ్ళింది, టెలిఫోన్ డైరెక్టరీ అయి ఉంటుంది.''




టెన్నిస్ కోర్టుకు కొంచెం దూరంలో ఉన్న మనోహర్ బంగళా వైపు నడుస్తున్నారు పిల్లలిద్దరూ. ఆ బంగళాకు టెన్నిస్ కోర్టుకి మధ్య ఎత్తైన ఐరన్ మెష్ ఉంది. ఒక చోట ఆ మెష్‌కి చిన్న ద్వారంలా ఉంది. దాన్నుంచే వాళ్ళిద్దరూ కోర్టు బయటకు వెళ్ళారు. గుబురుగాఉన్న చెట్లతోను దారి పొడవునా ఇరువైపులా ఉన్న రకరకాల మొక్కలతో అందంగా ఉంది బంగళాకు వెళ్ళే దారి.

బంగళాకు ఆనుకుని ఉన్న గ్యారేజిని టెన్నిస్ అసోసియేషన్ ఆఫీసుగా వాడుతున్నాడు మనోహర్. దానిలో రెండు పెద్ద సోఫాలు నాలుగు కుర్చీలు ఉన్నాయి. ఒక చిన్న టేబుల్ ఒక హైటెక్ ఎగ్జిక్యూటివ్ చైర్ ఉన్నాయి. సర్టిఫికెట్లు కొన్ని ఫ్రేములు కట్టి గోడలకి వేలాడుతున్నాయి. నాలుగైదు షీల్డులు ఒక పక్కనే ఉన్న గ్లాస్ అల్మారాలో దర్పంగా కనిపిస్తున్నాయి.

టెన్నిస్ షార్ట్సులో తన ఆఫీసుకి వచ్చిన పిల్లలను చూసాడు మనోహర్. ప్రజ్ఞను ఆ డ్రస్సులో చూడగానే స్కూల్ క్రీడల ఫంక్షన్ బహుమతి ప్రదానంలో ఆమెను చూసిన విషయం గుర్తుకి వచ్చి అతనిలో కాంక్ష చెలరేగింది.

పిల్లలిద్దరూ అసోసియేషన్‌లో చేరడానికి వచ్చారని తెలుసుకుని, సీతను వెళ్ళి కోచ్‌ని వెంటబెట్టుకుని రమ్మన్నాడు. సీతతో పాటు ప్రజ్ఞ కూడా వెళ్ళబోతుంటే 'నువ్వుండు, ఆమె వెళ్ళి వస్తుంది' అన్నాడు. సీత ఒక్కతే బయటకు వెళ్ళింది.

'అప్పుడు ఒంటరిగా ఉన్న ప్రజ్ఞపై అత్యాచారం చేయబోయాడు మనోహర్' అంది సీత.

'అబ్జక్షన్ యువరానర్. తను ఆ సమయంలో అక్కడ లేదని చెప్తోంది. మరో పక్క నిరాధారంగా నిందారోపణ చేస్తోంది. ఊహలు సాక్ష్యంగా చెల్లవు' అంది కామిని.

'ఇవి ఊహలు కావు. నా ఫ్రెండ్ ప్రజ్ఞ నాతో ఆ రోజు స్వయంగా చెప్పిన విషయాలు' అంది సీత.

'అబ్జక్షన్ ఓవర్ రూల్డ్' అన్నారు న్యాయమూర్తి.

'థాంక్యూ యువరానర్' అంటూ, తను ఆఫీసు నుంచి బయల్దేరి టెన్నిస్ కోర్టులో ఉన్న కోచ్‌ని పిలుచుకు రావడానికి వెళ్ళినప్పుడు జరిగిన విషయాలను గురించి మళ్ళీ చెప్పడం ప్రారంభించింది సీత.

ప్రజ్ఞను 'ఏమిటి అంత దూరంగా నుంచున్నావు ఇలా నా దగ్గరకు రా' అని పిలిచాడు మనోహర్.

భయం భయంగా అతనికి దగ్గరగా వెళ్ళింది ప్రజ్ఞ.

''నువ్వు టెన్నిస్ బాగా ఆడతావట. మీ ప్రిన్సిపాల్ చెప్పింది. నువ్వు రెగ్యులర్‌గా ప్రాక్టీస్ చేస్తే నిన్ను పెద్ద స్టార్‌ని చేస్తాను. అయితే ఇక్కడ నాకు నచ్చినట్లు ఉండాలి, కోపం తెప్పించగూడదు'' అన్నాడు కుర్చీలో నుంచి లేచి ముందుకి వచ్చి టేబుల్ చివర కూర్చుంటూ.

''సరే'' అంది ప్రజ్ఞ.

ఆమె చెయ్యి పట్టుకుని దగ్గరకు లాక్కుని ''నీ వెయిట్ ఎంత?' అంటూ ఆమె నడుము చుట్టు చేయి వేసి నిమిరాడు మనోహర్.

అతని స్పర్శలో ఏదో తేడా గమనించిన ప్రజ్ఞ కొంచెం ఇబ్బందిగా కదులుతూ దూరంగా జరిగింది.

మనోహర్ ఆమెను ఏవో మాటలలో పెడుతూ తన దౌష్ట్యాన్ని కొనసాగిస్తున్నాడు. ప్రజ్ఞ ఇక తట్టుకోలేక విడిచి పెట్టమని గట్టిగా అరుస్తుంది. అంతలో సీత వెనక్కి తిరిగి వస్తూ ప్రజ్ఞ గొంతు విని పరిగెత్తుకుంటూ వచ్చి గుమ్మంలో ప్రత్యక్షమయింది.

బలవంతంగా ప్రజ్ఞను ముద్దు పెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్న మనోహర్ ఆమెను చూసి తడబడ్డాడు. అదే సమయానికి అతని పట్టు నుంచి విడిపడడానికి ప్రయత్నిస్తూ గింజుకుంటున్న ప్రజ్ఞ అతన్ని ఒక్క తోపు తోసింది. అధాట్టుగా ఆమె తోసేసరికి అన్‌బాలెన్స్ అయిన మనోహర్ పక్కన ఉన్న సోఫాలో పడ్డాడు.

ఎప్పుడూ లేనిది తనకు అలా అవమానం జరిగినందుకు కోపంతో రెచ్చిపోయాడు మనోహర్. ముందుగా తన కోపాన్ని సీత పైన చూపించాడు.

''కోచ్‌ని వెంటబెట్టుకుని రమ్మంటే ఒక్కదానివే వచ్చావే, వెళ్ళు. వెళ్ళి అతన్ని వెంట బెట్టుకుని రా'' అని సీతపై గట్టిగా అరిచాడు. జరుగుతున్నదేమిటో అరక్షణంలో గ్రహించిన సీత అతని కేకలను పట్టించుకోకుండా 'ఏమయింది ప్రజ్ఞా?' అంది గట్టిగా.

తన స్నేహితురాలు తోడుగా ఉంది అనేసరికి ప్రజ్ఞకు ఎక్కడలేని తెగింపు వచ్చింది. అక్కడ ఒక్క క్షణం కూడా ఉండడానికి ఇష్టపడని ప్రజ్ఞ వెళ్ళిపోవడానికి సిద్ధమై తన రాకెట్ తీసుకుంది. ప్రజ్ఞను ఆపడానికి లేచి చెయ్యి చాచాడు, మనోహర్.

హఠాత్తుగా ఆమెకు తన అన్న ఫణి చెప్పిన ఒక విషయం గుర్తుకి వచ్చింది. ఆత్మరక్షణ కోసం కొన్ని చిట్కాలు చెప్పేటప్పుడు చెప్పాడు ఆ విషయం. మోకాలి ఎముకపై తగిలే దెబ్బ చిన్నదైనా నొప్పి ఎక్కువగా ఉంటుందనేదే ఆ చిట్కా. తనను పట్టుకున్న మనోహర్ నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తోన్న ప్రజ్ఞకు ఆ చిట్కా గుర్తుకు వచ్చింది. వెంటనే తన కాలికున్న స్పోర్ట్స్ షూలతో మనోహర్ కుడికాలి మోచిప్పకు రెండంగుళాల కింద గట్టిగా తన్నింది. దాంతో భరించలేని నొప్పి పుట్టి బాధగా అరుస్తూ సోఫాలో కూలబడ్డాడు. అదే అదనుగా పిల్లలిద్దరూ అక్కడి నుంచి పారిపోయారు.

దారిలో సీతకు జరిగిన విషయం చెప్పి ఏడ్చింది ప్రజ్ఞ. ఇంట్లో చెప్పకూడదు అనుకున్నారు.

మనోహర్‌ని ప్రజ్ఞ కాలితో తన్నిందని అప్పుడు అతను సోఫాలో పడ్డాడని సీత చెప్పడంతో, ఆ పాయింట్‌పై ఆమెను క్రాస్ చేసింది కామిని. ' ఒక పోలీస్ ఆఫీసర్‌ని ఒక తన్నుతో కింద పడేయడం, అదీను ఒక పద్నాలుగు ఏళ్ల పిల్ల అలా చేయడం వినడానికే ఎంత విడ్డూరంగా ఉందో!' వెక్కిరింతగా అంది కామిని.

'కాలుతో తన్నడమే కాదు ప్రజ్ఞ తన టెన్నిస్ రాకెట్‌తో అతని మొఖంపై కొట్టింది' అని చెప్పింది సీత.

ఆ మాట వినగానే రామ్ కనుబొమ్మలు ముడి పడ్డాయి. ఏదో విషయాన్ని గుర్తుకి తెచ్చుకోవడానికి ఆలోచనలో పడ్డాడు.

'ఇది ఇంకా హాస్యాస్పదంగా ఉంది. జరగనిదాన్ని జరిగినట్లుగా వర్ణించడానికి ఒకదాని వెంట మరొకటి కట్టు కథలు అల్లాల్సి వస్తోంది పాపం' అని కామెంట్ చేసింది కామిని.

'నేను నిజమే చెప్తున్నాను' అంది సీత కాస్త అసహనంగా.

'సరే, ఆ తర్వాత ఏమి జరిగింది' అంది కామిని వ్యంగ్యంగా.

'మేమిద్దరం పరిగెత్తి పారిపోయాం అంది, సీత.

'అలా మీరు పారిపోవడాన్ని మరెవరైనా చూసారా?'

'చూసారేమో! మేం గమనించలేదు'.

'ఒకే ఒక్కరి మాట ఆధారంగా పరువు ప్రతిష్ఠలున్న ఒక బాధ్యత గల ప్రభుత్వాధికారిని ఇన్నేళ్ళుగా కోర్టు చుట్టూ తిప్పడం అన్యాయం'' అని వాదించింది కామిని. లంచ్ టైమ్ అయింది. కోర్టు లంచ్ బ్రేక్ తీసుకుంది.

సీత దగ్గరకు వెళ్ళాడు రామ్.

'ఏమిటో ఆడపిల్లలకు రక్షణ ఇవ్వలేని స్థితిలో మన నాగరిక సమాజం ఉంది' అని నిట్టూర్చింది సీత.

'ఫరవాలేదు బాధపడకు' అన్నాడు రామ్.

'బాధపడక ఏం చేయగలం రామ్. ప్రత్యర్థి అన్ని విధాలా బలమైనవాడు. అందుకే మనం ఎన్ని ప్రయత్నాలు చేసినా న్యాయం గెలవకుండా అడ్డుపడగలుగుతున్నాడు. ఎలాగైనా ప్రజ్ఞ ఆత్మకు శాంతి చేకూరే వరకు ఊరుకోను' పట్టుదలగా అంది సీత.

'అంటే ఈ కేసు ఈ రోజు ఫైనల్ అవ్వొచ్చు అంటావా' అన్నాడు రామ్.

'అవును రామ్. నువ్వు చాతనైనంత ప్రయత్నం చేసావు. కాని ఉపయోగం లేకపోయింది. ఫరవాలేదులే' అంది సీత రామ్‌కి ఉపశమనం కలిగించాలి అనే ఉద్దేశంతో.

'నేనొక సాక్ష్యం సంపాదించాను. అది తెచ్చి నీకు ఇచ్చే వరకు ఆర్గ్యుమెంట్స్ ఆపనివ్వకు' అన్నాడు రామ్. పక్కనే ఉన్న మస్తాన్ ఆశ్చర్యంగా చూసాడు రామ్ వైపు.

'నిజమా? ఏమిటది? అంది సీత ఉత్సాహంగా.

'చెప్తాను కొంచెం ఓపిక పట్టు' అన్నాడు రామ్.

'సరే' అంది సీత.


రామ్ మస్తాన్‌కి సైగ చేసి హడావుడిగా బయటకు వెళ్ళాడు. మస్తాన్ కూడా పరుగులాంటి నడకతో రామ్ వెంట వెళ్ళాడు. ఇద్దరూ బైక్‌పై బయల్దేరారు.


(ఇంకావుంది)

## మనమీదేనర్రోయ్!

సరసి









# అందాల ఓ చిలుకా...

- గొర్లి శ్రీనివాసరావు

సెల్: 09003160601

11

యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల

**కో**ర్టు ఫైనల్ హియరింగ్ జరగడానికి ముందు రోజు రాత్రి...

రాధ ఇంట్లో ఆమె తల్లిదండ్రులు నిద్రపోతున్నారు. మధ్యరాత్రి దాటాక అంతటా పరుచుకుని ఉన్న నిశ్శబ్దాన్ని కుక్కల రోదన ధ్వనులు భంగపరిచాయి.

నిద్దట్లో ఉన్న రాధ తల్లి వసంత ఉలిక్కి పడి లేచింది.

శ్యామ్‌సుందర్ కూడా లేచి 'ఏమయింది?' అన్నాడు.

'కల వచ్చిందండీ. మన అమ్మాయి రాధ కలలోకి వచ్చింది. తల నొప్పిగా ఉందట! తలకు గుడ్డ కట్టుకుని ఏడుస్తున్నట్లు కనిపించింది' అంది దిగులుగా చూస్తూ.

'కలలో దాన్ని చూస్తేనే అంత దిగులు పడితే ఎలాగోయ్. ఈ మధ్యేగా హాస్టల్‌కి వెళ్ళి చూసి వచ్చాము. ఇలా మాటి మాటికీ ఏదో వంక పెట్టుకుని మనం దాన్ని చూడడానికి వెళ్తుంటే దాని చదువు డిస్టర్బ్ అవుతుందేమో ఆలోచించావా?'

'ఏమోనండి ఇదివరకు ఎప్పుడూ ఇలా ఏడుస్తూ కనిపించలేదు. దాని ఆరోగ్యం ఎలా ఉందో ఏమిటో.'

'ఆరోగ్యం బాగానే ఉంటుందిలే. రోజుకి ఓసారైనా పలకరిస్తున్నావు కదా?'

'అలా కాదులెండి నా మనసు ఊరుకోవడం లేదు. ఒక్కసారి వెళ్ళి వద్దామండి, ప్లీజ్.'

'పిచ్చిదానా, దాన్ని వదిలి ఎప్పుడైనా ఉన్నామా? దానికి చిన్నప్పుడు జ్వరం వస్తేనే అల్లాడిపోయేదానివి. తెల్లారేక వెళదాములే' అన్నాడు శ్యామ్‌సుందర్, వసంత తల నిమురుతూ.




'చాల్లే ఆపండి మీ నాటకాలు. మీకు మాత్రం దాన్ని చూడాలని అనిపించడం లేదా ఏమిటి? ఊరికే నాతో అడిగించుకుని అప్పుడు తీసుకు వెళ్తారు'

'సర్లే పడుకో' అని పక్కకు తిరిగి పడుకుని నవ్వుకున్నాడు శ్యామ్ సుందర్.

***

కోర్టులో కేసు హియరింగ్ అయిపోవస్తోంది.

సాక్ష్యం తెస్తానని వెళ్ళిన రామ్, మస్తాన్‌లు ఇంకా రాలేదు. మాటి మాటికి వారి కోసం కోర్టు గది గుమ్మం వైపు ఆశగా చూస్తోంది సీత.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన ఆర్గ్యుమెంట్ సమ్మరైజ్ చేసాడు.

'అంతేనా?' అని అడిగాడు న్యాయమూర్తి.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ సీత వైపు చూసాడు. సీత ఐదు వేళ్ళు చూపి సైగ చేసింది.

ఆయన 'అంతేకాదు మైలార్డ్. ఇంకా చాలా వుంది' అంటూ అమ్మాయిలపై ప్రతి రోజు ఎన్నో నేరాలు జరుగుతున్నాయి అంటూ గణాంకాలు చెప్పాడు.

'స్త్రీలపై జరిగే నేరాల సంఖ్యలో మన రాష్ట్రం దేశంలో ప్రథమ స్థానంలో ఉందని చెప్పడానికి సిగ్గుగా వుంది మిలార్డ్. గత సంవత్సరం ఇరవై వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. నమోదు కానివి ఎన్ని ఉంటాయో ఊహించుకోవచ్చు. ఎందుకంటే స్త్రీలపై నేరం జరిగితే పైకి చెప్పుకోవడానికి ఆ అభాగ్యులు ముందుకు రారు. ఫ్యూడల్ మనస్తత్వం నుంచి ఇంకా బయటపడని మన సమాజం వాళ్ళను ముందుకు రానివ్వదు. నేరస్తుణ్ణే వెనకేసుకు వచ్చి ఆ ఆడదే ఏదో తప్పు చేసి ఉంటుందని ఆమె పైనే నింద వేస్తారు.' అన్నాడు పబ్లిక్ ప్రాసిక్యూటర్.

***

రామ్ బైక్ వేగంగా నడుపుతూ వస్తున్నాడు. అతని వెనుక కూర్చున్న మస్తాన్ వీపుకి ఒక బ్యాగ్ వేలాడుతూ ఉంది. రామ్ బైక్ నడిపే వేగానికి మస్తాన్ గుండె అర చేతుల్లో పట్టుకుని కూర్చున్నాడు. ఒక చేత్తో రామ్ నడుము చుట్టి, మరో చేత్తో బైక్ వెనక ఉన్న రాడ్ పట్టుకుని కూర్చున్నాడు.

ఎదురుగా వస్తున్న వాహనాలను లెక్క చేయకుండా హారన్ మోతలతో హోరెత్తిస్తూ నడుపుతున్నాడు రామ్ తన అంచనా కరెక్ట్ అయితే ఈ దెబ్బకి మనోహర్ మెడ చుట్టూ ఉచ్చు బిగుసుకోవడం తప్పనిసరి అని అతనికి నమ్మకం కలిగింది.

సీత ఆ రోజు జరిగిన విషయాలను చెప్పినప్పుడు మెరుపులా వచ్చింది అతనికి ఆ ఆలోచన. అందుకే సీతకు చెప్పి హడావుడిగా బయల్దేరాడు. న్యాయమూర్తిని ఎంతసేపు తమ వాదనలతో నిలబెట్టగలుగుతారో అతనికి తెలియదు. అందుకే క్షణం

**జరిగిన కథ**

మైనర్‌బాలిక ప్రజ్ఞపై అత్యాచారానికి పాల్పడి ఆమె మరణానికి కారకుడైన డి ఐ జీ ర్యాంకు పోలీసు అధికారి మనోహర్ కేసును డీల్ చేస్తోంది సీత. ఆమె ఒక సీనియర్ అడ్వొకేట్ దగ్గర జూనియర్‌గా చేస్తోంది. సీతను కోర్టుకు రానీయకూడదని మనోహర్ చేసిన కిడ్నాప్ ప్లాన్‌ను రామ్ భగ్నం చేసి ఆమెను సురక్షితంగా కోర్టుకు చేరుస్తాడు.

తర్వాత రామ్ డిటెక్టివ్ జేమ్స్ దగ్గర సహాయకుడుగా చేరి ప్రజ్ఞకేసులో సాక్ష్యాలు సేకరించే అసైన్‌మెంట్ చేపడతాడు. జేమ్స్ ఆఫీసులో సీతా,రామ్ తారసపడతారు. అప్పట్నించీ ఈ కేసులో సాక్ష్యాల సేకరణకు రామ్‌కు అన్ని విధాలా సహాయపడుతూ ఉంటుంది సీత. ఈ క్రమంలో వారి మధ్య సాన్నిహిత్యం ఏర్పడుతుంది. అసలు ప్రజ్ఞ కుటుంబం ఫ్లాష్ బ్యాక్‌ను రామ్,మస్తాన్‌లకు పూసగుచ్చినట్టు చెబుతుంది సీత. కోర్టు గ్యాలరీలో కూర్చుని వాదనలు వింటున్న రామ్‌కు ప్రజ్ఞ కేసులో సాక్ష్యానికి సంబంధించిన క్లూ అతడి బ్రెయిన్‌లో తళుక్కున మెరుస్తుంది. మరోవైపు కావ్య,ప్రశాంతిలను అడ్డం పెట్టుకుని వంశీగ్యాంగ్ లేడీస్ హాస్టల్‌లో పాగా వేస్తుంది. **తర్వాత...**

కూడా వృధా కానివ్వకుండా కోర్టు చేరుకోవడానికి వీలైనంత వేగంగా బైక్ నడుపుతున్నాడు.

***

'అందుకే నేను సవినయంగా మనవి చేస్తున్నాను యువరానర్. తన స్నేహితురాలికి జరిగిన అన్యాయాన్ని న్యాయస్థానం ముందుకి తీసుకువచ్చి ధైర్యంగా న్యాయపోరాటం చేస్తోంది ఈ సీత. అత్యాచారాలకు గురై కూడా బయటకు చెప్పుకోలేక మౌనంగా రోదించే ఎందరికో మీ తీర్పు స్ఫూర్తిని ఇస్తుంది అని మరోసారి గుర్తు చేస్తున్నాను యువరానర్' అంటూ ఇంకా ఏదో చెప్పబోతున్నాడు పబ్లిక్ ప్రాసిక్యూటర్.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెప్పే వివరణలను, వ్యాఖ్యానాలను వింటున్న కామిని లేచి అబ్జెక్ట్ చేసింది. 'అబ్జెక్షన్ యువరానర్! కేసుకి సంబంధం లేని విషయాలతో కోర్టుని ప్రభావితం చేయాలనుకుంటున్నారు పిపిగారు. అలా చేయడం కోర్టు సమయాన్ని వృధా చేయడం అవుతుంది. ఈ పద్ధతి సరికాదు' అంది.

'అబ్జక్షన్ సస్టైన్డ్. కేసుకి సంబంధం ఉన్న విషయాలు ఏమైనా చెప్పదలుచుకున్నారా?లేక మీ వాదనలు ముగించినట్లు భావించవచ్చా' అన్నారు న్యాయమూర్తి.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ సీత వైపు ఒకసారి హెల్ప్‌లెస్‌గా చూసి, 'దట్సాల్ యువరానర్' అన్నాడు.

కామిని గర్వంగా చూసి చిరునవ్వు నవ్వింది.

ఇంతలో కోర్టు బయట కలకలం చెలరేగింది.

***

రామ్ బైక్‌పై వేగంగా వచ్చి కోర్టు దగ్గరకు చేరి, బైక్ ఇంజన్ కూడా ఆపకుండా ఒక పక్కన పడేసి కోర్టులోకి పరిగెట్టాడు. అంతకు ముందే రామ్ 'దిగు' అని హెచ్చరించడంతో కిందకు దూకిన మస్తాన్ పరుగున వచ్చి బైక్‌ని అందుకున్నాడు. మస్తాన్ దగ్గర నుంచి బ్యాగ్ అందుకున్న రామ్ వేగంగా కోర్టు గదిలోకి పరిగెత్తాడు.

***

రామ్ బ్యాగ్ తీసుకుని లోపలికి పరుగున వచ్చి సీత దగ్గరకు వెళ్ళి ఆ బ్యాగ్ చూపించి ఏదో చెప్పాడు. సీత గబగబా ఆ బ్యాగ్ తీసుకుని పబ్లిక్ ప్రాసిక్యూటర్ దగ్గరకు వెళ్ళి ఆయనతో మాట్లాడింది. రామ్ తెచ్చిన బ్యాగ్‌ని ఆయనకు ఇచ్చింది.

అది అందుకున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ లేచి నుంచుని న్యాయమూర్తికి అభివాదం చేసి, 'యువరానర్', ఒక ముఖ్యమైన సాక్ష్యం దొరికింది. దాన్ని ప్రవేశపెట్టడానికి అనుమతి కావాలి' అన్నాడు.

'ముఖ్యమైన సాక్ష్యం' అన్న మాట వినగానే అందరూ ఆశ్చర్యంగా చూసారు.

న్యాయమూర్తి అనుమతించారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ ధన్యవాదాలు చెప్తూ 'డిఫెన్స్ లాయర్ అంత ఫోర్స్ ఫుల్‌గా వాదించారు. పద్నాలుగేళ్ళ అమ్మాయి ఒక పోలీస్ ఆఫీసర్‌ని కొట్టగలిగిందా అని. ఈ బ్యాగ్‌లో ప్రజ్ఞకు ఆమె తండ్రి ఇచ్చిన బర్త్‌డే గిఫ్ట్ ఉంది. అది ఒక టెన్నిస్ రాకెట్. ఆమె ప్రాణం పోవడానికి అది పరోక్ష కారణం అయిందని ఆయన ఇప్పటికీ బాధ పడుతుంటాడు. కాని నాకు అనిపిస్తుంది. అది ఆమె మానం కాపాడిందని. ఈ రాకెట్‌ని ఫోరెన్సిక్ పరీక్షకు పంపితే ఈ రాకెట్ పదేళ్ళ క్రితం ఎవరిని గాయపరిచిందో స్పష్టంగా తెలుస్తుంది' అన్నాడు.

న్యాయమూర్తి ఆ వాదనను అంగీకరించి దాన్ని సాక్ష్యంగా స్వీకరించి పరీక్షకు పంపమని ఆదేశించాడు. ఆయన ఆదేశం విన్న మనోహర్ ముఖంలో ఎప్పుడూ కనబడే నవ్వు మాయమయింది. కత్తి వేటుకి నెత్తుటి చుక్కలేనట్లు పాలిపోయింది అతని ముఖం.

సీత రామ్ చేయి పట్టుకుని ముద్దు పెట్టుకుంది. ఆమె కళ్ళల్లో కన్నీళ్ళు ఉన్నాయి పెదవులపై సన్నని దరహాసం ఉంది.



## అలిగిన అంజలి...

హీరోయిన్ అంజలి తెలుగువారి మీద అలిగింది. కోలీవుడ్‌కి షిఫ్టు అయిపోవాలని డిసైడ్ అయ్యిందట! మెడకు చుట్టుకుంటున్న కోర్టు కేసులకు తోడు టాలీవుడ్‌లో ఎవరూ ఛాన్స్ ఇవ్వకపోవడంతో అంజలి బాగా అప్‌సెట్ అయిందట! ఇక ఇక్కడ లాభం లేదనుకుని పూర్తిగా కోలీవుడ్‌కి షిఫ్టు అయిపోవాలని నిర్ణయించుకుందట! మంచి ఆఫర్లు వస్తే తప్ప ఇక్కడికి రానని తన సన్నిహితులతో చెప్పినట్లు సమాచారం!

'రామ్, టెన్నిస్ రాకెట్ ఒక సాక్ష్యం కావచ్చని ఎలా ఊహించావు?' మెల్లగా అడిగింది సీత. తను ఎన్నో సార్లు చూసిన ఆ టెన్నిస్ రాకెట్ ఒక ముఖ్యమైన సాక్ష్యం అని తనకు ఎందుకు తట్టలేదో ఆమెకు అర్థం కాలేదు.

'కామిని ప్రశ్నల వల్ల మనకు మంచే జరిగింది. ప్రజ్ఞ తన టెన్నిస్ రాకెట్‌తో మనోహర్‌ని కొట్టింది అనే విషయం నువ్వు చెప్పగానే నాకు ఆ టెన్నిస్ రాకెట్ ఒకవైపు చితికి ఉండటం గుర్తుకి వచ్చింది. ప్రజ్ఞకు టెన్నిస్ అంటేనే విరక్తి కలిగి, ఆ రాకెట్ అంటే పిచ్చికోపం వచ్చి దాన్ని ఏ గోడకో కొట్టి ఉంటుందని, అందుకే అది డ్యామేజి అయి ఉంటుందని ఇదివరకు ఊహించాను. కాని ఈ రోజు నువ్వు చెప్పింది విన్నాక ఆ రాకెట్ చితికి ఉండడానికి కారణం అది మనోహర్ నుదిటికి తగలడం వల్లనే అనిపించింది. అది గనుక నిజం అయితే డెఫినిట్‌గా ఆ రాకెట్‌కి మనోహర్ నుదుటిపై చితికిన చర్మం యొక్క కణాలు, రాకెట్‌లో ఇరుక్కున్న అతని తల వెంట్రుకలు ఉంటాయని అనిపించింది. ఆ సాక్ష్యం మనోహర్ నేరాన్ని నిరూపిస్తుందని నమ్మకం కలిగింది' అన్నాడు రామ్.

రామ్ చెప్పిన వివరణ శ్రద్ధగా విన్న సీత ఆమె తల్లిదండ్రులు చాలా సంతోషించారు.

'ఈ నాటికి నాకు నమ్మకం కలిగింది, మనోహర్‌కి శిక్ష పడుతుందని' అంది సీత తృప్తిగా.

'మా రామ్, మాట నిలబెట్టుకున్నాడు' అన్నాడు మస్తాన్, రామ్ భుజం చరిచి అభినందిస్తూ.

'అవును. థాంక్స్ రామ్' అంది సీత.

'అప్పుడేనా? చూద్దాం ఈ సాక్ష్యం ఏమి చెప్తుందో?' అన్నాడు రామ్, ఇంకా జరగాల్సింది ఎంతో ఉందని సూచిస్తూ.

***

ఆ రోజు సాయంత్రం రాధ శ్యామ్‌సుందర్‌లు రాధ ఉన్న లేడీస్ హాస్టల్‌కి వెళ్ళారు.

'ఏంటమ్మా మొన్ననేగా వచ్చారు. మళ్ళీ ఇంత లోనే మీ అమ్మాయిని చూడాలనిపించిందా?' నవ్వుతూ అడిగింది వార్డెన్.

'ఒక్కగానొక్క అమ్మాయి. దాన్ని విడిచి ఉండాలంటే చాలా కష్టంగా ఉందండి' అంది వసంత.

'ఏదో వంక పెట్టుకుని అమ్మాయిని చూద్దాం పద అని నన్ను సతాయిస్తుంది' అన్నాడు శ్యామ్ సుందర్ చిరు కోపంతో. వసంత అతని వైపు చూసి మూతి తిప్పుకుంది.

'కూర్చోండి అమ్మాయిని పిలుస్తాను. అనసూయా, రాధ పేరెంట్స్ వచ్చారు ఆమెను పిలుచుకురా' అంది వార్డెన్.

అనసూయ రాధను పిలుచుకు రావ డానికి వెళ్ళింది.

అదే సమయానికి వంశీ పనివాడు గోపి గేట్‌లో నుంచి లోపలికి వస్తున్నాడు. అతని భుజానికి ఒక ఖరీదైన బ్యాగ్ వేలాడుతోంది.

రాజయ్యకు ఆ బ్యాగ్ ఇచ్చి, 'సార్ దీన్ని జాగ్రత్తగా పెట్టమన్నారు' అన్నాడు గోపి.

'ఏముందిరా ఇందులో' అన్నాడు రాజయ్య ఆ

బ్యాగ్ అందుకుని ఓపెన్ చేయబోయాడు. కాని నెంబర్ లాక్ ఉండడం గమనించి ఆగిపోయాడు. 'దీనికి తాళం కూడా ఉందే' అన్నాడు ఆశ్చర్యంగా.

'అందులో ఏముంటే నీకెందుకు. సార్ చెప్పింది చెయ్యి' అని వెళ్ళిపోయాడు గోపి.

ఆ బ్యాగ్ భుజాన వేసుకుని లౌంజ్‌లోకి వచ్చాడు రాజయ్య.

అనసూయ వచ్చి చెప్పడంతో పరుగున వచ్చింది రాధ. తల్లిదండ్రులను చూసి ఆనందంతో వారి దగ్గరకు వెళ్ళి తల్లిని కౌగిలించుకుంది.

అక్కడ రాధతో హ్యాపీగా మాట్లాడుతున్న రాధ పేరెంట్స్ కనిపించారు రాజయ్యకి.

'హాస్టల్‌లో ఇంత మంది ఉన్నారు గాని రాధమ్మలాంటి అమ్మాయి మాత్రం మరెవరూ లేరండి' అన్నాడు రాజయ్య.

'అవును మా రాధ బాగా చదువుతుంది' అంది వసంత మురిపెంగా.

' ఆ చదువులు నాకేం తెలుస్తాయండి. నేను చెప్పేది అది కాదండి' అన్నాడు రాజయ్య.

'మరింకేంటి' అన్నాడు శ్యామ్‌సుందర్.

'నా వంటకు వంకలు పెట్టకుండా తింటుందండి రాధమ్మ' అన్నాడు.

'అంతా నా పోలికే. మా ఆవిడ ఎలా చేసినా సరే కిమ్మనకుండా తింటాను నేను కూడా' అన్నాడు శ్యామ్ సుందర్. వసంత కోపంగా చూసి శ్యామ్ సుందర్ భుజంపైన గిచ్చడంతో 'అబ్బా!' అన్నాడు శ్యామ్ సుందర్.

'అంతేకాదండి' అన్నాడు రాజయ్య.

'ఇంకేమిటి' అన్నాడు శ్యామ్ సుందర్ భుజం రుద్దుకుంటూ.

'అందరు అమ్మాయిలూ అబ్బాయిలతో సెల్లులో సొల్లు కొడుతుంటారు కాని రాధమ్మ మాత్రం ఎప్పుడూ అలా చేయదండి.'

'మా అమ్మాయి బంగారు' అంది వసంత.

'బంగారాన్ని జాగ్రత్తగా లాకర్‌లో పెట్టుకుంటారు. బంగారంలాంటి అమ్మాయిలను మాత్రం హాస్టల్‌లో పెడతారు. నాకు తెలవకడుగుతాను గాని ఏంటండీ ఈ చిత్రం' అని సమాధానం కోసం చూడకుండా వెళ్ళిపోయాడు రాజయ్య.

అప్పుడే వార్డెన్ లోపలికి వచ్చింది. రాజయ్య మాటలలో ఏదో అపశ్రుతి వినిపించి అయోమయంగా చూసాడు శ్యామ్‌సుందర్.

'ఏమంటోంది మీ అమ్మాయి? తనకి ఇక్కడ బాగానే ఉందా' అడిగింది వార్డెన్.

'రాధకు పెద్దగా కంఫర్ట్స్ అక్కర్లేదు. తను చదువుకోవడానికి సౌకర్యం ఉంటే చాలు' అంది సంత.

'రాధ ఇక్కడ పిల్లలందరిలోకే మంచి అమ్మాయి' అంది వార్డెన్. 'థాంక్స్' అన్నాడు శ్యామ్ సుందర్. 'మేము వెళ్ళి వస్తాం. రాధ మీ సంరక్షణలో కులాసాగా ఉంటుందని మా ధైర్యం' అంది వసంత.

'తప్పకుండా' అంది వార్డెన్.

***

అది మనోహర్ ఇల్లు. ఒక చిన్న ప్యాలస్‌లా ఉంది. బయట గార్డెన్‌లో చైర్స్ వేసుకుని మనోహర్ అతని భార్య కామిని కూర్చుని ఉన్నారు. ఒక ఎస్పై కూడా పక్కనే నుంచుని ఉన్నాడు.

'అది మిమ్మల్ని కొట్టిన మాట నిజమేనా' అడిగింది కామిని.

'ఆ విషయం ఇప్పుడు అనవసరం. ముందు ఆ కుర్రాడు ఎవరో తెలుసుకోవాలి' అన్నాడు మనోహర్ విషయాన్ని డైవర్ట్ చేయడానికి.

'ఇదివరకు ఎప్పుడూ కోర్టులో చూడలేదు' అంది కామిని.

'ఆ కుర్రాడు సీత లవర్ మాడమ్. ఈ మధ్య ఆమె వెంట తిరుగుతుంటే చాలాసార్లు గమనించాను' అన్నాడు ఎస్పై.

'వీడిని ఇలా వదిలేయకూడదు. ఈ సీతను కూడా చాలా ఉపేక్షించాను. దానికి ఇంకా బుద్ధి రాలేదు. దానికి దాని బాయ్‌ఫ్రెండ్‌కి మరిచిపోలేని పాఠం నేర్పిస్తాను' అన్నాడు మనోహర్ పళ్ళు కొరుకుతూ.

'ఆవేశం తగ్గించుకో. అసలు ఆ రాకెట్ సాక్ష్యం గురించి ఫోరెన్సిక్ డిపార్ట్‌మెంట్ వాళ్ళను ఏమైనా మ్యానేజ్ చేయగలవేమో చూడు' అంది కామిని.

'ఆ ఫోరెన్సిక్ డిపార్ట్‌మెంట్ హెడ్‌ని మ్యానేజ్ చేయడం ఇంపాజిబుల్ మ్యాడమ్. ఆయనకి సార్‌పై పీకలదాకా కోపం' అన్నాడు ఎస్పై.

'ఏం వాళ్ళమ్మాయిని కూడా ఏమైనా చేసావా. నిన్ను రక్షించడం నా వల్ల కాదు' అంటూ విసురుగా వెళ్ళిపోయింది కామిని.

'నువ్వు నోరు మూసుకుని ఉండలేవా?' కోపంగా అన్నాడు మనోహర్ ఎస్పైతో.

***

ఇది జరిగిన రెండు రోజులకు రెస్టారెంట్‌కి వచ్చిన రామ్‌తో జేమ్స్ అర్జంట్‌గా రమ్మంటున్నాడని

**మనోహర్‌ని ప్రజ్ఞ గాయపరిచిన టెన్నిస్ రాకెట్ తెచ్చి కోర్టుకు సమర్పిస్తాడు రామ్. మనోహర్‌కి యావజ్జీవ కారాగార శిక్ష పడుతుంది. కాగా హాస్టల్‌లో వంశీ గ్యాంగ్ పుట్టిన రోజుపార్టీ నిర్వహించారు. ఉష వచ్చి రాధ మంచంలో పడుకుంది. మంచం ఇరుకై రాధ వెళ్ళి ఉష బెడ్‌పై పడుకుంటుంది. అంతే! తెల్లారి రాధ శవమై కనిపించింది.**

చెప్పాడు మస్తాన్. ఏమయిఉంటుందో అని హడావుడిగా వెళ్ళి జేమ్స్‌ని కలిసాడు రామ్. అతని వెంట మస్తాన్ కూడా వెళ్ళాడు.

జేమ్స్ ఆఫీసులో సీత కూడా ఉంది.

జేమ్స్ రామ్‌ని అభినందించాడు. 'కంగ్రాట్స్ రామ్. నీకు నేనిచ్చిన ఛాలెంజ్ సమర్థవంతంగా సాధించావు అనుకుంటున్నాను. నువ్వు ఊహించింది గనుక ఋజువయితే నిన్ను నా డిటెక్టివ్ ఏజెన్సీలో పార్ట్‌నర్‌గా చేసుకుంటాను' అన్నాడు జేమ్స్ రామ్‌తో.

'విషయం ఏమిటో నాకు అర్థం కాలేదు' అన్నాడు మస్తాన్ అయోమయంగా చూస్తూ.



## సర్జరీ

సర్జరీ చేసేటప్పుడు ఎవరూ మాట్లాడకూడదంటూ, తనకేదీ చెప్పరాదంటూ, చెబితే ప్రమాదం అంటూ మెసేజ్ ఇవ్వడం ఆ సర్జన్‌కి అలవాటు. ఓసారి ఏమయిందంటే సర్జరీ చేసి ఆపరేషన్ థియేటర్లోంచి బయటికి రాగానే ఇచ్చిన మెసేజ్‌కి జవాబుగా ఓ మెసేజ్ వచ్చింది సర్జన్ ఫోన్‌కి.



దయచేసి నా ఫోన్ ఎక్కడ ఉందో చెప్పండి.

–ఇప్పుడే సర్జరీ ముగిసిన ఓ రోగి.

'ఫోరెన్సిక్ రిపోర్ట్ వచ్చిందంట. రామ్ ఊహించినట్లే ప్రజ్ఞ టెన్నిస్ రాకెట్‌కి మనోహర్ నుదిటి పైన చర్మం యొక్క కణాలు, బ్లడ్ సెల్స్ ఉండొచ్చు అని అనుకుంటున్నాను. రిపోర్ట్ పాజిటివ్‌గా వస్తే మనోహర్‌కి శిక్ష ఖాయం. ఆ రోజు ప్రజ్ఞ రాకెట్‌తో మనోహర్‌ని కొట్టి అతని గ్యారేజి నుంచి తప్పించుకుంది అనేది నిజం. కాబట్టి నాకు ఆశగా ఉంది. అయినా ఈ రోజే జడ్జిమెంట్. పదండి మనం కూడా వెళ్దాం' అన్నాడు జేమ్స్.

రామ్‌కి షేక్ హాండ్ ఇచ్చింది సీత. 'నువ్వు పెద్ద పోలీస్ ఆఫీసర్ అయితే చూడాలని ఉంది' అంది.

మస్తాన్ ఏదో అనబోయాడు. రామ్ అతన్ని వారించి. 'సీత ఏదో అందని నువ్వేమి ఆవేశపడకు. మనకు జేమ్స్ ఇచ్చిన ఆఫరే బెస్ట్. పోలీసు అవ్వాలని పరుగు పందాలు మొదలెట్టగూడదు' అన్నాడు రామ్.

'అంతేనంటావా' అన్నాడు మస్తాన్. 'ఇప్పటికి అంతే' అన్నాడు రామ్.

***

ఆ రోజు ప్రజ్ఞ కేసులో జడ్జిమెంట్ వెలువడే రోజు. రామ్, సీత ఇంకా మిగిలిన వారంతా కలిసి కోర్టుకి వెళ్ళారు. ఎప్పుడూ కోర్టుకి రాని శేఖర్ కూడా వచ్చాడు.

రామ్ కోర్టుకి సమర్పించిన 'టెన్నిస్ రాకెట్'కి మనోహర్ తల వెంట్రుకలు, అతని చర్మ కణాలు ఉన్నాయనే ఊహాగానాల వల్ల అందరిలో ఉత్కంఠ నెలకొని ఉంది. 'ఇంతకాలం సరైన సాక్ష్యం లేక పోవడం వలన చట్టాన్ని తప్పించుకుని తిరుగుతున్న మనోహర్‌కి ఎటువంటి గతి పట్టబోతోందో అని' అందరికీ ఉత్కంఠగా ఉంది.

కోర్ట్ ముందు మీడియా సందడి తిరునాళ్ళను తలపిస్తోంది. ఎవరికి వారే ప్రజ్ఞ కేసులో జడ్జిమెంట్ సెన్సేషనల్‌గా ఉండబోతుందనే ఆశతో, ఆ చారిత్రాత్మక సమయాన్ని డిజిటలైజ్ చేసి తమ ఛానెల్ వీక్షకులకు అందించాలని ఉవ్విళ్ళూరుతున్నారు.


సీతను చూసి ఆమె వెంట పడ్డారు మీడియా న్యూస్ రిపోర్టర్లు, 'నో కామెంట్స్' అంటూ వాళ్ళను తప్పించుకుంది.

కామిని మాత్రం తన భర్త నిర్దోషి అనే విష

యాన్ని కోర్టు తీర్పు మరోసారి వెల్లడించబోతుందని ఆశిస్తున్నానని చెప్పింది మీడియాతో. మనోహర్ తన గాగుల్స్ పెట్టుకుని తన కారెక్టరిస్టిక్ నవ్వు ప్రదర్శిస్తున్నాడు. కాని ఆ నవ్వు బలవంతంగా నవ్వినట్లు ఉంది.

కోర్ట్ హాల్లో జడ్జి తను ముందు ప్రిపేర్ చేసుకున్న తీర్పు పాఠాన్ని చదువుతారు. 'నేరస్తులను శిక్షించడానికి సాక్ష్యం తప్పనిసరి. నేరం చేసినా సాక్ష్యం లేక తప్పించుకుంటున్న వ్యక్తులు కొన్ని ఏళ్ళ తర్వాత టెక్నాలజీ కారణంగా చట్టానికి చిక్కి శిక్షించబడటం ఎన్నోసార్లు జరిగింది. ప్రజలను రక్షిస్తానని రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన ఒక పోలీసు, ఈ కేసులో నేరగాడు కావడం చాలా విచారకరం. అతను ఒక అమాయకురాలి జీవితంతో క్రూరంగా ఆడుకుని చివరకు ఆమె మరణానికి కారణం అయ్యాడని తలుచుకుంటే విచారం కంటే ఆవేశం కలుగుతుంది. మనోహర్ చేసిన హేయమైన చర్యకు, అతనికి యావజ్జీవ ఖైదు శిక్ష విధిస్తున్నాను' అన్నాడు. కోర్టు హాలు కరతాళ ధ్వనులతో దద్దరిల్లింది.

మీడియా మనోహర్‌ని చుట్టు ముట్టింది.




అతను చిరాకు పడ్డాడు. మొఖం వికృతంగా చేసుకుని వారిని కసురుకుంటున్నాడు. కామిని మీడియాపై రుసరుసలాడింది. న్యాయం కోసం సుప్రీమ్ కోర్టుకి వెళ్తామని చెప్పింది. మనోహర్‌ని పోలీసులు జైలుకి తరలించారు.

మీడియాతో మాట్లాడుతూ సీత తండ్రి, ప్రజ్ఞ తండ్రి సీతను అభినందించారు. ఈ తీర్పుతో ఆమె స్నేహితురాలి ఆత్మ శాంతిస్తుందని అన్నారు. స్నేహితురాలి కోసం ఎన్నో త్యాగాలు చేసిన సీత చాలా ఉన్నత సంస్కారాలు గల వ్యక్తి అని మెచ్చుకున్నారు.

మనోహర్ బారిన పడిన ఎంతో మంది తమ వేదన బయటకు చెప్పుకోలేదు. అటువంటి బాధితుల గుండెల్లో మండే బడబానలాలు కాస్తయినా చల్లారుతాయి అన్నాడు జేమ్స్. శాస్త్రీయమైన ఆధారాలు దోషిని పట్టిస్తాయని మరోసారి ఋజువయింది అంది సీత.

శేఖర్ కళ్ళల్లో నీళ్ళు ధారగా కారుతున్నాయి. ఆయన రామ్‌కి సీత తల్లిదండ్రులకు రెండు చేతులు జోడించి నమస్కారం చేసాడు.

'ఛా అదేంటి అంకుల్. ఇది నా డ్యూటీ' అన్నాడు రామ్, ఆయన చేతులు పట్టుకుని.' అవును. ఇందులో మేము చేసింది ఏముంది. ఇది మన కనీస కర్తవ్యం కాదా!' అన్నాడు ఆనందరావు.

'యూనిఫామ్ వేసుకుని ప్రజలను రక్షించాల్సిన డ్యూటీలో ఉన్న మనోహర్ నా చిన్నారి కూతురి జీవితాన్ని చిదిమేసాడు. ఎటువంటి యూనిఫామ్ లేకుండా సాటి వారికి అన్యాయం జరిగితే పోరాడిన మీరు ఇది డ్యూటీ అంటున్నారు. హేట్సాఫ్! మీ అందరికీ 'హేట్సాఫ్' అన్నాడు, శేఖర్.

కామిని మీడియాతో మాట్లాడుతూ రామ్‌కి సీతకి ఏదో సంబంధం ఉంది. మనోహర్‌పై కక్ష కట్టి అతనికి ఎలాగైనా శిక్ష పడేలా చేయడానికి తప్పుడు సాక్ష్యం సృష్టించారు అంది.

ఆ రోజు రాష్ట్రమంతా ఆ వార్త సంచలనం సృష్టించింది. మనోహర్ ఆ రాత్రి నిద్ర పోలేదు. సీత పైన రామ్ పైన పగ తీర్చుకునే దారుల కోసం తీవ్రంగా ఆలోచిస్తూ గడిపాడు చాలాసేపు.

***

అదే రోజు రాత్రి ప్రశాంతి బాయ్‌ఫ్రెండ్ వంశీ పుట్టినరోజు. ఎప్పుడూ లేనిది వెరైటీగా ఉంటుందని ఆ పార్టీని రాత్రి హాస్టల్‌లో ప్లాన్ చేసుకున్నారు.

జీపులో పార్టీకి అవసరమైన ఫుడ్, డ్రింక్స్ తెచ్చుకున్నారు వాళ్లు. అవి మోయడానికి వాళ్ళ వెంట పని కుర్రాడు గోపి అన్నీ తెచ్చి హాస్టల్‌లో పార్టీ జరుగుతున్న రూమ్‌లో పెట్టాడు.

హాస్టల్‌లో ఇలాంటి ఏర్పాట్లు జరుగుతుండడం చూసి అమ్మాయిలు ఆశ్చర్యపోయారు. వార్డెన్‌ని కలుద్దామని చూస్తే ఆమె రూమ్ తాళం వేసి ఉంటుంది. లోపల ఆమె ఉన్న అలికిడి వినిపిస్తుంది కాని బయట తాళం ఉండడంతో ఏమీ చేయలేక వెనక్కి వెళ్తారు అమ్మాయిలు. ఆమె ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ అని వస్తోంది.

ప్రశాంతి, కావ్య ఇంకా కొందరు అమ్మాయిలు పార్టీలో పాల్గొని ఎంజాయ్ చేసారు. వంశీతోపాటు అతని ఫ్రెండ్స్ కూడా మ్యూజిక్ పెట్టుకుని డ్యాన్సులు చేసారు.

మిగిలిన పిల్లలతో మెస్‌కి భోజనం కోసం వెళ్ళింది రాధ. మెస్ పక్కన ఉన్న ఒక ఓపెన్ ప్లేస్‌లో పార్టీ జరుగుతూ ఉంది. అక్కడ బిగ్గరగా వినిపిలస్తున్న మ్యూజిక్ వలన రాధకు తలనొప్పి మొదలయింది. పార్టీ అయ్యేసరికి బాగా లేటయింది.

పార్టీలో ఉన్న అమ్మాయిలు ఒకరొకరుగా తమ గదులకు వెళ్ళిపోయారు.

గోపి సామాను జీపులో సర్దేసి తన అక్క ఇంటికి వెళ్తానని చెప్పి వెళ్ళిపోయాడు. చివరగా అబ్బాయిలు సీసాలు ఖాళీ చేసి వెళ్ళిపోయారు.

కొంచెం సేపు తర్వాత నిద్రపట్టని ఉష లేచి వచ్చి రాధ పక్కలో పడుకుంది. రాధ మేలుకుని 'ఏమిటే ఇలా వచ్చేవు?' అంది.

'అక్కడ గాలి సరిగ్గా తగలడం లేదు. నిద్ర పట్టడం లేదు' అంది ఉష.

ఉష కూడా అదే బెడ్‌లో పడుకునే సరికి రాధకు ఇరుకుగా అనిపించింది. అయినా కొంచెం సేపు అడ్జస్ట్ అవ్వడానికి చూసి వీలు పడక పోయేసరికి లేచి వెళ్ళి ఉష బెడ్‌పై పడుకుని నిద్రపోయింది రాధ.

***

తెలవారుతుండగా వార్డెన్ తలుపు దబదబా శబ్దం అయింది. తలుపు తెరిచిన వార్డెన్‌కి ప్రశాంతి కనిపించింది. ఆమె గాబరాగా ఉంది. వార్డెన్‌తో ఏదో చెప్పింది. హడావుడిగా భర్తను నిద్రలేపింది వార్డెన్. అతను కళ్ళు నులుముకుంటూ లేచి ఆమె వెంట వెళ్ళాడు.

మేడపైన బాత్‌రూమ్ నుంచి బయటకు రక్తం మడుగు కట్టి ఉంటుంది. బాత్‌రూమ్‌లో నగ్నంగా ఒక అమ్మాయి శవం పడి ఉంది. అది చూసి వార్డెన్ వాంతి చేసుకుంది. ఆమె భర్తకు ఆ అమ్మాయి బాడీ చూడగానే కంగారు పుట్టింది. ఏమి చేయాలో పాలుపోక అటూ ఇటూ పరిగెట్టాడు, జుత్తు పీక్కుంటూ.

జరుగుతున్న గోలకు కొంచెం సేపటికి హాస్టల్‌లోని పిల్లలు చాలా మంది మేల్కొన్నారు. బాత్‌రూమ్ వైపుకి ఎవ్వరినీ వెళ్ళనివ్వలేదు వార్డెన్. అనసూయ బాత్‌రూమ్ బయట బకెట్‌తో నీళ్ళు తెచ్చి కడిగింది.

బాత్‌రూమ్‌లో శవంగా పడి ఉన్నది ఎవరో వాళ్ళకు అర్థం కాలేదు. శవం మొఖం రక్తంతో తడిచి ఉండడం, అక్కడి పరిస్థితి భీతావహంగా ఉండటంతో శవాన్ని పరిశీలించడానికి ఎవరికీ ధైర్యం చాలదు.

ఆడపిల్లలు కొందరు ఇంకా నిద్రపోతున్నారు, కొందు మేల్కొన్నారు. మేలుకున్న వాళ్ళు బాత్‌రూమ్‌లోని శవం గురించి తెలుసుకుని చనిపోయినది ఎవరో నిర్ధారించుకోవడానికి తమలో ఎవరు మిస్ అయ్యారో అని వెతుకుతున్నారు. అందరి మొఖాల్లో భయభ్రాంతులు కనిపిస్తుంటాయి.

ఒక మంచంపైన రక్తం మరకలు కనిపిస్తాయి. అవి చూడగానే, 'ఉషా' అని అరుస్తుంది కావ్య.


అందరూ కావ్య వైపు చూసారు.

అంతలో పరుగెత్తుకుంటూ అక్కడకు వస్తుంది ఉష.

ఆమెను చూసిన కావ్య ఆశ్చర్యపోయి 'ఇది నీ మంచం కదా! మరి ఇక్కడ ఎవరు పడుకున్నారు?' అని అడుగుతుంది. ఆమె వైపు అయోమయంగా చూసి, 'రాధా' అని గట్టిగా అరుస్తూ ఏడుస్తుంది ఉష.

చనిపోయినది రాధ అన్న విషయం తెలియగానే అప్పటి వరకు వాళ్ళ మొఖాల్లో ఉన్న భయం మాయమై దాని స్థానంలో ఉప్పెనలా పొంగే దుఃఖం ప్రత్యక్షమయింది.

(ఇంకావుంది)



'**నా**కు తెలియక అడుగుతాను ఇన్ని లేడీస్ హాస్టళ్ళేంటి సార్ సిటీలో అన్నాడు విక్టర్. చేతిలో ఉన్న ఫైలుని జయరాజు టేబుల్‌పై పెట్టి ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చుంటూ.

'ఏం ఉంటే ఏం?' అన్నాడు జయరాజు కొంచెం ఆశ్చర్యంగా.

'సార్ ఈ అమ్మాయిలు వాళ్ళ ఇళ్ళల్లోనో బంధువుల ఇళ్ళల్లోనో ఉంటే అక్కడ సేఫ్‌గా ఉంటారు. ఒక వేళ ఖర్మ కాలి ఏదైనా క్రైమ్ జరిగినా దానికి ఇంత మీడియా హంగూ ఆర్భాటం ఉండవు. ఈ రాధ ఆ లేడీస్ హాస్టల్‌లో చేరడం ఏమిటి?! ఇదే ఊళ్ళో అమ్మానాన్న ఉండగా ఇంట్లో ఉండి చదువుకోకుండా!? అనవసరంగా!! చూడండి, ఇప్పుడు ఆమెకు ఎలాంటి చావు వచ్చిందో! పోనీ అది అక్కడితో ఆగిందా?! మన చావుకు వచ్చినట్లుంది!!'

'నువ్వు చెప్పింది కూడా నిజమే. కానీ సిటి పెద్దది. ఒక చోట నుంచి మరో చోటికి సరైన సమయానికి వెళ్ళడానికి ప్రయాణ సదుపాయం ఇంకా లేదు. అదీగాక చుట్టు పక్కల ఊర్ల నుంచి కూడా అమ్మాయిలు చదువుకోవడానికి వస్తుంటారు. వాళ్ళందరికీ బంధువులు ఉండాలని ఏముంది? ఉన్నా చూడాలని ఏముంది? అందువలన లేడీస్ హాస్టళ్ళు ఉండక తప్పదు' అన్నాడు జయరాజు భుజాలు ఎగరేస్తూ, ఏం చేయలేం అన్నట్లు.

'అది సరే సార్. ఇప్పుడు ఒక హోటల్ పెట్టాలంటే



# అందాల ఓ చిలుకా...


- గొర్లి శ్రీనివాసరావు

సెల్: 09003160601

13

యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల



లైసెన్స్‌లు కావాలి. ఒక కమర్షియల్ యాక్టివిటీ పెట్టా లంటే రిజిస్ట్రేషన్ చేయించాలి. కానీ లేడీస్ హాస్టల్ పెట్టడం అంటే ఒక పలకపైన పేరు రాసి ఇంటి బయట వేలాడేస్తే చాలు, లేడీస్ హాస్టల్ రెడీ అన్నట్లు ఉంది పరిస్థితి. ఈ ఇన్సిడెంట్ తర్వాత నేను సిటీలో ఉన్న లేడీస్ హాస్టళ్ళ వివరాలు సేకరించాను. డీటైల్స్ చూస్తే తల తిరుగుతోంది సార్ అన్నాడు విక్టర్.

టేబుల్‌పై విక్టర్ పెట్టిన ఫైల్‌ని దగ్గరకు లాక్కుని ఓపెన్ చేసి చూసాడు జయరాజు. ఫోటోలతో సహా సేకరించాడు విక్టర్. లేడీస్ హాస్టల్స్ ఎక్కడబడితే అక్కడ ఉన్నాయి. గుడికి, బడికి మద్యం షాపులు దూరంగా ఉండాలని నిబంధనలు ఉన్నాయి. కాని అతనికి తెలిసి లేడీస్ హాస్టల్స్‌కి అటువంటి నిబంధలు ఏవీ లేదు. కొన్ని లేడీస్ హాస్టల్స్ వైన్ షాపులు ఉన్న బిల్డింగ్‌లోనే ఉన్నాయి. అపార్ట్‌మెంట్లలో రెసిడెన్షియల్ పర్పస్ కోసం కట్టిన భవనాలలో లేడీస్ హాస్టల్స్ ఉన్నాయి. డబ్బులు ఎక్కువ ఇచ్చే అవకాశం ఉందనే ఉద్దేశంతో పేరున్న ఇన్‌స్టిట్యూట్లకు దగ్గరలోని రెసిడెన్షి యల్ ఏరియాలలో రెండు మూడు ఫ్లాట్స్ తీసుకుని లేడీస్ హాస్టల్‌గా నడుపుతున్నారు. కొన్ని లేడీస్ హాస్టల్స్ బిజీ సెంటర్లలోనూ, థియేటర్ల పక్కన, బిజి నెస్ ఏరియాలలోనూ ఉన్నాయి. కొన్నింటికి రూమ్స్ ఒక చోటా డైనింగ్ మరో చోటా ఉన్నాయి. కారియర్ లలో భోజనం పంపడమో, లేక అమ్మాయిలే నడుచు కుంటూ వెళ్ళి భోజనం చేసి రావడమో జరుగుతోంది.

'వీటి ఎనాలసిస్ చేసావా విక్టర్?' అన్నాడు జయ రాజు రిపోర్ట్ పేజీలు తిప్పుతూ.

'చేసాను సార్. కొన్ని ముఖ్యమైన విషయాలను బేసిక్‌గా తీసుకుని వాటిని కంపేర్ చేసాను. ప్రధా నంగా సెక్యూరిటీ. కొందరు, సెక్యూరిటీ ఏజన్సీ నుంచి సర్వీసెస్ వినియోగించు కుంటున్నారు. అంటే ఇరవై నాలుగు గంటలు ఒక సెక్యూరిటీ వాడు అందు బాటులో ఉంటాడు. కానీ అతని ప్రెజెన్స్ ఎంతవరకు సెక్యూరిటీకి కంట్రిబ్యూట్ చేస్తుంది అనేది అనుమా నమే. ఇక రెండవది లాగ్ బుక్స్ మెయింటెనన్స్, పని వాళ్ళ ఐడెంటిటీ వెరిఫికేషన్, ఫైర్ ఎక్జిట్లు, అత్యవసర సమయంలో కాల్ చేయాల్సిన నెంబర్లు. వార్డెన్ అదే హాస్టల్‌లో ఉంటారా లేదా వంటి విషయాలను కూడా లెక్కలోకి తీసుకున్నాను సార్' చెప్పాడు విక్టర్.

తన ముందు ఉన్న రిపోర్టుని సునిశితంగా పరిశీ లించాడు జయరాజు. విక్టర్ నిజంగానే సరైన పోలీసు పని చేసాడు. కానీ పై అధికారులెవరూ అతన్ని మెచ్చు కోరు. మెచ్చుకోవడం అటుంచి హత్య కేసు పరిష్కరిం చకుండా థియరీలు డెవలప్ చేస్తున్నావా? అని ముక్క చివాట్లు పెడతారు.

ఒక డాక్టర్ వ్యాధిని తగ్గించడానికి ప్రయత్నం చేస్తూనే, అటువంటి వ్యాధిని అరికట్టడానికి కూడా మార్గాలు అన్వేషిస్తాడు. అది ఆ డాక్టర్‌కి వృత్తి పట్ల ఉన్న నిబద్ధతగానే గుర్తించబడుతుంది. అదే పోలీ సులు చేస్తే వ్యతిరేక వ్యాఖ్యలు కూడా వస్తాయి. అన్ని రకాల నేరాలలోనూ అటువంటి కామెంట్స్ రాక పోయినా అమ్మాయిల అత్యాచారాలకు సంబంధించిన వాటిపైన మాత్రం పోలీసులు చేసే సూచనలను

## జరిగిన కథ

మైనర్‌బాలిక ప్రజ్ఞపై అత్యాచారానికి పాల్పడి ఆమె మరణానికి కారకుడైన డి ఐ జీ ర్యాంకు పోలీసు అధికారి మనోహర్ కేసును డీల్ చేస్తోంది జూనియర్ అడ్వొకేట్ సీత. సీతను దెబ్బతీసేందుకు మనోహర్ చేసిన కిడ్నాప్ ప్లాన్‌ను భగ్నం చేసి ఆమెకు చేరువ అవుతాడు రామ్.

డిటెక్టివ్ జేమ్స్ దగ్గర రామ్ సహాయకుడుగా చేరి ప్రజ్ఞకేసులో సాక్ష్యాలు సేకరించే అసైన్‌మెంట్ చేపడ తాడు. రామ్‌కు అన్ని విధాలా సహాయపడుతూ ఉంటుంది సీత. రామ్ సంపాదించిన బలమైన సాక్ష్యం వల్ల కోర్టులో మనోహర్‌కు యావజ్జీవ శిక్ష పడుతుంది.

మరోవైపు కాలేజీ విద్యార్థినులు కావ్య,ప్రశాంతి లను అడ్డం పెట్టుకుని లేడీస్ హాస్టల్‌లో పాగా వేస్తుంది వంశీగ్యాంగ్. ఈ గ్యాంగ్ హాస్టల్‌లోనే వంశీ పుట్టినరోజు వేడుకలు చేసుకుంటుంది. అదే హాస్ట ల్‌లో ఉండి చదువుకుంటున్న రాధ ఆ రాత్రే హత్యకు గురవుతుంది. మనోహర్ జైల్లో ఉంటూనే పావులు కదిపి రామ్‌ను ఇరికిస్తాడు. సీత అతణ్ణి బెయిలుపై బయటకు తీసుకువస్తుంది. **ఆ తర్వాత...**

మహిళా సంఘాలు వక్రీకరిస్తాయి. వాటిలో చిన్న మాటను పట్టుకుని వారి చిత్తశుద్ధిని శంకిస్తూ వారిని తూర్పారబెడతాయి.

సమస్యకు సామాజిక కోణం ఉందన్న మాట వాస్తవమే! వీలున్నంతవరకు ఆ సమస్య తలెత్తకుండా చూడాలంటే క్రిమినల్‌కి 'అంతా సులభం' అన్న భావన పోవాలి. నేరం చేసి తాను తప్పించుకోగలను అన్న భావన పోవాలి. నేరానికి ఆస్కారం కలిగించే పరిస్థితులను కల్పించడం మానాలి. అవేవో కావాలని మనం ఆస్కారం కల్పిస్తున్నట్లు కాదు, కాని బంగారు నగలు మూట కట్టి నడి రోడ్డున వదలడం అంటే చోరీకి ఆస్కారం కల్పించినట్లే కదా! అలాంటివి చేయకుండా ఉండడం సమాజంలో అందరి బాధ్యత. నేరం చేయడానికి అవకాశం లభించడం, శిక్ష పడకుండా తప్పించుకోగలను అనే నమ్మకం నేరస్తుడికి కలగడం, ఇవి రెండూ నేరాన్ని పోత్సహిస్తాయి.

'మంచి స్టడీ చేసావు విక్టర్. కాని ఇది మనలాంటి వాళ్ళు చేసేది కాదు. ఐ హోప్ పోలీస్ బాధ్యతలు లేని ఇంటలెక్చువల్స్ ఎవరైనా దీన్ని టేకప్ చేస్తారేమో చూడు. వీలుంటే తెలిసిన మీడియాకు అందించి చూడు, లోపాయికారీగా!' అన్నాడు.

విక్టర్ తల ఊపాడు. ఏదో చెప్పడానికి నోరు తెరిచాడు. ఇంతలో జయరాజు మొబైల్ రింగయింది.

స్క్రీన్ వైపు చూసి ఎలర్ట్ అయిన జయరాజు, రెండో రింగ్ రాకుండానే కాల్ ఆన్సర్ చేసాడు, 'యెస్ సర్' అంటూ.

అవతలి వ్యక్తి చెప్పిన మాటలు విని, 'అలాగే సర్, ఇప్పుడే బయల్దేరుతాను' అన్నాడు.

కాల్ ముగించి టేబుల్‌పై ఉన్న కాప్ తీసి పట్టుకుని, 'పద, హోమ్ మినిస్టర్ ఇంటికి వెళ్ళాలి. ప్రెస్ మీట్ ఉందట' అన్నాడు జయరాజు.

'యస్ సర్' అంటూ ప్రాంప్ట్‌గా లేచి నుంచున్నాడు విక్టర్.

***

జేమ్స్ గదిలో సీత, రామ్ కూర్చుని ఉన్నారు.

రామ్ మొఖం గంభీరంగా ఉంది. ఆలోచనల వేడిని భరించలేని అతని శరీరం కాల్చిన ఇనుములా ఉంది.

ఒక పక్క ప్రజ్ఞ కేసులో సాధించిన విజయాన్ని ఆస్వాదించకుండానే అతనికి రాధ మరణం వజ్రాయుధం దెబ్బలా తగిలింది. బంగారు భవిష్యత్తు ఉన్న మరో చిన్నారిని కర్కశంగా చిదిమేసాడు ఆ నీచుడెవడో! ప్రజ్ఞ విషయంలో ఆమెను పీడించి ఆమె ప్రాణాలు కోల్పోయేలా చేసిన వాడెవరో తెలుసు, కాని రాధ విషయంలో అంతా అగోచరంగా ఉంది. ఎవరు చేసారు? ఎందుకు చేసారు? ఆమెకు శత్రువులా, లేక ఆమె చూడరానిదేమైనా చూస్తే ఆమెను అలా పాశవికంగా చంపారా, మృగాలు కూడా ప్రాణాలు ఆహారం కోసం మాత్రమే తీస్తాయి. ఆటగా ప్రాణాలు తీసే రెండు కాళ్ళ జంతువు మనిషే అనే సత్యం గుండెల్లో శూలంలా గుచ్చుకుంటూనే ఉంది రామ్‌కి.

అతని మౌనాన్ని అర్థం చేసుకోగలిగినా, అతనికి స్వాంతన పలికి మామూలు స్థితికి తీసురావడం మాత్రం సీతకు సాధ్యపడటం లేదు. అందుకే రాధకు జరిగిన దుస్థితి మరెవరికీ కలగకుండా చేయడం ఎలా అనేది ముఖ్యమైన సమస్యగా ఆమె కూడా భావించింది.

'జేమ్స్, నేర ప్రవృత్తి ఉన్న వ్యక్తిని నేరం చేయనీయకుండా ఆపాలంటే ఏం చేయాలని నీ ఉద్దేశం?' అడిగింది సీత.

'ఏముంది... భయపెట్టాలి! లేదా నేరం జరగడానికి అవకాశం లేని పరిస్థితి కల్పించాలి. ఉదాహరణకు, ఖరీదైన జాకబ్ డైమండ్‌ని మ్యూజియంలో అందరూ చూడటానికి పెట్టినప్పుడు, దాని చుట్టూ అబేధ్యమైన రక్షణ వలయాన్ని ఏర్పరుస్తారు. అంతే కాదు అక్కడ ఎవరికీ అంతుబట్టనంత రక్షణ ఉందని హంగు కూడా చేస్తారు. అలా చేస్తేనే నేరం చేద్దామనే ఆలోచన కలగకుండా ఆపగలుగుతారు. అది నేరం జరగకుండా నిరోధించడానికి మొదటి మెట్టు' అన్నాడు జేమ్స్.

'కరెక్ట్, జేమ్స్! నువ్వు చెప్పింది అక్షరమక్షరం కరెక్ట్! అందుకే ఈ విషయం గురించి నేను బాగా ఆలోచించాను. సింగపూర్‌లో రోడ్లమీద చిన్న చాక్‌లెట్ రేపర్ వేయడానికే భయపడతారు. అడుగడుక్కీ పోలీసులు ఉన్నా లేకున్నా, సిసి కెమెరాలు ఉంటాయి, అందులో తమను గుర్తించడం సులభం అని అందరికీ తెలుసు. ఏ చిన్న నేరం జరిగినా వెంటనే ఆ నేరస్తుడి ఆచూకీ తీయడమే కాదు, తగిన ఎవిడెన్స్ కూడా రికార్డ్ రూపంలో లభిస్తుంది అక్కడి పోలీసులకు. సో, శిక్ష నుంచి నేరస్తుడు తప్పించుకోలేడు'

'అయితే ఏమిటి నువ్వనేది?' అన్నాడు జేమ్స్.

'ఏమీ లేదు మన దేశంలో కూడా సిసి కెమెరాల వాడకం పెరగాలి. ఇప్పుడు రోడ్ల మీద వాడుతున్నారు. అది కూడా అక్కడక్కడా మాత్రమే. కాని ఏటిఎమ్‌లలో వాడినట్లు, పబ్లిక్ ప్లేసులన్నింటిలోనూ సెక్యూరిటీ కోసం సిసిఎస్ కెమెరాలు ఉండాలి. అదే ఆ హాస్టల్‌లో సిసి కెమెరాలు ఉంటే ఆ సమయంలో తచ్చాట్లాడే ఆ దుర్మార్గుడి మూమెంట్స్ అవి రికార్డు చేసి ఉంటాయి కదా!' అంది సీత.

'ఔను. నిజమే. అలా చేయమని ఆ లేడీస్ హాస్టల్స్‌కి నియమావళిని ప్రభుత్వం రూపొందించాలి. కాని అది మన పరిధిలో లేని విషయం. దాని గురించి ఆలోచించడం కంటే ఆ హంతకుడి ఆచూకీ కనుక్కోవడమే ముఖ్యం' అన్నాడు జేమ్స్.

హంతకుడి ఆచూకీ కనుక్కోవడానికి పోలీసులు ఎలానూ ఉన్నారు. అందులోనూ మీడియా దృష్టి ఈ కేసుపై బాగా ఉంది కాబట్టి ఈ కేసుని త్వరగా పరిష్కరించాలని వాళ్ళూ చూస్తారు. హాస్టల్స్ కోసం ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసేలా చేయాలి' అంది సీత. ఆమె ముఖంలో గాఢమైన పట్టుదల కనిపించింది రామ్‌కి.

'అలా అయితే నువ్వు త్వరలోనే ఎమ్ఎల్ఏ అవ్వాల్సి ఉంటుంది'అన్నాడు జేమ్స్ కొద్దిగా నవ్వుతూ.

'ఏమీ అక్కరలేదు. అలా చేయడానికి ఇంకా చాలా మార్గాలు ఉన్నాయి' అంది సీత.

## నవ్యవీక్లి–నాటా సంయుక్త నిర్వహణలో


## రూ.1000 బహుమతి పొందిన కవిత

## రెక్కలు తెగిన పక్షి

ఆ సాయం సంజె వేళ
రక్తపు వొత్తిడుల మధ్య
నిన్ను వదిలి వచ్చినప్పుడు
నా కళ్ళు కన్నీటి ఊటలయ్యాయి
పేగుబంధాన్ని తెంచివేసిన డాలర్
మన మధ్య దాటలేని
అగాధాన్ని సృష్టించింది.

మంత్రనగరిలో మాయాశిల్పంలా
హఠాత్తుగా నువ్వు అదృశ్యమయ్యావు
ఏ లోహ విహంగమో
నిన్ను ఎత్తుకు పోయిందేమోనని
కన్నతల్లి నిద్రలోనే వల వలా ఏడ్చింది
రెక్కలు తెగిన పక్షిలా
ఆమె మనస్సు విలవిలలాడింది

అయినా మనం
ఏనాడు తీరిగ్గా మాట్లాడుకున్నాం
కోతికొమ్మచ్చి ఆటలాడుకున్నాం
పసిబిడ్డగానే నిన్ను
కార్పొరేట్ చదువులు కాజేసాయి
అమ్మ వొడి నుండి దూరం చేసాయి
మార్కుల వేటలో మనం మనుషులమనే
మరిచిపోయాం
విరామం ఎరుగని పరీక్షలా
నీ బాల్యం, యవ్వనం పరుగులిడింది
అంతలోనే డాలర్ భూతం



నిన్ను అమాంతం మింగివేసింది
ఎవరి బిడ్డవమ్మా నీవు!
కార్పొరేట్ చదువుల సరస్వతి కన్నబిడ్డవా
డాలర్ల కోసం మా ఇంట
ఎదిగిన పసిడి పువ్వువా!
మాకంటు ఏమీ కావా!?

–సత్యభాస్కర్
సెల్: 82971 27921

'ఏం చేస్తావు?' అన్నాడు రామ్.

'హైకోర్టులో పిల్ వేస్తాను' అంది సీత.

జేమ్స్ గదిలో ఉన్న టివి స్క్రీన్‌పై హోమ్ మినిస్టర్ ఇంట జరుగుతున్న ప్రెస్‌మీట్ ప్రత్యక్ష ప్రసారం మొదలయింది. టివి వాల్యూమ్ పెంచాడు జేమ్స్, 'లెటజ్ హియర్ హిమ్' అంటూ.

'ఈ ప్రెస్ మీట్ మీరు మమ్మల్ని అడగాలని చూస్తున్న అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడానికి ఏర్పాటు చేసాను.' అన్నాడు హోం మినిస్టర్, ప్రెస్ మీట్ మొదలుపెడుతూ.

'బెటర్ బి ప్రిపేర్డ్' అన్నాడొక విలేఖరి కొంటెగా.

'మీరేమి అడుగుతారో నాకు తెలుసబ్బా! పోలీసులంటే ఏమీ చాతకాని యెదవలని కదూ మీ ఉద్దేశం. కానీ మీలో ఎవరినైనా ఈ ఉద్యోగం చేయమంటే అప్పుడు తెలుసుద్ది' అన్నాడు హోమ్ మినిస్టర్ చిరాకుగా.

'పోలీసుల సామర్థ్యం గురించి మాకు అనుమానం లేదు. రాజకీయం చేయకుండా వాళ్ళను ఫ్రీగా వదిల్తే వాళ్ళే నిముషంలో కేసు పరిష్కరిస్తారు' అన్నాడు ఆ విలేఖరి హోమ్ మినిస్టర్ మాటలకు వాడిగా సమాధానం ఇస్తూ. అసలు విషయాన్ని పక్కతోవ పట్టించడానికి హోమ్ మినిస్టర్ సంభాషణను అలా మొదలు పెట్టాడని ఆ విలేఖరికి ఏం తెలుసు పాపం!

'ఒక్క నిముషం ఉండు మీ ఎదురుగానే పోలీసులు ఏం చేస్తున్నారో చెప్పడానికే ఈళ్లని కూడా పిలిపించాను. ఏమయ్యా జయరాజు, నువ్వే కదా దర్యాప్తు చేయిస్తున్నావు? ఎంతవరకు వచ్చిందో చెప్పవయ్యా?' అన్నాడు హోమ్ మినిస్టర్.

'చెప్పండి. మీ పైన రాజకీయనాయకుల ఒత్తిడి ఉందా లేదా?'

'ఎవరో పెద్దవాళ్ళ పిల్లలు ఇన్‌వాల్వ్ అయ్యారు అని ఊరంతా కోడై కూస్తుంది. వాళ్ళను ఎందుకు అరెస్ట్ చేయకుండా అమాయకుల వెంట పడ్డారు?'

ఒక చిన్నారిని పాశవికంగా హత్య చేసిన దుర్మార్గులను ఇంకా ఎంత కాలం కాపాడాలనుకుంటున్నారో మాక్కూడా కాస్త చెప్తారా?'

ఒక్కసారిగా ప్రశ్నల వర్షం కురిసినట్లు అయ్యేసరికి, జయరాజు చేయి ఎత్తి వారించడానికి ప్రయత్నం చేసాడు కాని ప్రయోజనం లేకపోయింది.

'కాస్త ఓపిక పట్టండబ్బా, ఆయనేదో చెప్పాలని వచ్చాడు. అది వినకపోతే ఎట్లా అబ్బా' అన్నాడు హోమ్ మినిస్టర్.

ఆ మాటకు కొంచెం శాంతించారు మీడియా వాళ్ళు. 'సరే చెప్పండి ఏం చెప్పాలనుకుంటున్నారో' అన్నాడు ఒక విలేఖరి.

కొంచెం సద్దు మణిగింది. జయరాజు ఏం చెప్తాడో విని ఆపై అతన్ని ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేయాలని ఉత్కంఠగా చూస్తున్నారు అందరూ!

'మీరంతా ఏమనుకుంటున్నారో అనేది కాసేపు పక్కన పెడదాము. ఈమధ్యకాలంలో చెదురు మదురుగా కొన్ని హత్యలు జరిగాయి, మన రాష్ట్రంలో. వాటన్నింటిని కూడా మేము పరిశోధిస్తున్నాము' అన్నాడు జయరాజు. ఇంకా అతను కంటిన్యూ చేయబోతుంటే మధ్యలో అడ్డు తగిలాడు ఒక విలేఖరి.

'సార్, మీరెన్ని కేసులు దర్యాప్తు చేస్తున్నారో మాకు అవసరం లేదు. మాకు రాధ కేసులో రాజకీయ నాయకులను ఎందుకు పట్టుకోవడం లేదు. మాకు చెప్పండి చాలు' అన్నాడు విసుగుని బాహాటంగా ప్రకటిస్తూ.

'అదే చెప్పబోతున్నాను. మీరు నా మాటలను దయచేసి పూర్తిగా వినండి. రాధ హత్య కేసుకి నేను చెప్పిన ఇతర కేసులకు మధ్య కొన్ని పోలికలు

> రాధ హత్యకేసులో మిస్టరీ ఛేదించేందుకు
> పరిశోధన ప్రారంభించాడు రామ్.
> ఈలోపు హోంమంత్రి ప్రెస్ కాన్ఫరెన్స్
> ఏర్పాటు చేసి కేసును తప్పుదోవ పట్టించే
> ప్రయత్నాలు ప్రారంభించాడు. తన
> మనవడు వంశీ, అతడి స్నేహితుల్ని ఊరి
> చివర రెస్ట్ హౌస్‌లో దాచిపెట్టాడు
> కరుణాకర్. హైడ్రామాలో భాగంగా
> రక్తపరీక్షలు చేయించేందుకు వారిని
> పోలీసుల వెంట పంపించాడు.

ఉన్నాయి. అందుకే ఈ కేసులన్నిటినీ పరిశీలించడం జరిగింది. ఈ హత్యలన్నీ ఎవరో ఒకరే చేసి ఉంటారని మా అనుమానం. హంతకుడిని పట్టుకోవడానికి మా ప్రయత్నాలను ముమ్మరం చేసాం. ఏ క్షణాన్నైనా అతను మాకు దొరకవచ్చు' అన్నాడు జయరాజు.

'సార్, మీరు కొత్తగా చెప్పింది ఏముంది? మీ అనుమానాల సంగతేమో గాని, మా అనుమానాలు మాత్రం అలాగే ఉన్నాయి. మీరు రాజకీయ నాయకుల కొమ్ము కాస్తున్నారంతే' అన్నాడు మరో విలేఖరి.

'ఉండబ్బా, నువ్వనేదేంది? ఈ కేసులు అంత సులభంగా పరిష్కరిండం కుదురుద్దనుకుంటున్నావా ఏంది. కావాలంటే ఓపెన్ ఆఫర్ ఇస్తున్నా మీడియా ద్వారా. ఈ కేసుని ఎవరైనా సరే పరిష్కరిస్తే వారికి ఎస్సై ఉద్యోగం ఇస్తాను మరి. చూసుకోండి ఇంత మంచి అవకాశం ఎవరూ ఇచ్చి ఉండలా ఇంతవరకూ. మన రాష్ట్రంలో చాకుల్లాంటి కుర్రాళ్ళు ఉన్నారు. మీలో కూడా ఉన్నారనుకో. మీడియా వాళ్ళుగాని ఇంకెవరైనా కాని మళ్ళీ చెప్తున్నా, ఈ కేసు పరిష్కరిస్తే ఎస్సై ఉద్యోగం ఖాయం. ఏమంటావబ్బా' అన్నాడు హోం మినిస్టర్.

హోమ్ మినిస్టర్ మాటలకు తలపట్టుకోవాలన్న కోరికను అతి బలవంతం మీద మనసులోనే అదుముకుని విషాదంగా నవ్వాడు జయరాజు. విక్టర్ మాత్రం కోపంగా చూసాడు మీడియా వాళ్ళ కెమెరాల వైపు.

అదేదో సినిమాలో మీడియాకు ముఖ్యమంత్రి పదవి ఆఫర్ చేసిన సన్నివేశంలా ఉంది ఇది అనుకున్నారు కొందరు విలేఖర్లు. హోమ్ మినిస్టర్ జిమ్మిక్కులకు అలవాటు పడి ఉన్న మీడియా వాళ్ళు మాత్రం ఈ ప్రెస్ మీట్‌లో ఇదే ప్రత్యేక అంశం అన్నట్లు డిసైడ్ అయిపోయి ఆ రోజంతా ఎస్సై ఆఫర్ గురించి రాష్ట్రమంతా చాటింపు వేసారు. రాజకీయ నాయకుల ఒత్తిడి వల్ల కొందరి పెద్దమనుషుల పిల్లలను రక్షిస్తున్న పోలీసులు అనే హెడ్డింగ్ ఎందుచేతనో మీడియాకు పాత చింతకాయలా అనిపించింది!?

ప్రోగ్రామ్ మొత్తం లైవ్‌లో చూసిన జేమ్స్ టివిని మ్యూట్ చేస్తూ, 'వాడ్డాయు సే రామ్?' అన్నాడు రామ్ వైపు చూసి.

'రామ్ ఈ కేసుని పరిశోధించాలని ఎప్పుడో నిర్ణయించుకున్నాడు. ఈ ఫాల్తూ ఆఫర్‌దేముంది. అదంతా వేస్ట్' అన్నాడు మస్తాన్.

'పోలీసులు కూడా మనం ఆలోచిస్తున్న థియరీని సీరియస్‌గానే పట్టించుకుంటున్నారని నాకు అనిపిస్తోంది' అన్నాడు రామ్.

'యెస్. నేనూ అదే అనుకున్నాను' జేమ్స్.

'సరే నేను ఆ పనిలో ఉంటాను' అన్నాడు రామ్ కుర్చీలో నుంచి పైకి లేస్తూ. అతనితో పాటే మస్తాన్ కూడా లేచాడు.

సీత రామ్‌తో ఏదో మాట్లాడాలనుకుంది. కాని రామ్ ఆమె వైపు చూడలేదు. జేమ్స్ వాళ్ళిద్దరిని పరిశీలనగా చూసాడు. రామ్ మనసు బాగా గాయపడింది. రాధ హత్యకు కారణమైన వారిని పట్టి శిక్షిస్తే తప్ప అతనికి మనశ్శాంతి ఉండదు. కాని అంతవరకు అతనికి సీతతో మామూలుగా మాట్లాడాలనిపించదా ఏమిటి?!

రామ్ తనను పట్టించుకోనట్లు కనిపించినందుకు నొచ్చుకుంది సీత. తను హైకోర్టులో పిల్ వేస్తానని చెప్పిన మాట అతనికి నచ్చలేదా అని అనుకుంది. డైరెక్ట్‌గా రాధ కేసు గురించి ఆలోచించకుండా అందరి అమ్మాయిల గురించి తను ఆలోచించడం అతనికి తనపై కోపం తెప్పించిందా అనుకుంది. కాని రామ్ పోలీసులతో గొడవ పడే పరిస్థితి మళ్ళీ తలెత్తకుండా ఉంటే మంచిది అనుకుంది సీత. ఏదో ఒక విధంగా రామ్‌ని ఇబ్బంది పెట్టాలని ఆ మనోహర్ గాడి చెంచాలు చూస్తూనే ఉన్నారు. అయినాగాని రామ్ చేస్తున్న ప్రయత్నాన్ని వారించగలదా తను. నో అనుకుంది సీత. రామ్ సమర్థుడు. ఎలాగైనా రాధ కేసు పరిష్కరించి ఆమె ఆత్మకు శాంతి కలిగిస్తాడు అనుకుంది. మెల్లగా నిట్టూర్చింది.

'ఓకె రామ్ ఆల్ ద బెస్ట్' అన్నాడు జేమ్స్ చేయి చాచి షేక్ హాండ్ ఇస్తూ.

'ఓకె' అన్నాడు రామ్.

సీత కళ్ళల్లోకి చూసి, 'వెళ్ళొస్తా' అన్నాడు రామ్.

ఆ మాటకే పొంగిపోయింది సీత. తన మనసు



## క్షమ

**తనని నలిపేస్తున్నా, తన రేకుల్ని చించి పోగులుపెడుతున్నా సుగంధాలను వెదజల్లుతూనే ఉంటుంది పువ్వు. దానిని 'క్షమ' అంటారు.**

లోని అనుమానాలు మంచుతెరలా కరిగిపోగా ఆమె కళ్ళు చెమర్చాయి. 'జాగ్రత్త' అంది అతని వైపు చూస్తూ. ఆమె కన్నులలో ఇదీ అని చెప్పలేని ఒక భావన. ప్రేమ, వేదన కలగలిపిన ఒక విచిత్రమైన భావన! అక్కడ ఎవరూ లేకపోతే ఆమె అతన్ని ఒక్క అంగలో చేరి గుండెలకు హత్తుకుని అతని వీపు చుట్టూ చేతులు వేసి అతని గుండెల్లో తలపెట్టి స్వాంతన పొందేది. అతన్ని ఓదార్చాలనుకుందో, తానే ఓదార్పు పొందాలనుకుందో తెలియని ఒక విచిత్రమైన మానసిక స్థితి ఆమెది.

మౌనంగా తల ఊపి వెళ్ళిపోయాడు రామ్. అతని వెంటే వెళ్ళాడు మస్తాన్.

అటే చూస్తూ నిలబడి పోయింది సీత.

***

అది కరుణాకర్ రెస్ట్‌హౌస్. ఊరికి కొంచెం దూరంలో ఉంది. రాధ హత్య కేసు తర్వాత జరిగిన పరిణామాల వల్ల వంశీని అతని ఫ్రెండ్స్‌ని తన రెస్ట్ హౌస్‌లోనే ఉండమని కరుణాకర్ చెప్పాడు. వారిని సిటీలో ఫ్రీగా తిరగవద్దని హెచ్చరించాడు. మీడియా వాళ్ళు వెంట పడి ఇంటర్వ్యూలు అడిగి గోల చేస్తారని అతని భయం. పరిస్థితులు చల్లారాక మామూలుగా తిరగవచ్చని చెప్పాడు మనమడితో.

వంశీ అతని ఫ్రెండ్స్‌తో రెస్ట్ హౌస్‌లో ఉన్నాడు. ఒక్కచోటే ఉండడంవల్ల ఎంతో బోర్‌డమ్ ఫీలవుతున్నారు అంతా. వంశీకి కూడా తమ పరిస్థితి చికాకు కలిగిస్తూ వుంది.

అంతలో బయట కారు హారన్ వినిపించింది. తన పర్సనల్ గన్‌మాన్ వెంటరాగా కరుణాకర్ లోపలికి వచ్చాడు.

వంశీ ఫ్రెండ్స్, అక్కడ ఉన్న బాటిల్స్, డివిడిలు గబగబా దాచేసారు. వాళ్ళవైపు కోపంగా చూసాడు కరుణాకర్.

కాస్త వెనకగా పోలీసులు కూడా లోపలికి వచ్చారు. వాళ్ళను చూసి వంశీ ఫ్రెండ్స్ కంగారు పడ్డారు. వంశీ మాత్రం కేర్‌లెస్‌గా చూసాడు.

'నాన్నా వంశీ, మీరంతా పోలీసులతో వెళ్ళండి. వాళ్ళేవో టెస్టులు చేస్తారట' అన్నాడు కరుణాకర్.

'టెస్టులేంటీ?' అన్నాడు వంశీ అనుమానంగా.

'ఆ పిల్ల కేసు నడుస్తా ఉంది కదా. దానిలో హోమ్ మినిస్టర్‌పైన ప్రెజర్ ఎక్కువయిందంట. అందరికీ మెడికల్ టెస్టులు చేసి ఆ రిపోర్టులు పోలీసులకు పంపాలని ముఖ్యమంత్రి చెప్పాడంట' అన్నాడు కరుణాకర్.

'లేని పోని తలకాయ నొప్పులు మాకు' అన్నాడు వంశీ చికాకుగా.

'నేనున్నాగా, నీకెందుకు వేరే ఆలోచన. హాయిగా పొయిరావచ్చుగా' అన్నాడు కరుణాకర్ అనునయంగా. తనే స్వయంగా రావడం మంచిదయింది. పోలీసులను డైరెక్ట్‌గా పంపిస్తే వంశీ గోలగోల చేసేవాడు అనుకున్నాడు కరుణాకర్ మనసులోనే.

'అలాగే' అంటూ ఫ్రెండ్స్‌ని రెడీ అవ్వమన్నాడు వంశీ.

'ఆ టెస్టులు ముగించుకుని అటునుంచి అటే ఎక్కడికీ వెళ్ళకుండా మళ్ళీ ఇక్కడికే వచ్చేయ్యండి' అన్నాడు కరుణాకర్.

'మేము అరకు వెళ్దామనుకుంటున్నాం. ఇక్కడే ఉంటే జైల్లో ఉన్నట్లు ఉంది' అన్నాడు వంశీ.

'ముందు టెస్టులు అవ్వనీ.. అప్పుడు చూద్దాం' అన్నాడు కరుణాకర్.

వంశీ, నిఖిల్ మరికొంత మంది ఫ్రెండ్స్ పోలీసుల వెంట వెళ్ళారు.

***

రామ్ మస్తాన్ తమ ఇన్వెస్టిగేషన్ మొదలు పెట్టడానికి మొట్టమొదటగా లైబ్రరీకి వెళ్ళారు.

'జీవితంలో ఎప్పుడూ లైబ్రరీ ముఖం చూసింది లేదు. ఇదిగో ఈ రోజు నీ పుణ్యమా అని సిటీ గ్రంథాలయం మెట్లు ఎక్కుతున్నా. ఈ రోజు నా జీవితంలోనే చారిత్రాత్మకమైన రోజు' అన్నాడు మస్తాన్, విశాలంగా ఉన్న లైబ్రరీ మెట్లు ఎక్కుతూ.

రామ్ ఏమీ సమాధానం చెప్పలేదు.

'అయినా రామ్, పేపర్లలో హంతకుడు ఎవరో క్లూస్ ఉంటే పోలీసులు ఎందుకు ఆ మార్గంలో వెళ్ళి హంతకుడిని పట్టుకోరు?' అన్నాడు మస్తాన్.

'హంతకుడి అడ్రస్, అతని ఫోటో పేపర్లలో ఇచ్చారని నేనేమైనా అన్నానా' వేడిగా జవాబిచ్చాడు రామ్.

'అలా అనలేదు కాని, అలాంటి అర్థమే వచ్చేలాంటిది మరేదో అన్నావు. ఉండు గుర్తుకి రావడం లేదు....' నుదుటి మీద పెద్ద శబ్దం వచ్చేలా చరుచుకుంటూ మెట్లపైన నిలబడిపోయాడు మస్తాన్.

అతని కోసం ఆగకుండా మెట్లు ఎక్కుతూనే ఉన్నాడు రామ్.

'ఎస్ గుర్తొచ్చింది. నేరం జరిగిన చోటికి చుట్టుపక్కలనే నేరస్తుడు ఉంటాడు. అందుకే నేరాల అడ్రసులు తెలిస్తే నేరస్తుడి అడ్రస్ తెలుస్తుంది అన్నావు' అన్నాడు మస్తాన్ వడివడిగా అడుగులువేసి రామ్‌ని అందుకుంటూ.

'కరెక్ట్. అందుకే జయరాజు చెప్పిన మాటలకు మన ఆలోచనలకు పొంతన ఉంది అన్నది' చెప్పాడు రామ్.

'ఓకె. కాని ఎలాంటి క్లూస్ గురించి చూస్తున్నావు నువ్వు' అన్నాడు మస్తాన్ తన లోని డిటెక్టివ్‌ని చకచకా బయటకు తీసుకురావడానికి సిద్ధపడిపోతూ.

'లుక్ మిస్టర్ మస్తాన్, కొన్ని విషయాలు చెప్తే అర్థం కావు. చూసి తెలుసుకోవాల్సిందే' అంటూ లైబ్రరీలోకి నడిచాడు రామ్.

'కాని...' అంటూ ఏదో చెప్పబోతున్న మస్తాన్ భుజం మీద చిన్నగా తట్టి 'నిశ్శబ్దం పాటించండి' అన్న బోర్డు వైపు చూపించి పెదవులపై వేలు పెట్టుకున్నాడు రామ్ సీరియస్‌గా.

అరగంట పాటు న్యూస్ పేపర్ల సెక్షన్లో అన్ని రకాల న్యూస్‌పేపర్లను తీయించాడు. తను ఒక నోట్ బుక్‌లో రాసి ఉంచుకున్న కొన్ని తేదీలలోని అన్ని రకాల వార్తా పత్రికలను తెప్పించి చూసి అక్కడక్కడా కొన్ని విషయాలను డిటైల్డ్‌గా నోట్ చేసుకున్నాడు.

***

వంశీకి తనపై కోపం వచ్చినందుకు బాధపడింది ప్రశాంతి. అతనితో మంచిగా మాట్లాడి అతన్ని శాంతింప చేయాలనుకుంది. కాని తల్లి ఆమెను వదలకుండా వెంట తిరుగుతూ ఉండడంతో అవకాశం దొరకలేదు ఆమెకు. తర్వాత ఎప్పటికో తల్లికి తెలియకుండా గార్డెన్‌లోకి వెళ్ళి వంశీకి ఫోన్ చేసింది. ఫోన్ ఫుల్‌గా రింగ్ అయింది కాని వంశీ ఆన్సర్ చేయలేదు.

'వంశీకి బాగా కోపం వచ్చినట్లుంది. ఎలా అయినా కూల్ చేయాలి' అనుకుంది ప్రశాంతి. అందుకే పట్టు వదలకుండా మళ్ళీ ఫోన్ చేసింది. ఈ సారి అటువైపు ఆన్ చేసిన శబ్దం వినిపించింది.

"కోపం వచ్చిందా మాట్లాడటం లేదు", స్వీట్‌గా అడిగింది ప్రశాంతి. అటునుంచి ముద్దు పెట్టిన శబ్దం వినిపించింది. పక్కనే నీళ్ళు పడుతున్న శబ్దం కూడా వినబడింది.

"షవర్‌లో ఉన్నావా?" అంది ప్రశాంతి.

మళ్ళీ ముద్దు పెట్టిన శబ్దం వినబడింది.

ప్రశాంతి కిల కిలా నవ్వింది.


మళ్ళీ ముద్దు శబ్దం వినబడింది.

"ఏమిటి ఇవాళ అయ్యాగారు చాలా రొమాంటిక్‌గా ఉన్నారు?" అంది.

మళ్ళీ ముద్దు శబ్దం వినబడింది.

'ఓహో షవర్‌లో ఉంటే నేనే మాట్లాడాలా, సరేలే! అమ్మకి నేను ఇప్పుడప్పుడే బయటకు వెళ్ళడం ఇష్టం లేదు. కావాలంటే నువ్వుంటున్న రెస్ట్‌హౌస్‌కి వస్తాను. కబుర్లు చెప్పుకుందాం, ఏం' అంటూ ఏవేవో స్వీట్ నథింగ్స్ చెప్పసాగింది ప్రశాంతి. ఆమెను ప్రోత్సహిస్తూ అటునుంచి ముద్దుల శబ్దాలు వినబడ్డాయి.

(ఇంకావుంది)






## ప్లాస్టిక్ సర్జన్



**వెంగళప్ప:** డాక్టర్ గారూ మా బకెట్‌కి రంధ్రం పడింది. కాస్త మరమ్మతు చేసి పెట్టరూ!

**డాక్టర్:** నేనెవరో తెలుసా మీకు?

**వెంగళప్ప:** ఎందుకు తెలియదండీ! మీరు పెద్ద ప్లాస్టిక్ సర్జన్ కదా! అందుకే మీ దగ్గరకు వచ్చాను.

***

## పోరాటం

**హరి:** మా తాతయ్య స్వాతంత్ర్యం కోసం పోరాడాడు తెలుసా?

గిరి: మా తాతయ్య ఇప్పటికీ పోరాడుతూనే వున్నాడు. కానీ మా నాయనమ్మే ఇవ్వడం లేదు.



పోలీసుల వెంట టెస్టులు చేయించుకోవడానికి వెళ్ళిన వంశీ అతని ఫ్రెండ్స్ ఆ టెస్టులు ముగించుకుని రెస్ట్ హౌస్‌కి తిరిగివచ్చారు. అక్కడి వరకు వెంట వచ్చిన పోలీసులు వంశీకి చెప్పి వెళ్ళిపోతుంటే 'కాస్త టీ తీసుకుని వెళ్ళుదురుగాని లోపలికి రండి' అంటూ ఆహ్వానించాడు వంశీ.

వంశీ కార్ హారన్ శబ్దాలు విని తలుపు తెరిచిన గోపీని చూసి, 'సార్ల కోసం చాయ్ పెట్టు. బిస్కట్స్ తీసుకురా' అని ఆర్డర్ జారీ చేసాడు వంశీ.

మౌనంగా తల ఊపుతూ లోపలికి పోబోయాడు గోపీ.



# అందాల ఓ చిలుకా...



- గొర్లి శ్రీనివాసరావు

సెల్: 09003160601


14

యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లీ సంయుక్త నిర్వహణలో

ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల



## జరిగిన కథ

**మై**నర్‌బాలిక ప్రజ్ఞపై అత్యాచారానికి పాల్పడి ఆమె మరణానికి కారకుడైన డి ఐ జీ ర్యాంకు పోలీసు అధికారి మనోహర్ కేసును డీల్ చేస్తోంది జూనియర్ అడ్వొకేట్ సీత. సీతను దెబ్బతీసేందుకు మనోహర్ చేసిన కిడ్నాప్ ప్లాన్‌ను భగ్నం చేసి ఆమెకు చేరువ అవుతాడు రామ్.

డిటెక్టివ్ జేమ్స్ దగ్గర రామ్ సహాయకుడుగా చేరి ప్రజ్ఞ కేసులో సాక్ష్యాలు సేకరించే అసైన్‌మెంట్ చేపడతాడు. రామ్‌కు అన్ని విధాలా సహాయపడుతూ ఉంటుంది సీత. రామ్ సంపాదించిన బలమైన సాక్ష్యం వల్ల కోర్టులో మనోహర్‌కు యావజ్జీవ శిక్ష పడుతుంది.

ఈ లోపు మంత్రి మనవడి (వంశీగ్యాంగ్) గ్యాంగ్ ఇద్దరు ఆడపిల్లల్ని లొంగదీసుకుని లేడీస్ హాస్టల్‌లో పాగా వేస్తారు. ఆ హాస్టల్‌లోనే వంశీ పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటుంది ఆ గ్యాంగ్. ఆ రాత్రే హాస్టల్ విద్యార్థిని రాధ హత్యకు గురవుతుంది. మనోహర్ జైల్లో ఉంటూనే పావులు కదిపి రామ్‌ను ఈ కేసులో ఇరికిస్తాడు. సీత అతణ్ణి బెయిలుపై బయటకు తీసుకువస్తుంది. ఈ కేసులో నేరస్తుల్ని ఎలాగైనా పట్టుకోవాలని సంకల్పం తీసుకుంటాడు రామ్. ఆ తర్వాత...

అంతలో వంశీ ఫోన్ రింగయింది. వంశీ జేబులు తడుముకున్నాడు కాని ఫోన్ కనబడక పోయేసరికి అటూ ఇటూ చూసాడు తన ఫోన్ కోసం.

గోపీ తన ప్యాంట్ పాకెట్‌లోనుంచి ఫోన్ తీసి 'ఈ ఫోన్ ఇక్కడ ఉంటే జాగ్రత్త చేయడానికి తీసానయ్యా' అన్నాడు.

గోపి వైపు అనుమానంగా చూస్తూ ఫోన్ తీసుకున్నాడు వంశీ. ఇంకా రింగ్ అవుతున్న ఫోన్ స్క్రీన్‌ని చూసాడు.

ఆ కాల్ ప్రశాంతి నుంచి వచ్చింది. కాల్ ఆన్ చేసి 'హలో' అన్నాడు వంశీ.

అతని గొంతులో వినిపించిన చిరాకుకి ఆశ్చర్య పోయింది ప్రశాంతి. 'మళ్ళీ ఏమయింది. ఇంతవరకూ బోల్డు కబుర్లు చెప్పించుకుని ముద్దులు పెట్టావు కదా!' అంది.

'నేనా?' అన్నాడు వంశీ ఆశ్చర్యంగా.

'అవును నువ్వేగా!?' అంది ప్రశాంతి అనుమానంగా.

'ఫోన్ పెట్టేయ్ మళ్ళీ చేస్తాను' అని, కాల్ కట్ చేసి గబగబా కాల్ రిజిస్టర్ చెక్ చేసాడు వంశీ. ప్రశాంతి నుంచి కాల్స్ వచ్చిన విషయం నిజమే అని తెలిసి, పట్టరాని కోపం వచ్చింది అతనికి. ఉగ్ర నరసింహంలా మారి పోయాడు.

'రేయ్ గోపీ' అంటూ గర్జించాడు వంశీ.

కిచెన్ లోనుంచి ఒక్క పరుగున వచ్చాడు గోపీ. వాడు భయంతో వణికిపోతున్నాడు. వాడిని చూస్తూనే ఒక్క ఉదుటున వాడి దగ్గరకు వెళ్ళి చాచి పెట్టి చెంప మీద కొట్టాడు వంశీ. ఆ దెబ్బకు వాడు కింద పడ్డాడు. కింద పడ్డ గోపీని వంశీ వదిలిపెట్టకుండా కాళ్ళతో కుమ్మేసాడు. జరుగుతున్న హింస చూస్తున్న ఎస్సైకి పరిస్థితి చూచాయగా అర్థం అయింది. పని కుర్రాడు గోపి సెల్ ఫోన్ చోరీ చేసాడు, ఫోన్ రింగవడం వలన దొరికి పోయాడు అని స్థూలంగా అర్థం చేసుకున్నాడు. అది చాలు అతనికి.

'ఆగండి ఆగండి' అంటూ వంశీకి అడ్డం పడ్డాడు ఎస్సై.

అతిప్రయత్నం మీద తనను తాను కంట్రోల్ చేసుకున్నాడు వంశీ.

'వాడిని అలాకొట్టడం నేరం తెలుసా?' అన్నాడు ఎస్సై.

పోలీసులు తనకు సపోర్ట్‌గా మాట్లాడటంతో ధైర్యం తెచ్చుకున్న గోపీ కళ్ళు తుడుచుకుంటూ లేచి ఎస్సై వైపుకి వెళ్ళి నిలబడ్డాడు.

'వాడు పెద్ద రోగ్. వాడేం చేసాడో తెలిస్తే వాడిని ఏం చేసినా తప్పులేదని మీరే అంటారు' అన్నాడు వంశీ గోపీ వైపు చూపులతోనే నిప్పులు చిమ్ముతూ.

'ఉండొచ్చు! కానీ చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకుంటే మాత్రం తప్పు!' అంటూ విచిత్రంగా నవ్వాడు ఎస్సై. అయోమయంగా అతని వైపు చూసాడు గోపీ.

గోపీ మెడ మీద చేయి వేసి నిమురుతూ హఠాత్తుగా అతని మెడపట్టి కానిస్టేబుళ్ళ వైపు గట్టిగా నెట్టి 'అదే మేము వీడిని స్టేషన్‌లో వేసి కుమ్మితే తప్పులేదు. వాడి సంగతి నాకు వదిలేయండి. స్టేషన్‌కి తీసుకెళ్ళి చూస్తాను ఏ కేసులో బుక్ చేయొచ్చో' అన్నాడు ఎస్సై.

***

మస్తాన్ తోడుగా తన పరిశోధన ప్రారంభించిన రామ్ రెండు వారాల పాటు చాలా ఊర్లు తిరిగాడు. మధ్య మధ్యలో తన చిన్ననాటి ఫ్రెండ్ వివేక్‌తో సుదీర్ఘంగా ఏవేవో విషయాలను గురించి చర్చించేవాడు. వివేక్ ఐఐటి మద్రాసులో ఎమ్‌టెక్ చేసి సొంతంగా ఒక కంపెనీ ప్రారంభించి ఇళ్ళకు, కార్యాలయాలకు భద్రత కోసం పనికి వచ్చే గాడ్జెట్స్‌ని తయారు చేస్తున్నాడు. అలాగే డిటెక్టివ్స్‌కి పనికి వచ్చే వస్తువులను కూడా చేస్తున్నాడు.

సీత హైకోర్టులో వేసిన పిల్ గురించి ఎప్పటికప్పుడు మీడియాలో వస్తున్న పాజిటివ్ స్పందనను కూడా గమనిస్తున్నాడు రామ్. కాని సీతతో మనసు విప్పి మాట్లాడాలి అని మాత్రం ప్రయత్నించలేదు అతను. రాధను చంపిన హంతకుడిని చట్టానికి పట్టిస్తే గాని అతని మనసుకి స్వాంతన రాదు. అప్పుడు గాని సీతతో మాట్లాడడానికి అతని మనసు సహకరించదు.

***

సీత జేమ్స్ దగ్గరకు వెళ్ళి 'జేమ్స్, రామ్ నన్ను మరిచిపోయాడు, కావాలని దూరం దూరంగా ఉంటున్నాడు' అంది, రామ్‌పై కంప్లైంట్ చేస్తున్నట్లు.

'రాధ మర్డర్ కేసు విషయంలో బిజీగా ఉన్నాడు. బహుశా అందుకే నిన్ను కాంటాక్ట్ చేసి ఉండడు' అని సర్ది చెప్పాడు జేమ్స్.

'నా గురించి ఆలోచనే లేదా?' అంది సీత.

'మీ ఇద్దరివి వేరు వేరు పద్ధతులు. నాతో రా నీకు కొన్ని వస్తువులు చూపించాలి' అంటూ జేమ్స్ ఆమెను ఒక రూమ్‌లోకి తీసుకువెళ్ళాడు. ఆ రూమ్‌లో టేబుల్ పైన కొన్ని వస్తువులు ఉన్నాయి.

అక్కడ ఒక హాండ్ బాగ్, గొడుగు, డియోడరెంట్ స్ప్రే, ఒక పెన్ ఉంటాయి. వాటిని చూస్తూ 'ఏమిటో ఆ వేరు వేరు పద్ధతులు?' అంది సీత.

'నువ్వు నేరము–శిక్ష అంటావు. కోర్టుల చుట్టూ తిరుగుతావు. రామ్ నాలాగా యుద్ధము–కక్ష పద్ధతి ఫాలో అవుతాడు. మనకు ఎవరైనా నొప్పి కలిగిస్తే వెంటనే వాళ్ళకు అంతకంటే ఎక్కువ నొప్పి మనం బహుమతిగా ఇవ్వాలి' అంటాడు జేమ్స్ నవ్వుతూ.

**లేడీస్ హాస్టల్స్‌లో భద్రతా చర్యలు చేపట్టాలని, మహిళల పని ప్రదేశాల్లో నిఘా కెమేరాలు ఏర్పాటు చేయాలని న్యాయస్థానం ప్రభుత్వాన్ని ఆదేశించింది. సీత వేసిన పిల్‌కు అనుకూలంగా తీర్పు రావడంతో అందరూ సీతను అభినందించారు. మహిళల రక్షణకోసం రామ్ తయారు చేసిన వస్తువులకు మీడియా విస్తృత ప్రచారం కల్పించింది. మరోవైపు రాధ హత్యకేసు దర్యాప్తును ముమ్మరం చేశాడు రామ్.**

సీత మూతి తిప్పుకుంది.

అక్కడ ఉన్న లేడీస్ హాండ్ బాగ్ చూసి 'అమ్మాయిల హాండ్ బ్యాగ్ ఇక్కడుందేమిటి? ఎవరికోసం?' అంది.

'నీ కోసమే, నీలాంటి అమ్మాయిల కోసం కూడా' అన్నాడు జేమ్స్.

'అయితే హాండ్ బ్యాగ్‌ల మార్కెటింగ్‌కి దిగిపోయారా?', అని చేయి జాచి బ్యాగ్ తీసుకోబోయింది సీత.

'ఆగు. వాటిని ముట్టుకోకు' అన్నాడు జేమ్స్. అకస్మాత్తుగా జేమ్స్ తనను వారించేసరికి అయోమయంగా చూస్తూ ఆగిపోయింది సీత.

జేమ్స్ ఆ బ్యాగ్‌ని జాగ్రత్తగా తీసి 'ఇది అమ్మాయిలను వేధించే వాళ్ళ పని పడుతుంది' అన్నాడు.

'ఎలా?' అంది సీత ఆశ్చర్యంగా.

'ఇదిగో ఆ హ్యాండ్‌బ్యాగ్ పైన ఇక్కడ ఒత్తితే బయటకు ఒక సూది లాంటిది ఇక్కడ నుంచి వస్తుంది. బస్సుల్లో అమ్మాయిలను వేధించే వాళ్ళపై దీనిని నేర్పుగా ప్రయోగించవచ్చు' అంటూ హాండ్‌బ్యాగ్ బటన్ వత్తి బయటకు వచ్చే సూదిని డిమాన్‌స్ట్రేట్ చేసాడు. ఆ బ్యాగ్ దగ్గర ఒక బెలూన్ పెట్టి హాండిల్ దగ్గర ఒత్తితే ఆ బెలూన్ పెద్ద శబ్దంతో పేలింది.

'సూది గుచ్చుకుంటుంది అంతేగా! బస్సులో అమ్మాయిలను వేధించే వాళ్ళకు అంత పెద్ద నొప్పి తెలియదులే. ఎందుకంటే వాళ్ళ తోలు మందంగా ఉంటుంది' అంది సీత అక్కసుగా.

'నువ్వు చెప్పింది కూడా నిజమే అనుకో. అందుకే ఆ సూది చివర నొప్పి కలిగించే కెమికల్ పూత ఉంటుంది. దాని కారణంగా అరగంట పాటు నొప్పి అనుభవిస్తాడు', అన్నాడు జేమ్స్.

'నిజంగా?' అంది సీత, కాస్త ఆనందంగా.

'చూసావా నీకు కూడా నా పద్ధతే నచ్చింది' అన్నాడు జేమ్స్.

'అదేం కాదులే. అయితే ఇవి కూడా ఆయుధాలేనా' అంది సీత ఉత్సాహంగా!

'అవును. ఇవన్నీ కూడా అమ్మాయిల భద్రత కోసం ఉద్దేశించినవే. వీటన్నిటికీ ఒక బ్రాండ్ నేమ్ కూడా పెట్టాడు రామ్. వీటిని మార్కెటింగ్ చేసి అందరికి అందుబాటులోకి తీసుకురావాలని అతని ఆశ' అన్నాడు జేమ్స్.

'ఏం పేరు?' అంది సీత. ఆమె చేతికి ఒక చుట్టలా చుట్టి ఉన్న డ్రాయింగ్ పేపర్ ఇచ్చాడు. ఆమె దాన్ని అందుకుని జాగ్రత్తగా విప్పి చూసింది. SITAఅని రాసి ఉంది. దాని కింద 'సేఫ్టీ ఐటెమ్స్ టు అసిస్ట్ విమెన్' అని వివరంగా ఉంది. ఆ పేరు చూసి ఆమె కళ్ళు మెరిసాయి. జేమ్స్ అది గమనించాడు.

'రామ్ నీ గురించి ఆలోచించడం లేదనుకున్నావు కదా' అన్నాడు వెక్కిరిస్తూ.

'వేరే ఎవరి గురించైనా ఆలోచిస్తే చంపేస్తాను' అంది సీత నవ్వుతూ. ఆ డ్రాయింగ్ పేపర్‌ని జాగ్రత్తగా చుట్టి ప్రేమగా తన చెంపకు ఆనించుకుంది.

***


హైకోర్ట్‌లో సీత వేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం గురించి మీడియాలో మంచి స్పందన వచ్చింది. దానితో స్ఫూర్తి పొందిన మహిళా సంఘాల నాయికలు బహిరంగ సభలు, ప్రదర్శనలు చేపట్టారు.

అగ్నికి వాయువు తోడైనట్లు మహిళా సంఘాల వాళ్ళకు మద్దతుగా ఛానెళ్ళు చర్చా వేదికలు, ఎస్‌ఎమ్‌ఎస్ సర్వేలు నిర్వహించాయి. ప్రభుత్వం లేడీస్ హాస్టళ్ళ నిర్వహణను క్రమబద్ధీకరించాల్సిన అవసరం ఉందని ప్రజలలో ఎక్కువ మంది అభిప్రాయపడ్డారు.

రోడ్లపై జనాలు చేరి టివిలో వచ్చే కార్యక్రమాలు చూస్తూ ఉండటం, వారిని టివి యాంకర్లు ఇంటర్వ్యూ చేసి వారి అభిప్రాయాలను కనుక్కుని టెలికాస్ట్ చేయడం వంటివి కూడా జరిగింది.

మహిళలపైన అత్యాచారాలు జరగడం వాటిపై జనాలు స్పందించడం సహజమే! కానీ రాధ హత్యాచారంపై ప్రజల స్పందన ఒక ఉప్పెనలా మొదలై అంతకంతకు పెరుగుతూనే వచ్చింది. ఆ ప్రజాఉద్యమం ఆపడం ఎవరి తరమూ కాలేదు. ఏళ్ళ తరబడీ జరుగుతున్న హింసాకాండకు మహిళలే కాదు సభ్య సమాజంలో ప్రతి ఒక్కరూ కూడా ఆవేశంగా స్పందించారు. సామాన్యుడికి సహనం ఎక్కువ అని అందరికి తెలుసు. కాని అదే సామాన్యుడు ఆగ్రహిస్తే ఆ ధర్మాగ్రహపు తీవ్రత ఎలా ఉంటుందో రాజకీయ నాయకులకు తెలియనారంభించింది. 'అలుగకయే ఎరుగని...' అన్నట్లు ఉంది ఆ ఉద్యమం పరిస్థితి. ప్రజలంతా ఈ విషయాన్నే చర్చించుకుంటూ ఉన్నారు. మార్పు అనివార్యం అని అంతటా అనిపించడం మొదలయింది. తన స్నేహితురాలి మరణంతో తన పోరాటం ప్రారంభం అయినా అది ఈనాడు రాధ మరణంతో ఒక సంపూర్ణ ఉద్యమంగా మారిందని సీత గ్రహించింది. ఎంతో వేదనని అనుభవిస్తూనే ఉన్నా కనీసం ఇంత మంది బలిదానం తర్వాతైనా సమాజం కళ్ళు తెరిచి తనను తాను ప్రక్షాళన చేసుకోబోతోందని గ్రహించి నెమ్మది నొందింది ఆమె మనసు.

సీత ప్రయత్నాలపై సానుకూల స్పందన వినిపిస్తోంది . కనిపిస్తుంది. రోడ్లపై జనాలు చేరి టివిలో వచ్చే



## విషాదం

**ప్రేమించుకునేందుకు మనుషుల్ని సృష్టించాడు దేవుడు. ఉపయోగించుకునేందుకు వస్తువుల్ని సృష్టించాడు. కాని, వస్తువుల్ని ప్రేమిస్తూ, మనుషుల్ని ఉపయోగించుకోవడంతో ప్రపంచంలో విషాదం చోటు చేసుకుంది.**

కార్యక్రమాలు చూస్తూ ఉంటారు. వాళ్ళల్లో వాళ్ళు ఆ విషయమై చర్చించుకుంటూ ఉంటారు. సీత ప్రయత్నాలపై సానుకూల స్పందన వినిపిస్తుంది. కనిపిస్తుంది.

ఆ రోజు హైకోర్టులో సీత వేసిన పిల్ పై హియరింగ్ ఉంది. రామ్ ఫోన్ కోసం చూసిన సీతకు రామ్ ఫోన్ అందుబాటులో లేకపోవడం నిరుత్సాహపరిచింది. అతను తనకు ఆల్ ది బెస్ట్ చెప్పలేదనే చింతకంటే అతను క్షేమంగా ఉన్నాడా అనే సందేహమే ఆమెకు ఎక్కువ బాధ కలిగించింది. మనసులోనే దేవుడిని ప్రార్థించుకుంది. రామ్‌కి అంతా బాగుండాలని.

హైకోర్టులో తను వేసిన పిల్ ఆ రోజే హియరింగ్ అని బాగా ప్రిపేర్ అయింది సీత. లేడీస్ హాస్టల్స్ మాత్రమే కాదు స్త్రీలు పనిచేసే ఎన్నో కార్యాలయాలలో వారికి సరైన భద్రత ఉండటం లేదు. చాలావరకు మహిళలు తమ పట్ల జరుగుతున్న నీచమైన చర్యలను సహిస్తూనే ఉన్నారు. ఏ కొద్దిమందో తమ పట్ల మృగాళ్ళు జరిపే అత్యాచారాలను గూర్చి ఫిర్యాదు చేయాలనుకుంటున్నా సరైన ఆధారాలు చూపలేక నిరుత్సాహపడిపోతున్నారు. ఎందుకంటే ఆ కంప్లైంట్ చేస్తే నిరూపించలేక తామే హేళనకు గురవుతామనే భయంతో!

సీత తన పిల్‌లో ఆ విషయంపైన కూడా ఫోకస్ చేయదలుచుకుంది. కార్యాలయాలలోనూ, ఆఫీసర్ల చాంబర్లలోనూ కూడా సిసి కెమెరాలు ఉండాలని ఆమె వాదించదలచుకుంది. దానివల్ల ఒంటరిగా మహిళ దొరికితే ఏదైనా కామెంట్ చేయాలనో, తాకాలనో చూసే 'మర్యాదస్తుల ముసుగులోని' మృగాళ్ళు వాళ్ళ హద్దుల్లో వాళ్ళు ఉంటారని ఆమె విశ్వాసం.

హైకోర్టులో తను వేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని తానే వాదించింది సీత.

"సింగపూర్‌లో రోడ్లపై ఒక్క పోలీసు కూడా కనిపించడు. కాని అందరూ ట్రాఫిక్ సిగ్నల్స్ పాటిస్తారు. చాక్లెట్ రేపర్ కూడా రోడ్డుపై వేయడానికి జంకుతారు. ఎందుకంటే ప్రతి చోట కెమెరా కన్ను ఉంటుంది. పబ్లిక్ ప్లేస్‌లో జరిగే ప్రతి విషయాన్ని అవి రికార్డ్ చేస్తాయి. తాము చేసే నేరానికి సాక్ష్యం ఉంటుందంటే నేరస్తుడు భయపడతాడు. నేరం చేస్తే దొరికిపోతాను, దొరికాక కోర్టులో నేరం ఋజువు అవ్వడానికి కావలసిన సాక్ష్యం కూడా చట్టం చేతిలో ఉంది అంటే ఎటువంటి నేరస్తుడైనా వెనకంజ వేస్తాడు. అందుకే విస్తృతంగా మన దేశంలో కూడా సిసిటివిలను వాడాలి" అంది సీత.

"సింగపూర్, లండన్‌ల లాంటి అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చి అక్కడ ఉన్న విధంగా ఇక్కడ కూడా భద్రతలు కావాలంటే ఎలా? అవి చాలా ఖర్చుతో కూడుకున్నవి. జనాభాలో సగం మంది తిండి లేని స్థితిలో ఉంటే ఒకటి రెండు ఇన్సిడెంట్లు జరిగాయని ఇంత భారీ ఎత్తున ప్రతి పబ్లిక్ ప్లేస్‌లోను కెమెరాలు పెట్టమంటే సాధ్యపడే విషయమేనా?" అని వాదించాడు ప్రభుత్వ న్యాయవాది.

"ఏదో ఒకటి రెండు క్రైమ్స్ అనేది తప్పు. ఏడాదికి మహిళలపై నేరాలు మన రాష్ట్రంలోనే ఇరవై వేలకు పైగా రికార్డు అవుతున్నాయి. ఇంకా ఎన్నో నేరాలు రికార్డులకు ఎక్కటంలేదు. స్త్రీలపై జరుగుతున్న నేరాల విషయంలో దేశంలోనే మన రాష్ట్రానికి ప్రథమ స్థానం అనే విషయం తెలుసుకుని అయినా సిగ్గు తెచ్చుకోవాలి మనం" అంది సీత.

"నీ ఉద్దేశంలో ఈ సమస్యకు ఎటువంటి పరిష్కారం ఆశిస్తున్నావు?" అంటూ సీతను అడిగారు న్యాయమూర్తి.

"మిలార్డ్, నేను అడిగేవి చాలా సింపుల్. లేడీస్ హాస్టళ్ళు నడపాలంటే కనీసం భద్రతా ప్రమాణాలు పాటించాలి అని ప్రభుత్వం నిబంధన ఏర్పాటు చేయాలి. కొన్ని చోట్ల లేడీస్ హాస్టళ్లకి మగవార్డెన్లు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే హాస్టల్ ప్రిమిసెస్‌లో ఆ మగవాళ్ళు నివసిస్తూ ఉంటే ఎన్ని సమస్యలు వస్తాయో చెప్పక్కరలేదు. తోడేలు గొర్రెలకు కాపలా ఉన్నట్లే! అందుకే నిబంధనలు అవసరం. ఆ ప్రమాణాలు పాటించకపోతే కఠిన శిక్షలు అమలు చేయాలి. రెండవది లండన్ నగరంలో 50 లక్షల కెమెరాలు ఉన్నాయి. అంత భారీ ఎత్తున కాకపోయినా స్త్రీల భద్రతా దృష్ట్యా ఎక్కడెక్కడ కెమెరాల అవసరం అవుతుందో అక్కడక్కడా నిఘా కెమెరాలు ఏర్పరచాలి అంది సీత.



తన వాదనకు బలం చేకూరేలా మాట్లాడుతూ "Criminals seek out easy targets and like to get away unnoticed. The risk of being caught on camera and the capture of hard useable evidence is a significant deterrant to crime." అని ముక్తాయించింది సీత.

సీత వాదనలు విన్న న్యాయమూర్తి పూర్తిగా కన్విన్స్ అయ్యారు. ఫైనల్‌గా జడ్జిమెంట్ ఇస్తూ ప్రభుత్వం లేడీస్ హాస్టళ్ళకు భద్రతా ప్రమాణాలను ఏర్పరచాలని, నేరం అరికట్టేలాంటి నిబంధనలు ఏర్పరిచి పబ్లిక్ ప్లేసుల్లోను, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలోనూ సిసి కెమెరాల నిఘా వ్యవస్థను ఏర్పరిచి మహిళల భద్రతను పట్టించుకోవాలని ఆదేశించారు న్యాయమూర్తి.

మీడియా ఈ విషయానికి బాగా ప్రాముఖ్యతను ఇచ్చింది. ఆడపిల్లల తల్లిదండ్రులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు ఉన్న హాస్టల్ కాస్త ఖర్చెక్కువైనా భరిస్తామని అన్నారు. ఆశ్చర్యమేమంటే ప్రభుత్వం కూడా త్వరగా స్పందించింది. వెంటనే ఒక ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. ఆ విషయం టివిలో ప్రముఖంగా ప్రచారం జరిగింది. అది ఒక్క సీత విజయంగా మాత్రమే కాక ఆడపిల్లల తల్లిదండ్రులందరి విజయంగా మీడియా కొనియాడింది.

సీతను జేమ్స్, ఆమె తల్లిదండ్రులు, ప్రజ్ఞ తండ్రి శేఖర్ అభినందించారు. సీత సాహసాలను చూసి మొదటనుండీ భయపడిన అరుంధతి తన కూతురి ధైర్య సాహసాలను గురించి అందరూ పొగుడుతూ ఉంటే పొంగిపోయింది.

అంతలో సీతకు రామ్ నుంచి ఫోన్ వచ్చింది.

'హలో' అంది సీత. ఆ రోజు ఉదయం నుంచి ఎంతగా ఎదురుచూసింది తను అతని పలకరింపు కోసం. ఇప్పుడు కాల్ చేసాడు. ఇంతవరకూ తీరుబడి చిక్కలేదా అనుకుంది. కోపం వచ్చింది ఆమెకు. పెడసరంగా మాట్లాడి అతన్ని నొప్పించాలనుకుంది.

'హార్టీ కంగ్రాట్స్' అన్నాడు రామ్. అతని గొంతులో అలసట గమనించిన సీతకు అతనితో ఘర్షణ పడాలన్న ఆలోచన మటుమాయం అయిపోయింది. అతనిపై గుండెల్లో దాగి ఉన్న ప్రేమ ఒక్కసారిగా పొంగింది. పాపం ఎలా ఉన్నాడో ఏమో అనుకుంది. కనీసం వేళకు తిండి అయినా తింటున్నాడో లేదో! ఆమె కన్నులలో సన్నటి కన్నీటి పొర కదిలింది.

'అదిసరే. నువ్వు ఎలా ఉన్నావు' చాలా అక్కరగా అడిగింది.

'బాగానే ఉన్నాను. నువ్వు వర్రీ కాకు' అన్నాడు రామ్.

'వేళకు తిను, ప్లీజ్' అంది సీత.

'సరే. జేమ్స్ నా గాడ్జెట్స్ చూపించాడా' అడిగాడు రామ్.

'ఆ చూపించాడు. అయినా నువ్వు వాటికి నా పేరెందుకు పెట్టావు' అంది సీత కోపం నటిస్తూ.

'ఆడపిల్లల రక్షణ గురించి నువ్వు ఎక్కువ ఆలోచిస్తావు కదా. అమ్మాయిలకు ధైర్యాన్ని ఇచ్చి ఆపద సమయంలో ఆదుకునే ఆయుధాలను తయారు చేయాలని అనుకున్నాను. అలా నా పంథాలో తయారు చేసినవే ఆ గాడ్జెట్స్. వాటికి స్ఫూర్తి నువ్వే గనుక నీ పేరు పెట్టాను' అన్నాడు రామ్.

'అంతేనా?'

'లేదు.... అంతే లేదు. నీ గురించి ఆలోచనలకు అంతెక్కడిది' అన్నాడు రామ్ తన గుండెలోని ప్రేమను గొంతులో పలికిస్తూ.

'అది సరే, హంతకుడి ఆచూకీ కనిపెట్టావా?' అంది సీత, బుగ్గల్లో పూచిన గులాబీలు అందరికీ కనిపిస్తాయేమో అని మొఖం పక్కకు తిప్పుకుంది సిగ్గుగా!

'కనుక్కోవడానికి చాలా దగ్గరగా వచ్చాము. కొద్ది రోజుల్లో కేసు సాల్వ్ అయిపోతుంది' అన్నాడు రామ్.

'ఆల్ ద బెస్ట్. నీ కోసం ఎదురు చూస్తున్నాను' అంది సీత.

'ఈలోగా ఒక పని చేస్తావా' అన్నాడు రామ్.

'చేస్తాను, చెప్పు' అంది సీత.

'నేను చేసిన గాడ్జెట్స్ గురించి ఎక్కువ మందికి తెలియాలి అంటే మీడియా వల్లే సాధ్యం. నువ్వు మీడియా సహాయంతో అందరి దృష్టికి వీటి గురించి సమాచారం తెలియజేయాలి' అన్నాడు రామ్.

'ఓ అదెంత పని. తప్పకుండా చేస్తాను' అంది సీత.

'బై' అన్నాడు రామ్.

'టేక్ గుడ్ కేర్' అంది సీత.

***

ఆ రోజు రాధ పుట్టిన రోజు. రాధ ఇంటి ముందు మహిళా సంఘాల వాళ్ళు నిరవధిక ధర్నా జరుపుతూ ఉండడంతో మీడియా కూడా అక్కడ ఉంది.

రాధ తల్లిదండ్రులు రాధ ఫోటో దగ్గర పెట్టుకుని విషాదంగా ఉన్నారు.

సీత కొంతమంది అమ్మాయిలతో రాధ ఇంటికి వచ్చింది. రాధ హత్య కేసు రోజుకో మలుపు తిరుగుతూ ఉండటం, పోలీసులు రోజుకొకరిని అరెస్ట్ చేసి కొత్త కథలు చెప్పడం వలన ప్రజలలో ఆ కేసుకి సంబంధించిన వివరాలను ఆసక్తిగా ఫాలో అవుతున్నారు. రాధ కేసు విషయాన్ని గురించి యాంకర్ చెప్తూ సీత కొన్ని కొత్త వివరాలు అందించబోతుందని అనౌన్స్ చేసింది.

'రాధ అమానుష హత్య జరిగి ఇంత కాలమవు

## నయనతార ఫ్రెండ్! హన్సిక లవ్!

హన్సికతో తన ప్రేమవ్యవహారం కొనసాగుతున్నదనీ, విడిపోయాం, ఎవరికి వారయిపోయాం అన్న పుకార్లు నమ్మవద్దంటున్నాడు శింబు. ఒకానొక ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ నయనతార తన 'ఫ్రెండ్' అంటూ హన్సిక తన 'లవ్' అన్నాడు శింబు. హన్సిక-శింబుల ప్రేమను హన్సిక తల్లి కాదన్నదనీ, వారి ప్రేమను ఒప్పుకోవడం లేదనీ వచ్చిన వార్తల్లో నిజం లేద న్నాడు. అంతా మీడియాసృష్టి అని కొట్టిపారేశాడు.





తున్నా పోలీసులు నేరస్థుణ్ణి పట్టుకోలేదు. పైగా అమాయకులని అరెస్ట్ చేసి, నేరం ఒప్పుకోమని వాళ్ళను హింసిస్తున్నారు. ఒక్కోసారి స్త్రీల రక్షణ చూసుకోవలసిన పోలీసులే స్త్రీలపాలిట భక్షకులవుతున్నారు. ఈ నేపథ్యంలో అమ్మాయిలు తమను తాము ప్రమాదాల నుంచి రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ ఉద్దేశంతో రామ్ కొన్ని పరికరాలు కూడా చేయించాడు. ఇప్పుడు అవి ఎలా ఉపయోగించవచ్చో మీకు డిమాన్‌స్ట్రేట్ చేస్తాను' అంది సీత.

రామ్ చేయించిన పరికరాలను ఎలా పనిచేస్తాయో చూపించింది. వాటి వివరాలు టివిలో ప్రసారం అయ్యాయి.

ముందుగా హాండ్ బాగ్ డిమాన్‌స్ట్రేట్ చేసింది. అమ్మాయిలందరికీ ఉత్సాహం వచ్చింది ఆ హాండ్ బాగ్ నుంచి వచ్చే సూది సాయంతో దున్నపోతులకు కూడా నొప్పి కలిగేలా చేయొచ్చని తెలుసుకుని.

తర్వాత రెండో వస్తువుని అందుకుంది సీత. అది ఒక గొడుగు. చూడడానికి మామూలు గొడుగులా కనిపిస్తున్నా అందులో ఏదో ప్రత్యేకత ఉండే ఉంటుందని అమ్మాయిలు ఎక్స్‌పెక్ట్ చేసారు. కాని అది ఏమిటో సీత చెప్తే వినాలని ఆసక్తిగా ఆమె పైనే దృష్టి పెట్టారు.

'ఈ గొడుగు హేండిల్ దగ్గర ఉన్న ఈ రెడ్ బటన్ ఒత్తితే గొడుగుకి అటు చివర ఉన్న మెటల్ బుడిపె నుంచి కరెంట్ ప్రవహిస్తుంది. ఆ బుడిపెను మిమ్మల్ని బాధించే మృగాడికి తగిలించి ఉంచితే వాడికి భయంకరమైన షాక్ కొడుతుంది. మళ్ళీ వాడు మీజోలికి రాడు, రాలేడు. ఆ షాక్‌కి నవనాడులు కుంగి కూలబడతాడు. అంతే కాదు ఈ గొడుగు యాసిడ్ దాడుల నుంచి కూడా రక్షణ ఇస్తుంది. గ్రీన్ బటన్ ఒత్తితే రెండు సెకన్లలో గొడుగు తెరుచుకుంటుంది. ఇంకో ఫీచర్ కూడా ఉంది. దీనిలో ఒక వీడియో కామ్ ఉంది అది అటాక్ చేయడానికి వచ్చిన దుర్మార్గుడి చర్యలను రికార్డ్ చేస్తుంది', అంటూ వివరించింది సీత.

అమ్మాయిలంతా జోరుగా చప్పట్లు చరిచారు. అప్పుడు మూడో వస్తువుని అందుకుంది సీత. అది మొదటి రెండింటి కంటే సైజుల్లో చిన్నది. అది ఒక పెన్.

'ఈ పెన్ ఆఫీసుల్లో పనిచేసే మహిళలకోసం. తమను వేధింపులకు గురి చేసే వారిని వీడియోలో బంధించవచ్చు. ఆపద సమయాల్లో దీనిలోని మరో ఫీచర్ వారిని ఆదుకుంటుంది. ఈ బటన్ ఒత్తితే ఇక్కడ నుంచి పవర్ ఫుల్ ఫ్లాష్ వస్తుంది. మీపై అటాక్ చేసే వాడి కళ్ళు ఒక నిముషం పాటు పని చేయవు' అంటూ ఆ పెన్ ఎత్తి బటన్ ఒత్తింది. పెద్ద ఫ్లాష్ వచ్చింది. అమ్మాయిలు మళ్ళీ చప్పట్లు చరిచారు.

'ఆ నిముషం మీకు సరిపోతుంది. ఆ అటాకర్ నుంచి తప్పించుకోవడానికి' అంది సీత తను డిమాన్‌స్ట్రేట్ చేయబోయే ఆఖరి వస్తువుని అందుకుంటూ.

'అనుకోకుండా నిర్బంధించబడ్డ వాళ్ళను ఈ డియోడరెంట్ ఆదుకుంటుంది. మంచి మాటల్లో పెట్టి ఆగంతుడిపై డియోడరెంట్ స్ప్రే చేస్తే ఆ రోజంతా ఒంటినిండా దురదలతో బాధ పడతాడు. నిన్ను గురించి పట్టించుకునే తీరిక ఉండదు వాడికి'. అంది సీత.

'దురాచారుడైన మహిషాసురుడిని నాశనం చేయడానికి దుర్గాదేవికి దేవతలంతా తమతమ ఆయుధాలను ఇచ్చారట. అదే విధంగా. తనను తాను అబలలా భావిస్తున్న స్త్రీకి ఆయుధాలు ఇచ్చి శక్తి స్వరూపిణిని చేయాలనుకుంటున్నాడు రామ్' అంది.

అమ్మాయిలంతా ఉత్సాహంగా చప్పట్లు కొట్టి అభినందనలు తెలిపారు. వాళ్ళ తండ్రిదండ్రులు సంతోషించారు.

***

రాధ ఆత్మ శాంతికి అంతా ప్రొసెషన్‌గా వెళ్తారు. అందరి చేతుల్లో రాధ ఫోటోలు ప్రింట్ చేసిన మాస్కులు ఉన్నాయి. ఆ యాత్ర పోలీస్ కంట్రోల్ రూమ్ వరకు సాగుతుంది. అమ్మాయిలు రాధ ఫోటోలున్న మాస్కులను మొఖానికి పెట్టుకుని ప్రొసెషన్‌లో పాల్గొన్నారు.

మీడియా ఆ ప్రొసెషన్‌ను లైవ్ కవర్ చేస్తుంది. దారి పొడవునా ప్రజలు ఊరేగింపులోని అమ్మాయిలతో పాటు కాస్త దూరం నడిచి తమ మద్దతు తెలియజేసారు.

***

ఆ మరుసటి రోజు... రాష్ట్రంలోని ఒక మారుమూల ఊరిలో ఒక చోట....

రామ్‌మస్తాన్‌లు ఒక అడ్రస్ పట్టుకుని ఒకరిద్దరిని కనుక్కుని ఒక ఇంటికి వెళ్ళారు. ఇంటి తలుపులు వేసి ఉన్నాయి. కాలింగ్ బెల్ కొట్టారు. కొంచెం సేపటికి లోపలినుంచి ఒక మధ్య వయసు స్త్రీ వచ్చి తలుపు తెరిచింది. వాళ్ళు చెప్పింది విని లోపలికి రమ్మంది.

రామ్, మస్తాన్‌లు ఇంట్లో కూర్చుని ఉన్నారు. వారికి ఎదురుగా గిరిజ కూర్చుని ఉంది. ఆ మధ్య వయసు స్త్రీ గిరిజ తల్లి. ఆమె ఆ గదిలోనే ఒకపక్కన లేసులు కుడుతూ కూర్చుని ఉంది.

''మీ పైన అటాక్ చేసిన వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారా?'' అని గిరిజను అడిగాడు, రామ్.

''లేదు మరెవ రో అమాయకుడిని పట్టుకున్నారు. అతను కాదని చెప్పాను'' అంది గిరిజ.

''మీ పైన అటాక్ చేసిన వ్యక్తిని మీరు చూసారా?''

''లేదు. కాని అతనెవరో నాకు తెలుసు.''

''మరి అతని గురించి పోలీసులకు చెప్పలేదా?''

''చెప్పాను. అతన్ని పట్టుకుని ఒదిలేసారు. ఆ టైమ్‌లో వేరే ఎక్కడో ఉన్నట్లు అతను ఋజువు చేసాడట'' అంది.

''అతను ఎలా ఉంటాడో వర్ణించగలరా''అన్నాడు రామ్.

''ఒక్క నిముషం'' అని లోపలికి వెళ్ళి రెండు డ్రాయింగ్ షీట్లు తెచ్చింది గిరిజ.

''మా అమ్మాయి బొమ్మలు బాగా వేస్తుంది'' అంది ఆమె తల్లి. ఆ షీట్లలో ఇద్దరి మొఖాలు స్పష్టంగా చిత్రించి ఉన్నాయి. వాటిని చూపించి''ఇదిగో ఇతనే నాపై అటాక్ చేసాడు. అయితే పోలీసులు ఇతన్ని పట్టుకున్నారు'' అని చూపించింది. ఆ రెండు బొమ్మలను తన మొబైల్‌తో ఫోటో తీసుకున్నాడు రామ్.

''అసలు ఆ రోజు ఏమి జరిగిందో చెబుతారా?'' అన్నాడు రామ్.

''నేను గవర్నమెంట్ మహిళా పాలిటెక్నిక్‌లో పని చేస్తున్నాను. మా స్టూడెంట్స్ ఉండే హాస్టళ్ళోనే నేనూ ఉండేదాన్ని. హాస్టల్‌లోకి జెంట్స్‌ని రానివ్వము. కాని శ్వేత, అని ఒక అమ్మాయి ఉంది. ఆమె బాయ్ ఫ్రెండ్ తరచు ఆమెను కలవడానికి వచ్చేవాడు. చాలాసార్లు శ్వేతకు చెప్పాను అలా అతన్ని రానివ్వకూడదు అని. కాని ఆమె నామాట వినలేదు.'

'ఆ రోజు రాత్రి వాళ్ళిద్దరు మెట్ల పక్కన చీకటిలో కూర్చుని ఉన్నారు. మెస్‌లో భోజనం చేసి వస్తున్న నాకు వాళ్ళను సడన్‌గా చూసి ముందు భయం వేసింది. తర్వాత కోపం వచ్చింది. శ్వేతను, అతన్ని బాగా తిట్టాను. మర్నాడు ఆమె గురించి ప్రిన్సిపాల్‌కి చెప్పి ఆమెను కాలేజి నుంచి డిస్మిస్ చేయిస్తానని అన్నాను. అలా చేయొద్దని శ్వేత ఏడ్చింది. నేను వినిపించుకోకుండా వచ్చేసాను.'

'ఆ రాత్రి మూడు గంటల ప్రాంతంలో ఎవరో నా పక్కనే తచ్చట్లాతున్నట్లయిది. లేవబోయాను. కాని తలకి దెబ్బ తగిలి స్పృహ కోల్పోయాను. కాని గట్టిగా అరిచానట. ఆ అలికిడికి వేరే అమ్మాయిలు లేచారు. అప్పటికే అతను గోడ దూకి పారిపోయాడు.'

'పోలీసులకు ఏదో చెప్పు దొరికిందట దాని ఆధారంగా పక్కన బిల్డింగ్‌లో పనిచేసే కన్‌స్ట్రక్షన్ వర్కర్‌ని అనుమానించి తీసుకొచ్చారు. ఆ అబ్బాయి నేరం ఒప్పుకున్నాడని పోలీసులు అన్నారు. అలా కొడితే ఎవరైనా ఒప్పుకుంటారు. అందుకే ఆ అబ్బాయి కాదని చెప్పాను. చివరికి ఆ అబ్బాయిని పోలీసులు వదిలేసారట. కాని శ్వేత బాయ్‌ఫ్రెండ్‌కి ఆ రాత్రి నైట్ డ్యూటీ ఉందట. ఆ రికార్డు చూపించి తప్పించుకున్నాడు''అని చెప్పింది.

ఆమెకు థాంక్స్ చెప్పి రామ్, మస్తాన్‌లు బయటకు వచ్చేసారు. తర్వాత తన మొబైల్ తీసి ఫోన్ చేసాడు రామ్.

(ఇంకా వుంది)



గిరిజ ఇంటి నుంచి బయటకు వచ్చిన రామ్ మస్తాన్‌లు నడుచుకుంటూ బస్ స్టాండ్‌కి వెళ్లారు. దారిలో ఏవో ఆలోచనలలో మునిగి ఉన్నాడు రామ్. అతని ఆలోచనలను అంచనా వేయడానికి ప్రయత్నిస్తూ అతన్నే అబ్జర్వ్ చేస్తున్నాడు మస్తాన్.

వాళ్ళు ఎక్కాల్సిన బస్ రావడానికి ఇంకా టైమ్ ఉంది. బస్‌స్టాండ్‌లో జనం ఎక్కువగా లేరు. ఒక పక్కన ఉన్న కూల్‌డ్రింక్ షాపు దగ్గరకు దారి తీసాడు మస్తాన్.

'రెండు మాజా' అన్నాడు షాపువాడితో.

'నాకు స్ప్రైట్' అన్నాడు రామ్.

'ఏం. క్లియర్‌గా ఆలోచిద్దామనా?' నవ్వాడు మస్తాన్. షాపు వాడికి ఒక మాజా ఒక స్ప్రైట్ ఇవ్వమని చెప్పాడు.

'అవును. క్లియర్‌గా ఆలోచించడం చాలా ముఖ్యం ఇప్పుడు. ఒకటి పక్కా అనిపిస్తోంది. అదేంటంటే మనం ఎవరికోసం చూస్తున్నామో వాడు మన చేతిలోనే ఉన్నాడు' అన్నాడు రామ్.

'ఎవరు, గిరిజ చెప్పిన వాడేనా?' అన్నాడు మస్తాన్.

'ఎవడో ఒకడు. కాకపోతే వాడు భౌతికంగా ఎవడు అనే ఆలోచన కంటే ముందువాడు ఎటువంటి వాడు? మానసికంగా వాడెవడు?' అన్నది తెలుసుకోవాలి. అలా తెలుసుకుంటే వాడిని పట్టుకోవడానికి వీలు పడుతుంది' అన్నాడు రామ్ మస్తాన్ ఇచ్చిన స్ప్రైట్ కొంచెం గొంతులోకి ఒంపుకుంటూ.

'ఆకలి దంచేస్తూ ఉంది' అన్నాడు మస్తాన్, రెండు చిప్స్ పాకెట్స్ కూడా తీసుకున్నాడు.

కూల్ డ్రింక్స్ తాగి చిప్స్ పాకెట్లలోని చిప్స్ మెల్లగా నములుతూ బస్‌స్టాండ్‌లో కొంచెం రద్దీ తక్కువున్న చోటు ఎంచుకుని ఓ మూలగా కూర్చున్నారు ఇద్దరూ.

'ఇప్పుడు చెప్పు మానసికం, భౌతికం అంటూ బౌన్సర్లు వేస్తున్నావు' అన్నాడు మస్తాన్.



# అందాల ఓ చిలుకా...

- గొర్లి శ్రీనివాసరావు

సెల్: 09003160601

15

యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లీ సంయుక్త నిర్వహణలో

ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల



'నేరాన్ని అర్థం చేసుకుంటే నేరస్తుడు అర్థం అవుతాడు. నేరస్తుడు అర్థమయితే వాడి అలవాట్లు, వాడు వేయబోయే ఎత్తులు అర్థమవుతాయి. అప్పుడు వాడిని అదుపులోకి తీసుకోవడం సాధ్యపడుతుంది' అన్నాడు రామ్.

'నేరాన్ని అర్థం చేసుకోవడం ఏమిటి?' అయోమయంగా అన్నాడు మస్తాన్.

'ఇప్పుడు మనం చాలా హత్యల గురించి పేపర్లలో వివరాలు సేకరించాము. వాటిల్లో కొన్ని జరిగిన ప్రాంతాలకు వెళ్ళి చూసాము. అవునా?' అడిగాడు రామ్.

'అవును' అన్నాడు మస్తాన్. అతని ముఖంలో ఇంకా ప్రశ్నార్థకాలు అలానే ఉన్నాయి.

'మనం చూసిన మొదటి కేసు గుర్తుందా?' అన్నాడు రామ్.

'గుర్తుంది. కాని ఆ కేసులో ఎటువంటి క్రైమ్ జరగలేదు. నిద్రపోతున్న పన్నెండేళ్ళ అమ్మాయిని ఎవడో నోరు మూసి లాక్కెళ్ళ బోయాడు. కాని ఆ అమ్మాయి గొడవ చేసేసరికి పారిపోయాడు. నువ్వు అక్కడి వాళ్ళతో చాలాసేపు మాట్లాడేవు. నాకైతే నువ్వు టైమ్ వేస్ట్ చేస్తున్నావనిపించింది' నిర్మొహమాటంగా అన్నాడు మస్తాన్.

చిన్నగా నవ్వాడు రామ్. 'అది నా ఉద్దేశంలో మనం వెతుకుతున్న నేరస్తుడి మొదటి ప్రయత్నం. అందులో అతను ఫెయిల్ అయ్యాడు. ఆ అమ్మాయి కేకలు పెట్టింది అతను పారిపోయాడు. ఆ అమ్మాయి అతన్ని చూసింది కాని ఇప్పుడు గిరిజలా ఆమెకు బొమ్మలు వేయడం రాదు' అన్నాడు రామ్.

'కాని గిరిజ అతన్ని చూడలేదు కదా?' అసలు పాయింట్ మరిచిపోయావా అన్నట్లు అడిగాడు మస్తాన్.

'కరెక్ట్. ఆమె గనుక చూసి ఉంటే రాధ చనిపోయేది కాదు' అన్నాడు రామ్ కొంచెం బాధగా.

'సరేలే, నీ ఫ్లో ఆపకు. నేరం గురించి వివరిస్తున్నావు. దానిలోకి రా' అన్నాడు మస్తాన్, మిత్రుడు మళ్ళీ రాధ ఆలోచనలతో ఫోకస్ కోల్పోతాడేమో అనే భయంతో.

'ఆ సంఘటనతో నేరస్తుడు తన ప్రయారిటీని అత్యాచారం నుంచి హత్యాచారం వైపుకి మళ్ళించాడు. కొందరు అమ్మాయిలను అపహరించి అత్యాచారం చేసి, ఆపై వారిని హత్య చేస్తారు, తమను గుర్తు పట్టి చట్టానికి అప్పగిస్తారనే భయంతో. కాని ఈ నేరస్తుడు అమ్మాయిలను అపహరించడం వంటివి కాక అమ్మాయిలపై అత్యాచారం చేయాలనే ఉద్దేశంతో మాత్రమే తన వేటను మొదలుపెట్టాడు. కానీ వాడికి అమ్మాయిలను భయపెట్టో, మరోలాగో కంట్రోల్ చేయలేడనే విషయం అర్థం కావడం వల్ల, ముందుగానే వాళ్ళను 'సైలెంట్' చేయడం అలవాటు చేసుకున్నాడు' అన్నాడు రామ్.

'అంటే, చంపేయడమేగా?' అన్నాడు మస్తాన్.

'అవును. అలా సైలెంట్ చేసిన తర్వాత వాడు వారి దేహాలతో తన కామేచ్ఛ తీర్చుకోవడానికి అలవాటు పడ్డాడు. ఆ విధంగా చేయడం మొదలు పెట్టాక మెల్ల మెల్లగా వాడికి అందులోనే ఇష్టం పెరిగి వాడో మానసిక వ్యాధిగ్రస్తుడిగా మారిపోయాడు. ఒక నెక్రోఫోలియాగా మార్పు చెందాడు' అన్నాడు రామ్.

## జరిగిన కథ

మైనర్‌బాలిక ప్రజ్ఞపై అత్యాచారానికి పాల్పడి ఆమె మరణానికి కారకుడైన డి ఐ జీ ర్యాంకు పోలీసు అధికారి మనోహర్ కేసును డీల్ చేస్తోంది జూనియర్ అడ్వొకేట్ సీత. సీతను దెబ్బతీసేందుకు మనోహర్ చేసిన కిడ్నాప్ ప్లాన్‌ను భగ్నం చేసి ఆమెకు చేరువ అవుతాడు రామ్.

డిటెక్టివ్ జేమ్స్ దగ్గర రామ్ సహాయకుడుగా చేరి ప్రజ్ఞకేసులో సాక్ష్యాలు సేకరించే అసైన్‌మెంట్ చేపడతాడు. రామ్‌కు అన్ని విధాలా సహాయ పడుతూ ఉంటుంది సీత. రామ్ సంపాదించిన బలమైన సాక్ష్యం వల్ల కోర్టులో మనోహర్‌కు యావజ్జీవ శిక్ష పడుతుంది. ఈ లోపు మంత్రి మనవడి (వంశీ గ్యాంగ్) గ్యాంగ్ ఇద్దరు ఆడపిల్లల్ని లొంగదీసుకుని లేడీస్ హాస్టల్‌లో పాగా వేస్తారు. ఆ హాస్టల్ లోనే వంశీ పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటారు. ఆ రాత్రే రాధపై అత్యాచారం హత్య జరుగుతాయి. మనోహర్ జైల్లో ఉంటూనే పావులు కదిపి రామ్‌ను ఈ కేసులో ఇరికిస్తాడు. సీత అతణ్ణి బెయిలుపై విడిపిస్తుంది. రాధ హంతకులను చట్టానికి పట్టించేందుకు రామ్ తన అన్వేషణ ముమ్మరం చేస్తాడు. వంశీ,అతడి ముఠా మాత్రం గెస్ట్‌హౌస్‌లో అజ్ఞాతంగా ఉంటారు. ఆ తర్వాత...

'అంటే?' అన్నాడు మస్తాన్.

'శవాలతో సంభోగించేవాడు' అన్నాడు రామ్ జుగుప్సగా చూస్తూ.

'ఛీ' అంటూ చీదరించుకున్నాడు మస్తాన్.

'దానికి కూడా ఏవో కారణాలు ఉండే అవకాశం ఉంది. వాడికి చాలా ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్ ఉండి ఉంటుంది. స్త్రీ పైన కక్ష పెరగడానికి వాడికి వ్యక్తిగత కారణాలు కూడా ఉండొచ్చు' అన్నాడు రామ్.

'సారీ రామ్. ఇక నేను వినలేను. వాడెవడోగాని మరో నేరం చేయకుండానే వాడిని మనం అదుపులోకి తీసుకోవాలి' అన్నాడు మస్తాన్.

'నా అంచనా సరైనదే అయితే పోలీసులు అనుమానం మీద అరెస్ట్ చేసిన ఆ రెండోవాడే అసలు నేరస్తుడు' అన్నాడు రామ్ తన మొబైల్‌లో ఫోటో తీసిన గిరిజ పెయింటింగ్ చేసిన మనుషుల బొమ్మలను చూస్తూ.

'అంటే శ్వేత బాయ్ ఫ్రెండ్ నేరస్తుడు కాదా!' అన్నాడు మస్తాన్.

'ఊహూ, కాదు. వాడు అన్ని కాంప్లెక్సులు ఉన్న మనిషిలా లేడు' అన్నాడు రామ్ సాలోచనగా.

'అరే గోల్డెన్ ఛాన్స్ మిస్ అయ్యారు పోలీసులు. అంతా గిరిజ చేసిన పొరపాటు వల్లనే' అన్నాడు మస్తాన్ తన తొడపై పెద్దగా చరుచుకుంటూ.

'మన అనుమానాలను జేమ్స్‌కి తెలియజేస్తే మంచిది' అన్నాడు మస్తన్.

'నేనూ అలాగే చేద్దామనుకున్నాను కాని జేమ్స్ ఇప్పుడు మనకు అందుబాటులో లేడు. ఏదో కేసు గురించి సింగపూర్‌లో ఉన్నాడు' అన్నాడు రామ్.

'మరెలా?' అన్నాడు మస్తాన్.

'పోలీసుల సాయం తీసుకుందాం' అన్నాడు రామ్.

'ఏదీ నీ మొబైల్ ఒకసారి ఇవ్వు. వీడిని ఎక్కడో చూసినట్లుందే' అన్నాడు మస్తాన్.

***

కోర్టు ఆవరణలో సీత దగ్గరకు ఒక ముసలామె ఏడ్చుకుంటూ వచ్చింది. చిరిగిపోయిన చీర, కాళ్ళకు ఆకు చెప్పులతో బాగా పేదరికంలో ఉన్నదానిలా ఉంది.

'ఏమయింది?' అని అడిగింది సీత.

'నా కొడుకుని పోలీసులు అరెస్ట్ చేసారమ్మా. వాడిని విడిచిపెట్టడం లేదమ్మా. ఇన్ని రోజుల నుంచి అందరి కాళ్ళుపట్టుకున్నా ఎవ్వరూ సాయం చేయడం లేదమ్మా. నువ్వు దేవతలాంటిదానివని అందరూ అనుకుంటున్నారు. అందుకే నీ దగ్గరకు వచ్చానామ్మా' అని ఏడ్చి చెప్పింది.

'ఏం చేసాడు?' అడిగింది సీత.

'యజమాని సెల్‌ఫోన్ పోయిందని కంప్లైంట్ ఇచ్చాడంటమ్మా, అది వాడి దగ్గర దొరికిందని అరెస్ట్ చేసారంటమ్మా. అప్పుడు అడిగితే ఒక రోజు ఉంచి వదిలేస్తామన్నారు. ఇన్ని రోజులు తిప్పించుకుని ఇప్పుడు వాడిపై మర్డర్ కేసు పెట్టారంటమ్మా' అంది.

'మర్డర్ కేసేంటి?' అంది సీత విస్తుపోతూ.

'పేపర్లోను, టివిలోనూ చూపిస్తున్నారు కదమ్మా. రాధమ్మ హత్య కేసు. అందులో మావాడిని ఇరికిస్తున్నారమ్మా' అంది ముసల్ది ఏడుస్తూ.

'అసలు నేరస్తులను పట్టుకోకుండా ఇలా అర్భకులను పట్టుకోవడం పోలీసులకు అలవాటేలే.

'నా కొడుకు అటువంటి వాడు కాదు. చీమకు కూడా అపకారం చేయడమ్మా. ఇక్కడ డబ్బులు ఇవ్వలేని మాలాంటి వాళ్ళకు మీరే సాయం చేస్తారని అందరూ చెప్తే వచ్చానమ్మా' అంది ఆ పేదరాలు.

**రాధ హత్య కేసులో అమాయకుడైన గోపీని పోలీసులు అరెస్టు చేశారని సీత భావించింది. పట్టుబట్టి అతడికి బెయిల్ ఇప్పించింది. కానీ రామ్ దర్యాప్తులో గోపీయే అసలు నిందితుడని తేలింది. గోపీకి బెయిల్ తెచ్చింది సీత అని తెలిసి రామ్ మస్తాన్ షాకయ్యారు.**

'సరే, నువ్వేమీ భయపడకు. నీ కొడుకుని బయటకు తీసుకు వచ్చే పూచీ నాది' అంది సీత.

***

గోపీకి బెయిల్ సంపాదించడం కోసం పిటిషన్ వేసింది సీత. కాని అతను మర్డర్ కేసులో అనుమానితుడని అతన్ని రిమాండ్‌లో ఉంచితే గాని రాధ కేసు పరిష్కరించడం అసంభవం అని పోలీసులు వాదించారు.

మొదట్లో గోపీని సెల్‌ఫోన్ చోరీ కేసులో నిందితుడిగా తీసుకువచ్చిన పోలీసులు ఇప్పుడు తమకు సరైన నేరస్తుడిని పట్టుకునే ధైర్యం లేక ఇలా అర్భకుడైనా గోపీని రాధ మర్డర్ కేసులో ఇరికిస్తున్నారని వాదించింది సీత.

'పూర్తిగా కన్విన్స్ అయ్యారా?' అని న్యాయమూర్తి సీతను అడిగారు, తన ముందు పోలీసులు ఉంచిన ఆధారాలను పరిశీలించి.

'అసలు నిందితుడికి బదులు అతని పనివాడిని పట్టుకున్నారని కన్విన్స్ అయ్యాను' అంది సీత.

తమకు అతనిపై అనుమానమే గాని ఎటువంటి ఆధారాలు తమ వద్ద లేవని పోలీసులు కోర్టుకి తెలియజేసారు. అనుమానితుడిని తమకు పధ్నాలుగు రోజుల పాటు రిమాండ్‌కి ఇస్తే అతనిని విచారించి ఆధారాలు పట్టుకోగలమని, నేరం అతను చేసినట్లు ఒప్పించగలమని, ఇతన్ని బెయిల్‌పై విడుదల చేస్తే తమ విచారణ కుంటు పడుతుందని వాదించారు పోలీసులు.

రాధ కేసులో పోలీసులు అమాయకులను అరెస్ట్ చేస్తున్నారు అని రోజురోజుకి పెరుగుతున్న ప్రజాగ్రహం గురించి తెలిసిన న్యాయమూర్తి బెయిల్ ఇవ్వడానికే నిర్ణయించారు.

గోపీకి బెయిల్ దొరికింది. గోపి, అతని తల్లి ఇద్దరూ సీత కాళ్ళపై పడ్డారు. వాళ్ళను వారించింది సీత.

'నువ్వు నా ఆయుష్షు కూడా పోసుకొని కలకాలం చల్లగా ఉండాలమ్మా. మాలాంటి వాళ్ళను నువ్వు తప్ప ఎవరు ఆదుకుంటారు. నా కొడుకు ఒక్కడే నాకు ఆధారం. వాడు కూడా చాలా కష్టాలు పడ్డాడమ్మా. వాడి పెళ్ళాం వాడితో కాపురం చేయనని వెళ్ళిపోయింది. అప్పటి నుంచి పిచ్చోడిలా తిరుగుతున్నాడమ్మా. ఎక్కడెక్కడో రాళ్ళు కొట్టి కూలి చేసుకుని బతికాడమ్మా. ఏదో ఇప్పుడు ఆ బాబుగారు నీడ పట్టున ఉద్యోగం ఇచ్చారనుకొని సంతోషించానమ్మా. కాని అది పాము పడగ నీడ అని ఇప్పుడు తెలిసిందమ్మా. మళ్ళీ ఎక్కడైనా కూలి చేసుకుని బతుకుతాడమ్మా. వస్తాను తల్లీ' అంది ముసల్ది.

'కానీ పోలీసులు పిలిచినప్పుడు వచ్చి వారికి దర్యాప్తులో సహకరించాలి. అంతేకాని భయపడి దూరంగా వెళ్ళిపోకండి. ఏమైనా సమస్య వస్తే నాకు చెప్పండి' అంది సీత.

వంగి వంగి దణ్ణాలు పెడుతూ అక్కడ నుంచి వెళ్ళిపోయారు గోపి, అతని తల్లి.

***

అరుంధతి కాఫీ తీసుకుని వచ్చి ఆనందరావుకి ఇచ్చింది. ఆనందరావు టీవీలో న్యూస్ చూస్తున్నాడు.

సీత బై సైకిల్‌పై ఎక్సర్‌సైజ్ చేస్తూ ఉంది.

అంతలో న్యూస్ రీడర్ రిపబ్లిక్ డే సందర్భంగా క్షమాభిక్ష కోసం రాష్ట్రం నుంచి వెళ్ళిన దరఖాస్తులలో విడుదల కోరుకుంటున్న యావజ్జీవ ఖైదీల వివరాలు చెప్పింది. దానిలో మనోహర్ పేరు కూడా ఉంది.

ఆ వార్త వినగానే ఆనంద్ మండిపడ్డాడు.

'ఛీ! ఈ దుర్మార్గుడికి కూడా క్షమాభిక్ష పెడతారా! లోకంలో న్యాయం లేదా! ధన బలం, రాజకీయ బలం ఉన్న వాళ్ళకు చట్టం ఒక చుట్టంలా పనిచేస్తుంది. అదే చట్టం సామాన్యుల దగ్గరకు వచ్చేసరికి ఊపిరి సలపనివ్వకుండా అణిచిపెట్టి ఉంచే చట్రంలా మారుతుంది' అన్నాడు కోపంగా! అతని గొంతులో జీవితకాలం పోరాటంలో గడిపి ఎన్నో నష్టాలు కష్టాలు అనుభవించి న్యాయం దొరికిందని సంతోషించినప్పుడు రాజకీయ బలం వెక్కిరించినప్పుడు కలిగే వేదన!!

'ఎంత అన్యాయం చూడండి. ఛీ, ఊరిలో మనిషిగా పుట్టే కంటే అడవిలో మానుగా పుడితే మేలు' అంది అరుంధతి కళ్ళు తుడుచుకుంటూ.

'నాన్నా ఏమిటిది. ఇన్నేళ్ళు కష్టపడి న్యాయం కోసం పోరాడితే ఇదా ఫలితం. ఇలా అయితే తప్పు చేసే వాళ్ళకు భయం ఎందుకుంటుంది? దౌర్జన్యాలకు గురయ్యే అమాయకులకు ఏమైనా శాంతి దొరుకుతుందా? ఇటువంటి పనులు చేసిన వాళ్ళను కోర్టులకు తీసుకెళ్ళి శిక్షలు వేయడం శుద్ధ దండగ అనిపిస్తోంది' అంది సీత ఆవేదనగా.



## వివేకం

**టమోటాని 'పండు' అని తెలుసుకోవడం జ్ఞానం.**
**పండు కదా అని దానిని ఫ్రూట్‌సలాడ్‌లో వేయకపోవడం వివేకం.**

'అవును. నువ్వన్నది నిజం. తనకు జరిగిన అన్యాయాన్ని ప్రజ్ఞ ఒక పీడ కలలా మరిచిపోయి ఉంటే ఆమె బతికి ఉండేదేమో' అన్నాడు ఆనందరావు బాధగా.

'అలా ఎవరికి వారు అనుకోబట్టే లోకంలో ఇలాంటి దుష్టులు కాలరెగరేసుకుని రాజాల్లా తిరుగుతున్నారు. ఇంత చదివి, ఇంత తెలిసిన మీరే ఇలా అంటే ఇక సామాన్యుల సంగతి ఏమిటి' అంది అరుంధతి.

'అమ్మా నువ్వు అనుకుంటున్న సామాన్యులే మేలు. ఈ చదువులు స్త్రీలకు ధైర్యాన్ని ఇవ్వటం లేదు. చదువుకున్న వారికంటే వ్యవసాయ కూలీలా ఉండే స్త్రీ బెటర్. తన ఒంటిమీద పరాయి మగాడు చెయ్యి వేస్తే ఆ చేతిని నరికేస్తుంది' అంది సీత.

'ఏమిటే నువ్వేనా అలా మాట్లాడేది. రామ్‌తో స్నేహం నిన్ను మార్చినట్లుంది' ఆశ్చర్యంగా అంది అరుంధతి.

'నిజమేనమ్మా. మన సహనం చేతకాని తనంలా కనిపిస్తోంది' ఆవేశంగా అంది సీత.

'ఆవేశం మంచిదేగాని చాలాసార్లు అనర్థాలకి దారి తీస్తుంది. కొంచెం నిదానించు' అన్నాడు ఆనందరావు.

'ప్రజ్ఞను తలుచుకుంటే గుండె మండిపోతుంది నాన్నా' కళ్ళల్లో నీళ్ళు నిండుతుంటే బాధగా అంది సీత.

అంతలో టేబుల్‌పైన ఫోన్ మోగుతోంది.

సీత ఫోన్ తీసి 'హలో' అంటుంది.

'ఏమే నన్ను శిక్షించాననుకొని సంతోషించావు కదూ. చూస్తూ ఉండు. ఇప్పుడు ఏమవుతుందో? నాపైనే కత్తి కడతావా? కొండను ఢీకొంటే పొట్టేలుకి కొమ్ములిరుగుతాయి గాని కొండకు ఏమీ కాదు. త్వరలోనే బయటకు వచ్చి నిన్నేం చేస్తానో చూడు. నీ జీవితాన్ని కుక్కలు చింపిన విస్తరి చేస్తా! అది చూసి నీ అమ్మ బాబు గుండె పగిలి చస్తారు' అంటూ వికటంగా నవ్వాడు.

ఫోన్‌లో గట్టిగా మాట్లాడిన మనోహర్ మాటలు బయటికి కూడా వినిపించాయి. సీత తల్లిదండ్రులు తమ మధ్య అకస్మాత్తుగా పిడుగు పడినట్లు బెదిరిపోయారు. జైలులో ఉన్నవాడు తమకు ఫోన్ చేసి బెదిరించగలగడం ఏమిటి? వాడి శక్తి ఏమిటో తమకు తెలియజెప్పడానికి ఇలా చేసాడా. నిజంగానే వాడికి రాష్ట్రపతి క్షమాభిక్ష పెడతాడా? ఏమి కాబోతుంది? సీత మనోహర్‌కి సమాధానం చెప్పింది.

'ఊరికే మొరగకు. నీ పాపం పండే రోజు దగ్గరే ఉంది' అంది సీత.

***

ఆ రోజు రాత్రికి సిటీ చేరుకున్నారు రామ్ మస్తాన్‌లు. సిటీ బస్‌స్టేషన్‌లో టీవీ న్యూస్ వస్తుంటే తక్కున ఆగాడు మస్తాన్.

'రామ్ అటు చూడు' అన్నాడు మస్తాన్ ఒక స్టాల్‌లో కనిపిస్తున్న టివిని చూపిస్తూ.

'ఎస్ వాడే. పోలీసులు అప్పుడే అరెస్ట్ చేసారా?' ఆనందంగా అన్నాడు రామ్.

అంతలోనే న్యూస్ రీడర్ ఇంకో అంశానికి వెళ్ళిపోయింది.

'అయ్యో, ఏం జరిగిందో ఎలా తెలుస్తుంది?' అన్నాడు రామ్.

'ఉండు కనుక్కొంటాను' అని గబగబా ఆ షాప్ దగ్గరకు వెళ్ళాడు మస్తాన్. షాపు యజమానితో, మాట్లాడి అతను చెప్పింది విని వెనక్కి వచ్చాడు మస్తాన్.

'ఏమయింది?' అన్నాడు రామ్ మొఖం వేలాడేసుకుని వచ్చిన మస్తాన్‌ని.

'అతన్ని అరెస్ట్ చేసారట కాని, అన్యాయంగా అరెస్ట్ చేసావని ఎవరో ఆందోళన చేస్తే వదిలేసారట' అన్నాడు మస్తాన్.

'మస్తాన్, మనం వెంటనే పోలీసులను కలవాలి. జయరాజు గారు ఎక్కడ ఉన్నారో కనుక్కో, అర్జెంట్' అన్నాడు రామ్. ఒక్క నిముషం వేస్ట్ చేసినా దుర్మార్గుడు తప్పించుకుంటాడు అనే భయం అతని గొంతులో వినిపించింది. వాడిని పారిపోనివ్వకూడదు అనే కృతనిశ్చయం కూడా ఆ గొంతులో ధ్వనించింది.

'అలాగే' అన్నాడు మస్తాన్ తన జేబులోని మొబైల్ ఫోన్ బయటకు తీస్తూ.

***

జైలులో ఉన్న ఒక సెల్‌లో మనోహర్ బంకర్‌పైన కూర్చుని ఉన్నాడు. ఆ బంకర్‌పైన మెత్తని పరుపు వేసి ఉంది. అతని సెల్‌లో ఒక టేబుల్, ఛైర్ కూడా ఉన్నాయి. ఒక కొత్త టేబుల్ ఫ్యాన్ శబ్దం లేకుండా తిరుగుతూ ఆ సెల్‌ను కూల్‌గా ఉంచడానికి ప్రయత్నిస్తోంది. అతని ఎదురుగా ఒక ఇన్‌స్పెక్టర్ నుంచుని ఉన్నాడు. అధికారం నిజంగా ఒక పవరే, కాదనలేం. కాని దానికి ధన బలం, రాజకీయ బలం కలిసినప్పుడు అది దుర్భేధ్యమైన పవర్‌గా మారుతుంది. అవినీతిని సోపానాలుగా మార్చుకుని అది అందలమెక్కి రాజ్యం చేస్తుంది.

'వాణ్ణి తెమ్మన్నావా?' అన్నాడు మనోహర్.

'ఎస్ సర్. వచ్చేస్తూ ఉంటాడు' అన్నాడు ఇన్‌స్పెక్టర్ వినయంగా.

'ఈ క్షణం నుంచి మనవాళ్ళు వాడిని ఎప్పుడూ వెంటాడుతూ ఉండాలి. మన కన్ను కప్పి వాడు ఎక్కడకు వెళ్ళకూడదు. ఎవరితోనూ మాట్లాడకూడదు' ఖచ్చితమైన స్వరంతో చెప్పాడు మనోహర్.

దూరంగా ఇనుప తలుపులు తెరుచుకున్న శబ్దం అయింది. ఇనుప బూట్లు వేసుకున్న పోలీస్ నడిచి వచ్చిన శబ్దం కూడా వినిపించింది. ఆ కానిస్టేబుల్ వెంట సన్నగా వణికిపోతూ ఉన్న గోపి కూడా కనిపించాడు.

గోపిని మనోహర్ ముందుకి నెట్టాడు కానిస్టేబుల్.

మనోహర్‌ని చూడగానే గుర్తు పట్టి దీనంగా ఏడవడం మొదలెట్టాడు గోపి.

'ఛుప్. ఎందుకురా ఏడుస్తున్నావు' అన్నాడు మనోహర్.

'అయ్యా, నాకు నిజంగా ఏమీ తెలియదయ్యా. అన్యాయంగా నన్ను ఇరికిస్తున్నారయ్యా. మీరే కాపాడాలి అయ్యా' అన్నాడు గోపి.

'నీకు బెయిల్ దొరికింది కదరా' హేళనగా నవ్వుతూ అన్నాడు మనోహర్.

'మీకు తెలియందేముందయ్యా. విడిచినట్లే విడిచి, ఇల్లు చేరగానే మళ్ళీ పట్టుకొచ్చారు పోలీసులు. నన్ను చంపేస్తారేమోనని భయంగా ఉంది. నాకు నిజంగా ఏమీ తెలియదు వదిలిపెట్టమని చెప్పండయ్యా' కళ్ళ నుంచి ధారాపాతంగా కన్నీరు కారుస్తూ ప్రాధేయపడ్డాడు గోపి. మనోహర్ కాళ్ళ మీద పడి తల నేలకేసి కొట్టుకుంటూ బతిమాలుకున్నాడు.

'రేయ్ నువ్వు బయట పడాలంటే ఒకటే మార్గం రా' అన్నాడు.

'చెప్పండయ్యా' అన్నాడు గోపి.

'చెప్పిన తర్వాత చేయనని మొండికేస్తే, నువ్వు ఎన్‌కౌంటర్ అయిపోతావురా, తెలిసిందా' కఠినంగా అన్నాడు మనోహర్.

'అలాగే అయ్యా' అన్నాడు గోపి భయం భయంగా.

మనోహర్ చెప్పసాగాడు. గోపి మారు మాట్లాడకుండా శ్రద్ధగా విన్నాడు.

'పోలీసులు నీ జోలికి రారు. నీకేం భయం లేదు' అన్నాడు మనోహర్.

మౌనంగా తల ఊపాడు గోపి.

'ఇక వెళ్ళు. ఎక్కడికీ పారిపోవాలని చూడకు. కాల్చి పారేస్తారు నా మనుషులు' అన్నాడు మనోహర్.

గోపిని జైలు బయటకు తీసుకుని వెళ్ళాడు ఇన్‌స్పెక్టర్.

***

జయరాజుని అతని చాంబర్‌లో కలిసారు రామ్ మస్తాన్‌లు. జేమ్స్ పేరు వాడి అతనితో అపాయింట్‌మెంట్ తీసుకున్నాడు మస్తాన్. మీడియాలో ఉన్న జర్నలిస్ట్ ఫ్రెండ్ జయరాజుకి మస్తాన్, రామ్‌లను కలవమని రికమెండ్ చేసాడు.

'ఏమిటి విషయం? ఏదో ముఖ్యమైన విషయం చెప్పాలన్నారట' సౌమ్యంగా అడిగాడు జయరాజు. అతని ఎదురుగా ఉన్న కుర్చీలలో రామ్ మస్తాన్‌లు కూర్చుని ఉన్నారు. గోడకు దగ్గరగా వేసి ఉన్న కుర్చీ

## ప్రాబ్లమ్ లేదన్న సూర్య



ఈ మధ్య గౌతమ్‌మీనన్‌కు, సూర్యకు చెడిందని సర్వత్రా వార్తలు వచ్చాయి. సూర్య, గౌతమ్ మీనన్ చేసిన వ్యాఖ్యలు కూడా ఆ వార్తలకు ఊతమిచ్చాయి. తాను ఏ వివాదాన్ని మనసులో ఉంచుకోను.. అంటూ ఈ వివాదాన్ని గురించి సూర్య చెప్పారు. ఆయన మాట్లాడుతూ "గౌతమ్ మీనన్‌తో నేను సినిమా చేయాల్సిన మాట వాస్తవమే. కానీ ఆ సినిమా కోసం నేను ఆరు నెలల సమయాన్ని వృథా చేసుకున్నాను. అప్పటికీ నాకు లైన్ మాత్రమే చెప్పారు. మరి కొన్నాళ్ళ తర్వాత తొలి సగం కథను చెప్పినా అందులో జీవం లేదు. అందుకే నేను ఆ ప్రాజెక్ట్‌కు పెద్ద నమస్కారం పెట్టేశాను. భవిష్యత్తులో గౌతమ్ మంచి కథతో ముందుకొస్తే కలిసి సినిమా చేయడానికి నేను సిద్ధంగానే ఉన్నాను" అని అన్నారు.

లలో ఒకదానిలో విక్టర్ కూడా ఉన్నాడు.

'రాధ హత్య కేసులో మేము కొంత పరిశోధన చేసాం. దాని వలన కొన్ని ఆధారాలు దొరికాయి' అన్నాడు రామ్.

విక్టర్‌కి చిర్రెత్తుకొచ్చింది. ఈ ప్రైవేట్ డిటెక్టివ్‌లకు ఏ పని చేయాలో ఏది చేయకూడదో తెలియదా? అనుకున్నాడు.

'నువ్వు ఆ అమ్మాయికి మావయ్యవు కదా?' అన్నాడు వెనక నుంచి.

'అవును' అన్నాడు రామ్, వెనక్కి తిరగకుండానే. 'నన్నే మీరు అనుమానం పైన అరెస్ట్ చేసారు. దాని వెనుక ఎవరున్నారో కూడా నాకు తెలుసు' అన్నాడు రామ్. అతని మాటలు మెల్లగానే ఉన్నా చురకత్తుల్లా చాలా వాడిగా ఉన్నాయి. దెబ్బకు విక్టర్ నోరు మూత పడింది.

'సరే, మీరు కనుక్కున్న వివరాలు చూపించండి' అన్నాడు జయరాజు, అనవసర ఘర్షణ పెరగనివ్వకుండా.

'గత ఐదారు నెలలుగా రాష్ట్రంలో జరిగిన అన్ని కేసులను వడపోసాము. పోలికలున్న ఆరు కేసులను స్టడీ చేసాము' అన్నాడు రామ్.

'నాలుగు కేసులు' అన్నాడు జయరాజు చేతిలోని పెన్నుని అటూ ఇటూ తిప్పుతూ. పోలీసులు చేతులు కట్టుకుని కూర్చున్నారని అనుకుంటారు పబ్లిక్. అది నిజం కాదు.

'నాలుగు కేసులలో డెత్ జరిగింది. రెండు కేసులలో నేరస్తుడు పారిపోయాడు. అన్నిటికన్నా మొదటి కేసులో నేరస్తుడు అమ్మాయిని చంపాలనుకోలేదు. గిరిజ కేసులో ఆమెను చంపాలని చూసినా అదృష్టవశాత్తు అతను ఫెయిలయ్యాడు' అంటూ మస్తాన్‌తో చెప్పిన కేసు గురించి వివరించాడు రామ్.

అతని మాటలను శ్రద్ధగా విన్నాడు జయరాజు. మెల్ల మెల్లగా రామ్‌పైన గౌరవం పెరగసాగింది అతనికి.

'గిరిజ ఒక పాలిటెక్నిక్ కాలేజి లెక్చరర్. ఆమె నేరస్తుడిని చూడలేదు. కాని తన స్టూడెంట్ శ్వేత బాయ్ ఫ్రెండ్ తనపై దాడి చేసాడని పొరబడింది. అందుకే అసలు నేరస్తుడు దొరికినా సరైన ఆధారాలు లేని కారణంగా అతన్ని విడిచి పెట్టారు పోలీసులు' వివరించాడు రామ్.

'ఇప్పుడేంటి?' అన్నాడు జయరాజు.

'ఈ ఫోటో చూడండి. ఇతన్ని ఈ రోజు న్యూస్‌లో చూసాం. అతనే అసలు నేరస్తుడు. అతన్ని విడిచిపెట్టారని తెలిసింది. ఎలాగైనా ఇతన్ని అదుపులోకి తీసుకోవాలి' అన్నాడు రామ్.

విక్టర్ కూడా లేచి వచ్చి మొబైల్‌లో రామ్ చూపించిన ఫోటోని చూసాడు.

జయరాజు విక్టర్ మొఖామొఖాలు చూసుకున్నారు.

'ఎంత పనయింది. అనవసరంగా విడిచి పెట్టాం' అన్నాడు జయరాజు.

ఊరికే ఎక్కడ విడిచాం సర్. ఆ లాయరు మన ప్రాణాలు తోడేసింది కదా విడిచే వరకూ' అన్నాడు విక్టర్.

'ఏ లాయర్?' అన్నాడు రామ్.

'ఆ ఇంకెవరూ, మీకు తెలిసినావిడే. సీత' అన్నాడు విక్టర్.

'వ్వాట్' అన్నాడు రామ్. నోరు వెళ్ళబెట్టాడు మస్తాన్.

సీత అతన్ని విడిచిపెట్టడం ఏంటి. అసలేం జరిగి ఉంటుంది అన్నది అర్థం కాలేదు.




**సిగ్గు**



ఏడుస్తున్న యాపిల్ దగ్గరకు వచ్చింది అరటిపండు. అడిగిందిలా.

"ఎందుకేడుస్తున్నావు?"

"ఏం చెప్పను, నన్ను కొరుక్కు తింటున్నారు."

"నాకన్నా నయమే! నా తొక్క తీసి తింటున్నారు. సిగ్గుతో చస్తున్నాను." అన్నది అరటిపండు.

***

**దూరం**



**టీచర్:** రేపు సూర్యుడి మీద పాఠం చెబుతాను, అందరూ రావాలి.

**రాము:** నేను రాలేను మేడమ్! మా డాడీ అంతదూరం పంపించరు.

'సరే విక్టర్, అయిందేదో అయింది. వాడిని ట్రేస్ చేయించు. రామ్ తీసుకొచ్చిన ఆధారాలతో ఒక రిపోర్ట్ తయారు చేయించు. వాడి బెయిల్ కాన్సిల్ క్యాన్సిల్ చేయించి వెంటనే అరెస్ట్ చేయిద్దాం' అన్నాడు జయరాజు క్విక్‌గా నిర్ణయం తీసుకుంటూ.

'కానీ సర్, ఈ బక్కోడు అంత దారుణమైన పని చేసి ఉంటాడంటారా?' అన్నాడు విక్టర్.

'అసాధ్యం ఏముంది?' అన్నాడు జయరాజు.

'అది కాదు సర్, ఆ రాధను చంపి బాత్‌రూమ్‌లోకి ఈడ్చుకెళ్ళాడు. అక్కడ ఆమెను వివస్త్రను చేసి ఆమె కాళ్ళుచేతులు నాలుగు దిక్కులకు స్ప్రెడ్ చేస్తూ కట్టాడు. ఎంత అమానుషంగా ఉందో చూసారు కదా...' అని ఇంకా ఏదో చెప్పబోతున్న విక్టర్‌ని చేయెత్తి వారించాడు జయరాజు అసహనంగా.

'ఇక చాలు విక్టర్. ఆ వర్ణనలు ఆపు. ఆమె ఎవరనుకున్నావు? రామ్ మేనకోడలు. అతనికి నీ వర్ణన ఎంత బాధ కలిగిస్తాదో అర్థం చేసుకున్నావా?' మెత్తగా చివాట్లు పెట్టాడు జయరాజు.

'సారీ సర్' అన్నాడు విక్టర్.' వాడి ఆకారానికి ఇంత వికారమైన పనులు చేయలేడేమో అని... సారీ రామ్ గారు. ఏమీ అనుకోవద్దు' అన్నాడు విక్టర్ అపాలజెటిక్‌గా.

'రామ్ మీరు మాకు అందుబాటులో ఉండండి. వాడిని అదుపులోకి తీసుకోవడం చాలా ఇంపార్టెంట్. వి డోన్ట్ వాంట్ టు లూజ్ హిమ్. వాడి వల్ల మరో స్త్రీకి అపాయం కలిగే పరిస్థితి రాకూడదని కోరుకుంటున్నాము మేము' అన్నాడు జయరాజు.

'అలాగే. నేను మీకు చేయగలిగిన హెల్ప్ చేస్తాను' అన్నాడు రామ్.

అతనికి సీతతో మాట్లాడాలి, జరిగిన విషయం చెప్పాలి అనిపించింది. కానీ అప్పటికే రాత్రి ఎనిమిది అయింది. మరుసటి రోజు కలుసుకోవచ్చు. జేమ్స్ కూడా రేపటికి ఇంటికి వచ్చేస్తాడు సింగపూర్ ట్రిప్ ముగించుకుని అనుకున్నాడు రామ్.

జయరాజు ఆఫీసు నుంచి బయటకు వచ్చిన తర్వాత రామ్ ఫోన్ మోగింది.

స్క్రీన్‌వైపు చూసిన రామ్‌కి సీత పేరు కనిపించింది.

'హాయ్ సిటీకి వచ్చేసాను' అన్నాడు రామ్, కాల్ రిసీవ్ చేసుకుని.

'హమ్మయ్య, వచ్చేసావా? నీ గురించే ఆలోచిస్తున్నా. ఇంతకీ పని పూర్తయిందా?' అంది సీత.

'ఎవరూ సీతేనా' అన్నాడు మస్తాన్ పక్కనుంచి.

'అవును. ఏం మాట్లాడుతావా?' అన్నాడు రామ్.

'ఊహు. నువ్వే చెప్పు ఆ కిల్లర్‌కి బెయిల్ ఇచ్చి చక్కగా ఆమే సాగనంపిందని' అన్నాడు మస్తాన్ అక్కసుగా.

'మస్తాన్ మాటలు సీతకు చేరిపోయాయి.' ఏమిటి మస్తాన్ ఏదో అంటున్నాడు' అంది సీత.

'ఈ రోజు నువ్వు బెయిల్ ఇప్పించిన గోపినే అసలు కిల్లర్' అన్నాడు రామ్.

'నాన్‌సెన్స్. మీకెవరో రాంగ్ ఇన్‌ఫర్మేషన్ ఇచ్చారు. వాడు కరుణాకర్ దగ్గర పనివాడు. ఇంకా క్లియర్‌గా చెప్పాలంటే వంశీకి పర్సనల్ పనివాడు. ఆ వంశీ బర్త్‌డే రోజునే రాధ మర్డర్ అయింది. నా అనుమానం నిజమైతే ఆ వంశీనో వాడి ఫ్రెండ్స్‌లో ఎవరో ఆ మర్డర్ చేసి ఉంటారు' అంది సీత వేడిగా సమాధానం ఇస్తూ.

'పోనీలే సీతా, లీవిట్. రేపు నిన్ను కలుసుకుని అన్నీ వివరిస్తాను' అన్నాడు రామ్.

'నీకో విషయం చెప్పాలి' అంది సీత.

'ఏంటి?' అన్నాడు రామ్.

'మనోహర్ క్షమాభిక్ష కోసం ప్రయత్నిస్తున్నాడు. వాడు సక్సెస్ అవుతాడనిపిస్తోంది. అదీగాక ఈ రోజు నాకు వార్నింగ్ ఇచ్చాడు' అంటూ జరిగిన విషయం అంతా చెప్పింది సీత.

'ఫరవాలేదు. మీడియా ద్వారా ప్రెజర్ పెడితే ప్రెసిడెంట్ వాడికి క్షమాభిక్ష కాదు కదా ఒక్క ముద్ద భిక్ష కూడా ఇవ్వడు' అన్నాడు రామ్ నవ్వుతూ.


'నీకన్నీ జోకులే' అంది సీత.


'ఊరికే అన్నాను. కానీ జాగ్రత్తగా ఉండు. ఆంటీ ఏం చేస్తున్నారు?' అన్నాడు రామ్.

'అమ్మా నాన్నా లేరు. పెళ్ళికి వెళ్ళారు. రేపు వస్తారు' అంది సీత.

'టేక్ కేర్' అన్నాడు రామ్.

**(ఇంకావుంది)**





జయరాజుని కలిసి అన్ని విషయాలు మాట్లాడిన తర్వాత రూమ్‌కి వెళ్ళారు రామ్, మస్తాన్‌లు. గది తలుపులు తెరిచి 'హమ్మయ్య గృహమే కదా స్వర్గసీమ' అన్నాడు మస్తాన్.

'ఓహో, ఈ రూమ్ నీకు స్వర్గంలా కనిపిస్తోందా?' అన్నాడు మస్తాన్.

'నీతో పాటు ఎంత తిరుగుడు తిరిగాను! అందుకే ఇల్లు చేరాక ఇదే హాయి అనిపిస్తోంది. నువ్వు కాసేపు రెస్ట్ తీసుకో. నేను ఒకసారి రెస్టారెంట్‌కి వెళ్ళి కుర్రాళ్ళతో మాట్లాడి వస్తాను' అన్నాడు మస్తాన్.



# అందాల ఓ చిలుకా...

- గొర్లి శ్రీనివాసరావు

సెల్: 09003160601

16

యునైటెడ్ కింగ్‌డమ్ తెలుగు ఆర్ట్స్ - నవ్య వీక్లి సంయుక్త నిర్వహణలో

ద్వితీయ బహుమతి (రూ. 20,000) పొందిన నవల



మస్తాన్ వెళ్ళిన కాసేపటికి రామ్ ఫోన్ రింగ్ అయింది. 'రామ్, అర్జెంట్‌గా రావాలి నేను ఇప్పుడే గోపిని చూసాను. ఆపుదామనుకునేలోపే బస్ ఎక్కి వెళ్ళిపోయాడు' అన్నాడు మస్తాన్.

'ఎక్కడ చూసావు? ఆదుర్దాగా అడిగాడు రామ్, గదిలో నుంచి వెళ్ళడానికి ఉద్యుక్తుడవుతూ.

'మన రెస్టారెంట్‌కి ఆపోజిట్‌గా ఉన్న బస్టాండ్‌లో. పక్కన మనకు తెలిసిన మనిషే ఉన్నాడు' అంటూ ఆ మనిషి పేరు చెప్పాడు.

ఆశ్చర్యంతో ఒక్క క్షణం మాట్లాడలేదు రామ్. 'ఓకె. మనం వెంటనే బయల్దేరాలి, బండి తీసి రెడీ చెయ్' అని కాల్ కట్ చేసి గదిలో నుంచి బయటకు నడిచాడు రామ్. అన్యమనస్కంగానే గది తలుపులు లాక్ చేసాడు. అతని మనసు ఎందుకో సడెన్‌గా కీడు శంకించింది. చకచకా మెట్లు దిగి మస్తాన్ రెస్టారెంట్ వైపు నడిచాడు.

***

సీత ఇంట్లో ఆమె ఒక్కతే ఉంది. కాఫీ పెట్టుకుని తాగుతూ టివి చూస్తోంది. ఒకవంక కనుల ముందు టివి న్యూస్ కదులుతూ ఉన్నా ఆలోచనలు రామ్ చుట్టూ తిరగసాగాయి. హంతకుడి ఆచూకీ కనిపెట్ట గలిగాడా రామ్? రాధలా మరో అమ్మాయికి ఇటువంటి దుర్గతి పట్టకూడదని తను చేసిన ప్రయత్నం ఫలితం ఇస్తుందా? రామ్ మనసు ప్రశాంతం అవుతుందా? అతనికి తనపైన ప్రేమ ఉన్నట్లే అనిపిస్తుంది, కాని అతను తనకు ఎప్పుడూ ప్రపోజ్ చేయలేదు. ఇప్పుడు తన సమస్య తీరిపోయింది. అతని సమస్య కూడా తీరిపోతుంది. మరి ఇప్పుడైనా అతను ప్రపోజ్ చేస్తాడా లేక తనే చొరవ తీసుకోవాలా? ఇలా ఎన్నో ఆలోచనలు ఆమెలో కలగాపులగంగా వస్తున్నాయి.

తన ఆలోచనలలో మునిగి ఉన్న సీతకు బాల్కనీలోకి వచ్చిన అపరిచిత వ్యక్తి అడుగులు చేసిన శబ్దం వినిపించలేదు. ఆ వ్యక్తి కూడా పెద్దగా శబ్దం చేయలేదు. ఒక పిల్లి గోడ చెట్టు పైనుంచి బాల్కనీలోకి దుమికినంత శబ్దం మాత్రమే చేసాడు.

***

మస్తాన్‌ని కలిసి గోపిని అతను ఎక్కడ చూసాడు, అతనితో ఉన్న వ్యక్తితో అతని ప్రవర్తన ఎలా ఉందో అడిగి తెలుసుకున్నాడు రామ్. మస్తాన్ చెప్పిన ప్రకారం గోపి దేనికో టెన్షన్ పడుతున్నట్లుగా కనిపించాడు. అతనితో కనబడిన వ్యక్తి రాజయ్య. గోపితో రాజయ్య బాగానే మాట్లాడాడు కానీ గోపి అతన్ని ఎవాయిడ్ చేస్తున్నట్లు కనిపించాడు. వాళ్ళు ఏం మాట్లాడుకున్నారో మస్తాన్‌కి వినబడలేదు.

రామ్‌కి టెన్షన్ తగ్గలేదు. మస్తాన్ పారబడడానికి

## జరిగిన కథ

**మై**నర్‌బాలిక ప్రజ్ఞపై అత్యాచారానికి పాల్పడి ఆమె మరణానికి కారకుడైన డి ఐ జీ ర్యాంకు పోలీసు అధికారి మనోహర్ కేసును డీల్ చేస్తోంది జూనియర్ అడ్వొకేట్ సీత. సీతను దెబ్బతీసేందుకు మనోహర్ చేసిన ప్రయత్నంలో సీతకు రామ్ పరిచయమవుతాడు.

డిటెక్టివ్ జేమ్స్ దగ్గర రామ్ సహాయకుడుగా చేరి ప్రజ్ఞకేసును చేపడతాడు. బలమైన సాక్ష్యం సంపాదించి మనోహర్‌కు యావజ్జీవ శిక్ష పడేట్టు చేస్తాడు రామ్.

ఈ లోపు మంత్రి మనవడి (వంశీగ్యాంగ్) గ్యాంగ్ లేడీస్ హాస్టల్‌లో పాగావేసి రాధపై అత్యాచారం చేసి హత్య చేస్తుంది. మనోహర్ జైల్లో ఉంటూనే పావులు కదిపి రామ్‌ను ఈ కేసులో ఇరికిస్తాడు. బెయిలుపై బైటకు వచ్చిన రామ్ రాధ హంతకులకోసం వేట ప్రారంభిస్తాడు. రామ్ అన్వేషణలో నేరస్తుడిగా బైటపడిన వ్యక్తిని, సీత అమాయకుడుగా భావించి అప్పటికే బెయిలుపై విడిపించిందని తెలిసి రామ్ దిగ్భ్రాంతికి గురవుతాడు. ఆ తర్వాత...

**మనోహర్ కొడుకు మదన్ ముసుగు ధరించి సీత ఇంట్లోకి చాటుగా జొరబడి ఆమెపై హత్య, అత్యాచారం చేయబోయాడు. ఈ పరిస్థితుల్ని అనుమానించిన రామ్, సీత ఇంటికి వచ్చి ఆమెను కాపాడాడు. మనోహర్ కూడా సీత ఇంటికి వచ్చి దాడి చేశాడు. ఈ దాడిలో మనోహర్, మదన్ ఇద్దరూ మరణించారు.**

అవకాశం లేదు. ఏమి జరిగి ఉంటుంది అని ఆలోచించాడు.

'మనోహర్ ఏమైనా నాటకం ఆడుతున్నాడంటావా? గోపిని వాడుకోవాలనే ప్రణాళిక ఏమైనా ఉందేమో?' అన్నాడు మస్తాన్.

'ఏమో, ఉన్నా ఆశ్చర్యం లేదు. కాని దీని వెనుక మనోహర్ హ్యాండ్ ఉంటే మాత్రం సీత ప్రమాదంలో ఉన్నట్లే!' అన్నాడు రామ్?

'మరైతే ఏం చేద్దాం?' అన్నాడు మస్తాన్.

'ముందు ఒక పని చేద్దాం, గోపి ఎక్కడున్నాడో తెలుసుకుంటే మంచిది' అన్నాడు రామ్. మస్తాన్ బైకు తీసుకొచ్చాడు. ఇద్దరూ కలిసి బైకు మీద వెళ్ళారు.

తిన్నగా వాళ్ళిద్దరూ లేడీస్ హాస్టల్‌కి వెళ్ళి వంటవాడు రాజయ్యను కలిసారు.

తనని వెతుక్కుంటూ వచ్చిన రామ్‌ని చూసి భయంతో వణికిపోయాడు రాజయ్య. అతని ముఖంలో భయం చూసిన రామ్ అతనికి కీలకమైన సమాచారమేదో తెలిసి ఉంటుందని ఊహించాడు. తనతో నిజం చెప్తే అతనికి ఎటువంటి ఆపద కలగకుండా చూస్తానని మాట ఇచ్చి అతని నుంచి సమాచారం రాబట్టాడు.

రాజయ్య చెప్తున్న విషయాలను వింటుంటే రామ్‌కి రక్తం మరిగిపోయింది. మనోహర్ ఎంతకైనా తెగించే నీచుడు అనేది స్పష్టంగా అర్థమయింది అతనికి. కాని అదేంటో రాజయ్యకు చెప్పలేదు గోపి. తనకు మనోహర్ సారు అప్పగించిన పని చేస్తేనే తన ప్రాణాలు తనకు దక్కుతాయని లేదంటే తనను ఆ సారు ఎన్‌కౌంటర్ చేయిస్తాడని గోపి భయపడుతున్నట్లు చెప్పాడు రాజయ్య.

రాజయ్య చెప్పిన వివరాలన్నిటిని చక్కగా తరచి తరచి ప్రశ్నించి నిగ్గు తీసాడు రామ్. అతనికి చెప్పవలసిన జాగ్రత్తలు చెప్పి మస్తాన్‌ను వెంటబెట్టుకుని బైకుపై బయల్దేరాడు రామ్. కొంచెం దూరం వెళ్ళాక సడన్‌గా బైకు ఆపి సీతకు ఫోన్ చేసాడు రామ్.

***

కాఫీ తాగుతూ టివి చూస్తున్న సీత మొబైల్ మోగింది. స్క్రీన్‌పై ఫ్లాష్ అవుతున్న రామ్ పేరు చూసి సీత మొఖం ఆనందంతో వెలిగింది. 'హలో రామ్, ఏమిటి విశేషం' అంది సీత.

అదే సమయానికి బాల్కనీలోకి పిల్లిలా దుమికిన ఆగంతకుడు మొబైల్ మోగిన శబ్దం విని వెంటనే బాల్కనీలోని చీకట్లో నక్కాడు. మనిషి మాంసాన్ని రుచి మరిగిన పులి ఎంత మోసపూరితంగా దాడి చేస్తుందో అంత మోసంగానూ దాడి చేయడానికి అనువైన సమయం కోసం సన్నద్ధంగా వేచి ఉన్నాడు.

'సీతా, నువ్వు కొంచెం జాగ్రత్తగా ఉండాలి, నాకు చాలా డిస్టర్బింగ్ సమాచారం తెలిసింది' అన్నాడు రామ్.

'ఏమిటది?' అంది కుతూహలంగా.

'మనోహర్ ఏదో ప్రణాళిక వేసినట్లు తెలిసింది' అన్నాడు రామ్ ఆదుర్దాగా.

'నన్ను ఆ మనోహర్ బెదిరించాడని చెప్పానుగా, దాన్ని నువ్వు సీరియస్‌గా తీసుకుని అలా అంటున్నావు. అఫ్‌కోర్స్ నాకు కూడా భయం వేసిందనుకో. అందుకే బయటకు వెళ్ళేటప్పుడు, ఒకటికి రెండుసార్లు అన్ని వైపులా చూసుకుంటున్నాను' అంది సీత.

'దట్స్ గుడ్. అపరిచితులు ఇంటికి వస్తే తలుపు తీయకు. ఇంట్లో ఎవరూ లేరన్నావు కూడాను' అన్నాడు రామ్.

'అలాగే. నువ్వు టెన్షన్ పడకు. నేను జాగ్రత్తగానే ఉంటాను. సరేనా' అంది సీత.

'నాకైతే నీ దగ్గరకు వచ్చి నీ సేఫ్టీ చూసుకోవాలని ఉంది. కానీ ఒక ముఖ్యమైన పని వల్ల నాకు వీలు పడటం లేదు' అన్నాడు రామ్.

'నేను జాగ్రత్తగా ఉంటాను అన్నాగా. నువ్వు కంగారుపడకు. నీ పని చూసుకుని నాకు ఫోన్ చేయ్, సరేనా? అయినా ఇంట్లో ఎవరూ లేనప్పుడు, అందులోనూ రాత్రివేళ, నువ్వు వస్తే అందరు ఏమనుకుంటారు చెప్పు' అంది సీత కాస్త సిగ్గుగా!

'ఒకే సీతా! ప్లీజ్ టేక్ కేర్. నేను మళ్ళీ కాల్ చేస్తాను' అన్నాడు రామ్.

బాల్కనీలో ఒక మూల నక్కిన ఆగంతకుడు సరైన సమయం కోసం వేచి ఉన్నాడు. నల్లటి టైట్ పాంట్ పైన నల్లటి ఫుల్ హాండ్స్ ఉన్న రౌండ్ నెక్ షర్ట్ ధరించి ఉన్నాడు. సన్నగా ఉన్నా బలంగా కనిపిస్తున్నాడు ఆ డ్రెస్‌లో. జేబులో నుంచి ఒక మాస్క్ తీసి తొడుక్కున్నాడు. అది కూడా నల్లగా ఉంది. అతని ముఖంలో కళ్ళు, నోరు తప్ప తక్కిన భాగాన్ని కవర్ చేసేసింది ఆ ముసుగు.

ఫోన్‌లో సీత మాట్లాడటం విన్నాడు. అతని కళ్ళల్లో ఏదో తెలియని ఎక్సైట్‌మెంట్ కనిపిస్తూ ఉంది. పెదవులు నాలుకతో తడుపుకుంటూ వెకిలిగా ఉన్నాడు. ఎందుకో బాగా టెన్షన్ పడుతున్నట్లు కనిపించాడు.

ప్రమాదం జరుగుతుందేమో అన్న ఆలోచన మనిషిని అలర్ట్ చేస్తుంది. అలర్ట్‌గా లేని విక్టిమ్స్‌ని టార్గెట్ చేయడం సులభం. అలర్ట్‌గా ఉన్న వాళ్ళని టార్గెట్ చేయడం అంటే కొంచెం కష్టం. సీతలో అలర్ట్‌నెస్ ఎంత స్థాయిలో ఉందో తెలియదు. అతని వేట నల్లేరు మీద నడకలా సాగిపోతుంది. ఆమె రిలాక్స్‌డ్‌గా ఉంటే!

***

సీత కాఫీ ఫినిష్ చేసి స్నానానికి వెళ్ళడానికి లేచింది. తన బెడ్‌రూమ్‌లోకి వెళ్ళి బట్టలు తీసుకుని ఏదో రొమాంటిక్ పాటను హమ్ చేసుకుంటూ బాత్‌రూమ్‌లోకి వెళ్ళింది. రామ్ తనపై అంత కన్‌సెర్న్ చూపించడం ఆమెకు నచ్చింది. తన పేరున ఆడపిల్లలకు అవసరమయ్యే ఆయుధాలు చేసాడని తెలిసినప్పుడు కన్నా మరింత ఎక్కువ తృప్తి ఆనందం కలిగాయి ఆమెకి.

మనసుకి నచ్చినవాడు మూరెడు మల్లె పూలు ఇస్తే చాలు అనుకుంటుంది సగటు తెలుగమ్మాయి. గొంతెమ్మ కోరికలు కోరి ప్రియుడిని ఇబ్బందులు



## వేసవి దాటాల్సిందే

**శంకర్** తెరకెక్కిస్తున్న తాజా సినిమా 'ఐ'. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం చెన్నైలో జరుగుతోంది. విక్రమ్ కథానాయకుడు. 'అన్నియన్' (తెలుగులో 'అపరిచితుడు') తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న సినిమా ఇదే. ఈ సినిమా కోసం విక్రమ్ బరువు పెరగడం, తగ్గడం వంటి ప్రయోగాలు చాలానే చేశారు. గుండు గీసుకుని కూడా కొన్ని షాట్‌లలో కనిపించనున్నారట. ఈ చిత్రం షూటింగ్ చాలా భాగం పూర్తయింది. కీలకమైన సన్నివేశాలను మాత్రం ప్రస్తుతం చిత్రీకరిస్తున్నారు. అమీ జాక్సన్ ఈ సినిమాలో నాయిక. ఉపేన్ పటేల్, రామ్ కుమార్, సురేష్‌గోపి, సంతానంతో పలువురు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వేసవి సెలవుల చివరన అంటే మే ఆఖరునగానీ, జూన్‌లోగానీ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి శంకర్ సన్నాహాలు చేస్తున్నారట.

పాలు చేయాలని చూడదు అసలైన ప్రేమికురాలు. అతని మనసులో తన గురించి, తన క్షేమం గురించి ఆలోచనలు మెదులుతే చాలు తనే అతని ప్రాణానికి తన ప్రాణం అడ్డు వేయాలనుకుంటుంది. సీత మనసు కూడా అందుకే రామ్ పట్ల ప్రియమైన భావాలతో నిండిపోయి తృప్తిగా ఉంది. ఆ పారవశ్యంలో ముంచుకు రాబోతున్న ముప్పుని ఆమె మనసు పసిగట్టలేకపోయింది.

ఆమె రిలాక్స్‌డ్‌గా ఉంది!

సీత బాత్ రూమ్‌లోకి వెళ్ళాక ముసుగు వ్యక్తి ఇల్లంతా ఒకసారి తిరిగి చూసాడు. బాత్‌రూమ్ లోపలికి చూడడానికి ప్రయత్నం చేసాడు, కాని ప్రయోజనం లేకపోయింది. మెల్లగా అన్ని గదులూ తిరుగుతూ వంటగదిలోకి వెళ్ళాడు ఆగంతకుడు.

అలా వెళ్తూ హాల్లోని టివిలో ఫ్లాష్ న్యూస్ స్క్రోల్ అవుతుంటే చూసాడు. రాధ హత్యకేసులో నిందితుడిని అరెస్ట్ చేయడానికి పోలీసులు అన్ని ఏర్పాట్లు చేసారని కొద్ది గంటలలోనే అసలైన నేరస్తుడిని పట్టి మీడియా ముందుకి తేబోతున్నారని ఫ్లాష్ న్యూస్ రావడం మొదలయింది. అది చూసాక అతని కన్నులలో ఆదుర్దా పెరిగింది.

***

మనోహర్ కూడా టివీలో వస్తున్న బ్రేకింగ్ న్యూస్ చూసాడు. వెంటనే తను బయటకు వెళ్ళి తన ప్రణాళిక ఎటువంటి పొరపాటు లేకుండా అమలు అవుతుందో లేదో చూసుకోవాల్సిన అవసరం ఉందనిపించింది అతనికి.

వెంటనే నమ్మకస్తులైన సబార్డినేట్స్ సహాయంతో జైలర్‌కి తెలియకుండా ఒక కానిస్టేబుల్ డ్రెస్ వేసుకుని జైలు బయటకు వెళ్ళాడు మనోహర్. బయటకు వెళ్తూనే తన చెంచా ఎస్సైకి ఫోన్ చేశాడు . ఏం జరుగుతుందో అనే సమాచారం కోసం.

'అంతా బాగానే మీరు ప్లాన్ చేసినట్లే జరిగింది సార్. మరి ఈ వార్త ఎలా వచ్చిందో తెలియదు' అన్నాడు ఆ ఎస్సై.

'దీని వెనుక జయరాజు ఉండే ఉంటాడు. ఏదో జరిగి ఉంటుంది. అదేంటో వెంటనే కనుక్కోవడం చాలా అవసరం. నువ్వు సమయస్ఫూర్తిగా మ్యానేజ్ చేయాలి'అన్నాడు మనోహర్.

'గోపికి జాగ్రత్తగా ఉండమని ఇన్‌ఫార్మ్ చేద్దామా సార్' అన్నాడు ఎస్సై.

'పేర్లు వద్దు అని చెప్పాను కదా! వాడి దగ్గర సెల్ ఉంటే వాడి ప్రతి కదలికను తర్వాత ఎప్పుడైనా ట్రేస్ చేయగలరు. వాడి నుంచి మనని ట్రేస్ చేయడం చాలా సులభం. అందుకే వాడికి సెల్‌ఫోన్ ఇవ్వలేదు' అన్నాడు మనోహర్.

'మరి ఇప్పుడు ఏమి చేద్దాం సార్' అన్నాడు ఎస్సై.

'ఓ పని చెయ్. మనం అనుకున్న పని సరిగ్గా జరగాలంటే మనకు ముఖ్యమైన అడ్డంకి ఆ రామ్. నువ్వు వాడిని ఈ రాత్రికి నిర్బంధించు. కేసు పెట్టొద్దు. నో రికార్డ్స్. జస్ట్ పికప్ అండ్ హరాస్' అన్నాడు.

***

టివిలో వస్తున్న బ్రేకింగ్ న్యూస్ చూస్తున్న ముసుగు వ్యక్తికి ఆదుర్దా మరి కాస్త పెరిగిది. వాల్ క్లాక్ వైపు చూసాడు. రాత్రి పది కావస్తోంది. తీరికగా పని చేసే టైమ్ లేనట్లు అర్థమయింది కంగారు పెరిగింది అతనిలో. నుదుటికి పట్టిన చెమలు తుడుచుకుంటూ. తన పని సానుకూలం కావడానికి పనికి వచ్చే ఆయుధం కోసం అన్నిదిక్కులా వెతకడం మొదలెట్టాడు.

కిచెన్లో చిన్న రోలు కనిపించింది. దాన్ని తీసుకుని బరువు చెక్ చేసుకున్నాడు. తృప్తి పడ్డాడు. విడిచిన బట్టలున్న బిన్‌లో నుంచి ఒక పెట్టికోట్, ఒక చీర తీసాడు. అవన్నీ తీసుకుని మళ్ళీ చీకటిలో ఒక మూల నక్కాడు.

సీత స్నానం ముగించుకుని బాత్‌రూమ్ నుంచి బయటకు వచ్చింది. ఆమె నైటీలో ఉంది. ముసుగు వ్యక్తి తన ఆయుధాన్ని రెడీ చేసుకున్నాడు. తను ఎంచి తెచ్చిన ఆ రాయిని తను తెచ్చిన సీత బట్టల్లో పెట్టి ఒక మూటలా కట్టాడు. సరైన అదను కోసం వేచి చూస్తూ ముంగాళ్ళ మీద కూర్చుని ఆ చీకటిలో నుంచి సీతను గమనించసాగాడు.

తర్వాత ఆమె చీరను వాసన చూసి దానితో చెమట తుడుచుకుని చీరను ముద్దు పెట్టుకున్నాడు.

***

మస్తాన్ రెస్టారెంట్ ముందు పోలీస్ జీప్ వచ్చి ఆగింది. అప్పటికి కొద్ది నిముషాల ముందే రెస్టారెంట్‌కి చేరారు రామ్, మస్తాన్‌లు. ఎస్సై లోపలికి వచ్చాడు. అతనితో లోపలికి కానిస్టేబుళ్ళు 'రామ్ ఏడి' అన్నారు.

'ఇప్పుడే బయటకు వెళ్ళాడు' అని మస్తాన్ అనడం విని లోపల రూమ్‌లో ఉన్న రామ్ బయటకు రాబోయి ఆగిపోయాడు.

'లోపల వెతకండి' అన్నాడు ఎస్సై.

తలుపు తెరిచి లోపలికి వెళ్ళబోయారు కానిస్టేబుళ్ళు. తలుపులు బలంగా తోసాడు రామ్. అవి తగిలి గావుకేకలు పెడుతూ పడ్డారు కానిస్టేబుల్స్. తలుపులు వాళ్ళ మొఖాలకు గట్టిగా తగలడం వల్ల కలిగిన నొప్పి తాళలేకపోయారు వాళ్ళు.

అదే ఊపులో బయటకు వచ్చిన రామ్ రివాల్వర్ లాగ బోతున్న ఎస్సైని ఎగిరి తన్నాడు.

తనపైన పోలీసులు దండెత్తేసరికి వారి వెనక మనోహర్ ఉంటాడని గ్రహించిన రామ్‌కి, సీత ప్రమాదంలో ఉన్నదని అర్థమయింది. వెంటనే ఒక్క ఉరుకున బయటకు వెళ్ళి తన బైక్ స్టార్ట్ చేసుకుని సీత ఇంటి వైపు వెళ్ళాడు.

కింద పడిన ఎస్సై లేచి జీపు వైపు పరిగెత్తాడు. కానిస్టేబుల్స్ కూడా పరిగెత్తి జీపు ఎక్కారు. ఛేజ్ మొదలయింది.

***

డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చుని ప్లేట్ తీసుకుని ముందు పెట్టుకుంది సీత.

ముసుగు వ్యక్తి తన ఆయుధాన్ని ఒకసారి చెక్ చేసుకుని చప్పుడు కాకుండా మెల్లగా లేచాడు. అతని చేతిలోని ఆయుధాన్ని ఒక్క రౌండ్ బలంగా తిప్పితే అది తల వెనక భాగాన్ని ఛిన్నాభిన్నం చేస్తుంది. క్షణాల్లో ఆమె అచేతనంగా మారుతుంది. కాని ఆమె ఫేస్‌కి మాత్రం ఏమీ కాదు. ఫేస్‌కి దెబ్బ తగలకుండా జాగ్రత్త తీసుకోవాలి. ఎందుకంటే తన ఎంజాయ్‌మెంట్ దెబ్బ తినకూడదు మరి.

అంతలో కాలింగ్‌బెల్ మోగింది. లేచి వెళ్ళి తలుపు తీసింది సీత. అనుకోని అవాంతరానికి ముసుగు వ్యక్తి వెనక్కి తగ్గాడు. అతను బాగా ఆందోళన పడుతున్నాడు. మెడ దగ్గర చెమటలు చీరకు తుడుచుకున్నాడు.

తలుపు తెరిచే ముందు వ్యూ ఫైండర్‌లో నుంచి బయట ఉన్న వ్యక్తి ఎవరో చూసాకే తలుపు తీసింది. రామ్‌కి మాట ఇచ్చింది కదా మరి! బయట పక్క ఫ్లాట్ ఆంటీ వుంది.

'ఏమ్మా భోజనం చేస్తుంటే లేపానా' అంది ఆంటీ.

'లేదు ఆంటీ, రండి' అంది సీత నవ్వుతూ.

చేతిలో ఉన్న కవర్ ఆమెకు ఇస్తూ లోపలికి వచ్చింది ఆంటీ. 'ఈ రోజు సాయంత్రం కొరియర్ వచ్చిందమ్మా. మేము బదరీనాథ్ యాత్రకు వెళ్తున్నాం. సామాను సర్దుకోవడంలో పడి దీని విషయం మరిచిపోయాను' అంది.

'ఫర్వాలేదు ఆంటీ' అంది సీత.

టివి వైపు చూసి 'ఆ రాధ కేసు గురించి నువ్వు చాలా కష్టపడ్డావమ్మా. నీ ప్రయత్నం ఫలించిందేమో అసలు హంతకుడు దొరికాడట' అంది.

'నేను నమ్మను ఆంటీ. పోలీసులతో నాకు చాలా బ్యాడ్ ఎక్స్‌పీరియన్స్. వాళ్ళు ఆ గోపీని పట్టుకుని ఎన్‌కౌంటర్ చేయడానికి ఇలా చెప్తున్నారేమో', అంది. వాళ్ళిద్దరి మాటలు వింటున్న ముసుగు మనిషికి చెమటలు ఎక్కువయ్యాయి.

'సరేలే అమ్మా నీ అభిప్రాయం నీది. కాస్త మా

## ఆ ముగ్గురితో



**ఈ** మధ్య సీసీఎల్ మ్యాచ్‌లు జరుగుతున్న గ్రౌండ్‌లలో తరచూ కనిపించే నిఖీషా మాట్లాడుతూ " నేను తెలుగు, తమిళ్, కన్నడ అంటూ పలు భాషా చిత్రాల్లో నటించాను. సీసీఎల్ మ్యాచ్ జరుగుతున్నపుడు ఏ రంగానికి సంబంధించిన టీమ్‌ను చీర్ చేయాలో అర్థం కాదు. బరిలో నిలబడి చూసినప్పుడు అందరూ నావాళ్లే అనిపిస్తుంది. అందరి తరఫున అరవాలనిపిస్తుంది. నిజానికి అలాంటి సందర్భంలో ఏ ఒక్కరి పక్కనో నిలబడి ప్రోత్సహించడం చాలా ఎంబరాసింగ్‌గా ఉంటుంది. పరిశ్రమలో నాకు త్రిష, ఛార్మి, ప్రణీత మంచి స్నేహితులు. వారితో మంచి ర్యాపో ఉంది" అని చెప్పుకొచ్చింది నిఖీషా పటేల్.

ఇల్లు కనిపెట్టుకుని ఉండమ్మా. అస్సలే దొంగలు ఎక్కువై పోయారు మన సిటీలో' అంది.

'అలాగే ఆంటీ మీరు కూడా ఊరు వెళ్తే ఈ ఫ్లోర్ అంతా ఇక నా కిందే ఉంటుంది. ఆ రెండు ఫ్లాట్స్ వాళ్ళు కూడా ఊరు వెళ్ళేరుగా' అంది సీత.

'అవును కదూ! మరి నువ్వు కాస్త జాగ్రత్తగా ఉండు తల్లీ అసలే రోజులు బాగాలేవు' అని వెళ్ళింది ఆంటీ.

***

రామ్ తనను ఫాలో అవుతున్న పోలీస్ జీప్‌కి స్లిప్ ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నాడు.

***

త్వరగా భోజనం ముగించి హాల్లో లైట్ ఆపి బెడ్ రూమ్‌లోకి వెళ్ళింది సీత. తలుపు దగ్గరగా వేసుకుని, ఆలోచనలతో నిద్రపట్టేలా లేదు అనుకుని తల్లి వాడే నిద్రమాత్ర ఒకటి వేసుకుంది. పక్కింటి ఆంటీ చేసిన డిస్టర్బెన్స్ వల్ల ముసుగు మనిషి తన దాడిని తాత్కాలికంగా వాయిదా వేసుకున్నాడు. ఎలాగూ వాళ్ళు ఇంకో పది నిముషాలలో వెళ్ళిపోతారు. తర్వాత ఈ ఫ్లోర్ అంతా నిశ్శబ్దమవుతుంది కదా అనుకున్నాడు. తన పనికి ఏకాంతం సహకరిస్తుంది. నిశ్శబ్దం ఒక ఉత్తేజకర సంగీతం లాంటిది అనుకున్నాడు!

బెడ్ రూమ్‌లో లైట్ ఆరగానే ముసుగు వ్యక్తి హాల్లోకి వచ్చాడు. పిల్లిలా అడుగులు వేస్తూ గోడల పక్కన నడుస్తూ బెడ్‌రూమ్ దగ్గరకు వెళ్ళాడు. సీత బెడ్‌పైన ఒక చివరన పడుకుని ఉంది తన పక్కనే ఒక దిండు పెట్టుకుని దాన్ని కౌగిలించుకుని పడుకుంది. ఆమెనే చూస్తూ నిలుచున్నాడు ముసుగు వ్యక్తి.

అంతలో హాల్లో ఉన్న ఆమె ఫోన్ రింగ్ అయింది. ఉలిక్కిపడి పక్కనే ఉన్న కర్టెన్ చాటుకి వెళ్ళాడు ముసుగు వ్యక్తి.

ఆ సమయంలో ఎవరు కాల్ చేస్తున్నారా అని విసుగ్గా లేచి వచ్చింది సీత. బెడ్‌రూమ్‌లో నుంచి రాగానే ఆమె ముక్కుకి అక్కడ ఎవరో వ్యక్తి తచ్చాడిన వాసన వేసింది! ఘాటైన చెమట వాసన!! వెంటనే అలర్ట్ అయింది సీత.

గబగబా వెళ్ళి ఫోన్ తీసింది. రామ్ హడావుడిగా మాట్లాడుతూ, 'సీతా ఏదో కుట్ర జరుగుతోంది నన్ను పోలీసులు తరుముతున్నారు, నువ్వు జాగ్రత్తగా ఉండు' అన్నాడు.

ఆమె వెనక నుంచుని ఉన్న ముసుగు వ్యక్తికి ఆమె




## పర్వాలేదు



**డాక్టర్:** మీ రిపోర్ట్స్ చూశాను. మీకో బ్యాడ్‌న్యూస్. మీకు క్యాన్సర్. అలాగే అల్జీమర్స్ కూడా...

**రోగి:** బ్యాడ్‌న్యూస్ అంటారేంటి గుడ్‌న్యూస్ చెబుతూ. క్యాన్సర్ లేదుకదా, పర్వాలేదు.

కరెక్ట్ హైట్‌లో నుంచుని ఉంది అనిపించింది. ఇదే మంచి ఛాన్స్ అని తన ఆయుధాన్ని గురి చూసి విసిరాడు, వడిసెలలా.

అప్పుడే కాలి దగ్గర ఏదో పాకి నట్లయి కిందకు ఒంగింది సీత. తలకు తగలాల్సిన రాయి భుజాన్ని రాసుకుని పోయింది. ఆ అదటుకి ఆమె తూలి కింద పడింది.

దెబ్బ గురి తప్పడంతో ముసుగు వ్యక్తి కూడా తూలాడు. కాని వెంటనే నిలదొక్కుకుని తన ఎటాక్ కొనసాగించాడు.

***

రామ్ అపార్ట్‌మెంట్ దగ్గరకు చేరుకునే దారిలో పోలీసులు అతనికి ఆటంకాలు కల్పిస్తూనే ఉన్నారు. ఎలాగో వాళ్ళను తప్పించుకుని సీత అపార్ట్‌మెంట్ దగ్గరకు వచ్చాడు రామ్. తన బైక్ ఒక పక్కకు పడేసి గబగబా పరిగెత్తాడు.

అంతలో రామ్‌కి పైనుంచి సీత కెవ్వున కేక పెట్టడం వినిపించింది.

***

ముసుగు మనిషిని చూసి భయంతో కెవ్వున అరిచింది సీత.

తనను తాను ఎలా కాపాడుకోవాలో తెలియని సీత అన్ని దిక్కులకూ చూసింది. అంతలో ఆమెకు జేమ్స్ ఇచ్చిన పెన్ టీపాయ్ పైన కనిపించింది.

ఆమె ఆ పెన్ అందుకుని అతని వైపు గురిపెట్టింది. అది చూసి ముసుగు వ్యక్తికి అంత టెన్షన్‌లోను నవ్వు వచ్చింది. ఈ పెన్‌తో ఏమి చేస్తుంది అనుకున్నాడు. మళ్ళీ గురి చూసి రాయి విసరబోయాడు. పెన్ పైన బటన్ ఒత్తింది సీత.

ఒక్కసారిగా పెన్ నుంచి పెద్ద ఫ్లాష్ వెలువడి ముసుగు వ్యక్తి మొఖంపై ఫుల్ బ్లాస్ట్‌లా పడింది. ఒక్కసారిగా అంతటి ప్రకాశం కళ్ళపై పడేసరికి అతని కనులకి వేరే ఏమీ కనబడక గుడ్డి వాడైయి పోయిన ఫీలింగ్ కలిగింది. అప్రయత్నంగా రెండు చేతులు కళ్ళకు అడ్డం పెట్టుకున్నాడు ఆ ముసుగు మనిషి. అతని చేతిలోని ఆయుధం వెళ్ళి ఫ్రిజ్‌కి తగిలి పెద్ద శబ్దం వచ్చింది.

ముసుగు వ్యక్తి కళ్ళకు చేతులు అడ్డం పెట్టుకుని మోకాళ్ళ మీద కూలబడ్డాడు.

అదే అదనుగా సీత ఫ్లాట్‌లో నుంచి బయటకు పరిగెట్టింది. అదే సమయంలో కొందరు రౌడీలను వెంటబెట్టుకుని మెట్ల మీదుగా పరిగెత్తుకుంటూ వచ్చాడు,అతన్ని చూసి మరింత భయానికి గురయింది సీత. వెనక నుంచి ముసుగు మనిషి ముందు నుంచి మనోహర్ తనను తరిమే సరికి దిక్కు తోచక సీత టెర్రస్ వైపు వెళ్ళే మెట్లు ఎక్కి టెర్రస్ పైకి పారిపోయింది.

తనను అడ్డగిస్తున్న పోలీసులను తప్పించుకుంటూ అపార్ట్‌మెంట్ దగ్గరకు చేరుకున్న రామ్ కూడా మెట్ల మీదుగా పైకివచ్చాడు.

రామ్‌ని చూసిన ముసుగు మనిషి తన దృష్టిని సీతపై నుంచి అతని పైకి మళ్ళించాడు. తన చేతిలోని ఆయుధాన్ని రామ్‌పై ప్రయోగించడం మొదలు పెట్టాడు. మనోహర్ సీతపై దౌర్జన్యం చేయడానికి ప్రయత్నించాడు.

తనను కొడుతున్న ముసుగు వ్యక్తిని తప్పించుకుంటూ అవకాశం చూసుకుని అతన్ని దెబ్బ తీస్తున్నాడు రామ్. అలా ఫైట్ జరుగుతున్నప్పుడు రామ్ తలకు గురి చూసి ఆయుధం విసిరాడు ముసుగు వ్యక్తి. కాని రామ్ దాన్ని తప్పించుకున్నాడు. తను విసిరిన ఆయుధం టార్గెట్‌ని తాకక పోయేసరికి అన్‌బ్యాలన్స్ అయిన ముసుగు వ్యక్తి తూలి టెర్రస్ పైనుంచి కిందకు పడిపోయాడు. అంత ఎత్తు నుంచి పడ్డ అతని శరీరం కింద ఉన్న టైబార్ ఫెన్సింగ్ పైన పడింది. ఆ ఇనుప చువ్వలు అతని శరీరంలోకి లోతుగా దిగబడ్డాయి.

ఈలోగా మస్తాన్ ద్వారా జరిగిన విషయాలు తెలుసుకుని అక్కడకు చేరుకున్నారు జయరాజు, విక్టర్‌లు. మీడియా కూడా అక్కడకు చేరుకుంది. అక్కడ జరుగుతున్న సన్నివేశాలను తమప్రేక్షకులకు బ్రేకింగ్ న్యూస్ ద్వారా తెలియజేయడం మొదలుపెట్టారు మీడియా రిపోర్టర్స్.

పోలీసులు ముసుగు వ్యక్తిని రక్షించడానికి ప్రయత్నించారు. అతని ముసుగు తొలగించారు. ముసుగు తొలగగానే అతన్ని గుర్తు పట్టాడు విక్టర్. 'సార్ ఇతను మదన్. మనోహర్ సార్ కొడుకు' అన్నాడు జయరాజుతో.

***

సీత తన దగ్గర ఉన్న పెన్‌కు మరోసారి పని చెప్పింది. ఫుల్ బ్రైట్‌గా వచ్చిన ఫ్లాష్ మనోహర్‌ని కొద్ది క్షణాల పాటు గుడ్డివాడిని చేసింది.

టెర్రస్ పైన రామ్ మనోహర్ పంపిన గూండాలతో ఫైట్ చేస్తున్నాడు.

కింద పడిన ముసుగు మనిషి మదన్ అని పోలీసులు చెప్పడం విన్న మనోహర్ ఒక్కసారిగా షాక్ అయ్యాడు.

గోపిని పంపి సీతను ఎటాక్ చేయించాలి, ఆ ప్రయత్నంలో అతను సక్సెస్ అయ్యాక అతన్ని చంపి తాను మంచివాడిగా ప్రజలకు కనబడాలి అనుకున్న మనోహర్ మదన్ ఆ సీనులోకి రావడంతో నివ్వెరపోయాడు. ఒక్కగానొక్క కొడుకు చావు బ్రతుకుల మధ్య కొట్టుకుంటూ ఉంటే చూసి తట్టుకోలేక దానికి కారణమైన రామ్‌పై పట్టరాని కోపం వచ్చింది.

వెంటనే మనోహర్ తన రివాల్వర్ తీసి రామ్‌కి గురి పెట్టి కాల్చబోయాడు. గూండాలతో ఫైట్ చేస్తున్న రామ్ వేగంగా కదులుతూ ఉండటం వలన మనోహర్ పేల్చిన బుల్లెట్లు రామ్‌కి తగలలేదు. ఫైట్ జరుగుతూనే ఉంది.

***

తనకు తగిలిన దెబ్బకు మెదడు మొద్దుబారి కళ్ళు మూసుకుని ఉన్న మదన్ కళ్ళు తెరిచి 'నన్ను కాపాడండి' అన్నాడు.

ఫెన్సింగ్‌కి గుచ్చుకుని ఉన్న అతని శరీరాన్ని తీయడం అంత సులభం కాదని, బాడీని కదిపితే రక్త స్రావం ఎక్కువ జరిగి అతను త్వరగా చనిపోతాడని జయరాజుకి తెలుసు.

'ఇదంతా ఎలా జరిగింది?' అని మదన్‌ని అడిగాడు జయరాజు.

'సీత నాకు స్కూల్ డేస్ నుంచి తెలుసు. ఈ మధ్య ఆమెను ఒకసారి ఒక హాస్పిటల్ దగ్గర చూసాను. ఆమెను పొందాలని నిశ్చయించుకున్నాను. ఈ రాత్రి నాకు అవకాశం దొరికింది. కాని ఎందు చేతనో అందరి దృష్టి సీతపైకి మళ్ళింది. ఇదిగో ఇలా జరిగింది' అన్నాడు మదన్.

'రాధని హత్య చేసింది ఎవరు?' అన్నాడు ఎస్‌పి.

'వంశీ తాతగారికి డ్రగ్స్ వ్యాపారులతో సంబంధం ఉంది. వంశీ బర్త్‌డే నాడు గోపీని డ్రగ్స్ చేరవేయడానికి వాడుకుంటున్నారు. ఆ రోజు రాధ డ్రగ్స్ పాకెట్స్ తీసుకువెళ్తున్న గోపీని చూసింది. వంశీ మాటలు కూడా వింది. తెల్లారితే ఆ విషయం బయటకు పొక్కుతుందని భయపడ్డ వంశీ రాధను చంపేయమన్నాడు' అని తన ఆఖరి మాటలు చెప్పాడు మదన్.

***

టెర్రస్ పైనుంచి రివాల్వర్ పేలుళ్ళు విన్న జయరాజు వేగంగా పరిగెత్తాడు టెర్రస్‌పైకి.

పైన జరుగుతున్న పోట్లాటను ఆపడానికి వెళ్ళిన జయరాజు మనోహర్‌ని రివాల్వర్‌ని కింద పడేయమని హెచ్చరించాడు. కాని మనోహర్ అతని మాటలను పట్టించుకోకుండా రామ్‌పై మళ్ళీ రివాల్వర్ పేల్చాలని చూసాడు. తప్పనిసరి పరిస్థితులలో మనోహర్‌పై తన రివాల్వర్‌ని గురిపెట్టి కాల్చాడు జయరాజు.

తనకు ఏమిజరిగిందో తెలుసుకునే లోపే మనోహర్ ప్రాణాలు కోల్పోయాడు. టెర్రస్‌పై నుంచి అతని నిర్జీవ శరీరం నేలపై మదన్ శరీరం దగ్గరే పడిపోయింది.

***

ఆ రాత్రికే వంశీని, కరుణాకర్‌ని అరెస్ట్ చేసారు పోలీసులు. వారి ఇంట పోలీసులు జరిపిన సోదాలో డ్రగ్స్ దొరికాయి.

***

అంతా సీత ఇంట్లో సమావేశం అయ్యారు. అరుంధతి, ఆనంద్, జేమ్స్ సోఫాలలో కూర్చుని ఉన్నారు. వారితో పాటు వసంత శ్యామ్ సుందర్‌లు, సీత, రామ్‌లు కూడా ఉన్నారు. ప్రజ్ఞ ఫోటోకు, రాధ ఫోటోకు దండలు వేసి ఉన్నాయి. చూడడానికి వచ్చిన జనాలంతా అక్కడ గులాబీలు పెట్టి నివాళులర్పించారు.

మదన్, మనోహర్ మరణించడం పట్ల అంతా సంతోషంగా ఉన్నారు. స్త్రీ జాతి శత్రువులైన ఆ ఇద్దరు దుర్మరణం పాలవడం అందరికీ సంతృప్తిని కలిగించింది.

జేమ్స్ రామ్‌ని అభినందించాడు. తన పరిశోధన గురించి అందరికీ చెప్పమన్నాడు.

'పాలిటెక్నిక్ లెక్చరర్ గిరిజ చెప్పిన వివరాలు విన్న తర్వాత మాకు గోపి పైన అనుమానం వచ్చిన మాట నిజమే. కాని అతని వెనక ఏవో శక్తులు ఉన్నాయి అనే సందేహం కూడా కలిగింది. ఎందుకంటే నేరాలు జరిగిన స్థలాల మధ్య దూరాలు ఎక్కువగాఉండడం ఒక కారణం. అయితే డ్రగ్స్ గురించి ఇన్‌ఫర్మేషన్ మాకు రాజయ్య ద్వారా తెలిసింది. గోపీకి తను తీసుకెళ్తున్న పాకెట్స్‌లో ఏముందో తెలియదు. కాని వాళ్ళు చెప్పింది చేయడం వలన ఎక్కువ డబ్బు వస్తుందన్న ఆశతో వాళ్ళు చెప్పినట్లు చేసేవాడు. దానితో రాధ మరణం వెనుక వున్న కారణాలు తీవ్రమైనవని అనిపించింది. మనోహర్ గోపిని వాడుకుని సీతను ఎటాక్ చేయడానికి చూస్తున్నాడని తెలిసిన తర్వాత గోపిని ట్రేస్ చేసి ఆమెకు అతని నుంచి ఏమీ భయం ఉండదని రిలాక్స్ అయ్యాం, కాని పోలీసులు నన్ను అదుపులోకి తీసుకోవాలని ప్రయత్నించినప్పుడు మనోహర్ డైరెక్ట్ యాక్షన్ తీసుకునే అవకాశం ఉందని సీతకు కీడు తలపెడతాడని సందేహించాం' అని వివరించాడు రామ్.

'మనోహర్ ఆడపిల్లలను వంచించి వాళ్ళపై చేసే లైంగిక దురాగతాలు మదన్ చిన్నప్పటి నుంచి దొంగతనంగా చూస్తుండేవాడు. దాని వలన అతనిలో మానసిక దౌర్బల్యం ఏర్పడింది. అందుకే అప్పుడప్పుడు అమ్మాయిలను తల పగలగొట్టి అత్యాచారాలు చేస్తుండేవాడు. గవర్నమెంట్ పోలిటెక్నిక్ కేసులో వంశీ మదన్‌ని రక్షించడానికి గోపీని వాడుకున్నాడు. గిరిజకు పోలీసులు గోపీని పట్టుకోవడం కరెక్ట్ కాదని అనిపించింది. కాని గోపి కాలి చెప్పు అక్కడ దొరికింది అనే ఆధారం చూపించి పోలీసులు అతన్ని అరెస్ట్ చేసారు, కానీ వంశీ జోక్యం చేసుకున్నాక కేసుని క్లోజ్ చేసారు. అందులోనూ గిరిజపై అటాక్ జరగడం నిజమే అయినా ఆమెపై అత్యాచారం జరగకపోవడం వలన నేరం తీవ్రతను బాగా తగ్గించారు. గోపీని కూడా త్వరగానే విడిచి పెట్టడానికి గిరిజ స్టేట్‌మెంట్‌ని ఆధారంగా తీసుకున్నారు. అటు తర్వాత ఈ కారణంగానే వంశీ ఏ పని చెప్పినా మదన్ వెంటనే చేసేవాడు'.

'గోపికి రాధ మర్డర్ తర్వాత తను చేస్తున్న పని చాలా ప్రమాదకరమైనది అన్న అనుమానం వచ్చింది. దాన్ని అతను తన ఊరి వాడయిన రాజయ్యకు చెప్పాడు'.

'వంశీ ఫ్రెండ్స్‌లో మదన్‌ను చూసినప్పుడు, ఫణిని చూడడానికి వెళ్ళినప్పుడు డాక్టర్ గదిలో అతనిని చూసానని గుర్తుకి వచ్చింది. తర్వాత మదన్ గురించి మాకు అనుమానం వచ్చింది. అంతే కాక మనోహర్ అతన్ని తరచుగా మానసిక వైద్యులకు చూపిస్తూ ట్రీట్‌మెంట్ ఇప్పిస్తుండేవాడు అని కూడా తెలిసింది'.

'దానితో ఇంకాస్త లోతుగా పరిశోధిస్తే మదన్‌కి వికృతమైన వాంఛ కలిగినప్పుడు అమ్మాయిలను చంపి అత్యాచారం చేసే విపరీత ధోరణి ఉందని తెలుసుకున్నాము. మనోహర్‌కి కొడుకు సమస్య తెలుసు. దానికి కారణం తన విచ్చలవిడి ప్రవర్తనే అని కూడా అతనికి తెలుసు. కాని కొడుకుని కాపాడడానికి గోపిని బలి పెట్టాలని చూసాడు. ఆ విషయం గోపికి తెలియదు'.

'ఇంతకీ గోపి పరిస్థితి ఏమిటి?' అంది సీత.

'గోపి క్షేమంగా ఉన్నాడు. గోపి జైల్ నుంచి బయటకు వచ్చాడని తెలియగానే మేము రాజయ్యను రప్పించి గోపిని సురక్షిత ప్రదేశంలో దాచి ఉంచాము. లేదంటే అతనికి ప్రాణహాని జరిగేది' అన్నాడు రామ్.

జేమ్స్ 'రాజయ్యా' అని పిలిచాడు.

రాజయ్య గోపిని తీసుకుని వచ్చాడు. 'ఇంతకీ ఆ ఫోన్ నువ్వు దొంగిలించలేదా' అంది సీత.

'లేదమ్మా మదన్ సార్ నాకు ఫోన్ ఇచ్చి జాగ్రత్త చెయ్ అన్నాడు. వంశీ సార్ అడిగినప్పుడు మదన్ సార్ పేరు చెప్తే ఆ సార్ తిడతాడని చెప్పలే' అన్నాడు గోపి.

అంతలో మస్తాన్ పేపర్ తీసుకువచ్చి 'చెప్పమంటావా' అని రామ్‌ని అడిగాడు.అందరూ ఆశ్చర్యంగా చూస్తారు ఏమిటి అని. 'రామ్ ఐపిఎస్‌కి సెలెక్ట్ అయ్యాడు' అన్నాడు మస్తాన్. అందరూ రామ్‌ని అభినందించారు.

'సో నువ్వు పెద్ద పోలీస్ ఆఫీసర్‌వి అవుతావన్న మాట' అంది సీత.

'పోలీసులపై నీ అభిప్రాయం మారుతుందంటేనే చేరుతాను' అన్నాడు రామ్.

'అది నీ ప్రవర్తనను బట్టి ఉంటుంది. నన్ను ఇంప్రెస్ చేయ్యడానికి ట్రై చేయ్' అంది, సీత.

అంతలో విక్టర్ అక్కడికి వచ్చి 'కంగ్రాచ్యులేషన్స్ రామ్ ప్రభుత్వం నిన్ను ఎస్పీగా అప్పాయింట్ చేస్తూ ఆర్డర్స్ ఇచ్చింది' అన్నాడు. అంతా గొల్లున నవ్వారు.

(అయిపోయింది)

## అంకితం

**మానవీయ స్పందనలు కరువైన సమాజం ఒకవైపు,**
**నత్త నడక నడిచే న్యాయం మరోవైపు;**
**నేరం చూసినా ఎవరూ సాక్ష్యం చెప్పరు కాబట్టి**
**తమకు శిక్ష పడదనే ధైర్యంతో విర్రవీగే**
**కాముకుల కబంధ హస్తాల్లో**
**నుసి అయిపోతున్న**
**పసి సుమబాలల స్మృతికి....**

**-రచయిత**

## రహస్యం

**ఒకదాని తర్వాత ఒకటిగా తప్పులు చేసుకుంటూ పోవడమే విజయరహస్యం. అయితే తప్పులు చేయడంలో ఉత్సుకత పోగొట్టుకోకూడదు.**

